‘నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 306

మంగళవారం 27-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

అంచనాలను నిజం చేస్తుందా?

జీడీపీ వృద్ధికి మరిన్ని సంస్కరణలు.. బడ్జెట్ 2026పై ఎన్నో అంచనాలు -15లో

ఆర్‌సీబీపై ముంబై విజయం

డబ్ల్యూపీఎల్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన నాట్ సివర్ బ్రంట్ -14లో



సందడిగా ‘ఎట్ హోం’

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని రాష్ట్రపతి నిలయంలో ‘ఎట్ హోం’ కార్యక్రమం సందడిగా జరిగింది.

వివరాలు 6లో ▸

ట్రంప్‌కే ఇష్టం లేదు!

భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కే ఇష్టం లేదని టెక్సాస్ సెనేటర్ టెడ్ క్రూజ్ అన్నారు.

వివరాలు 6లో ▸

చరిత్రాత్మక వాణిజ్య డీల్

యురోపియన్ యూనియన్‌తో భారత్ చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి.

వివరాలు 6లో ▸

మనది చారిత్రక బంధం

భారత్, అమెరికాలు చారిత్రక బంధాన్ని పంచుకుంటున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు.

వివరాలు 6లో ▸



• నమ్మక ద్రోహం..

రూ.20 వేల కోట్ల భారం

తామొస్తే చార్జీలు పెంచం.. తగ్గిస్తామని మోసం చేసిన చంద్రబాబు

అధికారంలోకి రాగానే నాలుగు విడతల్లో బాదుడు

- 2024 నవంబర్‌లో రూ.6,072.86 కోట్లు, 2025లో రూ.9,412.50 కోట్లు, 2024-25 ఆర్థిక ఏడాదిలో రూ.1,863.64 కోట్లు, ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో రూ.2,787 కోట్లు వడ్డన
- రెండు మూడింతలు పెరిగిన బిల్లులు.. గగ్గోలు పెడుతున్న జనం
- బాబు నమ్మించి నిండా ముంచారని ప్రజలు మండిపాటు
- వైఎస్ జగన్ హయాంలో కరెంట్ చార్జీలు పెరగలేదని గుర్తు చేస్తున్న ప్రజలు
- వైఎస్ జగన్ ప్రభుత్వంలో ప్రజలకు రూ.5,448.93 కోట్ల ప్రయోజనం
- గత ప్రభుత్వంలో సెకీ నుంచి యూనిట్ రూ.2.49 చొప్పన కొనడంపై చంద్రబాబు అండ్ కో గగ్గోలు
- ఇప్పుడు అదే బాబు ‘యాక్సిస్’ నుంచి యూనిట్ రూ.4.60 చొప్పన కొనుగోలు
- ప్రస్తుత ప్రభుత్వంలో భారీగా చార్జీల పెంపును తప్పపట్టిన ఏపీఈఆర్‌సీ
- మండలి ఆదేశాలతో యూనిట్‌కు రూ.0.13 పైసలు చొప్పన వెనక్కు
- దీన్ని తన ఘనతగా చెప్పకుంటూ డప్పు కొట్టుకుంటున్న వైనం
- ప్రజలను ఏమార్చి ఎల్లో మీడియా ద్వారా తనకు అనుకూలంగా ప్రచారం

2 లో

2024 అక్టోబర్ 25 ఆర్డర్ ప్రకారం వసూలు	6,072.86 రూ.కోట్లు
2024 నవంబర్ 29 ఆర్డర్ ప్రకారం వసూలు	9,412.50 రూ.కోట్లు
2024-25 ఆర్థిక సంవత్సరానికి వసూలు	1863.64 రూ.కోట్లు
2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రజల నుంచి వసూలు	2,787 రూ.కోట్లు (అంచనా)
మొత్తంగా ఇప్పటి వరకు వడ్డన రూ.కోట్లు	20,136

గణతంత్ర వేడుకల్లో... ‘సిందూర’ స్ఫూర్తి!

ఢిల్లీలోని కర్తవ్య్‌పథ్‌లో ఘనంగా వేడుకలు

ప్రధాన ఆకర్షణగా సిందూర్ శకటం

బ్రహ్మోస్ నుంచి సూర్యాస్త్ర దాకా అలరించిన ఆయుధ వ్యవస్థలు

అమేయ సైనిక శక్తికి, యుద్ధ సన్నద్ధతకు అద్దం పట్టిన కవాతు

సాంస్కృతిక వైవిధ్యానికి తార్కాణంగా నిలిచిన శకటాలు

ముఖ్య అతిథులుగా ఈయూ సారథులు ఉర్సులా, కోస్టా

వారిని సంప్రదాయ బగ్గీలో తోడ్కొని వచ్చిన రాష్ట్రపతి

6 లో

న్యూస్‌రీల్

జాతీయ ప్రాధాన్యతగా ల్యాండ్ టైట్లింగ్ చట్టం

అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దే క్రమంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అమలుచేయడం జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశంగా రాష్ట్రాలకు సూచించాలని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ప్రధాని నరేంద్ర మోదీకి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

వివరాలు 3లో ▸

సామాజిక న్యాయ మహాశిల్పం సిబ్బంది పస్తులు

విజయవాడలోని అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణంలో పని చేస్తున్న సిబ్బంది పట్ల చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆర్నెల్లుగా వేతనాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది పస్తులతో ఇబ్బందులు పడుతున్నారు.

వివరాలు 2లో ▸

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే హత్య

నిద్రమాత్రల పొడిని కలిపిన బిర్యానీని భర్తకు వడ్డించి, మత్తులోకి జారుకున్నాక దారుణంగా హత్యచేసిన భార్యను, అందుకు సహకరించిన ప్రియుడిని, ఆర్ఎంపీని దుగ్గిరాల పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు.

వివరాలు 2లో ▸

గణతంత్ర వేడుకల్లో తెలుగు వెలుగులు

ఢిల్లీలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో తెలుగు కళాకారులు సాంస్కృతిక వెలుగులు విరజిమ్మారు. పరేడ్ చివర్లో సంగీత దర్శకుడు కీరవాణి సమకూర్చిన కొత్త బాణీలకు 2,500 మంది కళాకారులు సంప్రదాయ నృత్యాలతో ప్రదర్శన చేశారు.

వివరాలు 5లో ▸

పొదుపు టు మదుపు

పొదుపు మొత్తాలు మార్కెట్లలోకి మళ్లితే సామాన్యులకూ మేలు

- ఎందుకంటే ఎఫ్‌డీలు, బాండ్లపై వస్తున్న వడ్డీలు చాలా తక్కువ
- ప్రస్తుతం ధనికులే స్టాక్ మార్కెట్లతో లాభం ఆర్జిస్తున్నారు
- సామాన్యులూ అటు మళ్లితే ఆర్జనలో అసమానత తగ్గుతుంది
- దేశంలో చిరుధాన్యాల సేద్యం పెరగాలి
- సరైన మద్దతు లేదు కాబట్టి మిల్లెట్ల ధరలు ఇప్పుడు ప్రియమే
- తగిన వ్యవస్థతో అందుబాటులోకి తేవటం అసాధ్యమేమీ కాదు
- భారతీయుల ఆహారంలో ప్రొటీన్ పెరగాలి
- యువత ఆలస్యంగా జాబ్ మార్కెట్లోకి రావటంతో దేశం వెనుకబాటు
- ప్రభుత్వోద్యోగాలు సాధించటమే విజయంగా భావించొద్దు

10 లో

‘సాక్షి’ ఇంటర్వ్యూలో ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ

యాప్‌రే యాప్..

16 లో

డౌన్‌లోడ్స్‌లో ప్రపంచంలో మనమే టాప్

మొబైల్ అంటేనే యాప్స్. ఉత్పాదకత, వినోదం, సోషల్ మీడియా, విద్య, యుటిలిటీ, ఈ-కామర్స్.. అవసరం ఏదైనా మొబైల్ అప్లికేషన్స్‌తోనే (యాప్స్) మన జీవితం ముడిపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది 14,900 కోట్ల యాప్ డౌన్‌లోడ్స్ నమోదయ్యాయంటే వీటికి ఉన్న డిమాండ్ అర్థం చేసుకోవచ్చు.

‘ఓపెన్’ చేసేశారు!

ఓపెన్ స్కూల్ సొసైటీలో అర్హతలేని ఉపాధ్యాయులు 16లో

లేని పోస్టులు సృష్టించి ఉపాధ్యాయసంఘ నేతల నియామకం!

మంత్రి లోకేశ్ సూచనలతో కదులుతున్న ఫైల్?

స్వర్ణాంధ్ర సాధనకు పది సూత్రాలు

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

స్వచ్ఛాంధ్ర.. సురక్షాంధ్రా లక్ష్యం

వచ్చే ఏడాది జూన్‌కు వెలిగొండ, అదే ఏడాది డిసెంబర్ కల్లా పోలవరం పూర్తి.. తీర ప్రాంతంలో శరవేగంగా కొత్త పోర్టుల నిర్మాణం

రిపబ్లిక్ డే వేడుకల్లో గవర్నర్ ప్రసంగం

అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు

5 లో

రాష్ట్రంలో పతాక స్థాయికి దోపిడీ, అవినీతి

- 20 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలం
- చంద్రబాబు ఆటవిక పాలన అంతం కావాలి
- మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ

5లో

నేటి గుడ్లు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹72	ఫారం దగ్గర లైవ్ బర్డ్	143	డ్రెస్డ్ స్కిన్‌తో	247
	రిటైల్ లైవ్ బర్డ్	170	స్కిన్ లెస్	281

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

మనం ప్రసాదమే కదా తిన్నది! ఏపీలో నాయకులు ఏకంగా భూములే తింటున్నారు!!

‘కంది’పోతున్న రైతు

కందుల కనీస మద్దతు ధర రూ.8,000

- మార్కెట్‌లో రైతుకు దక్కేది రూ.6,500-రూ.7000
- అన్నదాతలను ఆదుకోని చంద్రబాబు ప్రభుత్వం
- దళారులకు అయినకాడకి తెగనమ్ముకుంటున్న రైతులు
- రాష్ట్రంలో 1.17 లక్షల టన్నుల సేకరణకే కేంద్రం అనుమతి

2 లో

కంది రైతులను ఆదుకోవాలి..

నేను 20 ఎకరాల్లో కంది సాగుచేశా. కౌలుతో సహా ఎకరాకు రూ.45 వేలు పెట్టుబడి పెట్టాను. వర్షాలతో చీడపీడలు ఎక్కువయ్యాయి. సాధారణంగా 8-9 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. 3 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. ప్రభుత్వం క్వింటా రూ.8 వేలు ప్రకటించగా, మార్కెట్‌లో రూ.6,500కు మించి కొనడం లేదు. ప్రభుత్వం కంది రైతులను ఆదుకోవాలి.

– వెంపరాల నరసింహారావు, గనిఆత్కూరు, కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా

సేవలు పూర్.. అయినా టాప్ స్కోర్!

- చంద్రబాబు పాలనలో ప్రభుత్వాస్పత్రుల్లో అధ్వానంగా మారిన పారిశుద్ధ్యం.. శానిటేషన్ నిర్వహణపై దాదాపు సగం మంది రోగుల అసంతృప్తి
- కాంట్రాక్టు సంస్థల పనితీరుకు మాత్రం ప్రభుత్వం డిస్టింక్షన్ స్కోర్‌లు.. సీఎం బంధువు ‘పద్మావతి’ నిర్వహణలో ఉన్న ఆస్పత్రుల్లో ఘోర పరిస్థితులు
- సేవలు బాగాలేకున్నా అత్యుత్తమ స్కోర్‌లతో కాంట్రాక్టు సంస్థలకు బిల్లులు

10 లో

పంచాయతీ నిధులపై సర్కారు కన్ను

సర్పంచ్ ఎన్నికలకూ మంగళం

- కేంద్ర నిధులు రూ.1,500 కోట్లు, పన్నుల ఆదాయం రూ.1,000 కోట్లపై కన్నేసిన బాబు సర్కారు
- ఆ నిధులను మళ్లించి ప్రభుత్వ పెద్దలు ఇష్టానుసారం ఖర్చు చేసేందుకు నిర్ణయం!
- 2 నెలల్లో ముగియనున్న పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం
- ఆ తరువాత ప్రత్యేకాధికారుల పాలన నడిపేలా చర్యలు

2 లో

అసామాన్య పద్మాలు

జీవితంలో పెను సవాళ్లు.. నడవాలనుకున్న మార్గంలో ఎదురుగాలులు.. అయినా వాళ్లు ఆగలేదు..ముందుకు సాగారు. సవాళ్లను సోపానాలుగా చేసుకున్నారు. అందుకే వారికి నేడు జాతీయ గౌరవంగా ‘పద్మశ్రీ’ దక్కింది. అస్సాం గాయని పోఖిలా లెఖ్తెపి, యాసిడ్ అటాక్ ఎదుర్కొని ప్రొఫెసర్‌గా స్ఫూర్తినిస్తున్న మంగళా కపూర్‌ల జీవన విశేషాలు.

13లో

క్లుప్తంగా...

పద్మభూషణ్ అవార్డు గొప్ప గౌరవం

ప్రముఖ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు

బంజారాహిల్స్ (హైదరాబాద్): భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం ఎంతో సంతోషం కలిగించిందని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుడు అన్నారు. అమెరికా సహా, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవార్డులు అందుకున్నా.. మాతృదేశం తన సేవలను గుర్తించి పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. నోరి దత్తాత్రేయుడు బంజారాహిల్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ అవార్డు.. రాబోయే రోజుల్లో దేశంలో క్యాన్సర్ మహమ్మారిపై పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్న తన దృఢ సంకల్పానికి సవాల్ లాంటిదన్నారు. కొన్ని క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చని, వీటిని రాబోయే ఆరేడేళ్లలో పూర్తిగా తుడిచివేయాలనే లక్ష్యాన్ని కొనసాగిస్తానన్నారు. ఈ దిశగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పని చేస్తానని నోరి దత్తాత్రేయుడు పేర్కొన్నారు.

30న నిరుద్యోగ రణభేరి

సాక్షి,అమరావతి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వలంటీర్లకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 19 నెలల్లో రూ. 2.75 లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు ప్రభుత్వం వలంటీర్ల వేతనాలకు రూ. 24 కోట్లు ఖర్చు పెట్టలేదా అని ప్రశ్నించారు. వలంటీర్లకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 30న తలపెట్టిన చలో విజయవాడ నిరుద్యోగ రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సామాజిక న్యాయ మహాశిల్పం సిబ్బంది పస్తులు

- ఆరునెలలుగా వేతనాలు ఇవ్వని చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: విజయవాడలోని అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణంలో పనిచేస్తున్న సిబ్బంది పట్ల చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆరునెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది కుటుంబాలు పస్తులతో ఇబ్బందులు పడుతున్నాయి. విషయం తెలుసుకున్న షాలోమ్ ట్రస్ట్ ప్రతినిధులు సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది 35 మందికి సాయం అందించారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, మేకల బాను, ఉయ్యూరు శివన్న, పొత్తూరి సురేష్ కుమార్, బందెల కిరణ్ రాజ్ మాట్లాడుతూ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణంలో పనిచేస్తున్న సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్దయగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పనిచేయించుకుని కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు.

చైనా మాంజాకు చిన్నారి బలి

మూసాపేట(హైదరాబాద్): తల్లిదండ్రులతో సంతోషంగా బైక్‌పై వెళ్తున్న ఓ చిన్నారి గొంతుకు.. చైనా మాంజా తగలడంతో మృతి చెందింది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఈ ఘటన జరిగింది. కోనసీమ, అంబాజీపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రామ్ సాగర్, పద్మావతి దంపతులు కేపీహెచ్‌బీ కాలనీలో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె నిష్విక దర్యా (4) లండన్ కిడ్స్ స్కూలులో ఎల్‌కేజీ చదువుతోంది. సోమవారం బైక్‌పై తల్లిదండ్రులతో ఖాజీపల్లి వెళ్లి వస్తుండగా.. పాప మెడకు మాంజా దారం తగిలింది. పాప గొంతు నుంచి రక్తం కారుతుండడంతో తండ్రి చూసి అక్కడే పడిపోయాడు. బైక్‌పై వెళ్తున్న మరో వ్యక్తి పాపను ఆసుపత్రికి తరలించాడు. అప్పటికే పాప మృతి చెందింది.

నేడు కర్నూలులో 'ఏపీఈఆర్‌సీ' బహిరంగ విచారణ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు సమర్పించిన 2026–27 ఆదాయ, అవసరాల నివేదికలు, టారిఫ్ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) మంగళవారం కర్నూలులో విచారణ జరపనుంది. ఇప్పటికే ఈ నెల 20న తిరుపతిలో మొదలుపెట్టి, ఈ నెల 22, 23 తేదీల్లో విజయవాడలో బహిరంగ విచారణ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను, అభ్యంతరాలను స్వీకరించింది. ఇక చివరిగా కర్నూలులోని మండలి కోర్టు హాల్లో ఉదయం 10.30 గంటల నుంచి చేపట్టనున్న బహిరంగ విచారణతో ఈ విచారణ ప్రక్రియ పూర్తవుతుంది.

● నమ్మక ద్రోహం

రూ.20 వేల కోట్ల భారం

తామొస్తే చార్జీలు పెంచం.. తగ్గిస్తామని మోసం చేసిన చంద్రబాబు

అధికారంలోకి రాగానే నాలుగు విడతల్లో బాదుడు

సాక్షి, అమరావతి: 'ఓట్లేసి గెలిపించండి.. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచం.. అవసరమైతే తగ్గిస్తాం' అని ఎన్నికల ముందు నమ్మించి గద్దెనెక్కిన చంద్రబాబు ఆనక మాట తప్పారు. కనీవినీ ఎరుగని రీతిలో విద్యుత్ బిల్లులు పెంచి, జనం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. పదవి చేపట్టిన 18 నెలల్లోనే ఏకంగా రూ.20,136 కోట్ల భారం వేశారు. బాబు నిర్వాకంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడింతలు పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారు. బాబు నమ్మించి నిండా ముంచారని మండిపడుతున్నారు. వైఎస్ జగన్ హయాంలో కరెంట్ చార్జీలు పెరగలేదని గుర్తు చేస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు విద్యుత్ చార్జీలే పెంచలేదని, పైగా తగ్గించామని సీఎం చంద్రబాబుతో పాటు, రాష్ట్ర మంత్రులు కూడా బుకాయిస్తుండటం విస్తుగొలుపుతోంది. ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలతో ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024 నవంబర్‌లో రూ.6,072.86 కోట్లు, 2025లో రూ.9,412.50 కోట్లు, 2024–25 ఆర్థిక ఏడాదిలో రూ.1,863.64 కోట్లు, ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో రూ.2,787 కోట్లు వడ్డించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,787.18 కోట్లు ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) తప్పు పట్టింది. ఇందులో రూ.1,863.64 కోట్లకు మాత్రమే అనుమతిస్తూ, మిగతా రూ.923.55 కోట్లను ప్రజలకు తిరిగి ఇచ్చేయాలని చెప్పింది. దానినే యూనిట్‌కు రూ.0.13 పైసలు చొప్పున వినియోగదారులకు వెనక్కు ఇస్తున్నారు. అంతేగానీ ఇదేమీ చంద్రబాబు ప్రభుత్వం ఊరికే ఇస్తున్నది కాదు. ప్రభుత్వం దానం చేస్తున్నదీ కాదు. అయితే ఇదంతా కూడా తమ దయాదాక్షిణ్యమేనని చంద్రబాబు ప్రభుత్వం చెప్పుకుంటోంది. ఎల్లో మీడియా ద్వారా తనకు అనుకూలంగా ప్రచారం చేయించుకుంటోంది. ఇదిలా ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి యూనిట్‌కు అదనంగా రూ.0.40 పైసలు చొప్పున వసూలు చేసేస్తున్నారు.

చంద్రబాబు నిర్వాకం.. మరో రూ.14,186 కోట్ల భారం

మార్కెట్‌లో విద్యుత్ తక్కువ ధరకు దొరుకుతున్నప్పుడు అంతకన్నా తక్కువ ధరకు తీసుకుంటే తప్పా? లేక తక్కువ ధరకు వచ్చేదానిని కాదని ఎక్కువ రేటు ఇచ్చి కొనుగోలు చేయడం తప్పా? కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) నుంచి యూనిట్ రూ.2.49 చొప్పున సౌర విద్యుత్ కొనడం మంచిదా.. లేక ప్రైవేటు రంగ సంస్థ యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుంచి యూనిట్ రూ.4.60 చొప్పున తీసుకోవడం మంచిదా? సౌర విద్యుత్ కొనుగోలుకు తమతో ఒప్పందం చేసుకుంటే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రోత్సాహకంగా అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీ (ఐఎస్‌టీఎస్)ల నుంచి మినహాయింపు వస్తుందని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) చెప్పినా, సెకీతో కుదుర్చుకునే పునరుత్పాదక విద్యుత్ ఒప్పందాలకు అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలు ఉండవని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాల్చినా చంద్రబాబుకు పట్టలేదు. సెకీ ఒప్పందాలకు పాతికేళ్ల పాటు విద్యుత్ ప్రసార చార్జీలు ఉండవని కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి(సీఈఆర్‌సీ) స్పష్టం చేసినా చెవికెక్కలేదు. చివరికి 'సెకీ', రాష్ట్ర ప్రభుత్వం, డిస్కంల మధ్య జరిగిన విద్యుత్ సరఫరా ఒప్పందంలోనూ ఐఎస్‌టీఎస్ చార్జీలు వంద శాతం మాఫీ అని స్పష్టంగా ఉన్నా పట్టించుకోలేదు. కేవలం గత ప్రభుత్వంపై బురద జల్లాలి.. జగన్‌పై నిందలు వేయాలి.. ఒప్పందంపై విషం కక్కాలి.. ఇవే అజెండాగా రోజుల తరబడి టీడీపీ, దాని అనుబంధ మీడియా తప్పుడు ప్రచారం చేశాయి. అర్థం లేని ఆరోపణలు చేస్తూ ఎల్లో మీడియాలో అసత్య కథనాలు రాశాయి. కానీ చంద్రబాబు నిర్వాకం వల్ల పాతికేళ్ల పాటు 400 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ద్వారా ఏకంగా రూ.14,186 కోట్ల భారం పడుతుంది. సెకీతో ఒప్పందం చేసుకోవడం వల్ల అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీల నుంచి మినహాయింపు వస్తుంది. కానీ యాక్సిస్‌తో పీపీఏలకు ఆ మినహాయింపు కూడా రాదు. పైగా పవన, సౌర హైబ్రీడ్ విద్యుత్ ఇప్పుడు మార్కెట్‌లో యూనిట్ రూ.2.90 కంటే తక్కువకే దొరుకుతోంది. అలాంటప్పుడు ప్రైవేట్ డెవలపర్ నుంచి యూనిట్ రూ.4.60కి కొనాల్సిన అవసరం ఏమిటో, దాని వెనుక అసలు కారణాలేమిటో చంద్రబాబు సర్కారే చెప్పాలి.

జగన్ హయాంలో రూ.5,448.93 కోట్ల ప్రయోజనం

- గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలు, తీసుకువచ్చిన వినూత్న విధానాల వల్ల 2019–24 మధ్య విద్యుత్ సంస్థల నిర్వహణ ఖర్చులు భారీగా తగ్గాయి. ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు ఆ మిగులును కొంత ప్రజలకు వెనక్కు కూడా ఇచ్చి, మిగతాది తమ ఇతర ఖర్చుల్లో సర్దుబాటు చేసుకున్నాయి. దానివల్ల రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తప్పింది.
- 2019–20 నుంచి 2023–24 వరకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) రూ.1,974.75 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీసీపీడీసీఎల్) 2020–21 నుంచి 2023–24 వరకు రూ.1400 కోట్లు ఖర్చులు మిగిల్చాయి. ఈ మొత్తం రూ.3,374.75 కోట్లను ట్రూ డౌన్ చేశాయి. ఈ డబ్బులను 2024–25 వార్షిక ఆదాయ వ్యయ నివేదిక (ఏఆర్ఆర్)లో డిస్కంలు సర్దుబాటు చేశాయి. అంటే వాటి రెవిన్యూ గ్యాప్‌ను భర్తీ చేసుకోవడానికి వినియోగించుకున్నాయి. తద్వారా బకాయిల భారాన్ని తగ్గించుకున్నాయి. వినియోగదారులకు విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం రాలేదు.
- 2019–20 నుంచి 2023–24 మధ్య నాలుగవ నియంత్రణ కాలానికి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్‌కో)కు చెందిన విద్యుత్ పంపిణీ వ్యవస్థను వినియోగించుకున్నందుకు ముందుగా ఆమోదించిన దానికంటే తక్కువగా డిస్కంలు వెచ్చించాయి. తద్వారా డిస్కంలు రూ.1,059.75 కోట్లు మిగిల్చాయి. ఇందులో ఏపీఈపీడీసీఎల్‌లో రూ.383.84 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్‌లో రూ.428.57 కోట్లు, ఏపీసీపీడీసీఎల్‌లో రూ.247.35 కోట్లుగా ఉంది. వీటిని కూడా ఏఆర్ఆర్ (యాన్యువల్ రెవిన్యూ రిక్వైర్‌మెంట్)లో సర్దుబాటు చేశారు. దీనికి అదనంగా మరో రూ.818.43 కోట్లు ఆదా అయినట్లు ఏపీఈఆర్‌సీ తాజాగా తేల్చింది.
- గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో విద్యుత్ పంపిణీ కోసం చేసిన ఖర్చుల్లో రూ.1,878.18 కోట్లు మిగిలాయి. ఆ మేరకు డిస్కంలకు ఏపీ ట్రాన్స్‌కో తిరిగి ఇస్తోంది. ఈ మొత్తంలో ఇప్పటికే చాలా వరకూ 'సర్దుబాటు' చేయగా, మిగిలిన రూ.134.08 కోట్లను వెనక్కు ఇచ్చేందుకు ఏపీఈఆర్‌సీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.
- 2014–15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018–19 మధ్య కాలానికి డిస్కంలు వసూలు చేసిన ట్రూ అప్ చార్జీలు ఏపీఈపీడీసీఎల్ రూ.126 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్ రూ.70 కోట్లు చొప్పున మొత్తం రూ.196 కోట్లను ట్రూ డౌన్ చేసి వినియోగదారులకు డిస్కంలు వెనక్కి ఇచ్చాయి. అది కూడా కలిపి గత ప్రభుత్వ చర్యల కారణంగా వినియోగదారులకు మొత్తంగా రూ.5,448.93 కోట్ల ప్రయోజనం చేకూరింది.

'కంది'పోతున్న రైతు

కందుల కనీస మద్దతుధర రూ.8,000

- మార్కెట్‌లో రైతుకు దక్కేది రూ.6,500–రూ.7,000
- అన్నదాతలను ఆదుకోని చంద్రబాబు ప్రభుత్వం
- దళారులకు అయినకాడికి తెగనమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్న రైతులు

సాక్షి, అమరావతి: కందిరైతు కందిపోతున్నాడు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటుధర లేక కుదేలవుతున్నాడు. మద్దతుధరకు కొనేవారులేక రైతులు దళారులకు అడిగినకాడికి అమ్ముకుంటున్నారు. రిటైల్ మార్కెట్‌లో కందిపప్పు నాణ్యతను బట్టి కిలో రూ.130 నుంచి రూ.150కి పైనే పలుకుతోంది. కానీ పండించే రైతుకు మాత్రం కనీస మద్దతుధర దక్కడం లేదు. గత ఖరీఫ్ సీజన్‌లో 10 లక్షల ఎకరాల్లో కంది సాగవుతుందని, 3.54 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని అంచనా వేశారు. వాస్తవానికి 8 లక్షల ఎకరాల్లోనే కంది సాగైంది. 2023–24 సీజన్‌లో మార్కెట్ ధర గరిష్టంగా క్వింటాకు రూ.9,400–రూ.9,800 పలికింది. 2024–25 సీజన్‌లో కేంద్రం కనీస మద్దతు ధర రూ.7,550 ప్రకటించగా మార్కెట్‌లో రూ.6,500 నుంచి రూ.7,200 వరకు కొనుగోళ్లు జరిగాయి. కేంద్రం ఈ ఏడాది క్వింటాకు రూ.8,000 మద్దతు ధర ప్రకటించింది. ఈ ఏడాది పూత, పిందె దశలో భారీవర్షాలతో దిగుబడులు పడిపోయాయి. ఆరేడుసార్లు మందులు పిచికారీ చేయాల్సిరావడంతో ఎకరాకు రూ.2 వేలకుపైగా అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఎకరాకు 8–9 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి 3–4 క్వింటాళ్లకు మించలేదు. తీరా పంట చేతికొచ్చేసరికి ధర నేలచూపులు చూస్తుండడంతో రైతులకు దిక్కుతోచటంలేదు. మద్దతుధర క్వింటాకు రూ.8 వేలు కాగా ప్రస్తుతం మార్కెట్‌లో రూ.6,500 నుంచి రూ.7 వేల మధ్య కొంటున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధర పెంచడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

కర్ణాటకలో 9.67 లక్షల టన్నుల సేకరణకు అనుమతి

కంది రైతులకు మద్దతుధర దక్కకపోయినా చంద్రబాబు ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదు. పక్కనున్న కర్ణాటకలో 9.67 లక్షల టన్నుల కందిని కనీస మద్దతుధరకు సేకరించేందుకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు పాలనలోని ఏపీలో మాత్రం కేవలం 1.17 లక్షల టన్నుల సేకరణకే అనుమతి ఇచ్చింది. కందులతో పాటు మొక్కుబడిగా 28,440 టన్నుల మినుములు, 903 టన్నుల పెసల సేకరణకు ఓకే చెప్పింది. మార్క్‌ఫెడ్ జనవరి రెండోవారంలో కొనుగోళ్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. పంట లేనిచోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మద్దతు ధర కల్పనలో ప్రభుత్వం విఫలమవడంతో రైతులు అయినకాడికి దళారులకు అమ్ముకుంటున్నారు. పొగాకు, మామిడి, ఉల్లి రైతులకు చెల్లింపుల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూసిన అన్నదాతలు పంటలను ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకోవాలంటేనే భయపడుతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే విక్రయించుకుంటూ నష్టపోతున్నారు.

మద్దతు ధర కల్పనలో విఫలం

ఈ ఏడాది ఒకటి రెండు తప్ప ప్రధాన పంటల్లో ఆశించిన దిగుబడి రాలేదు. మార్కెట్‌లో ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూనే ఉన్నారు. మద్దతుధర కల్పనలో ప్రభుత్వం విఫలం కావడంతో రైతులు అయినకాడికి తెగనమ్ముకుంటున్నారు. మొక్కజొన్న మద్దతుధర రూ.2,400 కాగా రూ.1,400–రూ.1800కే అమ్ముకోవాల్సి వచ్చింది. సజ్జల మద్దతుధర రూ.2,750 కాగా రూ.1800–రూ.1,900 మధ్య అమ్ముకున్నారు. అదేవిధంగా కంది పంటను కూడా క్వింటా రూ.6,500 నుంచి రూ.7 వేలకు అమ్ముకుని నష్టపోతున్నారు.

– ఎంవీఎస్ నాగిరెడ్డి, ఏపీ వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే భర్త హత్య

- ప్రియుడు, ఆర్ఎంపీతో కలిసి భార్య ఘాతుకం
- బిర్యానీలో నిద్రమాత్రలు కలిపి.. ముఖంపై దిండుతో నొక్కి
- మృతుడి తండ్రి ఫిర్యాదుతో నిందితుల ఆటకట్టు
- కేసును ఛేదించిన గుంటూరు జిల్లా పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం (గుంటూరు): నిద్రమాత్రల పొడిని కలిపిన బిర్యానీని భర్తకు వడ్డించి, మత్తులోకి జారుకున్నాక దారుణంగా హత్యచేసిన భార్యను, అందుకు సహకరించిన ప్రియుడిని, ఆర్ఎంపీని దుగ్గిరాల పోలీసులు అరెస్టుచేశారు. ఈ కేసు వివరాలను సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మీడియాకు వెల్లడించారు. దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన లోకం శివనాగరాజు (48)కి 2008లో లక్ష్మీమాధురితో వివాహమైంది. వీరికి ఇద్దరు మగ పిల్లలు. శివనాగరాజుకు ఉల్లి వ్యాపారం, షేర్ మార్కెట్‌లో నష్టాలు రావడంతో కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో.. భార్య లక్ష్మీమారుతి తొలుత దుగ్గిరాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా, తర్వాత విజయవాడలోని ఓ సినిమా థియేటర్‌లో పనికి చేరింది. అక్కడి బుకింగ్ కౌంటర్‌లో పనిచేసే పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు గ్రామానికి చెందిన కొండవీటి గోపీతో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. గోపీని భర్తకు పరిచయం చేయగా వీరు స్నేహితులుగా మారారు. ఈ క్రమంలో.. గతంలో హైదరాబాద్‌లో గోపీ పనిచేసిన కార్యాలయంలో డ్రైవర్‌గా చేరిన శివనాగరాజు ఇటీవల దుగ్గిరాల వచ్చాడు. భార్య, పిల్లలతో గోపీ ఓ ఫ్లాట్‌లో ఉంటున్నట్లు తెలిసి పలుమార్లు హెచ్చరించాడు. దీంతో శివనాగరాజును అడ్డు తొలగించుకోవాలని లక్ష్మీమాధురి, గోపీ నిర్ణయించుకున్నారు. గోపీ తన స్నేహితుడైన గుంటూరు జిల్లా ఫిరంగిపురం ఎర్రగుంట్లపాడుకు చెందిన ఆర్ఎంపీ కంభంపాటి సురేష్ వద్ద నిద్రమాత్రలు సేకరించాడు. వాటిని లక్ష్మీమాధురికి ఇవ్వగా, ఆమె వాటిని పొడిచేసి బిర్యానీలో కలిపి ఈనెల 18న భర్తకు వడ్డించింది. భర్త నిద్రలోకి జారుకున్నాక లక్ష్మీమాధురి, గోపీ, సురేష్ కలిసి శివనాగరాజు ముఖంపై దిండుతో నొక్కిపెట్టి హత్యచేశారు.

గుండెపోటు అంటూ నాటకం..

మర్నాడు ఉదయం భర్త గుండెపోటుతో మరణించినట్లు అందరినీ నమ్మించేందుకు భార్య యత్నించింది. కానీ, శివనాగరాజు మృతిపై తండ్రి అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా భార్యను ప్రశ్నించగా.. అసలు విషయం బయటపడింది. పోలీసులు లక్ష్మీమాధురి, గోపీ, సురేష్‌ను అరెస్టుచేశారు. వారి నుంచి 4 సెల్ ఫోన్లు, మత్తుమాత్రల షీట్‌లు, అప్పడాల కర్ర, బుల్లెట్, కారు స్వాధీనం చేసుకున్నారు.

పంచాయతీ నిధులపై సర్కారు కన్ను..

సర్పంచ్ ఎన్నికలకూ మంగళం

- కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులు రూ.1,500 కోట్లు, పన్నుల ఆదాయం రూ.1,000 కోట్లపై కన్నేసిన బాబు సర్కారు
- ఆ నిధులను మళ్లించి ఇష్టానుసారం ఖర్చు చేసేందుకు ప్రభుత్వ పెద్దలు నిర్ణయం!
- రెండు నెలల్లో ముగియనున్న పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం
- ఆ తరువాత ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేకాధికారుల పాలన నడిపేలా చర్యలు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముందుగానే ఎన్నికల షెడ్యూల్ ఇచ్చినా పట్టని ప్రభుత్వం
- ఉన్న నిధులను సైతం పంచాయతీలు ఖర్చు పెట్టుకోకుండా ఇప్పటికే ఆంక్షలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఏటా వచ్చే దాదాపు రూ.2,500 కోట్లను మళ్లించేందుకు చంద్రబాబు సర్కారు కుటిల పన్నాగం పన్నుతోంది. ఆ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రాధాన్యత అవసరాలకు మళ్లించే కుట్రకు తెర లేస్తోంది. పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం రెండు నెలల్లో ముగిసిపోనుండగా.. పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులు లేదా పర్సన్ ఇన్‌చార్జిల పాలన తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.

పంచాయతీల ఆదాయంపైనే గురి

పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరిగి ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలు ఎనుకున్న సర్పంచ్, వార్డు సభ్యులతో కూడిన పాలకమండలి ఏర్పాటైతే.. కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులతోపాటు స్థానికంగా పన్నుల ద్వారా వసూలైన సొమ్మును కూడా పూర్తిగా గ్రామ అవసరాలకు వినియోగించుకునే అవకాశం 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు ఉంది. ఆ నిధులు దుర్వినియోగం కాకుండా పర్యవేక్షించే అవకాశం మాత్రమే అధికారులకు ఉంటుంది. రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌ల)కు కేంద్ర ప్రభుత్వం ఏటా నేరుగా రూ.2,100 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తోంది. ఇందులో 70 శాతం అంటే రూ.1,500 కోట్లు, గ్రామ పంచాయతీలకే కేటాయించాలనే నిబంధన ఉంది. దీనికి తోడు పంచాయతీలు ఏటా ఇంటి పన్ను, ఇతర పన్నుల రూపంలో వసూలు చేసే దాదాపు మరో రూ.1,000 కోట్లు సైతం పంచాయతీ పాలకవర్గాలు స్థానిక అవసరాల కోసం వినియోగించుకుంటాయి. ఇలా ఏటా రూ.2,500 కోట్లను పంచాయతీ తీర్మానాల మేరకు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో స్థానిక అవసరాలకు ఖర్చు చేస్తుంటారు.

పాలకవర్గాలు లేకుండా చేసి..

రాష్ట్రంలో ప్రస్తుత సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీతో ముగిస్తుంది. అంటే సుమారు 2 నెలలు మాత్రమే పంచాయతీ పాలకవర్గాలు మనుగడలో ఉంటాయి. ఆ తరువాత పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిర్వహించి.. కొత్త పాలకవర్గాలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే, గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్నికలు జరగని పక్షంలో ప్రత్యేకాధికారుల పాలన.. లేదంటే పర్సన్ ఇన్‌చార్జిలను నియమించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు జరపకుండా ప్రత్యేకాధికారులు/పర్సన్ ఇన్‌చార్జిల పాలన తెచ్చేందుకు సన్నద్ధమవుతోందని అధికార వర్గాలు చెబుతున్నాయి. 13 వేలకు పైగా పంచాయతీ సర్పంచ్, లక్షన్నర వార్డు పదవులకు సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రణాళిక రూపొందించి జనవరి నాటికే ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టేలా సూచనలిస్తూ ప్రభుత్వానికి లేఖ రాశారు. అయితే, ప్రభుత్వం ఆ ప్రక్రియను చేపట్టకకుండా కాలయాపన చేస్తూ వస్తోంది.

ఉన్న నిధులూ ఖర్చు పెట్టకుండా ఆంక్షలు

కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రస్తుత పాలకవర్గాలు గ్రామాల అవసరాల నిమిత్తం ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లోనే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా అక్టోబర్‌లోనే రూ.1,026 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దాదాపు మరో రూ.1,000 కోట్ల వరకు రెండో విడత నిధులు ఈ మార్చిలోపే విడుదలయ్యే అవకాశం ఉంది. అక్టోబర్‌లో కేంద్రమిచ్చిన నిధులను 10 రోజుల్లోనే పంచాయతీ ఖాతాల్లో జమ చేయాల్సి ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం గడచిన డిసెంబర్ 18 వరకు తన అవసరాలకు వాడుకుంది. ఆ తరువాత నిధులను గ్రామీణ స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేసింది. అంతకుముందు కూడా 8 నెలలపాటు ప్రభుత్వ అవసరాలకు నిధులను మళ్లించి.. ఆ తరువాత ఆలస్యంగా ఆ నిధులను స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేసింది. ఆలస్యంగా విడుదల చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ రూపంలో తెలియజేసిన పనులకే ఖర్చు పెట్టేలా చర్యలు చేపట్టాలంటూ డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసుకునే పంచాయతీ సాధారణ నిధులపైనా సమగ్ర ఆర్థిక నిర్వహణ సంస్థ (సీఎఫ్ఎంఎస్) ద్వారా ఆంక్షలు అమలు చేస్తోందని సర్పంచ్‌ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆ శాఖ అధికారులను కలిసి సంఘాల ప్రతినిధులు వినతిపత్రాలు సమర్పించినా.. ఈ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదని సర్పంచ్‌ల సంఘ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

బీసీ రిజర్వేషన్లు సైతం తేల్చలేదు

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ తేల్చలేదు. సర్పంచ్ పదవులకు మండల ప్రాతిపదికన, వార్డు సభ్యుల పదవులకు పంచాయతీల ప్రాతిపదికన ఏ గ్రామ సర్పంచ్ పదవి, ఏ వార్డు పదవి ఎవరి కేటాయించాలన్నది ఇప్పటికే ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఎస్సీలకు 19.08 శాతం, ఎస్టీలకు 6.77 శాతం స్థానాలు కేటాయించాల్సి ఉంటుంది. బీసీ రిజర్వేషన్ ఖరారు చేయాలంటే.. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ఇంతవరకు పంచాయతీల వారీగా ప్రభుత్వానికి ఆ నివేదిక కూడ అందలేదు. రిజర్వేషన్ల ప్రక్రియను ఏప్రిల్ 2వ తేదీ నాటికి పూర్తిచేస్తే తప్ప ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు. ఆ లోగా బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికలు వచ్చే అవకాశం కనిపించడం లేదు. అంటే ఏప్రిల్ 2 తర్వాత సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేకాధికారులను కూర్చోబెట్టి పంచాయతీల్లోనూ ప్రభుత్వమే పాలన చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికార వర్గాల నుంచి సమాచారం అందుతోంది. తద్వారా పంచాయతీల నిధులను ఇష్టానుసారం ఖర్చుచేసే కుటిలయత్నంలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. 2018లో పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసినా అప్పట్లో సీఎంగా ఉన్న చంద్రబాబు 2019 జూన్ వరకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారు. ఇప్పుడు కూడా అదే పంథాలో వెళ్తున్నారు.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

మాయమైపోయాడవ్వా..
మనిషన్నవాడు

రుయా అత్యవసర విభాగం వద్ద మృతి చెందిన అనాథ వృద్ధురాలు

మానవ సేవే మాధవ సేవ అని నినదించే పుణ్యభూమి.. సేవో పరమో ధర్మః అని సూక్తీకరించే హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం.. సాక్షాత్తూ కలియుగ ప్రత్యక్షదైవం కొలువైన మహిమాన్విత ప్రాంతమైన తిరుపతిలోనే మానవత్వం మాయమైంది. రుయా ఆస్పత్రికి సమీపంలో ఓ అనాథ వృద్ధ యాచకురాలు నిలబడే ఓపిక లేక.. ఒంట్లో సత్తువ సన్నగిల్లి ఓ సిమెంట్ బల్లపై పడుకుని చలికి వణుకుతూ అమ్మా.. అయ్యా.. అంటూ ఆర్తనాదాలు చేస్తున్నా.. ఎవరూ పట్టించుకోలేదు. నిత్యం వేలమంది ప్రజలు, ఆస్పత్రికి వైద్యులు, అధికారులు ఆ దారినే వెళ్తున్నా.. ఎవరూ ఆ వృద్ధురాలి అవస్థ చూసి చలించలేదు. ఫలితంగా ఆ వృద్ధురాలు సిమెంట్ బల్ల నుంచి కింద పడిపోయి తుదిశ్వాస విడిచింది. మూడు రోజుల క్రితమే ప్రాణాలు విడిచినా.. మంచులోనే వృద్ధురాలి భౌతికకాయం తడుస్తున్నా.. ఏ మనిషీ పట్టించుకోకపోవడం అత్యంత విషాదకరం.. హృదయ విదారకం.. – తిరుపతి తుడా

‘పేట’లో చూడు..
పేకాట గూడు!

పల్నాడు,హిందూపురంలలో షాడో ఎమ్మెల్యే సామ్రాజ్యం
చిలకలూరిపేటలో జోరుగా ‘మూడు జోకర్లు.. ఆరు షోలు’

హైకోర్టు అనుమతి ఉందంటూ పెద్ద ఎత్తున జూదం

ప్రతిరోజూ రూ.కోట్లలో చేతులు మారుతున్న వైనం

పక్క రాష్ట్రాల నుంచి సైతం వస్తున్న పేకాట పాపారావులు

మామూళ్ల మత్తుతో పోలీసుల చోద్యం

క్లబ్‌లో పేకాట నిర్వహిస్తున్న టేబుల్

పేకాట నిర్వహిస్తున్న క్లబ్ వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జూదగాళ్ల కార్లు

సాక్షి, టాస్క్‌ఫోర్స్: అధికారంలోకి వచ్చిన వెంటనే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని చంద్రబాబునాయుడు గొప్పగా ప్రకటించారు. కానీ, అధికార పీఠం ఎక్కీఎక్కగానే ఆ పార్టీ నాయకులు మాత్రం అక్రమాలతో చెలరేగిపోతున్నారు. చిలకలూరిపేటకు చెందిన ఓ టీడీపీ నేత అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ పీఏగా.. హిందూపురం నియోజకవర్గానికి షాడో ఎమ్మెల్యేగా చెలమణి అవుతూ పేకాట కింగ్‌గా అవతారం ఎత్తాడు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణ నడిబొడ్డున పేకాట సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసి మూడు జోకర్లు.. ఆరు షోలుగా క్లబ్‌ను నిర్వహిస్తున్నాడు. ఇందులో సభ్యత్వం కావాలంటే అక్షరాలా రూ.1.50 లక్షలు సమర్పించుకోవాలి.

రోజూ రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల ఆదాయం..

గత ఎన్నికల సమయంలో హిందూపురంలో కీలకంగా వ్యవహరించిన ఈయన తనకున్న రాజకీయ పలుకుబడితో చిలకలూరిపేట పట్టణ నడిబొడ్డున పెద్ద నగరాల్లో మాదిరిగా క్లబ్ కల్చర్‌ను తీసుకొచ్చాడు. క్లబ్‌లో అసాంఘిక కార్యకలాపాలు సైతం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక్కడకు పల్నాడు జిల్లాతోపాటు నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, పక్క రాష్ట్రాల నుంచి పేకాటరాయుళ్లు ఖరీదైన కార్లలో వస్తున్నారు. ఒక్కో షో రూ.5 వేల నుంచి రూ.లక్ష వరకు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ప్రతీరోజూ క్లబ్ ద్వారా సుమారు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఆదాయం వస్తున్నట్లు సమాచారం. ఈ క్లబ్ నిర్వహించుకునేందుకు స్థానిక ప్రజాప్రతినిధి తొలుత వ్యతిరేకించినా తర్వాత బేరం కుదరడంతో మిన్నకుండిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.

హైకోర్టు అనుమతి ఉందంటూ..

చిలకలూరిపేటలో క్లబ్ నిర్వహించుకునేందుకు తమకు హైకోర్టు అనుమతి ఉందంటూ నిర్వాహకులు పక్కదోవ పట్టిస్తున్నారు. నిజానికి.. హైకోర్టు ఉత్తర్వుల్లో 13 కార్డుల రమ్మీ గేమ్ మాత్రమే అని నగదు లేకుండా ఆడటానికి అనుమతి ఉంది. కానీ, ఇక్కడ జరిగేది మాత్రం దానికి పూర్తి విరుద్ధం. గెస్ట్ పాస్‌ల పేరుతో ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న జూదరులను అనుమతిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులకు పూల్ గేమ్ నిర్వహణ బాధ్యతలు అప్పగించి వారి నుంచి భారీ మొత్తంలో దండుకుంటున్నారు. క్లబ్‌లో రూ.5 వేలు, రూ.10 వేల టేబుళ్లు ఒక్కోదానిపై రోజుకు 20కి పైగా గేములు జరుగుతున్నాయి. ఒక్కో టేబుల్‌లో పది మంది వరకు పాల్గొంటున్నారు. ఇలా హైకోర్టు ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా క్లబ్ నిర్వహణ జరుగుతోంది.

అప్పులపాలు.. బలవన్మరణాలు..

ఈ నేపథ్యంలో.. పేకాట వ్యసనం బారినపడి అనేకమంది కుటుంబాలు అప్పుల ఊబిలో చిక్కుకుని రోడ్డున పడుతున్నాయి. కొంతమంది అవి తీర్చలేక బలవన్మరణానికి పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయినా ఈ విష వలయంపై ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

అక్రమ మద్యం ఏరులు..

ఇక ఈ క్లబ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా కూడా మారింది. నిత్యం గ్యాంబ్లింగ్‌తోపాటు ఇతర రాష్ట్రాల మద్యం, అక్రమ మద్యం ఏరులై పారుతోంది. పేకాట రాయుళ్ల కోసం నిర్వాహకులు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటుచేశారు. అక్కడ దొరకనిదంటూ ఏమీలేదని పేకాట పాపారావులే చెబుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సైతం రాష్ట్రంలో అక్రమాలను అరికడతాం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామంటున్న మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. దీంతో క్షేత్రస్థాయిలో పచ్చమూకలు అధికారం అండతో చెలరేగిపోతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది సైతం ప్రేక్షకపాత్రకు పరిమితమవుతున్నారు. అయితే, పలువురు పోలీసు అధికారులకు మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలున్నాయి.

జాతీయ ప్రాధాన్యతగా
ల్యాండ్ టైట్లింగ్ చట్టం

దీనిని అన్ని రాష్ట్రాలు అమలుచేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలి
ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటుచేసి చర్చించాలి

ప్రస్తుతం 12 రాష్ట్రాలు మాత్రమే ఈ చట్టం అమలుకు ముందుకొచ్చాయి

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత్ 154వ స్థానంలో ఉంది

ఇలాంటి ప్రగతిశీల చట్టాలే పెట్టుబడులకు కీలకం

వైఎస్ జగన్ సీఎంగా ఉండగా ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు

చంద్రబాబు ప్రభుత్వం రాగానే రద్దుచేశారు

ఈ చట్టంపై రాష్ట్రాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేయాలి

ప్రధాని మోదీకి మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు లేఖ

సాక్షి, అమరావతి: అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దే క్రమంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అమలుచేయడం జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశంగా రాష్ట్రాలకు సూచించాలని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తిచేశారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారుచేయడానికి ఇది అత్యావశ్యకమని తెలిపారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని కేంద్రమే సిఫారసు చేసింది. కేంద్ర ప్రభుత్వం, నాడు జగన్ ప్రభుత్వం ఈ చట్టాన్ని ముందుకు తీసుకెళ్లాయి. ఇంత గొప్ప చట్టంపై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక సమావేశం నిర్వహించి ఈ చట్టం అమలును సమీక్షించాలని ప్రధాని కోరారు. లేనిపక్షంలో ఒక కాన్ఫరెన్స్ ద్వారా ఈ అంశాన్ని చర్చించడానికి ఆదేశించాలన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం ప్రాధాన్యత, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఏపీలో అది అమలుకావడం, దాని ప్రాధాన్యతను గుర్తించకుండా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక దాన్ని రద్దుచేయడం తదితర అంశాలపై సోమవారం ధర్మాన ప్రధానికి లేఖ రాశారు. అందులో ఆయన పేర్కొన్న అంశాలు.. దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశగా మీరు ప్రారంభించిన ఆత్మనిర్భర్, వికసిత్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి ప్రతిష్టాత్మక పథకాలు ప్రజలకు వరంగా నిలుస్తున్నాయి. ఆ లక్ష్యసాధన దిశగా 2020 ఏప్రిల్ 24న రూ.566.23 కోట్లతో స్వామిత్వ పథకాన్ని ప్రారంభించి 1.61 లక్షల గ్రామాల్లో 2.42 కోట్ల ప్రాపర్టీ కార్డుల పంపిణీ, 3.20 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే విజయవంతంగా పూర్తిచేశారు. జాతీయ భూ రికార్డుల ఆధునీకరణ, మోడరనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేశారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో భూమి అనే అంశంపై మీరు చేసిన కృషి గురించి నాకు స్పష్టమైన అవగాహన ఉంది.

రాష్ట్రాలకు ముసాయిదా చట్టం..

దేశ, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడానికి, వివాదాల శాతాన్ని తగ్గించడానికి.. భూ రికార్డులను ఆధునీకరించాల్సిన అవసరాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. నీతి ఆయోగ్‌తో కలిసి ముసాయిదా చట్టాన్ని రూపొందించి అన్ని రాష్ట్రాలకు పంపించింది. ప్రస్తుతమున్న భావనాత్మక హక్కుల (ప్రిజెంటివ్) స్థానంలో నిర్ధారిత హక్కుల (కన్‌క్లూజివ్) వ్యవస్థను తీసుకురావడానికి రాష్ట్రాలను ప్రోత్సహించింది. భూ సమస్యలు, వివాదాలు పరిష్కరించి దేశంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం సృష్టించడానికి మీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.

జగన్ చట్టం తెస్తే చంద్రబాబు రద్దుచేశారు

మీ ప్రభుత్వ లక్ష్యాలు, దార్శనికతకు అనుగుణంగా ఏపీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2023 (యాక్ట్ ఆఫ్ 27 ఆఫ్ 2023) అమల్లోకి తీసుకొచ్చింది. అయితే, 2024లో చంద్రబాబు ప్రభుత్వం ఈ చట్టం అవసరాన్ని విస్మరిస్తూ దాన్ని ఉపసంహరించుకుని రద్దుచేసింది. తద్వారా వరల్డ్ బ్యాంక్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వేలో మన దేశం 154వ స్థానంలో ఉందనే సత్యాన్ని.. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ వంటి ప్రతిష్టాత్మక పథకాలకు ఇలాంటి ప్రగతిశీల చట్టం అవసరాన్ని విస్మరించింది. ప్రస్తుతం నీతి ఆయోగ్ సూచించిన ఈ ముసాయిదా బిల్లును చట్టంగా చేయడానికి 12 రాష్ట్రాలు సంసిద్ధతను వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. ఆస్తి యాజమాన్యపు హక్కుకు ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చే టోరెన్స్ విధానంలో కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా ప్రతిపాదించిన ఈ ముసాయిదా చట్టాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాల్సిన అవసరం ఉంది. ఈ చట్టంపై రాష్ట్రాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేయాలి. అంతర్జాతీయ మేటి రాజనీతిజ్ఞునిగా అవతరిస్తున్న మన దేశ ప్రధానికి సహకరించడమంటే ఈ చట్టం అమలుచేయడమే.

శ్రీవారి సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి

తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీఎన్ భట్టి సోమవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు. – తిరుమల

ముక్కంటి సేవలో ఢిల్లీ హైకోర్టు జడ్జి

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్రహ్మణ్య ప్రసాద్ సోమవారం దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. – శ్రీకాళహస్తి

సముద్రంలో పల్టీ కొట్టిన బోటు

కర్ణాటకలో ఇద్దరు టూరిస్టుల మృతి

యశవంతపుర: సముద్రంలో బోటు తిరగబడి ఇద్దరు పర్యాటకులు మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ ఘటన కర్ణాటక ఉడుపి సమీపంలోని కొడిబెంగ్రె వద్ద సోమవారం జరిగింది. మైసూరులోని ఓ కాల్‌సెంటర్‌కు చెందిన 28 మంది ఉద్యోగులు విహారయాత్రకు వెళ్లారు. రెండు బోట్లను అద్దెకు తీసుకొని సముద్రంలోకి దిగారు. భారీ అలలు రావడంతో ఓ బోటు పల్టీ కొట్టింది.దీంతో యువతీ యువకులు నీటిలో పడిపోయారు. కొందరికి ఈత రావడంతో బయటపడ్డారు. తీరంలో ఉన్న పలువురు శ్రమించి శంకరప్ప (22), సింధు (23), ధర్మరాజ్ (26), దిశ (26)ను రక్షించి ఒడ్డుకు తెచ్చారు. కానీ, శంకరప్ప, సింధు మృతి చెందారు. మిగతా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరందరికీ బోటు యజమాని లైఫ్ జాకెట్లు ఇవ్వలేదని తెలుస్తోంది. ఉడుపి మల్పె పోలీసులు కేసును విచారిస్తున్నారు.

యోగా ట్రైనర్ శైలజకు ‘వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్’లో చోటు

శైలజకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాలు అందజేస్తున్న రామకృష్ణారెడ్డి, తదితరులు

తిరుపతి అర్బన్: తిరుపతి జిల్లా పుత్తూరుకు చెందిన యోగా శిక్షకురాలు శైలజకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కింది. సోమవారం తిరుపతి విశ్వం స్కూల్‌లో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఏపీ చీఫ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. మిడత ఆసనంలో ప్రతిభ చూపినందుకు శైలజకు ఈ గౌరవం దక్కిందని రామకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అపుస్మా రాయలసీమ అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి, విశ్వం స్కూల్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి, ఆర్కే విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్కే విమల తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో...
యువకుడి దారుణ హత్య

బీరు బాటిళ్లు, రాళ్లతో మొహంపై కొట్టి హతమార్చిన వైనం
ఇద్దరు నిందితుల్లో ఓ మైనర్.. గతంలో అంతా కలిసి దొంగతనాలు

మృతుడు కల్యాణ్‌చక్రవర్తి

హత్యకు గురైన చక్రి

పెందుర్తి: మద్యం మత్తులో ఇద్దరు యువకులు మరో యువకుడిని దారుణంగా హత్య చేశారు. బీరు బాటిళ్లు, రాళ్లతో మొహంపై విచక్షణారహితంగా కొట్టి హతమార్చారు. విశాఖ జిల్లా వేపగుంట సమీపంలోని అప్పలనర్సయ్య కాలనీకి చెందిన స్నేహితులైన గుంటూరు కల్యాణ్ చక్రవర్తి అలియాస్ చక్రి (25), వినోద్, మరో బాలుడు (మైనర్) కలిసి ఆదివారం రాత్రి నాయుడుతోటలోని మద్యం దుకాణంలో బీర్లు, మద్యం కొనుగోలు చేశారు. అనంతరం మేహాద్రి రిజర్వాయర్ సమీపంలోని కంపరపాలెం శివారులో ఓ నిర్మానుష్య ప్రదేశానికి చేరుకుని మద్యం సేవించారు. ఈ క్రమంలో వీరి మధ్య గతంలో జరిగిన గొడవ ప్రస్తావనకు వచ్చింది. దీంతో ముగ్గురూ పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలో వినోద్, మైనర్ కలిసి కల్యాణ్ చక్రవర్తిపై బీరు బాటిళ్లతో దాడి చేశారు. తల, మొహంపై విచక్షణారహితంగా కొట్టడంతో చక్రవర్తి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అనంతరం నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. కంపరపాలెం సమీపంలో ఓ యువకుడి మృతదేహం పడి ఉన్నట్లు పెందుర్తి పోలీసులకు సోమవారం ఉదయం సమాచారం అందింది. మృతుని మొహం గుర్తు పట్టలేని విధంగా ఉండడంతో పోలీసులు వివరాల కోసం పరిశీలించారు. చేతిపై ‘లివ్ లైక్ ఏ కింగ్’ అనే టాటూ కనిపించింది. దీన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయగా వేపగుంటకు చెందిన కల్యాణ్ చక్రవర్తిగా గుర్తించారు. కల్యాణ్ చక్రవర్తిపై గతంలో చైన్ స్నాచింగ్, ఇంటి దొంగతనం కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం వీటిపై కోర్టులో విచారణ జరుగుతోంది. 2024లో కల్యాణ్ చక్రవర్తికి, వినోద్‌కు మధ్య గొడవ జరిగింది. నిందితులు గతంలో కలిసి దొంగతనాలు చేశారు. వెస్ట్ జోన్ ఏసీపీ ఏబీ పృథ్వీతేజ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులను పెందుర్తి పోలీసులు గంటల వ్యవధిలో అరెస్ట్ చేశారు.

సామాజిక న్యాయ సాధన అనేది యువతరం ఒకరి నుంచి ఒకరు అందుకొని కొనసాగించవలసిన నిరంతర పోరాటం.

– డా॥ సవితా అంబేడ్కర్

సాక్షి

మంగళవారం, 27 జనవరి 2026

సడలిన అమెరికా వైఖరి

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎంచుకున్న టీం సభ్యులు సైతం అచ్చం ఆయన తరహాలోనే రోజుకో రీతిన మాట్లాడటంలో ఆరితేరారు. అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్ చేస్తున్న ప్రకటనలు దాన్నే నిరూపిస్తున్నాయి. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరబోతున్నదని, తమ షరతులన్నిటికీ తలొగ్గటానికి ఆ దేశం సిద్ధపడిందని పలుమార్లు ఏకపక్షంగా ప్రకటించటం, అంతలోనే ఏదో సాకుతో అదనపు సుంకాలు విధించటం ట్రంప్ అలవాటు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయనందు వల్ల భారత్‌పై విధించే సుంకాలు 500 శాతానికి కూడా చేరుకోవచ్చని పదిరోజులనాడు కూడా ట్రంప్ బెదిరించారు. స్కాట్ బిసెంట్ సైతం ఆ తోవనే పోయారు. కానీ ఇప్పుడు బెదిరింపుల పర్వం ఉపశమించినట్టు కనబడుతోంది. భారత్‌పై విధించిన అదనపు సుంకాల్లో 25 శాతాన్ని తగ్గించబోతున్నామని బిసెంట్ ప్రకటించారు. రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోళ్లు పడిపోయినందు వల్ల ఈ నిర్ణయం తీసుకోబోతున్నామని చెప్పారు. చమురు కొనుగోళ్లు తగ్గిన మాట వాస్తవమే అయినా, దాన్ని అసలు గుర్తించనట్టు ఎప్పటికప్పుడు కొత్త డిమాండ్లు పెట్టడం అలవాటు చేసుకున్న అమెరికా వైఖరి మార్చుకోవటం వెనక వేరే మతలబు ఉంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో మన దేశం రేపో మాపో వాణిజ్య ఒప్పందం కుదురుతుండటమే ఇందుకు కారణం. ఉక్రెయిన్‌పై 2022లో రష్యా దాడి తర్వాత అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆ దేశంతో సంబంధాలు తెంచుకున్నాయి. అటు తర్వాత మన రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు పెరిగాయి. ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల్లో మనం రెండో స్థానంలో ఉన్నాం.

ప్రపంచం మునుపటిలా లేదు. ఏకపక్షంగా, అనాలోచితంగా ఆంక్షలు విధిస్తే స్వీయ నష్టాలు కూడా తప్పవు. ప్రపంచ దేశాలపై విధించిన ఆంక్షల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒడుదొడుకుల్లో పడింది. తాజాగా డాలర్ విలువ నాలుగు నెలల కనిష్ఠస్థాయికి పడిపోయింది. అమెరికా బెదిరింపులకు దిగిన మొదట్లో మన దేశానికి చెందిన ప్రైవేటు సంస్థలు రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు తగ్గించిన మాట వాస్తవం. అప్పటికి రోజూ సగటున 17 లక్షల బ్యారెళ్ల ముడిచమురు కొనుగోలు చేస్తుండగా, మొన్న డిసెంబర్ నాటికి అది 12 లక్షల బ్యారెళ్లకు తగ్గింది. అమెరికా సంస్థలతో లావాదేవీలున్న కొన్ని భారత్ కంపెనీలు ఆంక్షలకు తలొగ్గటమే మంచిదని నిర్ణయించుకోవటం ఇందుకు కారణం. కానీ రష్యా ప్రముఖ చమురు కంపెనీలైన రోజ్నెఫ్ట్, లుకోయిల్ నుంచి చమురు కొనుగోలు చేయరాదన్నది అమెరికా పెట్టిన ఆంక్షల్లో ఒకటి. దానికి విరుగుడుగా రష్యా వేరే కంపెనీలను రంగంలోకి దించి వాటిద్వారా భారత్‌కు ముడి చమురు ఎగుమతులు మొదలుపెట్టింది. వీటి ప్రభావం ఒకటి రెండు నెలల్లో కనబడుతుందనీ, అటుతర్వాత రష్యా నుంచి వచ్చే ముడిచమురు కొనుగోళ్లు యథాప్రకారం ఉంటాయని నిపుణుల అంచనా. చవగ్గా వచ్చే రష్యా ముడి చమురును వదులుకోవటం ఎవరికైనా అంత సులభం కాదు. రష్యా చమురుకూ, సౌదీ అరేబియా నుంచి కొనే చమురుకూ మధ్య బ్యారెల్‌కు దాదాపు 10 డాలర్ల వ్యత్యాసం కనబడుతున్నప్పుడు ఆంక్షలకు తలొగ్గాలని ఎవరూ అనుకోలేరు.

తమ డెయిరీ ఉత్పత్తులనూ, జన్యుపరంగా మార్పుచేసిన ఆహారధాన్యాలనూ భారత్ మార్కెట్‌లో విక్రయించేందుకు అనుమతించాలని అమెరికా ఒత్తిడి చేస్తున్నందు వల్లే వాణిజ్య ఒప్పందం కుదరటంలో ఆలస్యం అవుతోంది. ఏదో వంకతో ఆంక్షలు విధిస్తే భారత్ దారికొస్తుందని అమెరికా భావన. ఈలోగా ఈయూ–భారత్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదిరే అవకాశాలు కనబడటం అమెరికా జీర్ణించుకోలేకపోతోంది. అందుకే ఒకపక్క ఎఫ్‌టీఏను దృష్టిలో పెట్టుకున్నందు వల్లే భారత్ పట్ల ఈయూ మెతకవైఖరి ప్రదర్శించిందని విమర్శిస్తూనే, తాను విధించిన అదనపు సుంకాల్లో కోతకు సిద్ధపడుతోంది. అమెరికాతో ఒప్పందం కుదరటం మాటెలావున్నా, ప్రపంచ దేశాలన్నిటితో వాణిజ్య సంబంధాలు పెంపొందించుకునే ప్రస్తుత విధానాన్ని మన దేశం కొనసాగించటమే ఉత్తమం. ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే ధోరణి ఎప్పుడూ ప్రమాదకరమే!

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.నవమి సా.4.55 వరకు, తదుపరి దశమి, **నక్షత్రం:** భరణి ప.9.28 వరకు, తదుపరి కృత్తిక, **వర్జ్యం:** రా.8.39 నుండి 10.09 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.53 నుండి 9.35 వరకు తదుపరి రా.10.54 నుండి 11.44 వరకు, **అమృత ఘడియలు:** తె.5.34 నుండి 7.04 వరకు (తెల్లవారితే బుధవారం).

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.49
రాహుకాలం : ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుండి 10.30 వరకు

కనబడే వృద్ధిలో కనబడనివి...

విశ్లేషణ



టి.ఎన్. నైనన్

దేశ ఆర్థిక వ్యవస్థ ఎట్టకేలకు అధిక వృద్ధి బాట పట్టిందని వ్యాఖ్యాతలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు ముందస్తు అంచనాలను కూడా లెక్కలోకి తీసుకుంటే, గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో సగటు వృద్ధి రేటు 8.1 శాతం. నమోదైనవాటిలో ఇదే ఉత్తమం.

కానీ, దీన్ని సందర్భానుసారంగా చూడాలి. గడచిన ఐదేళ్ళ రికార్డు, చతికిల పడిన స్థితి నుంచి చూసి చెబుతున్నది. కోవిడ్ ఏడాది 2020–21లో ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. కోవిడ్‌కు ముందరి ఏడాది (2019–20)ని ప్రాతిపదికగా చేసుకుంటే, తాజాగా ఆరేళ్ళలో వృద్ధి రేటు 5.7 శాతంగా తేలుతుంది. అంతకుముందు 19 ఏళ్ళలోని వృద్ధి రికార్డు కన్నా అది మందగమనం కిందనే లెక్క. కోవిడ్‌కు ముందరి ఏడాది వరకు సగటున 6.5 శాతం వృద్ధి రేటు నమోదైంది.

తాజా వృద్ధిరేటు 2020–21 క్షీణత నుంచి ఏ మేరకు కోలుకున్నామనేదానికి ప్రాతినిధ్యం వహిస్తోందా అనేది కీలక ప్రశ్న. నిలకడగా సాధించగలిగిన వృద్ధిరేటు ఇపుడు ఎంతని చెప్పగలం? వచ్చే ఆర్థిక సంవత్సరంలో దాదాపు 6.5 శాతం వృద్ధిరేటు ఉండగలదని కొందరు అంచనాలు వెల్లడించారు. దాన్ని ప్రాతిపదికగా చేసుకుంటే, మూడేళ్ళ (2024–27) చక్రభ్రమణంలో సగటు వృద్ధి రేటు 6.8 శాతం ఉండవచ్చు. మోదీ ప్రభుత్వ మొదటి హయాంలో కూడా అదే రేటు ఉంది. స్థిర వృద్ధి రేటులో గణనీయమైన పెరుగుదల ఇంకా ఏదీ లేదని ఇది సూచిస్తోంది.

విరుద్ధ సూచికలు

గతంలో చాలా సందర్భాలలో, ఏదో ఒక ఆర్థిక సూచి సరైన స్థితిలో లేనట్లుగానే కనిపించేది. ద్రవ్యోల్బణం అధికంగా ఉండటమో, లేదా ద్రవ్యలోటు మాదిరిగానే వాణిజ్య లోటు ఎక్కువగా ఉండటమో జరిగేది. దానికి భిన్నంగా నేటి ఆర్థిక వ్యవస్థ స్వర్ణ యుగ దశలో ఉన్నట్లుగా చిత్రితమవుతోంది.

అయినా, స్థూల గణాంకాలు అప్రమత్తతను సూచిస్తున్నాయి. ద్రవ్యలోటు తగ్గుతున్న బాటలోనే ఉంది. కానీ, స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో అది 4.4 శాతంగా ఉంది. అంటే, మోదీ ప్రభుత్వ మొదటి హయాంలో (3.6 శాతం) కన్నా అధికం. ప్రభుత్వం పెట్టుబడుల ప్రవాహాన్ని ఉధృతం చేయడం, మరింత నిజాయతీతో కూడిన పద్దులు... బహుశా అందుకు కారణం కావచ్చు. ప్రభుత్వ రుణం కూడా తగ్గుతున్న సరళిలోనే ఉన్నప్పటికీ, అధికంగానే కొనసాగుతోంది. జీడీపీలో 81 శాతంగా ఉన్న ప్రభుత్వ రుణం, ఒకవేళ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారితే, దాన్ని ఎదుర్కొగల ద్రవ్యాచరణకు అది వెసులుబాటు కల్పించగలిగినదిగా లేదు.

కాగా, వృద్ధికి కీలకమైన పొదుపు, ఇన్వెస్ట్‌మెంట్ రేట్లు గతంలో కన్నా తక్కువగా ఉన్నాయి. స్థూల స్థిర మూలధన సమీకరణ ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి జీడీపీలో 30 శాతంగా ఉంది. ఇది 2012–13 వరకు ఉన్న ఎనిమిదేళ్ళ సగటు 34 శాతం కన్నా తక్కువ. ఆర్థిక కలాపంలో వస్తువులు, సరుకుల ఎగుమతుల వాటా కొంత కాలంగా తగ్గుతూ వస్తోంది. సాధారణంగా, దీన్ని వేగవంతమైన వృద్ధి రేటుకు విరుద్ధమైన సూచిగానే చూస్తారు.

◆ ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచిలో మన దేశం ఈ ఏడాది 'మధ్యస్థ' నుంచి 'అధిక' కేటగిరీలోకి పురోగమించ వచ్చునని భావిస్తున్నారు. కానీ దీంతో మురిసిపోవడానికి లేదు. ఈ సూచిలో 'అత్యధిక' కేటగిరీ కూడా ఉంది. దానిలో 70కి పైగా దేశాలున్నాయి.

బాగుంది కానీ...

వృద్ధి రేటు పెరుగుతున్న సరళికి ఆలంబనగా నిలిచే డేటా ఏదైనా కావాలనుకుంటే, ఇతరత్రా సంఖ్యలను చూడక తప్పదు. ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ అభివృద్ధి సూచిలో మన దేశం ఈ ఏడాది 'మధ్యస్థ' నుంచి 'అధిక' కేటగిరీలోకి పురోగమించవచ్చునని భావిస్తున్నారు. ఇది విద్యాస్థాయిలు, ఆయుర్దాయం, ఆదాయాలలో వచ్చిన స్థిర మెరుగుదలను ప్రతిబింబిస్తోంది. దీంతో మురిసిపోవడానికి లేదు. ఈ సూచిలో 'అత్యధిక' కేటగిరీ కూడా ఉంది. దానిలో 70కి పైగా దేశాలున్నాయి.

ఆర్థిక నిర్వహణ విషయానికి వస్తే, పన్ను రేట్లు (కార్పొరేట్ పన్ను, ఆదాయ పన్ను, జీఎస్టీ) గతంలో కన్నా హేతుబద్ధంగా ఉన్నాయి. డిజిటల్ ప్రభుత్వ మౌలిక వసతులు విస్తృత వినియోగాన్ని సంతరించుకున్నాయి. భౌతిక మౌలిక వసతుల్లో భారీ పెట్టుబడులు అభినందనీయం. ఇవి రోడ్డు, రైలు మార్గాలలో సరుకుల రవాణాను వేగవంతం చేశాయి. అదే సమయంలో, వాణిజ్య వాహనాల అమ్మకాలలో అది ప్రతికూల ప్రభావం చూపడం వేరే సంగతి.

సంస్కరణల వల్ల స్థిరాస్తి, వస్తూత్పత్తి వంటి రంగాలు లబ్ధి పొందాయి. ఎలక్ట్రానిక్స్ రంగ నేతృత్వంలో వస్తూత్పత్తి ఎట్టకేలకు కొంత వేగాన్ని అందిపుచ్చుకున్నట్లు కనిపిస్తోంది. ఇటీవలి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా కింది స్థాయి వరకు కొన్ని ప్రయోజనాలను అందిస్తాయి. కానీ పారిశ్రామిక విభాగాల్లో మూలధన వస్తువుల ఉత్పత్తి నత్తనడకన సాగుతోంది.

తీవ్ర పేదరికం నుంచి బయటపడుతున్న వారి సంఖ్య పెరగడం శుభ సూచకం. కానీ, అది వినియోగ వస్తువుల డిమాండ్ బాగా పెరిగేటంతగా తోడ్పడకపోవచ్చు. వ్యవసాయ రంగాన్ని ఆధారం చేసుకుని బతుకుతున్నవారు ఇప్పటికే చాలా మంది ఉన్నారు. దానిలోంచి కొందరు బయటకు రావడానికి బదులుగా కొత్తవారు కూడా ఉపాధికి అదే రంగాన్ని ఆశ్రయిస్తున్నారు.

చేయాల్సింది ఎంతో!

ఆదాయ నిచ్చెనలో పై మెట్లపై ఉన్నవారి వినియోగ రుణం ఎక్కువగా ఉంది. గృహోపయోగ వస్తువులపై రుణాలు 2021–22లో ఉన్న రూ. 8.99 ట్రిలియన్ల నుంచి 2023–24లో రూ. 18.79 ట్రిలియన్లకు రెట్టింపయ్యాయి. ఇప్పటికే చేసిన అప్పులు చెల్లించవలసి రావడం వల్ల భవిష్యత్ వినిమయంపై దాని ప్రభావం పడుతుంది. చాలా రంగాల్లో వృద్ధి ఇప్పటికే మందంగా ఉంది. ముఖ్యంగా, రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య నెమ్మదిగానే పెరుగుతూ వస్తోంది. వందే భారత్ రైళ్ల సంఖ్యను పెంచుతున్నప్పటికీ అదీ పరిస్థితి. వినియోగదారులలో అగ్ర భాగాన ఉన్న 20 శాతం మందిపైనే దృష్టి పెడుతున్నట్లు మొన్నామధ్య ఓ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం అందుకే ఆశ్చర్యం కలిగించలేదు. కానీ విమాన ప్రయాణికుల సంఖ్య 2024 వరకు గడిచిన ఐదేళ్ళలో 11 శాతం మాత్రమే వృద్ధి చెందింది.

దేశం 1991లో సంస్కరణల బాట పట్టిన తర్వాత, ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పు తగినంత చోటుచేసుకోలేదని వీటన్నింటి బట్టి తెలుస్తోంది. తలసరి ఆదాయాలు దాదాపు ఐదు రెట్లు పెరిగినప్పటికీ, జీడీపీలో పరిశ్రమ వాటా అప్పటిలానే ఇప్పుడు కూడా ఒకటో వంతుగానే ఉంది. వ్యవసాయ రంగ వాటా కూడా క్షీణించింది. పంట దిగుబడులు ప్రపంచ ప్రమాణాల కన్నా తక్కువ స్థాయిలలో ఉన్నాయి.

సేవల రంగమే ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగంగా పరిణమించింది. అది చాలా వరకు, ఆర్థిక వ్యవస్థలో అవ్యవస్థీకృత భాగంగానే కొనసాగుతోంది. సరైన ఉద్యోగాలకు ప్రత్యామ్నాయంగా సత్వర సేవల రంగాన్ని చూపలేం.

ఉత్పాదకత పెంపుదల మూడు సంస్థాగత మార్పులపై ఆధారపడి ఉంది. వస్తూత్పత్తి రంగం గణనీయమైన రీతిలో పెద్దదిగా మారాలి. ఆర్థిక వ్యవస్థ మరింత నియతమైనదిగా మారాలి. పట్టణీకరణ వేగంగా సాగాలి. ఆర్థికవ్యవస్థ తగినంత వేగాన్ని పుంజుకోవడానికి చేయవలసింది చాలా ఉంది.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

ఆదివాసీ అస్తిత్వ ప్రకటన

ఆసియా ఖండంలోనే మేడారం జాతర అతి పెద్దదిగా పేరుగాంచింది. భక్తులకు కేవలం ఆధ్యాత్మిక అనుభూతినే కాకుండా, ఆదివాసీల ఘన చరిత్రను కళ్ళకు కట్టేలా సాగుతోంది. డోలు చప్పుళ్లు, కొమ్ము బూరల మోతలు, శివసత్తుల పూనకాలు, నిలువెత్తు బెల్లం మొక్కులతో ఒక సజీవ మ్యూజియంలా మేడారం మారింది.

చరిత్ర ఎప్పుడూ బలవంతుల పక్షమే ఉంటుంది. అణచివేతకు గురైన ఆదిమ వాసుల, బహుజనుల మూలాలు చెరపడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేటి తరుణంలో, మేడారంలో ఆదిమ జాతుల చరిత్రను పునర్లిఖించడానికి నడుం బిగించడం హర్షించదగ్గ విషయం. 'చరిత్రను మరిచిపోయేవారు చరిత్రను నిర్మించలేరు' అన్న అంబేడ్కర్ మాటలను స్మరిస్తూ, ఈ చరిత్ర నిర్మాణానికి పూనుకోవడం అత్యవసరం.

సమ్మక్క, సారక్క, పగిడిద్ద రాజు, జంపన్నల వీరగాథలు మనకు తెలుసు. కాకతీయ రాజుల అన్యాయానికి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం కోట్లాది మందికి స్ఫూర్తినిస్తోంది. అయితే, అక్షర జ్ఞానం లేని ఆదిమ తెగల చరిత్ర చాలావరకు కాలగర్భంలో కలిసిపోయింది. పాలకులు తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి వారి చరిత్రను మాత్రమే రాసుకుంటూ, ఆదివాసీలను తమ సంస్కృతి నుండి వేరు చేసే కుటిల ప్రయత్నాలు చేశారు. గూడాల్లోకి పరాయి దేవతలు, ప్రార్థనా మందిరాల రాక ఆదివాసులను వారి సొంత జీవన శైలి నుండి వేరు చేయడంలో భాగమే!

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాంస్కృతిక పునర్నిర్మాణం జరుగుతున్నా... ఆదిమ జాతుల ఆచారాలు, దైవాలపై అంతగా దృష్టి పెట్టలేదనే విమర్శ ఒకటి ఉంది. దశాబ్దాలుగా మేడారం అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, అధికారుల భవనాలకే పరిమితమైంది. ఇప్పుడు దానికి భిన్నంగా ఆదివాసీల చరిత్రను నిలబెట్టాలని అనుకోవడం అభినందనీయం. ఎవరి చరిత్రను వారే సమగ్రంగా, ప్రతిభావంతంగా వెలికి తీయగలరు. అందుకే ఆదివాసీ బిడ్డ అయిన సీతక్క చొరవతో ఈ చరిత్ర నిర్మాణానికి అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయి.

శాస్త్రీయత – సాధికారత

చరిత్రను నిలబెట్టేటప్పుడు దానికి పురావస్తు ఆధారాలు, జానపద సాహిత్య ఆధారాలను జోడించాలి. డి.డి. కోశాంబి చెప్పినట్టు గ్రామీణ దేవతల కథల నుండి చరిత్రను అర్థం చేసుకునే ప్రయత్నం ఇక్కడ జరగాలి. మేడారం ఉన్న జిల్లాలోనే కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఉన్నందున, అక్కడి పరిశోధకుల ద్వారా ఆదివాసీల చరిత్రను వెలికితీసి, దానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి. ఇది కేవలం పాత జ్ఞాపకాల నెమరువేత మాత్రమే కాదు, ఆధిపత్య శక్తులకు ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించడమే!

చరిత్రను కాపాడటంతో పాటు ఆదివాసుల హక్కులను అమలు చేయడంలోనూ తెలంగాణ ప్రభుత్వం అంతే శ్రద్ధ చూపాలి. ఐదవ షెడ్యూల్ ఏరియాలో చట్టాలు నిర్వీర్యమవుతున్నాయి. ఆదివాసీ ప్రాంతాల్లో స్వయంపాలనకు నిదర్శనమైన 'పెసా' గ్రామసభలు పాలకుల ప్రయోజనాల కోసం బలవంతపు సభలుగా మారు తున్నాయి. విద్యా, ఉపాధి రంగాల్లో ఆదివాసీల చట్టాలను రక్షించి నప్పుడే, ఈ సాంస్కృతిక ప్రయోగాలు నిజమని నమ్మగలం. సమ్మక్క–సారలమ్మల స్ఫూర్తితో హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీ సంఘాలు కూడా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.

– దిలీప్.వి । 'ఉపాధ్యాయ దర్శిని' సంపాదక వర్గ సభ్యులు
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్

సోషల్ టాక్

అడగండి

నా వయసు ఇప్పుడు యాభై ఆరేళ్లు. నాలో నటనాగ్ని చాలా బలంగా జ్వలిస్తూ ఉంది. నా 20 ఏళ్ల వయసులో కూడా ఈ స్థాయి అగ్ని ఉండి ఉంటే బాగుండేది. "నేను బాబీ డియోల్‌ని. దయచేసి నాకు పని ఇవ్వండి" అని అడగటంలో సిగ్గుపడవలసిందేమీ లేదు.

– బాబీ డియోల్, బాలీవుడ్ నటుడు

తప్పులు

మీరు ధైర్యంగా నిలబడలేనప్పుడు మోసగాళ్లు అవుతారు. ధైర్యంగా ఉండి, తప్పులు జరిగినా ఆ జీవితం గౌరవప్రదమైనది మాత్రమే కాదు, ఏమీ చేయకుండా గడిపిన జీవితం కంటే కూడా చాలా ప్రయోజనకరమైనది. ధైర్యంగా ఉండండి. తప్పులు జరిగితే జరగనివ్వండి.

– విక్రమ్ భట్, చిత్ర దర్శకుడు

నిశ్శబ్దం

జీవితంలో విరామాలు ఎంత ముఖ్యమైనవో నేను పెద్దయ్యాక గ్రహించాను. నిశ్శబ్దం... పాట కంటే బిగ్గరగా మాట్లాడగలదు. జీవితంలో ప్రతి దానికీ స్పందించనవసరం లేదని నాకు అర్థం చేయించింది కూడా పాటే! ఎప్పుడు నిశ్చలంగా ఉండాలో గానం నాకు నేర్పింది.

– ఆరతీ అంకలీకర్ టికేకర్, శాస్త్రీయ సంగీత గాయని

కెరీర్

స్థిరత్వానికి రెండు కోణాలు ఉన్నాయి. ఒకే కంపెనీలో శాశ్వతంగా ఉండిపోయే స్థిరత్వం ఒకటి. ఒక చోట స్థిరంగా ఉండకుండా, నిరంతరం ఒక కంపెనీలోంచి ఇంకో కంపెనీలోకి స్థిరంగా మారుతూ ఉండటం ఒకటి. ఇవి రెండూ కూడా మంచివే! దేనికీ ఎక్కువ ఆలోచించకండి.

– నవీన్ సెల్వదురై, ఇంటర్నెట్ ఆంట్రప్రెన్యూర్

లెర్నింగ్

గతంలో నైపుణ్యాలను పెంపొందించుకున్నాక కెరీర్‌ను ఏర్పరచుకునేవారు. ఇప్పుడు కెరీర్ కూడా ఒక నైపుణ్య అభ్యాస ప్రయాణం అయింది. కొత్త టెక్నాలజీల జీవితకాలం తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో మీకు 'తెలిసిన' దానికన్నా, 'నేర్చుకునే' దానికే విలువ ఎక్కువ.

– సి. విజయ కుమార్, హెచ్.సి.ఎల్. టెక్ సీఈవో

తప్పనప్పుడు..!

కీలకమైన నిర్ణయాలేవీ (1991 నాటి ఆర్థిక సంస్కరణల వంటివి) బోర్డు రూములలో ప్రణాళికాబద్ధంగా తీసుకున్నవి అయి వుండవు. తరచూ అవి గందరగోళ పరిస్థితులలో తోచిన ఆలోచనల్లా ఉంటాయి. ఆటను ఆడక తప్పని స్థితిలో అది మంచి విషయమే అవుతుంది.

– నంద కిశోర్ సింగ్, ఆర్థికవేత్త

ఆన్‌లైన్ ఎన్నికల్లో లోపాలు

ఇన్ బాక్స్

ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి (ఏపీ మెడికల్ కౌన్సిల్) ఎన్నికల నగారా 20 ఏళ్ల తర్వాత, ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు మోగింది. ఆన్‌లైన్ విధానంలో ఎన్నికల నిర్వహణకు పూనుకున్నామని అధికారులు చెబుతున్నారు. పాత పద్ధతిలో ఎన్నికలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా జరిగేవి. ఈ ఎన్నికలలో మొత్తం 55 వేల మంది పైచిలుకు వైద్యులు పాల్గొంటారు. మొత్తం 13 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అంటే ప్రతి ఓటరూ 13 మందిని ఎంచుకోవాల్సి ఉంటుంది. 2023లో తెలంగాణలో జరిగిన ఎన్నికలు '1978 మెడికల్ కౌన్సిల్ చట్టం' రూల్స్ ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా విజయవంతంగా నిష్పక్షపాతంగా జరిగాయి.

ఇప్పుడు ఆన్‌లైన్ పద్ధతిలో వెబ్ పేజీలో ముందు లాగిన్ కావాలి. తరువాత నమోదైన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. అప్పుడే ఓటు వేయాలి. ఈ విధానంపై సగటు వైద్య ఓటరుకు అనేక అనుమానాలు ఉన్నాయి. ఆన్‌లైన్ పద్ధతిపై ఎవరికి సంపూర్ణ అవగాహన లేకపోవడం ఇబ్బందికరంగా ఉంది. యాభై వేలకు మించి వైద్యులు ఒక్కసారిగా ఆ వెబ్‌సైట్ వాడితే అది క్రాష్ అయ్యే అవకాశం ఉంది. మనం ఎవరికైతే ఓటు వేశామో వారికే ఆ ఓటు నమోదైందని నిర్ధారించుకోవడం కుదరదు. కేవలం ఓటీపీ ద్వారా ఓటు నమోదు చేయడమంటే, సులభంగా ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ సేకరించి తమకు నచ్చినవారికి ఓటు చేసేయవచ్చు. ఆధార్ అనుసంధానంతో ఫేషియల్ రికగ్నిషన్ వంటి మల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ లేకపోతే ఎవరి ఓటు ఎవరు వేస్తున్నారు అన్నది అగమ్యగోచరమే. అలాగే ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నారా లేదా అనేది తెలుసుకోవడానికి పరిశీలకులను, ఇంకా ప్రతినిధులను నియమించుకోవడానికి అవకాశం ఉండదు. ఓటింగ్ ప్రక్రియ మొత్తం అంతర్జాలంతో అనుసంధానం అవ్వడం వల్ల వెబ్ హ్యాకింగ్, ఉద్దేశపూర్వక తారుమారులకు అవకాశం ఉంది. ఇంకో ఇబ్బంది ఏమిటంటే... ఎన్నికల అనంతరం అవసరాన్ని బట్టి రీకౌంటింగ్ చేయడం చాలా కష్టతరం అవ్వడం.

ఇలాంటి అనేక సమస్యలు ఉండటం వలనే అనేక దేశాలు చట్టబద్ధ సంస్థల ఎన్నికలలో ఆన్‌లైన్ విధానాన్ని పక్కన పెట్టాయి. బిహార్‌లో ఈ మధ్య స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రయోగాత్మకంగా మొబైల్ ఫోన్ అప్లికేషన్ ద్వారా ఓటింగ్ నిర్వహించారు. అందులో పైన తెలిపిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. వీటన్నిటి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలలో ఈ జాగ్రతలు తీసుకోవాలి. ఫిబ్రవరి 9న జరిగే పోలింగ్ నిష్పక్షపాతంగా జరగాలని వైద్యుల ఆశ.

– కట్టంరెడ్డి అనంత రూపేష్ రెడ్డి । సహాయ ఆచార్యులు, న్యాయ వైద్య శాస్త్రం – విష విజ్ఞాన శాస్త్రం, ప్రభుత్వ వైద్య కళాశాల, ఒంగోలు

పెరుగుతున్న సేంద్రియ సాగు

డేటా పాయింట్

సేంద్రియ సాగు మీద పరిశోధన చేసే 'ఎఫ్ఐబీఎల్' 2021 సర్వే ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 187 దేశాల్లో సేంద్రియ వ్యవసాయం సాగుతోంది. 7.23 కోట్ల హెక్టార్ల విస్తీర్ణంతో కనీసం 31 లక్షల మంది రైతులు ఇందులో భాగస్వాములవుతున్నారు.



సార్థకత

శుభములు నొందని చదువును / అభినయమున రాగ రసము నందని పాటల్
గుభ గుభలు లేని కూటమి / సభ మెచ్చని మాట లెల్ల జప్పన సుమతీ!

మంచిని చేకూర్చని చదువు; చక్కని అభినయం లేని, సంగీతబద్ధం కాని పాటలు; సందడి లేని కలయికలు; సభలో మెప్పు పొందని మాటలు నిస్సారమైనవి, నిరుపయోగమైనవి అంటాడు బద్దెన కవి. చదువు జ్ఞానాన్నివ్వాలి. శుభాన్ని ఇవ్వాలి. వినయాన్ని పెంపొందించాలి. దేనినైనా అర్థం చేసుకుంటూ చదవాలి. దైవస్తోత్రాలైనా, గ్రంథాలైనా అర్థం చేసుకుంటూ, స్పష్టంగా చదివితేనే సార్థకత. అర్థం తెలియని చదువు వ్యర్థం. లౌకిక విద్య మనిషికి ఎంత ముఖ్యమో, భగవంతుని తత్వాన్ని తెలుసుకునే విద్య ఇంకా చాలా ముఖ్యం. ప్రహ్లాదుడు 'చక్రహస్తుని ప్రకటించు చదువు, చదువు'అన్నాడు. అదే నిజమైన విద్య.

మంచి సాహిత్యం ఉన్న పాటకు చక్కని సంగీతం తోడు కావాలి. అప్పుడే ఆ పాట శ్రోతలను ఆనంద పరవశులను చేస్తుంది. ఆ పాటకు చక్కని అభినయం కూడా తోడైతే అది ఆ తరం వారినే కాదు భావితరాలనూ అలరిస్తుంది. శుభకార్యాలలో, విహార – వినోద యాత్రలలో అనేకమంది కలుస్తారు. ఆ కలయిక ఎంతో సందడిగా ఉండాలి. ఈ అనేకుల కలయిక ఆనందాన్ని పంచుతూ, చైతన్యవంతంగా చూడముచ్చటగా ఉన్నప్పుడే శుభ కార్యాలకు సార్థకత. సభ అనేది అనేక మంది పండితుల, జ్ఞానుల, వివేకవంతుల, సంగీతజ్ఞుల అద్భుత కూటమి. అటువంటి విద్వన్మండలిలో చక్కగా మాట్లాడాలి. మంచి పదాలను ఎన్నుకుని భావాలను స్పష్టంగా ప్రకటించాలి. మనం మాట్లాడే మాటలు సభలోని వారిని ఆలోచింపజేయాలి. అప్పుడే మన మాటతీరుకు విలువ, సార్థకత.

– డా॥ చెంగల్వ రామలక్ష్మి

సాక్షి ఎడిటోరియల్ పేజీ ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

గౌరవ వందనం స్వీకరిస్తున్న హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

సమష్టి కృషితోనే ప్రగతిశీల భారత్

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

ప్రగతిశీల భారత నిర్మాణానికి సమష్టి కృషి అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. సోమవారం రాష్ట్ర హైకోర్టు ఆవరణలో సీజే జస్టిస్ ఠాకూర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి మార్గదర్శి అని, న్యాయ వ్యవస్థకు వెలుగుదారి అని అభివర్ణించారు. వేగవంతమైన న్యాయం ప్రతి పౌరుడికి అందించేలా కృషి చేయడం న్యాయవ్యవస్థ ప్రధాన కర్తవ్యమని చెప్పారు. అంతకు ముందు అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, బార్ కౌన్సిల్ చైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. – సాక్షి, అమరావతి

మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ మోషేన్ రాజు

రాజ్యాంగం మహోన్నతమైనది

మండలి, అసెంబ్లీ, సచివాలయంలో గణతంత్ర వేడుకలు

రాజ్యాంగం మహోన్నతమైందని శాసన మండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్ రాజు పేర్కొన్నారు. రాష్ట్ర శాసన మండలి, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం ప్రాంగణాల్లో సోమవారం భారత గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. శాసన మండలి ఆవరణలో మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు, అసెంబ్లీ ప్రాంగణంలో సభాపతి అయ్యన్నపాత్రుడు, సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలిలో జరిగిన కార్యక్రమంలో కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ ప్రతిఒక్క పౌరుడూ రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. శాసన సభలో జరిగిన కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చట్టసభే ప్రజాసామ్య వ్యవస్థకు గుండె అని పేర్కొన్నారు. – సాక్షి, అమరావతి

బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉప లోకాయుక్త పి.రజని

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక గణతంత్రం

ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక గణతంత్రమని ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని చెప్పారు. సోమవారం లోకాయుక్తలో 77వ గణతంత్ర దిన వేడుకలు జరిగాయి. లోకాయుక్త ఆవరణలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. **హెచ్ఆర్సీలో..** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(హెచ్ఆర్సీ) కార్యాలయంలోనూ గణంత్ర వేడుకలు నిర్వహించారు. సెక్షన్ ఆఫీసర్ జి.సునీత జాతీయ జెండానును ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. – కర్నూలు(సెంట్రల్)

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈఎన్సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

వికసిత్ భారత్‌లో దేశ భద్రతకే ప్రాధాన్యం

తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

భారత నౌకాదళ సత్తా చాటి చెప్పేలా ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్-2026), మిలాన్ -2026 విన్యాసాలు నిర్వహిస్తామని తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా అన్నారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ ప్రధాన నేవల్ బేస్ ఐఎన్ఎస్ సర్కార్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈఎన్సీ చీఫ్ వైస్ అడ్మిరల్ భల్లా గార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ నౌకలు, సబ్‌మెరైన్లు, ఇతర నౌకాదళాలకు సంబంధించి 500 మందికిపైగా సిబ్బందితో కూడిన ప్లటూన్లు, 50 మంది సెరమోనియల్ గార్డులు, మార్చింగ్ కాంటిజెంట్లు నిర్వహించిన పరేడ్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా భల్లా మాట్లాడుతూ వికసిత్ భారత్‌లో దేశ భద్రతే నౌకాదళ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. –సాక్షి, విశాఖపట్నం

క్లుప్తంగా...

2027 నాటికి గగన్‌యాన్ ప్రయోగాలు

షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్

సూళ్లూరుపేట : గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఈ ఏడాది నుంచి ప్రారంభం కానున్న మూడు మానవ రహిత జీ-1, జీ-2, జీ-3 ప్రయోగాల అనంతరం 2027 నాటికి పూర్తి స్థాయి మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగాలు నిర్వహిస్తామని షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం అనంతరం సోమవారం ఆయన షార్‌లోని భాస్కర అతిథి భవనంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఏడాది దృష్టి అంతా గగన్‌యాన్ ప్రాజెక్టు పైనే ఉంటుందన్నారు. ఇందులో అన్‌క్రూడ్ మిషన్లతో జీ-1, జీ-2, జీ-3 ప్రయోగాలు నిర్వహించి దాని సామర్థ్యాన్ని నిర్ధారించుకున్న తరువాత మానవ సహిత అంతరిక్ష యాత్ర ఉంటుందని తెలిపారు. ఈ ఏడాదిలో 20-25 మిషన్లు చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఈ ఏడాది ప్రయోగాలు ఎక్కువగా వుండే అవకాశం వుంటుందని కూడా ఆయన తెలిపారు. జీఎస్ఎల్వీ ఎఫ్17 ప్రయోగాన్ని ఫిబ్రవరి, మార్చి నెలాఖరులోపు చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ రాకెట్ ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్)ను ప్రయోగిస్తున్నామని పద్మకుమార్ వెల్లడించారు.

రూ.26 వేల కారు అంటూ ఇన్‌స్టాలో పోస్టు

• తెలంగాణ

• ఇవ్వకపోవడంతో రాళ్లు విసిరిన జనం

మల్లాపూర్: కేవలం రూ.26 వేలకే కారు ఇస్తామని ఇన్‌స్ట్రాగామ్‌లో పోస్టు పెట్టి.. మొహం చాటేయడంతో ఆగ్రహించిన జనం ఓ కార్ల సంస్థపై రాళ్లు రువ్వారు. మల్లాపూర్‌లో జరిగిన ఈ సంఘటన వివరాలివి. నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ జనప్రియ సమీపాన.. ట్రస్ట్ కార్స్ నిర్వాహకుడు రోషన్ పాత కార్ల వ్యాపారి. రూ.26 వేలకే కారు ఇస్తానంటూ ఇన్‌స్ట్రాగామ్‌లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. దీంతో హైద్రాబాద్‌తో పాటు పలు జిల్లాల నుంచి దాదాపు 200 మంది మల్లాపూర్‌కు సోమవారం ఉదయమే తరలి వచ్చారు. కానీ నిర్వాహకులు రూ. 26 వేలకు కారు ఇవ్వకపోవడంతో జనం రాళ్లతో కార్లపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న నాచారం ఇన్‌స్పెక్టర్ ధనుంజయ సంఘటన స్థలానికి చేరుకుని జనాలను పంపించివేశారు. పాత కార్ల వ్యాపారి రోషన్‌ను అరెస్ట్ చేశారు.

కర్రిగుట్టల్లో మళ్లీ పేలిన మందుపాతరలు

ఎస్సైతో పాటు 11 మంది జవాన్లకు గాయాలు

చర్ల: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రిగుట్టల్లో ఆదివారం మందుపాతర పేలిన ఘటనలో ముగ్గురు జవాన్లు గాయపడగా, సోమవారం మరోసారి పేలిన మందుపాతరల ధాటికి ఎస్సైతో పాటు 11 మంది జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. కర్రిగుట్టల్లో మందుపాతరల ఏర్పాటు సమాచారంతో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయి. సోమవారం కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ఏర్పాటుచేసిన ప్రెజర్‌బాంబులను జవాన్లు తొక్కడంతో అవి పేలి కోబ్రా విభాగానికి చెందిన ఎస్సై రుద్రేశ్ సింగ్‌తో పాటు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) విభాగానికి చెందిన 10 మంది జవాన్లు గాయపడ్డారు.

స్వర్ణాంధ్ర సాధనకు పది సూత్రాలు

- పేదరిక నిర్మూలన ప్రభుత్వ ధ్యేయం..
- స్వచ్ఛాంధ్ర... సురక్షాంధ్రా లక్ష్యం
- వచ్చే ఏడాది జూన్‌కు వెలిగొండ, అదే ఏడాది డిసెంబర్ కల్లా పోలవరం పూర్తి
- తీర ప్రాంతంలో శరవేగంగా కొత్త పోర్టుల నిర్మాణం
- రిపబ్లిక్ డే వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు

గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

సాక్షి, అమరావతి: స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన కోసం పది సూత్రాల ప్రణాళికతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చెప్పారు. భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తోంన్నారు. 77వ గణతంత్ర దిన రాష్ట్ర స్థాయి వేడుకలను రాజధాని అమరావతి పరిధిలోని నేలపాడులో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల పరేడ్‌ను తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ రాజధాని అమరావతిలో తొలిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించడం ద్వారా ఈ గణతంత్ర వేడుకలు చారిత్రక ఘట్టంగా నిలిచాయన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన కోసం పేదరిక నిర్మూలన(జీరో పావర్టీ), ఉపాధి కల్పన-నైపుణ్యాభివృద్ధి, జనాభా నిర్వహణ-మానవ వనరుల అభివృద్ధి, నీటిభద్రత, రైతు-అగ్రిటెక్, లాజిస్టిక్స్-మౌలిక సదుపాయాలు, ఇంధనం-పరిశ్రమలు, ఏపీ బ్రాండ్, స్వచ్ఛాంధ్ర-సురక్షాంధ్ర, డీప్‌టెక్-స్మార్ట్ ఆంధ్రా వంటి పది సూత్రాలను ప్రభుత్వం నిర్దేశించుకుందని చెప్పారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకుందని గవర్నర్ తెలిపారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ టాయ్, సోలార్, డ్రోన్, స్పేస్, బల్క్ డ్రగ్ సిటీలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

2027 డిసెంబర్ కల్లా పోలవరం పూర్తి

పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ కల్లా పూర్తి చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని గవర్నర్ చెప్పారు. అదే ఏడాది జూన్ నాటికి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ పనులు పూర్తి చేసి, ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాలకు నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నదుల అనుసంధానం ద్వారా ప్రతి సాగు భూమికి నీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాయలసీమను దేశానికే హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. గుంతలు లేని రోడ్ల లక్ష్యంతో పనులు వేగవంతం చేశామన్నారు. జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తవుతుందని, రామాయపట్నం సహా 4 కొత్త పోర్టుల నిర్మాణం జరుతోందని అన్నారు. 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ క్యాపిటల్‌గా రాష్ట్రం ఎదుగుతుందన్నారు. 'మన మిత్ర' ద్వారా వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన..
మొదటి స్థానంలో సాంస్కృతిక శాఖ శకటం

గణతంత్ర వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వందేమాతరం రచించి 150 సంవత్సరాలైన అంశాన్ని ఇతివృత్తంగా తీసుకుని రూపొందించిన రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ బహుమతి లభించింది. మహిళా సంక్షేమం, పరిశ్రమల శాఖ శకటాలకు ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చాయి. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్‌కు మొదటి స్థానం, విశాఖపట్నం ఏపీఎస్పీ 16వ బెటాలియన్ రెండోస్థానం పొందాయి. కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్‌కు ప్రోత్సాహక బహుమతి లభించింది. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పతాక స్థాయికి దోపిడీ, అవినీతి

- 20 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలం
- మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ధ్వజం

దేశనాయకుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సాక్షి, అమరావతి: చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో పతాక స్థాయికి చేరిన భూదోపిడీ, దౌర్జన్యాలు, అవినీతితో ప్రజలు విసిగిపోయారని వైఎస్సార్‌సీపీ నేత శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలబడుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దిన వేడుకలు జరిగాయి. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పార్టీ నాయకులంతా మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, టీజేఆర్ సుధాకర్ బాబు, మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, నాయకులు కొమ్మూరి కనకారావు, జల్లా సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడారు. ఆయనేమన్నారంటే..

పేదల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం

రాజ్యాంగానికి విఘాతం కలిగిస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగంతో కూటమి నేతలు చెలరేగుతున్నారు. 20నెలల కాలంలోనే ప్రభుత్వంపై తీవ్ర ప్రజావ్యతిరేకత వచ్చింది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వ్యక్తిగత స్వార్థం, ప్రతిపక్షాలపై ద్వేషం, అధికారం ఉందనే అహంకారం, ఎల్లప్పుడూ తామే పదవుల్లో ఉండాలన్న ఆశతో కూటమి నాయకులు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. కొంతమంది పోలీసులు అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అమాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి వేధిస్తున్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆలోచనా స్ఫూర్తితో ఏర్పాటైన వైఎస్సార్‌సీపీ నిత్యం పేదల పక్షాన నిలబడి పోరాడుతోంది. అన్నివర్గాలకు అండగా నిలబడుతోంది.

జగన్ మళ్లీ సీఎం కావాలి

గత ఐదేళ్ల వైఎస్ జగన్ పాలన రాష్ట్రంలో కొత్త చరిత్ర సృష్టించింది. దేశంలో ఎవరూ చేయని విధంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనుభవశాలిని, విజనరీనని చెప్పుకునే చంద్రబాబు.. నాటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాల్సింది పోయి వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నారు. అందుకే ఈ ఆటవిక పాలనకు అంతం పలకాలి. జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ సంఘటితమై మరింత ఉత్సాహంగా పని చేయాలి.

గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడక

- ఆయనతో పచ్చి అబద్ధాలు మాట్లాడించిన చంద్రబాబు ప్రభుత్వం
- సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి?
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి: ప్రజలకిచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలమైన చంద్రబాబు కూటమి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సాక్షిగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో పచ్చి అబద్ధాలు మాట్లాడించిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడక అని ఆక్షేపించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో భారీ హామీలిచ్చిన టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న చంద్రబాబు రెండేళ్లు గడుస్తున్నా ఆ ఊసెత్తడం లేదని, నిరుద్యోగ భృతి ఊసేలేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను దారుణంగా మోసగించిన కూటమి ప్రభుత్వం రాజధాని కోసం నమ్మి భూములిచ్చిన అమరావతి రైతులకూ మొండిచేయి చూపించిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత సిలిండర్ సహా అన్ని పథకాల్లోనూ కోత పెట్టిన చంద్రబాబు పీ-4 పేరిట కొత్త డ్రామాకు తెరతీశారని చెప్పారు. 30 లక్షల మంది విద్యార్థుల తల్లులకు మొండిచేయి చూపారన్నారు. ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ ప్రజాధనం వృథా చేయడం తప్ప సాధించిందేమీ లేదన్నారు. రూ.3 లక్షల కోట్లు అప్పు చేసినా హామీల అమల్లో విఫలమైన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు.

అన్నీ సత్యదూరమైన మాటలే

కూటమి ప్రభుత్వం గవర్నర్‌తో అన్నీ సత్యదూరమైన మాటలే చెప్పించిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్టు ఆయనతో చెప్పించారని, కూటమి పాలనంతా అబద్ధాలతోనే సాగుతోందని ధ్వజమెత్తారు. కూటమి 20 నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులకు కనీస ప్రయోజనం లేదని మండిపడ్డారు. అమరావతిని నాశనం చేసింది చంద్రబాబేనని, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఇదంతా చేశారని మండిపడ్డారు. రాజధాని కోసం రైతులు వేలాది ఎకరాలు భూములిస్తే.. అవి సరిపోవన్నట్టు మళ్లీ మరో 40 వేల ఎకరాలు భూ సమీకరణ పేరుతో వారిని మోసం చేయడం తప్పు కాదా అని నిలదీశారు. భూములిచ్చిన పాపానికి న్యాయం జరగక టీడీపీ గ్రామసభల్లోనే రైతులు గుండె ఆగి చనిపోతున్నా పాలకులకు ఏం పట్టడం లేదన్నారు. రాజధాని నిర్మాణం పేరుతో దోచుకుంటున్నారన్నారు. తన పార్టీ కార్యకర్త చనిపోతే స్పెషల్ ఫ్లైట్లలో వచ్చి పరామర్శించిన పవన్‌కళ్యాణ్ ఆ కార్యకర్త కుటుంబానికి చేసిందేమీ లేదన్నారు. ఇన్సూరెన్స్ డబ్బులివ్వడానికి స్పెషల్ ఫ్లైట్‌లో వచ్చారని, కనీసం ఆ స్పెషల్ ఫ్లైట్ ఖర్చులు ఇచ్చినా ఆ కార్యకర్త కుటుంబం బాగుపడేదని చెప్పారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ తన శాఖలో తప్ప మిగతా అన్నిశాఖల్లోనూ వేలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహించడం తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు.

లోక్‌భవన్‌లో సందడిగా ఎట్ హోమ్

సాక్షి, అమరావతి : గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అధికారిక నివాసం లోక్‌భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమం సోమవారం సందడిగా సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు ఎట్ హోమ్ పేరిట గవర్నర్ తేనేటి విందు ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. దానిని కొనసాగిస్తూ విజయవాడ లోక్‌భవన్‌లో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం మొదలైంది. గవర్నర్ దంపతులతో పాటు సీఎం చంద్రబాబు దంపతులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దంపతులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ దంపతులు, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎంపీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఇతర ఉన్నతా ధికారులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో తెలుగు వెలుగులు

- ఆకట్టుకున్న ఎంఎం కీరవాణి వందేమాతరం గేయం ప్రదర్శన
- తొలిసారి కవాతు చేసిన తెలుగు రాష్ట్రాల ఎన్సీసీ క్యాడెట్లు

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ వేదికగా సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో తెలుగు కళాకారులు సాంస్కృతిక వెలుగులు విరజిమ్మారు. 'వివిధ తా మే ఏక్ తా' (భిన్నత్వంలో ఏకత్వం) నినాదంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఏపీ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, తమిళనాడు తదితర రాష్ట్రాలకు చెందిన మొత్తం 270 మంది కళాకారులు తమ సంప్రదాయ, జానపద వాయిద్యాలతో వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ పరేడ్ సాగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, రిపబ్లికే డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా సహా ఆహుతులందరినీ ఈ కవాతు విశేషంగా ఆకట్టుకుంది.

వందేమాతరం గీతానికి కీరవాణి కొత్త బాణీలు..

వందేమాతరం గీతం 150 ఏండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా.. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ గీతానికి కొత్త బాణీ స్వరపరిచారు. ఇది వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరేడ్ చివర్లో ఆయన సమకూర్చిన కొత్త బాణీలకు అనుగుణంగా 2,500 మంది కళాకారులు సంప్రదాయ నృత్యాలతో ప్రదర్శన చేశారు. ఇందులో తెలంగాణకు చెందిన ప్రముఖ ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి కళా బృందం సైతం తమదైన శైలిని ప్రదర్శించింది. అలాగే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన 133 మంది ఎన్సీసీ క్యాడెట్లు తొలిసారి కవాతు చేశారు.

వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలో గోవిందరాజ స్వామి ఉన్నత పాఠశాల, ఓరియంటల్ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా వెయ్యి అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం భవానీనగర్ మీదుగా కేటీ రోడ్డు నుంచి అన్నారావు సర్కిల్ వరకు జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్యకు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అవార్డు అందజేశారు. – తిరుపతి అర్బన్

సముద్ర గర్భంలో జాతీయ జెండా రెపరెపలు

సముద్ర తీరంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. రుషికొండ ఐటీ జంక్షన్ సమీపంలో గల డైవ్ అడ్డా ఆధ్వర్యంలో 15 అడుగుల సముద్ర గర్భంలో డైవ్ మాస్టర్ బాబీ, కె.ఎన్.విష్ణు, అర్జున్, స్కూబా డైవర్ సంతోష్ కనకాల జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ ఐక్యత, జాతీయ జెండా ప్రాముఖ్యత తెలిసేలా వినూత్నంగా జాతీయ జెండా ఎగురవేసినట్టు డైవ్ అడ్డా సీఈవో భద్రం రాసంశెట్టి తెలిపారు. – కొమ్మాది

• మేడారంలో మౌరి

ఎస్ఎస్ తాడ్వాయి: సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా మేడారంలో అరుదైన అంతర్జాతీయ సాంస్కృతిక దృశ్యం ఆవిష్కృతమైంది. న్యూజిలాండ్‌కు చెందిన మౌరి తెగ ప్రతినిధులు సోమవారం మేడారాన్ని సందర్శించారు. గద్దెల ప్రాంగణంలో తమ సంప్రదాయ నృత్యమైన హాకాను ప్రదర్శించారు. యుద్ధానికి సిద్ధమయ్యే వేళ మౌరి సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించేందుకు చేసే హాకా నృత్యం ప్రత్యేక ముఖాభినయాలు, శరీర చలనాలతో సాగింది. మంత్రి సీతక్క కళాకారులతో కలిసి నృత్యం చేశారు.

77వ గణతంత్ర వేడుకల సందర్భంగా సోమవారం ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ముఖ్య అతిథులు ఉర్సులా(ఎడమ), ఆంటోనియో కోస్టాతో ప్రధాని మోదీ

గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆహూతులను అలరించిన శకటాల ప్రదర్శనలు, సైనిక దళాల కవాతులు, విన్యాసాలు

గత మేలో పాక్ పీచమణచిన ఎస్‌-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, ఆకాశ్ నిఘా వ్యవస్థ తదితరాలతో ఆకట్టుకున్న ఆపరేషన్ సిందూర్ శకటం

ముఖ్య అతిథులు ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాండెర్ లెయన్‌తో కలిసి సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేడుకలకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

గణతంత్ర వేడుకల్లో ‘సిందూర’ స్ఫూర్తి!

కర్తవ్యపథ్‌లో ఘనంగా వేడుకలు • ప్రధాన ఆకర్షణగా సిందూర్ శకటం

- బ్రహ్మోస్ నుంచి సూర్యాస్త్ర దాకా అలరించిన ఆయుధ వ్యవస్థలు
- అమేయ సైనిక శక్తికి, యుద్ధ సన్నద్ధతకు అద్దం పట్టిన కవాతు
- సాంస్కృతిక వైవిధ్యానికి తార్కాణంగా నిలిచిన శకటాలు
- ముఖ్య అతిథులుగా ఈయూ సారథులు ఉర్సులా, కోస్టా
- వారిని సంప్రదాయ బగ్గీలో తోడ్కొని వచ్చిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ శకటం, ఆ పోరాటంలో పాక్ పీచమణచిన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలు, అతి శక్తిమంతమైన క్షిపణులు, కొత్త తరం యుద్ధ విమానాలు, సరికొత్త సైనిక విభాగాలు... ఇలా అమేయమైన భారత సైనిక శక్తిని 77వ గణతంత్ర దిన వేడుకలు కళ్లకు కట్టాయి. సిందూర్ థీమ్‌తో రూపొందిన భారత సైన్య శకటం అందరినీ ఆకట్టుకుంది. ఇక దేశీయంగా రూపొందించిన పలు ప్రళయ భీకర ఆయుధాలు ఆహూతులను ఆద్యంతం అలరించాయి. ముఖ్యంగా 150 ఏళ్ల వందే మాతరం థీమ్ ఉర్రూతలూగించింది. సోమవారం ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు ఇందుకు వేదికగా నిలిచాయి. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాండెర్ లెయన్ ఈసారి గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వారిని వెంటబెట్టుకుని సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేడుకలకు విచ్చేశారు. అనంతరం త్రివిధ దళాధిపతి హోదాలో సైనిక వందనం అందుకున్నారు. ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, త్రివిధ దళాధిపతులు, సైనిక, ప్రభుత్వ ఉన్నతాధికారులు వేడుకల్లో పాల్గొన్నారు. పలు రంగాల ప్రముఖులతో పాటు మొత్తం 10 వేల మందికి పైగా వేడుకలకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ‘సారే జహా సె అచ్ఛా’, ‘కదం కదం బఢాయె జా’వంటి దేశభక్తి గీతాలతో పాటు వందేమాతరం అందరిలోనూ స్ఫూర్తి నింపాయి. 90 నిమిషాల పాటు జరిగిన వేడుకలో 18 సైనిక దళాలు, 13 సైనిక బ్యాండ్లు అలరించాయి. వేడుక అనంతరం రాష్ట్రపతి ప్రత్యేక అతిథులతో పాటుగా గుర్రపు బగ్గీలోనే వెనుదిరగడం విశేషం.

సాయుధ పాటవం సాహో...

త్రివిధ దళాల సైనిక పాటవ ప్రదర్శనకు గణతంత్ర వేడుకలు వేదికగా నిలిచాయి. గణతంత్ర పరేడ్‌కు పరేడ్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ భవనీశ్ కుమార్ సారథ్యం వహించారు...

- బ్రహ్మోస్ సూపర్ సానిక్ క్షిపణులు, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, సూర్యాస్త్ర యూనివర్సల్ రాకెట్ లాంచింగ్ వ్యవస్థ, అర్జున్ యుద్ధ ట్యాంకు, ధనుష్ ఆర్లిటరీ గన్స్, దివ్యాస్త్ర బ్యాటరీ వంటివి అందరినీ అలరించాయి.
- 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ‘భిన్నత్వంలో ఏకత్వం’థీమ్ ఆకట్టుకుంది.
- స్వతంత్ర భారత చరిత్రలోనే తొలిసారిగా సైన్యం ‘యుద్ధ వ్యూహ అమరిక’ద్వారా తన పాటవాన్ని పూర్తిస్థాయిలో ప్రదర్శించడం విశేషం.
- ఆ క్రమంలో, గత మేలో పాక్ పీచమణచిన ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోషించిన క్షిపణులు, యుద్ధ విమానాలు, ఆయుధ వ్యవస్థలను కళ్లకు కడుతూ రూపొందించిన త్రివిధ దళాల శకటం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.
- ఇంటిగ్రేటెడ్ ఆపరేషనల్ సెంటర్, ఎస్‌–400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో శకటం ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. సిందూర్ ఆపరేషన్ వేళ బ్రహ్మోస్ క్షిపణులు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర వ్యవస్థలతో పాటు పాక్‌లోని కీలక నగరాల్లో ఎయిర్ బేస్‌లను నేలమట్టం చేయడం, ఎస్‌–400 డిఫెన్స్ వ్యవస్థలు పాక్‌దాడులను పూర్తిస్థాయిలో అడ్డుకోవడం తెలిసిందే.
- టీ–90 భీష్మ, అర్జున్ యుద్ధట్యాంకులు, బీఎంపీ–2 పదాతి దళ వాహనం, నాగ్ క్షిపణి వ్యవస్థ ముందు నడుస్తుండగా తేలికరకం అత్యాధునిక ధ్రువ్, అపాచీ ఏహెచ్‌–64ఈ, ప్రచండ్ హెలికాప్టర్లు వాటికి రక్షణగా సాగాయి. రోబోటిక్ శునకాలు, మానవరహిత యుద్ధ వాహనాలు వాటిని అనుసరించాయి.

జంగిల్ వారియర్ విన్యాసాలతో అలరిస్తున్న సీఆర్పీఎఫ్ దళాలు

డీఆర్‌డీవో రూపొందించిన నౌకా విధ్వంసక హైపర్‌సోనిక్ క్షిపణి ఎల్‌ఆర్‌-ఏఎస్‌హెచ్‌ఎం

- భారీ వాహనాలపై తరలివచ్చిన శక్తిబాణ్, దివ్యాస్త్ర తర్వాత తరపు అత్యాధునిక యుద్ధ సామర్థ్యానికి అద్దం పట్టాయి.
- కొత్తగా ఏర్పడిన భైరవ్ పదాతి దళ బెటాలియన్ కవాతు ఆకట్టుకుంది. సంప్రదాయ పదాతి దళం, ప్రత్యేక దళాల మేలుకలయికగా దీన్ని రూపొందించారు.
- నేవీ, వాయు సేన నుంచి 144 మంది చొప్పున యువ సిబ్బందితో జరిగిన కవాతులు అలరించాయి.
- క్రీస్తుపూర్వం ఐదో శతాబ్దికి చెందిన నావ థీమ్‌తో రూపొందించిన నావిక దళ శకటం ప్రధానాకర్షణగా నిలిచింది.
- డీఆర్‌డీఓ రూపొందించిన అత్యాధునిక హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్ ఎల్‌ఆర్‌–ఏఎస్‌హెచ్‌ఎంను అంతా ఆసక్తిగా తిలకించారు.
- సీఆర్పీఎఫ్, సశస్త్ర సీమాబల్ డేర్‌డెవిల్ మోటార్‌సైకిల్ రైడర్ బృందాల సంయుక్త విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
- ఇక ఆహూతులంతా ఆసక్తిగా ఎదురు చూసిన ఏరియల్ ఫ్లైపాస్ట్ విన్యాసాలు ఉర్రూతలూగించాయి. 29 విమానాలు ఇందులో పాల్గొన్నాయి. వాటిలో 16 యుద్ధ విమానాలు కాగా నాలుగు రవాణా విమానాలు, 9 హెలికాప్టర్లు.
- రాఫెల్, మిగ్‌–29, సెఖోయ్‌–30 జాగ్వార్ యుద్ధ విమానాలు ఆపరేషన్ సిందూర్‌ను తలపించేలా స్పియర్‌హెడ్ ఆకృతిలో ఒళ్లు గగ్గుర్పొడిచే విన్యాసాలు ప్రదర్శించాయి.
- కర్తవ్య పథ్‌లో కవాతు చేసిన 30 శకటాలు దేశ సాంస్కృతిక ఘనతకు, వైవిధ్యానికి అద్దం పట్టాయి. వీటిలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవి 17 కాగా, 19 కేంద్ర ప్రభుత్వ శాఖలు, త్రివిధ దళాలకు చెందినవి.

రక్షణ పాటవానికి అద్దం: మోదీ

గణతంత్ర వేడుకలు భారత రక్షణ పాటవానికి అద్దం పట్టాయని మోదీ పేర్కొన్నారు. మన సన్నద్ధతకు, సాంకేతిక సామర్థ్యానికి, పౌరుల భద్రత పట్ల తిరుగులేని చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచాయని ఎక్స్ పోస్టులో ఆయన హర్షం వెలిబుచ్చారు. ‘‘ఈ వేడుకల్లో ఈయూ అధినేతలకు ఆతిథ్యమివ్వడం భారత్‌కు గొప్ప గౌరవం. నానాటికీ బలపడుతున్న భారత్, ఈయూ బంధానికి ఇది అద్దం పట్టింది’’అన్నారు.

ఎన్నెన్నో ‘తొలి’ఘనతలు!

ఈ గణతంత్ర వేడుకలు పలు ‘తొలిసారి’ ఘనతలకు వేదికగా నిలిచాయి...

- కొత్తగా ఏర్పాటైన పదాతి దళ భైరవ్ లైట్ కమెండో బెటాలియన్, శక్తిబాణ్ రెజిమెంట్, సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ వ్యవస్థ వంటివెన్నో వీటిలో ఉన్నాయి. శక్తిబాణ్‌ను డ్రోన్, కౌంటర్ డ్రోన్ రెజిమెంట్‌గా తీర్చిదిద్దారు.
- రెండు మూపురాల బ్యాక్ట్రియన్ ఒంటెలు, జన్‌స్కార్ అశ్వాలు తొలిసారి పరేడ్‌లో పాలుపంచుకున్నాయి.
- 61వ అశ్వికదళ సభ్యులు కూడా తొలిసారి కవాతులో పాల్గొన్నారు.
- లద్దాఖ్, డోగ్రా, అరుణాచల్, కుమాయూన్, ఘఢ్వాల్, సిక్కిం స్కౌట్స్ సభ్యులతో కూడిన మిశ్రమ స్కౌట్స్ దళం కూడా సైనిక దుస్తుల్లో తొలిసారిగా అలరించింది.
- డీఆర్‌డీవో రూపొందించిన నౌకా విధ్వంసక హైపర్‌సోనిక్ క్షిపణి ఎల్‌ఆర్‌–ఏఎస్‌హెచ్‌ఎం కూడా తొలిసారి పరేడ్‌లో పాల్గొంది.
- రీమౌంట్ వెటర్నరీ కార్ప్స్ తరఫున సైనిక శునకాలు, డేగలు కూడా ఈసారి పరేడ్‌లో భాగస్వాములు కావడం విశేషం.
- సుదర్శన చక్ర ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో సాగిన కవాతుకు మహిళా సైనికాధికారి సారథ్యం వహించారు.

ఈయూ సైనిక దళాలు

ఈసారి గణతంత్ర కవాతులో యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనిక దళాలు కూడా పాల్గొనడం విశేషం. ఈయూ సైనిక పతాకతో పాటు ఆపరేషన్ అట్లాంటా, ఆస్పైడెస్ నేవీ ఆపరేషన్ల తాలూకు పతకాలతో అలరించాయి. యూరప్ బయట ఇలాంటి వేడుకల్లో ఈయూ దళాలు పాల్గొనడం ఇదే తొలిసారి!

నారీ శక్తిని చాటిన సిమ్రన్

సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సిమ్రన్ బాల ఈసారి గణతంత్ర పరేడ్‌లో నారీ శక్తికి ప్రతీకగా నిలిచారు. పూర్తిగా పురుషులతో కూడిన 147 మంది సభ్యుల సీఆర్పీఎఫ్ దళానికి ఆమె సారథ్యం వహించి చరిత్ర సృష్టించారు. ‘దేశ్ కే హమ్ రక్షక్’గీతం నేపథ్యంలో విన్పిస్తుండగా ఆమె నాయకత్వంలో సీఆర్పీఎఫ్ దళం కవాతు సాగింది. గణతంత్ర వేడుకల్లో పూర్తిగా పురుషులతో కూడిన సైనిక దళానికి మహిళా ఆఫీసర్ నాయకత్వం వహించడం ఇదే తొలిసారి. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాకు చెందిన 26 ఏళ్ల సిమ్రన్ గతేడాదే సీఆర్పీఎఫ్‌లో చేరారు. ఆ జిల్లా నుంచి ఆఫీసర్ హోదాలో అందులో చేరిన తొలి మహిళ కూడా ఆమే కావడం విశేషం. సిమ్రన్ స్వగ్రామం నౌషేరా నియంత్రణ రేఖకు కేవలం 11 కి.మీ. దూరంలోనే ఉంటుంది. ఆమె తాత కూడా సైన్యంలో పని చేశారు.

ఆకట్టుకున్న మోదీ తలపాగా

గణతంత్ర వేడుకల్లో ప్రతిసారి మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఆకర్షణీయమైన తలపాగా అందరినీ ఆకట్టుకుంది. ఈసారి ఆయన బంగారు జరీతో నేసిన నెమలీక ముద్రలతో కూడిన ముదురు ఎరుపు రంగు, పసుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన తలపాగా ధరించారు. ముదురు నీలం, తెలుపు రంగుల కుర్తా పైజామా, తేల నీలం రంగు హాఫ్ జాకెట్ ధరించారు. పదేళ్లకు పైగా పంద్రాగస్టు, గణతంత్ర వేడుకల్లో మోదీ రంగుల తలపాగాలు ధరిస్తూ వస్తుండటం తెలిసిందే. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయన్ కూడా భారత సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోయారు. సాధారణ ప్యాంటు, సూటుకు బదులుగా ఆమె ముదురు ఎరుపు, బంగారు రంగులతో కూడిన పట్టు బంద్‌గలా ధరించారు.

నదుల పేర్లు

ఈసారి గణతంత్ర వేడుకల్లో ఆహూతుల కోసం ఏర్పాటు చేసిన ఎన్‌క్లోజర్లకు ఈసారి వీవీఐపీ, వీఐపీ వంటి పేర్లకు బదులుగా నదుల పేర్లు పెట్టడం విశేషం. బియాస్, బ్రహ్మపుత్ర, చంబల్, చీనాబ్, గండక్, గంగా, ఘగ్రా, గోదావరి, సింధు, జీలం, కావేరి, కోసీ, కృష్ణ, మహానది, నర్మద, పెన్నా, పెరియార్, రావి, సోన్, సట్లెజ్, తీస్తా, వైగై, యమున పేర్లతో ఎన్‌క్లోజర్లను రూపొందించారు. జనవరి 29న రాష్ట్రపతి కార్యాలయంలో జరిగే బీటింగ్ రిట్రీట్ వేడుకకు కూడా ఆహూతుల ఎన్‌క్లోజర్లకు వినూత్నంగా వేణువు, డమరుకం, ఎక్‌తారా, మృదంగం, నగాడా, పఖావజ్, సంతూర్, సారంగి, సరోద్, షెహనాయ్, సితార్, తబలా, వీణ వంటి భారత సంప్రదాయ సంగీత వాయిద్యాల పేర్లు పెట్టనున్నారు.

వందేమాతరం స్ఫూర్తి

ఈసారి వేడుకల్లో వందేమాతరం థీమ్ ప్రధానాకర్షణగా నిలిచింది. ఆ గేయంలోని తొలి చరణాలకు అద్దం పట్టే తేజేంద్రకుమార్ మిత్రా వంటి కళాకారుల పురాతన పెయింటింగుల నమూనాలను ఆహూతుల ఎన్‌క్లోజర్లపై ప్రదర్శించారు. జాతీయోద్యమంలో దేశమంతటా స్ఫూర్తి నింపిన ఈ గేయ రచనకు ఈ సంవత్సరమే 150 ఏళ్లు నిండటం తెలిసిందే. ఆ సందర్భంగా ‘150 ఏళ్ల వందేమాతరం’థీమ్‌కు గణతంత్ర వేడుకల్లో ప్రాధాన్యం దక్కింది. ఆహ్వానపత్రికల నుంచి పరేడ్ల దాకా అన్నింట్లోనూ వందేమాతరం లోగో దర్శనమిచ్చింది.

మనది చారిత్రక బంధం: ట్రంప్

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా పరిఢవిల్లుతున్న భారత్, అమెరికాలు చారిత్రక బంధాన్ని పంచుకుంటున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత్‌కు ఆయన సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పంపిన సందేశాన్ని ఢిల్లీలోని అమెరికా ఎంబసీ తన సామాజిక మాధ్యమ ఖాతాలో పోస్ట్‌చేసింది. ‘‘77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భారతీయులకు, భారత ప్రభుత్వానికి అమెరికా ప్రజల తరఫున నా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యదేశాలుగా పరిఢవిల్లుతున్న మన రెండు దేశాల మధ్య చరిత్రాత్మక బంధం పెనవేసుకుపోయింది’’అని ట్రంప్ అన్నారు. భారతీయుల హెచ్‌–1బీ వీసా దరఖాస్తులు, స్టాంపింగ్ ప్రక్రియ ఆలస్యమవడం, రష్యా నుంచి ముడి చమురును కొంటోందన్న ఆగ్రహంతో భారత్‌పై 25 శాతం టారిఫ్ మోపడం వంటి పరిణామాల నడుమ ట్రంప్ భారత్‌ను పొగుడుతూ రిపబ్లిక్‌డే సందేశం పంపడం గమనార్హం.

ట్రంప్‌కే ఇష్టం లేదు!

- వాన్స్, నవారోకు కూడా
- భారత్‌తో ఒప్పందంపై రిపబ్లికన్ సెనేటర్ క్రుజ్ వ్యాఖ్యలు
- వెలుగులోకి ప్రైవేట్ సంభాషణల టేప్

వాషింగ్టన్: భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కే ఇష్టం లేదంటూ టెక్సాస్ సెనేటర్ టెడ్ క్రుజ్ బాంబు పేల్చారు. ఆయన అధికార రిపబ్లికన్ పార్టీ నేతే కావడం విశేషం! అంతేగాక ఈ విషయమై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారోలది కూడా అదే వైఖరి అని ఆయన చెప్పుకొచ్చారు. పార్టీకి విరాళాలిచ్చే దాతలతో భేటీ సందర్భంగా క్రుజ్ చేసినట్టు చెబుతున్న వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో టేపులు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. 2025 జూన్ నాటి ఆ టేపులను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన మీడియా సంస్థ ఆక్సియోస్ తాజాగా ఈ మేరకు కథనం వెలువరించింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చాలాకాలంగా పెండింగ్‌లోనే ఉన్న విషయం తెలిసిందే. దానిపై ఇరుదేశాల నడుమ అత్యున్నతాధికారుల స్థాయిలో పలు దఫాలుగా చర్చలు జరిగినా తుది నిర్ణయం, ఒప్పందం మాత్రం ఇప్పటికీ జరగలేదు. ట్రంప్ భేషజాలకు పోవడం వల్లే ఈ ఒప్పందం ఆగిపోయిందనే అర్థంలో అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ ఇటీవలే వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ‘‘నిజానికి ఆ ఒప్పందం ఎప్పుడో దాదాపుగా తుదిరూపునకు వచ్చింది. అయితే దానికోసం ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా తనతో ఫోన్లో మాట్లాడాలని ట్రంప్ ఆశించారు. అలా జరగకపోవడం వల్లే ఒప్పందాన్ని పక్కన పెట్టారు’’అని లుట్నిక్ చెప్పుకొచ్చారు. క్రుజ్ వ్యాఖ్యలు కూడా దాన్ని బలపరిచేలానే ఉండటం విశేషం. భారత్‌పై ట్రంప్ అత్యధికంగా 50 శాతం టారిఫ్‌లు వేయడం, దాంతో ఇరుదేశాల నడుమ ఉద్రిక్తత నెలకొనడం తెలిసిందే. అమెరికాతో సంబంధాలు కూడా కొంతకాలంగా తిరోగమన బాట పట్టాయి.

టారిఫ్‌లతో ట్రంప్ పదవికే ఎసరు

ఆడియో టేపుల ప్రకారం, భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరకపోవడానికి కారణం ఎవరని ఒక దాత క్రుజ్‌ను అడిగారు. ‘నవారో, వాన్స్. కొన్నిసార్లు ట్రంప్ కూడా’’అని ఆయన బదులిచ్చారు. ప్రపంచ దేశాలపై ట్రంప్ గతేడాది ఏప్రిల్‌లో ఎడాపెడా టారిఫ్‌లు విధించడం తెలిసిందే. అది సరికాదని, వాటిని వెనక్కు తీసుకోవాలని ఎంత నచ్చజెప్పినా ఆయన వినలేదని క్రుజ్ చెప్పారు. ‘‘పలువురు సెనేటర్లు ఈ విషయమై ట్రంప్‌కు ఫోన్ చేసి అర్ధరాత్రి దాకా సుదీర్ఘంగా మాట్లాడాం. కానీ ఆయన మా మాట వినిపించుకోలేదు. పైగా మాపై తిట్లకు లంకించుకున్నారు. నన్నైతే బూతులు తిట్టారు’’అంటూ వాపోయారు. ట్రంప్ టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థనే భారీగా దెబ్బ తీస్తాయని, అంతిమంగా ఆయన పదవీచ్యుతికి దారితీసినా ఆశ్చర్యం లేదని క్రుజ్ అన్నారు. అంతేగాక రానున్న మిడ్ టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఓటమి కూడా తప్పకపోవచ్చని అంచనా వేశారు. ఆ తర్వాత రెండేళ్లపాటూ ట్రంప్ మెడపై నిత్యం పదవీచ్యుతి కత్తి వేలాడుతూనే ఉంటుందన్నారు.

నాకు జీవితకాల గౌరవం!

గణతంత్ర వేడుకల్లో పాల్గొనడంపై ఉర్సులా

న్యూఢిల్లీ: పలు రంగాల్లో భారత్ సాధిస్తున్న అద్భుత విజయాలు ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా, ప్రగతిశీలంగా, సురక్షితంగా తీర్చిదిద్దుతాయని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయన్ పేర్కొన్నారు. తద్వారా అన్ని దేశాలూ ఎంతగానో లబ్ధి పొందుతాయని ఆమె అన్నారు. కర్తవ్యపథ్ వేదికగా భారత గణతంత్ర ఉత్సవాలను తిలకించడాన్ని అద్భుత అనుభూతిగా అభివర్ణించారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో పాటు ఉర్సులా సోమవారం గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం తెలిసిందే. ఆ అనుభూతిని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ‘‘నాకు నిజంగా జీవితకాల గౌరవమిది. గణతంత్ర వేడుకల్లో ఈయూ పతాకం, మా సైనిక కూటమికి చెందిన పతాకాలు రెపరెపలాడాయి. భారత్‌తో ఈయూ సమాఖ్య నడుమ నానాటికీ బలపడుతున్న రక్షణ బంధానికి అవి తార్కాణం. మంగళవారం కుదిరే భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందాలతో ఆ బంధం మరింత బలోపేతం కానుంది’’అని ఎక్స్ పోస్టులో ఉర్సులా ఆశాభావం వెలిబుచ్చారు. ఈయూ నేతలు గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ వేడుకలకు మోదీ సర్కారు ఏటా విదేశీ నేతలను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తూ వస్తోంది.

భారత్, ఈయూ చారిత్రక వాణిజ్య డీల్

నేడు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలితో ప్రధాని మోదీ భేటీ

- యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతోనూ చర్చలు
- తర్వాత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ: ఐరోపా దేశాల ఉత్పత్తులను భారతీయ వినియోగదారులకు చవగ్గా అందించే లక్ష్యంతో యూరోపియన్ యూనియన్‌తో భారత్ చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలతో ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం భేటీ తర్వాత అధికారికంగా ఎఫ్‌టీఏ ఒప్పందాన్ని ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఒప్పందానికి సంబంధించి ఉన్నతాధికారుల స్థాయి చర్చలు సోమవారం ముగిశాయని భారత వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ప్రకటించారు. అయితే చర్చలు విజయవంతమయ్యాయని మంగళవారం అధికారికంగా భారత్–ఈయూ సదస్సులో అగ్రనేతలు ప్రకటించనున్నారు. ఉర్సులా, యూరోపియన్ యూనియన్ వాణిజ్య, ఆర్థిక భద్రతా విభాగ కమిషనర్ మారోస్ సెకోవిక్‌లతో ప్రధాని మోదీ విస్తృతస్థాయి చర్చల తర్వాత ఒప్పంద వివరాలను బహిర్గతం చేయనున్నట్లు తెలుస్తోంది. ముడి వస్త్రాలు, తోలు, దుస్తులు, పాదరక్షలు, రత్నాలు, వజ్రాభరణాలు, కార్లు, వైన్ తయారీ పరిశ్రమల ఉత్పత్తులపై ఈయూ టారిఫ్‌లను పూర్తిగా తొలగించాలని భారత్ మొదట్నుంచీ డిమాండ్‌చేస్తోంది. ఈ మేరకు ఈయూ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాణిజ్యం, రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, భూఅయస్కాంతాల వెలికితీత సంబంధ సంక్లిష్టమైన సాంకేతికతలు సహా పలు అంశాలపై ఒప్పందం కుదిరినట్లు సమాచారం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఈయూలోని 27 సభ్యదేశాలతో భారత్ మరింత విస్తృతమైన రక్షణ, భద్రత సహకారం ఉండేలా భద్రత, రక్షణ ఒప్పందం(ఎస్‌డీపీ) కుదుర్చుకోనున్నారు. ఎఫ్‌టీఏను ప్రకటించక ముందే రక్షణ ప్రణాళికా చట్రం, వ్యూహాత్మక ఎజెండాలను ఆవిష్కరించనున్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) ఒప్పందం కుదిరాక యూరోపియన్ యూనియన్‌లోని ‘సెక్యూరిటీ యాక్షన్ ఫర్ యూరప్(సేఫ్) కార్యక్రమంలో భారతీయ సంస్థలు చేరతాయి. తద్వారా యూరప్ మార్కెట్లోకి భారతీయ కంపెనీలు అడుగుపెడతాయి. దీంతోపాటు పారిశ్రామిక రక్షణ సహకారం బలోపేతం లక్ష్యంగా సెక్యూరిటీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అగ్రిమెంట్(ఎస్‌ఓఐఏ)ను కుదుర్చుకోనున్నారు. భారతీయ కార్మికులను యూరప్‌లో అవకాశాలు పెంచేలా అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకోనున్నారు.

లగ్జరీ కార్లపై టారిఫ్ తగ్గే చాన్స్..

తమ విలాసవంత కార్లపై టారిఫ్‌ను భారత్ తగ్గించాలని ఈయూ దేశాలు కోరుతున్నాయి. దీంతో ఇరువైపులా డిమాండ్లు ఏమేరకు నెరవేరనున్నాయో మంగళవారంతో తేలిపోనుంది. మరోవైపు సేవా రంగంలోనూ ఉదారవాద నిర్ణయాలను తీసుకోనున్నారు. అయితే యూరప్‌కు చెందిన లగ్జరీ కార్లపై దిగుమతి సుంకాన్ని భారీగా తగ్గించాలని భారత్ భావిస్తోందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం లగ్జరీ కార్లపై 110 శాతం టారిఫ్ విధిస్తుండగా ఇకపై కేవలం 40 శాతం టారిఫ్ విధించనున్నట్లు తెలుస్తోంది. దీంతో భారత్‌లో లగ్జరీ కార్ల సెగ్మెంట్ విపరీతంగా విస్తరించనుంది. ప్రస్తుతం కార్ల మార్కెట్లో విలాసవంత కార్ల మార్కెట్ కేవలం ఒక శాతం ఉండటం గమనార్హం. ఈ సెగ్మెంట్ వృద్ధికి విపరీతమైన అవకాశాలు ఉన్నాయి. 15 వేల యూరోల(రూ.16 లక్షలు) కంటే ధర ఎక్కువుండే కార్లకే ఈ తగ్గింపు వర్తింపజేయాలని యోచిస్తున్నారు. దీంతో ఫోక్స్‌వ్యాగన్, మెర్సిడెజ్‌బెంజ్, బీఎండబ్ల్యూ కార్ల మార్కెట్ మరింత విస్తృతంకానుంది. భవిష్యత్తులో ఈ 40 శాతం టారిఫ్‌లను 10 శాతం స్థాయికి తగ్గిస్తారని తెలుస్తోంది.

136.53 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం..

ప్రస్తుతం ఈయూ మద్యం ఉత్పత్తులపై భారత్ 100–125 శాతం టారిఫ్ విధిస్తోంది. ఈయూ ఆటోమొబైల్ విడిభాగాలపై భారత్ 35.5 శాతం, ప్లాస్టిక్‌లపై 10.4 శాతం, రసాయనాలు, ఫార్మాసూటికల్స్‌పై 9.9 శాతం టారిఫ్ విధిస్తోంది. ఎఫ్‌టీఏ అమల్లోకి వచ్చాక ఇన్నాళ్లూ ఇరువైపులా వాణిజ్యం జరిగే వస్తూత్పత్తుల్లో 90 శాతం ఉత్పత్తులపై టారిఫ్‌ను భారీగా తగ్గించడమో లేదా పూర్తిగా తొలగించడమో చేయాలి. అయితే తమ బీఫ్, చక్కెర, బియ్యం మార్కెట్ల రక్షణకు ఈయూ ప్రాధాన్యతనిస్తోంది. భారత్ తమ పాడి ఉత్పత్తులు, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు భారత్ పాటుపడుతోంది. ప్రస్తుతం ఈయూ దేశాలతో భారత ద్వైపాక్షిక వాణిజ్యం 2024–25 ఆర్థికసంవత్సరంలో 136.53 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇందులో భారత్ నుంచి 75.85 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు ఉండగా భారత్‌కు 60.68 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులు ఉన్నాయి. 2024–25లో భారత్ 15.17 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులును సాధించింది. భారత ఎగుమతుల్లో ఈయూ దేశాలకు 17 శాతం వస్తూత్పత్తులు వెళ్తున్నాయి.

సందడిగా ‘ఎట్ హోం’

విశిష్ట అతిథులకు రాష్ట్రపతి విందు

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి నిలయంలో ‘ఎట్ హోం’కార్యక్రమం సోమవారం సందడిగా జరిగింది. గణతంత్ర వేడుకల్లో విశిష్ట అతిథులుగా పాల్గొన్న యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాండెర్ లెయన్ తదితరులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఘనంగా విందు ఇచ్చారు. ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ తదితరులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విందులో ఈశాన్య భారతానికి చెందిన రకరకాల వంటకాలు ఆహూతులను అలరించాయి. ఈశాన్య సంప్రదాయానికి అద్దం పట్టే పలు సాంస్కృతిక కళారూపాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. వాటిని అతిథులు ఎంతగానో ఆస్వాదించినట్టు రాష్ట్రపతి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ముఖ్య అతిథులతో కలిసి ఈశాన్య కళాకారులతో ముర్ము, రాధాకృష్ణన్, మోదీ ఈ సందర్భంగా ఫొటోలకు పోజులిచ్చారు.

ఖర్గే, రాహుల్‌కు మూడో వరుసా?

కాంగ్రెస్ నేతల మండిపాటు

- గణతంత్ర వేడుకల్లో సీట్ల వివాదం

న్యూఢిల్లీ: గణతంత్ర వేడుకలు ప్రొటోకాల్ రగడకు వేదికయ్యాయి. విపక్ష నేతలకు వెనక వరుసల్లో సీట్లు కేటాయించడం వివాదానికి దారితీసింది. సోమవారం కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీకి మూడో వరుసలో స్థానం కల్పించారు. లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలైన వారిద్దరినీ మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. వారు మూడో వరుసలో కూర్చున్న ఫొటోలను ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ నేతలకు సీట్ల కేటాయింపులో వివక్ష ఎందుకని నిలదీశారు. ఇవి చిల్లర చేష్టలంటూ మండిపడ్డారు. మోదీ సర్కారు ఆత్మన్యూనతకు ఈ ఉదంతం నిదర్శనమని రణ్‌దీప్ సుర్జేవాలా తదితరులు విమర్శించారు. యూపీఏ హయాంలో బీజేపీకి చెందిన విపక్ష నేత ఎల్‌కే అద్వాణీకి తొలి వరుసలోనే స్థానం దక్కేదని వారు గుర్తు చేశారు. అయితే వేడుకలు ప్రారంభమైన కాసేపటికి ఖర్గే మొదటి వరుసలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పక్క సీటుకు మారారు. కాంగ్రెస్ విమర్శల్లో అహంకారమే తప్ప మరేమీ లేదంటూ బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనేవాలా ఎదురుదాడికి దిగారు.

సాక్షి
గుంటూరు
మంగళవారం । 27 । జనవరి । 2026

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 547.30 అడుగులకు చేరింది. కుడి కాలువకు 10,000, ఎడమ కాలువకు 7,601 క్యూసెక్కులు వదిలారు.



పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి దిగువకు 2900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 37.2310 టీఎంసీలు.



108 రకాలతో సారె

సత్తెనపల్లి: పట్టణంలోని పద్మశాలిపేటలో ఉన్న శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామి ఆలయంలో సోమవారం శ్రీ భద్రావతిదేవికి భక్తులు 108 రకాలతో సారె సమర్పించారు.

న్యూస్‌రీల్

జిల్లా కోర్టులో గణతంత్ర వేడుకలు

గుంటూరు లీగల్: జిల్లా కోర్టు ప్రాంగణంలో గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంగలశెట్టి శివసూర్యనారాయణ, జనరల్ సెక్రెటరీ మోతుకూరి శ్రీనివాసరావు, ట్రెజరర్ గూడూరి అశోక్‌కుమార్, ఈసీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

ఐజీ కార్యాలయ ఆవరణలో వేడుకలు

నగరంపాలెం: గుంటూరు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఐజీ మిఠాయిలు అందించారు. కార్యక్రమంలో కార్యాలయపు మేనేజర్ హిమంత్‌రావు, సీఐ (ఎల్/ఓ) వినోద్‌కుమార్, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నందివెలుగు సర్పంచ్‌కు అవార్డు

తెనాలి: తెనాలి రూరల్ మండలం నందివెలుగు గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల వెంకట నాగపవన్ కుమార్ ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో అవార్డును అందుకున్నారు. నందివెలుగు గ్రామ అభివృద్ధికి చేసిన కృషికిగాను కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. పురస్కార స్వీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందుకున్న నాగపవన్‌కుమార్, సతీసమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాలలో అవార్డు స్వీకరించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

విజయకీలాద్రిపై వార్షిక బ్రహ్మోత్సవాలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణం సీతానగరంలోని విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం హంసవాహన సేవ, పెరుమాళ్ల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం త్రిదండి చిన్నజీయర్ స్వామి, అహోబిల రామానుజ జీయర్‌స్వామి, దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గరుడ వాహనంపై విజయకీలాద్రి గిరి పరిక్రమణను వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా కల్యాణోత్సవాలు

పిడుగురాళ్ల: మాచవరం మండలం మోర్జంపాడు గ్రామంలో వేంచేసియున్న లక్ష్మీ నరసింహస్వామి 70వ కల్యాణ మహోత్సవం, తిరునాళ్ల కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 5 గంటల నుంచి స్వామి వారికి పంచామృతాభిషేకాలు చేశారు. ప్రత్యేక అలంకరణను ఆలయ అధ్యక్షుడు హంసావత్తు రామునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామిని ఉగ్రనరసింహునిగా అలకరిస్తారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్త బృందంచే పోలు సేవ కార్యక్రమం నిర్వహించనున్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి చర్యలు

- గణతంత్ర దిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా
- గుంటూరులో నామమాత్రంగా ఉత్సవాలు
- కనిపించని శకటాలు, స్టాళ్లు
- తాగునీరు కూడా లేక చిన్నారులకు అవస్థలు

జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

గణతంత్ర దిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

సాక్షి ప్రతినిధి, గుంటూరు/ గుంటూరు వెస్ట్: జిల్లా సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపూర్వ త్యాగాలు, సేవలు చిరస్మరణీయం అన్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వనరుల సమర్థ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ వంటి పది ముఖ్య సూత్రాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు, పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు వివరించారు. రెవెన్యూ క్లినిక్ అనే కొత్త ఒరవడిని తీసుకువచ్చి భూ సంబంధిత సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించడానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కృషి జరుగుతోందన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జలవనరుల శాఖ ద్వారా ఈ ఖరీఫ్ సీజనులో 2.11 లక్షల ఎకరాల ఆయకట్టుకు 24 టీఎంసీల సాగునీరు విడుదల చేశామని తెలిపారు. గుంటూరు చానెల్ పొడిగింపు పనులకు రూ.274.53 కోట్ల పరిపాలన ఆమోదం లభించి, భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. డీసీహెచ్ఎస్ సెకండరీ హెల్త్ ద్వారా జిల్లా వైద్యశాలలో రూ.47 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్ ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుందని చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జాతీయ సరస్ మేళా ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు జాతీయ స్థాయి మార్కెట్ లభించి సుమారుగా రూ.25 కోట్లకు పైగా విక్రయాలు జరిగాయన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుత జనాభాకు అవసరమైన 72 ఎంఎల్‌డీ సమగ్ర త్రాగునీటి సరఫరా కోసం రూ.393.74 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర అభివృద్ధి కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,234.73 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

ఏర్పాట్లు అంతంతే

గణతంత్ర దినోత్సవంలో అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపించింది. సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కనీస ఏర్పాట్లు చేయలేదు. అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు అధిక ప్రాధాన్యతనిచ్చి జిల్లా ప్రధాన కేంద్రంలో జరిగిన వేడుకలను విస్మరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి కార్యక్రమం 11.30 గంటలకు ప్రారంభం అవుతుందని ప్రకటించారు. జిల్లా అధికారులతోపాటు శాసన సభ్యులు గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులతోపాటు టీడీపీ నాయకులు సమయానికే వచ్చినా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా 12.35కు వేదిక వద్దకు చేరుకున్నారు. వెంటనే జెండా విష్కరణ చేశారు. కలెక్టర్ మాట్లాడాల్సిన ప్రసంగం జెండావిష్కరణకు కొద్ది నిమిషాల ముందు మాత్రమే సిద్ధమైంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. కలెక్టర్ ప్రసంగాన్ని బుక్‌లెట్ రూపంలో ముద్రించి కార్యక్రమం ప్రారంభంలోనే అధికారులతో పాటు మీడియాకు అందివ్వడం పరిపాటి. అధికారుల మధ్య సమన్వయలోపమే దీనికి కారణం.

శకటాలు, స్టాళ్లు ఏవీ?

ప్రతి సంవత్సరం ప్రభుత్వ శాఖలు శకటాలను తయారు చేసి ప్రదర్శించేవి. ప్రభుత్వ అభివృద్ధిని ఇవి కళ్లకు కట్టేవి. ఉత్తమమైన తొలి మూడు శకటాలను ప్రకటించడం పరిపాటి. వివిధ శాఖలకు సంబంధించిన స్టాళ్లు కూడా ఏర్పాటు చేసేవారు. ఈ సారి శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయలేదు. కారణాలు మాత్రం ఎవ్వరికీ తెలీదు. అమరావతి రాజధానిలో వేడుకలు జరిగినందున ఇక్కడ చేయలేదని అధికారులు అంటున్నారు.

బాలలకు కష్టాలు

వివిధ పాఠశాలల నిర్వాహకులు దాదాపు నెల రోజుల నుంచి తమ విద్యార్థులతో వివిధ అంశాల్లో సాధన చేయించారు. సోమవారం ఉదయం 6 గంటలకే పోలీస్ పెరేడ్ మైదానానికి విద్యార్థులు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాతే కార్యక్రమం ప్రారంభం కావడంతో ఇబ్బంది పడ్డారు. తాగునీరు కూడా అందుబాటులో లేదు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. కొందరు వేదిక నుంచి నిష్క్రమించారు. పలువురు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

సంప్రదాయ దుస్తులలో చిన్నారుల సందడి

సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

వేడుకలకు హాజరైన నగరవాసులు

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం

జెండా వందనం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి, నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీ నేతలు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గుంటూరు ఈస్ట్, పశ్చిమ నియోజకవర్గాల పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ మువ్వెన్నల పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా మహనీయుల త్యాగ ఫలితం కారణంగానే స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు నందేటి రాజేష్, వంగల వలీవీరారెడ్డి, ఈమని రాఘవరెడ్డి, పఠాన్ సైదాఖాన్, పఠాన్ అబ్దుల్లాఖాన్, ఉడుముల పిచ్చిరెడ్డి, కొలకలూరి కోటేశ్వరరావు, ఓర్సు శ్రీనివాసరావు, యేటి కోటేశ్వరరావు యాదవ్, మురళి, షరీఫుద్దీన్, కీసరి సుబ్బులు, తోటకూర స్వర్ణలత, వేలూరి అనిల్‌రెడ్డి, సత్తెనపల్లి రమణి, వెంకాయమ్మ, వాసిమళ్ళ విజయ్, కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, నగర, జిల్లా కమిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

దేవుని సహవాసమే శాంతి మార్గం

- బైబిల్ మిషన్ మహోత్సవాల కన్వీనర్ రెవ. జె.శామ్యేల్ కిరణ్
- వేడుకలకు పోటెత్తిన క్రైస్తవ భక్తులు

మాట్లాడుతున్న శామ్యేల్ కిరణ్

పెదకాకాని: దేవుని సహవాసమే శాంతి మార్గమని బైబిల్ మిషన్ అధ్యక్షుడు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో ఫాదర్ ఎం దేవదాసుకు దేవుడు బయలపరిచిన 88వ బైబిల్ మిషన్ మహోత్సవాలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. జె. శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను ధార్మిక జీవన మార్గంలో ప్రోత్సహించాలన్నారు. మారు మనసే స్వస్థతకు మొదటి మెట్టు అని, ఏసు నామంలో సంపూర్ణ స్వస్థత లభిస్తుందని బోధించారు. దేవుని చిత్తానుసారంగా ప్రయాణిస్తూ విధేయత, విశ్వాసం, సేవాభావంతో ముందుకు సాగితేనే క్రైస్తవ సమాజం బలంగా నిలబడుతుందని బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు అన్నారు. దైవ నిర్ణయం ప్రకారం ప్రతి విశ్వాసి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో సాగితేనే జీవితం సార్థకం అవుతుందని రెవరెండ్ బి. ప్రసాద్ వివరించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సంగీత బృందం ప్రత్యేక గీతాలు ఆలపించింది.

వేడుకలకు పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు

మాట్లాడుతున్న మిషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు

పెరిగిన భక్తుల తాకిడి

బైబిల్ మిషన్ మహోత్సవాలకు హాజరైన భక్తులు పెదకాకాని స్వస్తిశాలకు తరలి వెళ్లడంతో అక్కడ తాకిడి పెరిగింది. భక్తిశ్రద్ధలతో స్వస్తిశాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు. మహోత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరు పెదకాకాని తోటకు వెళ్లడం, దేవునికి ప్రార్థించుట తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. బైబిల్ మిషన్ మహోత్సవాలకు సోమవారం నంబూరు వీవీఐటీ విశ్వవిద్యాలయం చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, కర్ణాటక చెందిన ఐపీఎస్ అధికారిణి సంగీత, ఐఎఫ్ఎస్ అధికారిని రాధ, ఐఆర్ఎస్ అధికారి వినయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. వారికి నిర్వాహకులు ఆశీర్వాద వచనాలు అందజేశారు. మహోత్సవాలు మంగళవారం మధ్యాహ్నంతో ముగియనున్నాయి. తెల్లవారుజామున ధ్యానం, ఉదయం 9 – సాయంత్రం 4 గంటల వరకు క్రైస్తవ కీర్తనల ఆలాపన, దైవ సందేశాలు, మహోత్సవాల కన్వీనర్ నివేదిక సమర్పణ తదితర కార్యక్రమాలు ఉంటాయి.

కక్షతోనే జోగి రమేష్‌పై అక్రమ కేసు

మాజీ మంత్రులు రాంబాబు, రజిని

జోగి రమేష్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు

ఇబ్రహీంపట్నం: మాజీ మంత్రి జోగి రమేష్ మీద సీఎం చంద్రబాబు కక్ష తీర్చుకోవడానికి అన్యాయంగా కేసులో ఇరికించారని, అయితే దీని వల్ల జోగి రమేష్‌కి క్రేజ్ పెరిగిందే కాని ఎక్కడా తగ్గలేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బెయిల్‌పై బయటకు వచ్చిన జోగి రమేష్, ఆయన సోదరుడు రామును మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని సోమవారం వేరువేరుగా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. జోగి రమేష్‌తో పాటు ఆయన సతీమణి జోగి శకుంతలమ్మ, కుమారుడు రాజీవ్ తదితరులకు ధైర్యం చెప్పి యోగక్షేమాలు తెలుకున్నారు.

భయపడే ప్రసక్తే లేదు..

అంబటి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులపై కక్ష పూరితంగా కేసులు పెడితే పార్టీ బలహీన పడుతుందని చంద్రబాబు భావిస్తున్నారని, కానీ నాయకులు భయపడకుండా పట్టుదలతో వైఎస్సార్ సీపీని బలపేతం చేస్తామని తెలిపారు. హాస్పిటల్లో పరామర్శించడానికి వెళ్లిన ఆయన సతీమణిపై కూడా కేసు పెట్టడం దారుణమన్నారు. అధికార మదం చూపిస్తే భవిష్యత్తులో వారికి సరైన గుణపాఠం ప్రజలు చెబుతారన్నారు. రెండేళ్ల కాలంలోనే చంద్రబాబు ప్రభుత్వ పతనం కనిపిస్తోందన్నారు. కార్యకర్తలు రెడ్‌బుక్‌ను సైతం లెక్కచేయడం లేదని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయ బావుటా ఎగరవేస్తుందన్నారు. లోకేష్ సీఎం కొడుకు కాబట్టి పెత్తనం చేస్తున్నారని, టీడీపీ పతనానికి అతనే నాంది పలుకుతున్నారని జోస్యం చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని తెలిపిన వైఎస్సార్ సీపీని దెబ్బతీయటానికి హిందూ మతాన్ని చంద్రబాబు అడ్డు పెట్టుకోవడం దురదృష్టకరమన్నారు. అమరావతిలో జనసేన నాయకులు వ్యతిరేకిస్తున్న ఎన్టీఆర్ విగ్రహం ప్రజాధనంతో ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు ఎన్టీఆర్ విగ్రహం పెట్టే అర్హత లేదన్నారు.

మరింత బలంగా పోరాడతాం..

విడదల రజిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న తమ పార్టీ నాయకులను కేసుల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం వేధిస్తోందన్నారు. వాటికి భయపడే ప్రసక్తే లేదన్నారు. బీసీ నాయకుడైన రమేష్‌ను అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపినప్పటికీ, గతం కంటే బలంగా చంద్రబాబు ప్రభుత్వంపై పోరాటం చేస్తారని చెప్పారు. 20 నెలల్లో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంపైనా రాని వ్యతిరేకత చంద్రబాబు సర్కారుపై వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిలకలూరుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలతో పాటు మైలవరం నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

యువకుడి అవయవాల దానంతో ఆరుగురికి పునర్జన్మ

పెరుగు అమర్‌బాబు (ఫైల్)

గుంటూరు మెడికల్: బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాల దానంతో ఆరుగురి జీవితాల్లో వెలుగులు నిండాయి. సోమవారం జరిగిన ఈ సంఘటన వివరాలు.. గుంటూరు జిల్లా తెనాలి మండలం పినపాడు గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మ కుమారుడైన ఇంజినీరింగ్ విద్యార్థి పెరుగు అమర్‌బాబు(22) నిడుముక్కల శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. తెనాలిలో చికిత్స కోసం చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌కు బంధువులు తీసుకొచ్చారు. అమర్‌బాబు చికిత్స పొందుతూ సోమవారం బ్రెయిన్ డెడ్ అయ్యాడు. జీవన్‌దాన్ కో ఆర్డినేటర్లు అవగాహన కల్పించడంతో అవయవాల దానానికి బాధిత కుటుంబసభ్యులు అంగీకరించారు. అవయవాలను ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రత్యేక గ్రీన్ చానల్ ద్వారా 'గుండె'ను తిరుపతికి తరలించారు. కళ్లను తాడిగడప ఎల్‌వీ ప్రసాద్ కంటి హాస్పిటల్‌కు తరలించారు. లివర్, కిడ్నీలు గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లోనే తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి అమర్చి నూతన జీవితాలను ప్రసాదించారు. అమర్ బాబు తల్లి కోటేశ్వరమ్మను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పరామర్శించారు. హాస్పిటల్ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, ఏపీ బిజినెస్ హెడ్, ట్రాన్స్‌ప్లాంట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ యలవర్తి కార్తిక్‌చౌదరి, జీవన్‌దాన్ కో ఆర్డినేటర్‌లు కొడాలి అనూష, అఖిలేష్ చింతమనేని తదితరులు కూడా కోటేశ్వరమ్మను అభినందించారు.

అమర్‌బాబు తల్లి కోటేశ్వరమ్మను అభినందిస్తున్న డాక్టర్ కార్తిక్ చౌదరి

కలెక్టర్ తమీమ్ అన్సారియా నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

షేక్ ఖాజావలి, డీఆర్‌ఓ | కె.శ్రీనివాసరావు, ఆర్డీఓ | అలీం బాషా, ఎంటీ ఎంఎస్ కమిషనర్ | కోమలి పద్మ, డీఎస్‌ఓ | రవీంద్రబాబు, హార్టికల్చర్ డీడీ | జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, హౌసింగ్ పీడీ | వెంకటరత్నం, ఈఈ, జలవనరుల శాఖ | డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ | జ్యోతిబసు, జెడ్పీ సీఈఓ | నాగసాయికుమార్, డీపీఓ | వి.శంకర్, డ్వామా పీడీ

పవన్‌కుమార్, సర్వే ఏడీ | యు.చెన్నయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ | దరియావలి, ఐలాండ్ పీఆర్ కెమెరామెన్ | జోజిబాబు, ఐ అండ్ పీఆర్ డ్రైవర్ | లక్ష్మణ్‌కుమార్, సదరం ఇన్‌చార్జి | కె.వి.గోపాలకృష్ణ, తెనాలి తహసీల్దార్ | రత్నం, కలెక్టరేట్ టెక్నికల్ ఇన్‌చార్జి | హనుమంతరావు, ఆర్డీఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ | వెంకటేశ్వరరావు, ఆర్డీఓ ఆఫీస్ అటెండర్ | వెంకటేశ్వరరావు, కొరిటెపాడు సబ్ రిజిస్ట్రార్ | బి.కిషోర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్

ఉత్తమ సేవలకు సత్కారం

77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సేవా పురస్కారాలు అందజేశారు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, జేసీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

– గుంటూరు వెస్ట్

ఎస్‌డీఎం రాజారావు, సర్వే శాఖ | ఎస్.కె.మల్లిక, సర్వే శాఖ జీఐఎస్ అసిస్టెంట్ గ్రేడ్-1 | రవితేజ, సర్వేశాఖ జీఐఎస్ అసిస్టెంట్ గ్రేడ్-1 | మల్లేశ్వరి, ఏఓ, కలెక్టరేట్ ఇన్‌చార్జి | ఎస్. శైలజాభాను పీడీ, డీఆర్‌డీఏ కార్యాలయం | సాయి కృష్ణంరాజు, ఆర్డీఓ కార్యాలయం, సీనియర్ అసిస్టెంట్ | ఎస్‌వీఎస్ పద్మ, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, గుంటూరు | పెరికల జ్యోతి, జూని యర్ లెక్చరర్, సిరిపురం | డాక్టర్ లక్ష్మీ పద్మ, మెడికల్ ఆఫీసర్, గుంటూరు జిల్లా జైలు | ఏజీ కాంతారాజ్, ఏఎస్పీ, సూపరింటెండెంట్, గుంటూరు జైలు | సరిత లక్ష్మణ్ ఆఫీస్ సూపరింటెం డెంట్, డీజీ ఆఫ్ ప్రిజన్స్, గుంటూరు | వి.బాలకృష్ణ, మోటార్ వెహికల్ అధికారి | సౌజన్య, మోటార్ వెహికల్ అధికారి | దాసరి జ్యోతి, ఏఓ, ఆర్డీఓ కార్యాలయం

నాగిరెడ్డి, లైబ్రేరియన్ | సుజాత, లైబ్రేరియన్ | కుల నాగరాణి, ఇండస్ట్రియల్ సూపరింటెండెంట్ | వనజా రత్నకుమారి, ప్రొఫెసర్, జనరల్ సర్జరీ | గౌస్, సీసీ టు కలెక్టర్ | అరుణ్ దీప్‌రాజ్, సీసీ టు కలెక్టర్ | రాజేష్, సీసీ టు జేసీ | ఎల్లయ్య, సీసీ టు జేసీ | రామచంద్ర, కలెక్టర్ గన్‌మెన్ | సుభాని, కలెక్టర్ డ్రైవర్ | కైలాష్, జేసీ డ్రైవర్ | సాయిబాబు, జేసీ ఆఫీస్ సబార్డినేట్ | గోపి నాయక్, డీఆర్‌ఓ దఫేదార్

మురిసిన మువ్వన్నెల జెండా

ఏఎన్‌యూలో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న వీసీ ఆచార్య కె.గంగాధరరావు

నల్లపాడు క్రికెట్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఎం సుథేష్ణ సేన్

- వాడవాడలా జాతీయ పతాక రెపరెపలు
- నల్లపాడులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డీఆర్‌ఎం సుథేష్ణ సేన్

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం ఆదివారం నల్లపాడు క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం డీఆర్‌ఎం జాతీయ పతాకావిష్కరణ చేసి, మాట్లాడారు. తొలుత గత ఏడాదిలో గుంటూరు రైల్వే డివిజన్ సాధించిన విజయాలను వివరించారు. డిసెంబర్ చివరి నాటికి డివిజన్ రూ. 539 కోట్ల ఆదాయం సాధించిందని, ఇది గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 16 శాతం వృద్ధి అని తెలిపారు. అదే సమయంలో ఖర్చులు కూడా మంజూరైన బడ్జెట్ పరిమితులలోనే ఉన్నాయని పేర్కొన్నారు. రైల్వే ఆస్తి దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో రూ.1,31,560 విలువైన ఆస్తి స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. చివరగా, అవార్డు గ్రహీతలను, సిబ్బందిని అభినందించిన డీఆర్‌ఎం, గుంటూరు డివిజన్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.

రైతు సాధికార సంస్థ కార్యాలయంలో...

కొరిటెపాడు(గుంటూరు): అమరావతి రోడ్‌లోని గోరంట్లలో గల రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సంస్థ సీఈఓ రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రైతు సాధికార సంస్థ గౌరవ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 12 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావడం జరిగిందని, మార్చి నాటికి 18 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకొచ్చి 20 లక్షల ఎకరాల్లో సాగు చేయించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ గ్రామీణ బ్యాంక్ కార్యాలయంలో..

కొరిటెపాడు(గుంటూరు): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్(ఏజీబీ) ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని ప్రధాన కార్యాలయం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ చైర్మన్ కె.ప్రమోద్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశం పట్ల తన బాధ్యతలను గుర్తు చేసుకోవాలన్నారు. బ్యాంక్ విజిలెన్స్ ఇన్‌చార్జి హరిష్ బేతా మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంక్ వివిధ విభాగాధిపతులు, జీఎంలు, ఏజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయకీలాద్రి పర్వతంపై....

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి పర్వతంపై జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, వేదపాఠశాలలో గణతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీశ్రీ త్రిదండి చినజీయర్‌స్వామి జెండా వందనం నిర్వహించగా వేదవిద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురాణం వెంకటాచార్యులు, వేదపండితులు, వేద విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో..

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యాలయపు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీలు జీవీ.రమణమూర్తి (పరిపాలన), ఏ.హనుమంతు (ఏఆర్), డీఎస్పీలు మురళీకృష్ణ (ఉత్తర), శ్రీనివాసులు (ఎస్‌బీ), అరవింద్ (గుంటూరు పశ్చిమ), సంకురయ్య (ఏఆర్), ఎస్‌బీ సీఐ అలహరి శ్రీనివాస్, ఏఓ.జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు మెడికల్ కాలేజీలో...

గుంటూరు మెడికల్: గుంటూరు మెడికల్ కాలేజీలో సోమవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన బ్రింద హాస్పటల్ అధినేత, బాహుబలి సర్జన్ డాక్టర్ భపనం హనుమ శ్రీవినాస సమక్షంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. త్వరలో జరగనున్న మెడికల్ ఎగ్జిబిషన్ సందర్భంగా నిర్వహించిన కళా పోటీల్లో విజయం సాధించిన చిన్నారులకు పతకాలు, విన్నర్ పాస్‌లు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ శ్రీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. దేశ భక్తి గీతాలు, సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

మహనీయులను స్మరించుకుందాం

విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జెండా ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న ప్రఖర్ జైన్

తాడేపల్లి రూరల్: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుందామని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. సోమవారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం ప్రఖర్ జైన్ గణతంత్ర దిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, ఏఓ హనుమంతరావు, ఎస్ఈఓసీ ఇన్‌చార్జి పీటర్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్ ఆఫీసర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో..

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. డైక్‌మెన్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధర్‌రావు విచ్చేసి ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దిన ప్రాముఖ్యతను, విశ్వవిద్యాలయ అభివృద్ధిని తెలియజేశారు. ఈ వేడుకలకు గణతంత్ర దినోత్సవ కన్వీనర్ ప్రొఫెసర్ పి.పి.ఎస్.పాల్ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడేట్స్‌కు ర్యాకింగ్స్ ఆధారంగా మెడల్స్ ప్రదానం చేశారు. విద్యార్థుల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇన్‌ఛార్జి రెక్టార్ ఆచార్య ఆర్.శివరాంప్రసాద్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.రోశయ్య, ఓఎస్‌డీ ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, ఆరు కళాశాలల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల డైరెక్టర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో...

గుంటూరు ఎడ్యుకేషన్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జెడ్పీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను జెడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు ఎగురవేశారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని అన్నారు. ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని సూచించారు. జెడ్పీ పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జెండా వందనం చేస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

మెడికల్ కాలేజీలో పతాకావిష్కరణ చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి, పక్కన డాక్టర్ హనుమశ్రీనివాసరెడ్డి

జెడ్పీ ప్రాంగణంలో జెండా ఎగురవేస్తున్న సీఈఓ జ్యోతిబసు

వెన్నెముక సమస్యలపై అవగాహన అవసరం

తెనాలిరూరల్: వెన్నెముక సమస్యలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని ప్రముఖ స్పైయిన్ సర్జన్, మల్లికా స్పైయిన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ జె.నరేష్‌బాబు చెప్పారు. నడుమునొప్పి, సయాటికా వంటివి రావటానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. స్థానిక బోసురోడ్డులోని ఐఎంఏ హాలులో ఆదివారం రాత్రి జరిగిన వైద్యుల సమావేశంలో డాక్టర్ సీతారామమ్మ వడ్లమూడి జ్ఞాపకార్థం అందజేస్తున్న బంగారు పతకాన్ని ప్రముఖ స్పైయిన్ సర్జన్, మల్లికా స్పైయిన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ జె.నరేష్‌బాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్‌బాబు వెన్నెముకకు సంబంధించి సమస్యలు–నివారణోపాయాలుపై డాక్టర్ సీతారామమ్మ స్మారక ప్రసంగం చేశారు. ఐఎంఏ సభ్యులకు అవగాహన కల్పిస్తూ ఆయా వ్యాధుల నివారణకు అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్యవిధానాలను వివరించారు. స్వర్గీయ డాక్టర్ సీతారామమ్మ భర్త, ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ బాబు ఆర్.వడ్లమూడి విచ్చేశారు. సమావేశంలో ఐఎంఏ, తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ కొత్త శ్యామ్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరప్రసాద్, పాలకవర్గ సభ్యులు, సీనియర్ డాక్టర్లు డాక్టర్ టి.రాకేష్, డాక్టర్ తాడిబోయిన అఖిలేష్, సీనియర్ వైద్యులు కొమ్మినేని రమేష్‌బాబు, జి.నరసింహరావు, కె.శ్రీనివాసరావు, వి.విశ్వమోహనరావు, వి.శేషగిరిరావు, జేవీ సుబ్బారావు, చందు సాంబశివుడు, కేఎల్‌వీ ప్రసాద్, డాక్టర్ జె.భానుప్రసాద్, జె.హనుమంతరావు, తాడిబోయిన మస్తానమ్మ, విజయవాణి, సరోజిని, సుధారాణి, గిరిజ, శ్రీదేవి, టి.వినిల్, సీహెచ్ భానుప్రసాద్ పాల్గొన్నారు.

డాక్టర్ నరేష్‌బాబుకు బంగారు పతకాన్ని ప్రదానం చేస్తున్న డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, డాక్టర్ బాబు ఆర్.వడ్లమూడి

ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో తెనాలి ప్రఖ్య

తెనాలి: గణతంత్ర వేడుకలలో భాగంగా ఢిల్లీలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి యువనర్తకి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్యకు అరుదైన అవకాశం లభించింది. రిపబ్లిక్ పెరేడ్‌లో అన్ని రాష్ట్ర సంప్రదాయ నృత్యవిభాగంగా తెలుగురాష్ట్రాల నుండి పాల్గొన్నవారిలో తేజస్వి ప్రఖ్య ఒకరు వందేమాతరం గీతంకు చేసిన బృంద నాట్యంలో పాల్గొన్నారు. దూరదర్శన్ 'బి' గ్రేడ్‌తో పాటు కూచిపూడి నృత్యం ఎంఏ చేసిన ప్రఖ్య, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసముంటూ సెంట్రల్ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ ఆచార్య పసుమర్తి రామలింగశాస్త్రి వద్ద కూచిపూడిలో 'నట్టువాంగం' లోననూ శిక్షణ తీసుకుంటోంది. ప్రస్తుతం పీహెచ్‌డీకి ఎన్ఈటీ, దూరదర్శన్ బీహై ఫలితాల కోసం ఎదురుచూస్తోంది.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ అమరావతి ORR దగ్గరగా సత్తెనపల్లి పట్టణంలో CRDA, RERA అప్రూవల్‌లో మంచినీటి వసతితో 80%లోన్ సౌకర్యంతో చ.గ॥ 10,999/- గల ప్లాట్ల కొరకు సం॥ బాబు – 9912353046

TOLET COMMERCIAL

■ నరసరావుపేట గుంటూరు రోడ్‌లోని లిఖిత హాస్పిటల్ ప్రక్కన మంగళ బజార్‌లోని 100 అ॥ గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు కమర్షియల్‌గా అద్దెకు కలదు. సంప్ర: 8686931901, 9652152864

SERVICES

DOCUMENT MISSING

■ గుంటూరు వెంగళాయపాలెం చింతపల్లి మురళీధర్ భార్య చింతపల్లి మాధవి అను నేను నా పేరిట ప్రత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 3463/2011 ఒరిజినల్ ను 20-1-26, మంగళవారం వెంగళాయపాలెం నుండి నల్లపాడు ఆటోలో వెళ్ళుచుండగా దారిలో పడిపోయినది దొరికినవారు సంప్ర: 79754 58815

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

WANTED

■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ:18-28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ గాయత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు Pros, MLT ల్యాబ్ టెక్నీషియన్స్, GNM నర్సులు & రిసెప్షనిస్టులు కావలెను. ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, 8008999100

■ బిజినెస్ మేనేజర్స్ / బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, ఫ్రెషర్స్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.comకు పంపగలరు.

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036761665

■ గుంటూరులో బస్టాండ్ ఎదురు మా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ, వర్క్ టైం: 9am-5.30pm, శాలరీ : 8500-9000/- సంప్ర॥ 9989398775

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పని చేయుటకు సేల్స్ అడ్వైజర్ కావలెను. అర్హత 10th ఆపైన, వయస్సు 18 సం॥ఆపైన. Cont: 89788 55399

■ శ్రీశాంతి హోమ్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, నర్సులు, కేర్‌టేకర్స్ (M/F) కావలెను. జీతం: 18,000/- సంప్రదించండి. 7995123705 / 9618485329

■ తాడేపల్లి, కుంచనపల్లి, పాతూరు పరిసర ప్రాంతలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 hrs. డ్యూటీ, జీతం:12000, భోజనం ఫ్రీ.Q. 10th, 50సం॥ లోపు ✆ 88014 97437

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను, జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 8978480429

■ సిటీ జంబో జిరాక్స్ 8/1 అరండల్‌పేట గుంటూరు నందు జిరాక్స్ తీయుటకు యువకులు మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ గుంటూరు లోకల్ వారు మాత్రమే సంప్ర॥ 9441065559

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22సంవత్సరాలు నుండి 40సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9248733320

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జిస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జిస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు : 22 సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 89784 80435

■ ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పని చేయుటకు పదవ తరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకు ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939

■ త్రివేణిహోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 18k - 20k, Ph: 9640400073, 9160900024

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ. 475/-

గుంటూరు
7075167663
7075167541

గమనిక

పెదకాకాని శివాలయంలో మాంసాహార భోజనం

- తమవెంట తెచ్చుకుని భోజనం చేసిన యాత్రికులు
- సిబ్బంది వైఫల్యం మరోసారి బట్టబయలు

పెదకాకాని: శివాలయానికి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో మాంసాహారంతో భోజనం చేయడం చర్చనీయాంశంగా మారింది. పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఆదివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో యాత్రికుల బస్సు వచ్చింది. ఆలయ ప్రాంగణంలోని బస్సు నిలిపి అందులో ఉన్న ఆహారం గిన్నెలు బయటకు తీసి అక్కడే భోజనం చేశారు. వారు చేసిన భోజనం మాంసాహారం కావడంతో ఆ వాసనలు స్థానికులు గుర్తించి, ప్రశ్నించడంతో తిన్న ఆకులు సైతం అనుమానం రాకుండా, ఆ బస్సులోనే యాత్రికులు తీసుకెళ్లారు. ఇంత జరుగుతున్నా ఆలయ నైట్ వాచ్‌మెన్, సిబ్బంది ఏం చేస్తున్నారని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. శివాలయంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్‌ను వివరణ కోరగా ఆదివారం రాత్రి ఆలయానికి వచ్చిన బస్సులోని ప్రయాణికులు భోజనం చేశారని, అందులో మాంసాహారం ఉందనే విషయం సోమవారం తమ దృష్టికి వచ్చిందన్నారు. బస్సు నెంబరు ఆధారంగా వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు.

క్లుప్తంగా

మాసిన తోరణాలతో వేడుకలు!



తాడేపల్లి రూరల్: తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం వద్ద సోమవారం గణతంత్ర వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జెండా స్తంభానికి మాసిపోయిన మూడు రంగుల తోరణాల కట్టి జెండా వందనం నిర్వహించారు. జెండా వందన కార్యక్రమానికి విచ్చేసిన సిబ్బంది కనీసం వాటిని గమనించకపోవడం గమనార్హం. గణతంత్ర వేడుకలను ఇంత నిర్లక్ష్యంగా చేస్తారా అంటూ పలు విమర్శలు వినబడుతున్నాయి.

30 పశువులకు చూడి పరీక్షలు

ఫిరంగిపురం: మండలంలోని గుండాలపాడు గ్రామంలో నుదురుపాడు పశువైద్యశాల ఆధ్వర్యంలో పశు ఆరోగ్యశిబిరం సోమవారం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ కె.దాసు ప్రారంభించారు. 30 పశువులకు చూడి పరీక్షలు, ఎద ఇంజెక్షన్‌లను పశువైద్యాధికారి షేక్.పీర్ అహ్మద్ చేశారు. 40 దూడలకు, 300 జీవాలకు నట్టల నివారణ మందు అందజేశారు. వీటితో పాటు 17 పశువులకు సాధారణ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఆర్.వినీల, నాయకులు ఎ.కృష్ణమూర్తి, బికారిసాహెబ్, చంద్రశేఖర్, జానీ బాష, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీస్తు దేవాలయం ప్రారంభం

మంగళగిరి టౌన్: ఆత్మకూరులోని లూథరన్ క్రీస్తు కరుణాలయం, కమ్యూనిటీ హాల్‌ను సోమవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందిరం పునఃనిర్మాణంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి భయపడుతున్నారని.. తక్కువ మార్కులు వస్తే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం మందిరం కమిటీ సభ్యులు నారా లోకేష్‌కు మెమెంటోను అందజేశారు.

ఆర్‌సీఎం చర్చి వార్షికోత్సవం

దుగ్గిరాల: మండలంలోని మంచికలపూడి ఆర్‌సీఎం చర్చిలో సోమవారం మరియరాణి దేవాలయ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిపిన దివ్య బలిపూజలో విశ్వాసులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమాలను విచారణ గురువులు రెవరెండు ఫాదర్ డాక్టర్ యామర్తి జాన్ సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. రెవరెండు అల్లం మనోజ్, ఫాదర్ జంగం చిన్న అంబేడ్కర్, ఫాదర్ టి.రత్నరాజు, ఫాదర్ సంతోష్ సమష్టి దివ్య బలిపూజ సమర్పింగా విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతర గ్రామ వీధుల్లో తేరు ప్రదక్షిణ జరుపగా విశ్వాసులు తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో సంఘపెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

మంగళగిరి టౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళగిరి సీపీఎం కార్యాలయంలో సోమవారం పార్టీ పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పట్టణ కమిటీ మద్దతు తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు.

కార్మికుల సమస్య పరిష్కరించాలి

తాడేపల్లి రూరల్: ఎన్నికలకు ముందు నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. సోమవారం బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు సుభాని, అంకయ్య, సూర్యప్రకాష్, యహోషువా కలిసి ప్రారంభించి కార్మికులకు మద్దతు తెలియజేశారు. కార్మికులు గత 418 రోజులుగా దీక్షలు చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

మంగళగిరి టౌన్: మంగళగిరి నార్త్ సబ్‌డివిజన్ పరిధిలో సోమవారం గుంటూరు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పలు పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించారు. ఆయా ఘటనలలో ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు రూ.49 వేల నగదుతో పాటు బైక్‌లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రత్నాలచెరువు సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని పట్టణ ఎస్ఐ రవీంద్రనాయక్ కేసు నమోదు చేశారు. ఉండవల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు విద్యార్థులు, సహోద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఖాజావలి జెండా ఆవిష్కరణ చేసి మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఐలు సాయి, అపర్ణ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే రిజ్వాన్ జెండాను ఆవిష్కరించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తాడేపల్లి ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శాంతకుమారి జెండాను ఆవిష్కరించి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నులకపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ షణ్ముఖ జెండాను ఆవిష్కరించి సిబ్బందికి మిఠాయిలు పంచారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు.

వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

తాడేపల్లి రూరల్‌లోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల పీడీ మెల్లెంపూడి రవి, నూతక్కి రవి, పుసులూరి సతీష్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు పిరమిడ్ విన్యాసాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షాలు, బొచ్చు లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీతానగరంలోని దేవదాయ ధర్మదాయ శాఖ వారి హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చైర్మన్ దాసరి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక వేదపాఠశాల విద్యార్థులు, వివిధ ఆలయాల అర్చకులు, కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

కోటి ఒక్క లింగాల క్షేత్రంలో..

ఫిరంగిపురం: మండలంలోని వేమవరం గ్రామంలోని కోటి ఒక్క లింగాల క్షేత్రంలో సోమవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ సహాయంతో జాతీయ జెండాను ఎగుర వేసారు. జాతీయ గీతాన్ని ఆలపించి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్ ఆవరణలో..

ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు ఎంపీపీ(హెచ్‌ఈ) పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వవిద్యార్థి కమిటీ చైర్మన్ షేక్.మస్తాన్‌వలి పాల్గొని గణతంత్ర దినోత్సవం విశిష్టతను విద్యార్థులకు వివరించి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎన్.రత్నబాబు, వైస్ చైర్మన్ షేక్.కరిష్మా, డి.ప్రసాద్, ఉపాధ్యాయులు ఏవీవీ లక్ష్మీ, డి.షర్మిల, డి.సమత, టి.సీత పాల్గొన్నారు. అలానే మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

ఇంటెల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు..

మేడికొండూరు: మండల పరిధిలోని పేరేచర్ల ఇండియన్ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఆర్టీసీ ఫ్లయింగ్ స్క్వాడ్ విప్పర్ల రాఘవులు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని డాక్టర్ జయకుమార్ వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాణి జయకుమార్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు.

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో..

మంగళగిరి టౌన్: జాతీయ సమగ్రతను పరిరక్షించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సతీష్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసిన విద్యార్థులు దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలని సూచించారు. వర్సిటీలో ఐదేళ్లు సీనియారిటీ పూర్తిచేసుకున్న పలువురు ఉద్యోగులను సత్కరించారు. అనంతరం వర్సిటీలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. సిక్కిం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎన్‌సీసీ విద్యార్థులు ప్రదర్శించిన కవాతు చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్ డాక్టర్ వినాయక్, డైరెక్టర్లు గురుదీప్ సింగ్, అనూప్ సింగ్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల మండలంలో..

దుగ్గిరాల: మండలంలోని గ్రామాల్లో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పసుపు మార్కెట్ యార్డులో సెక్రటరీ జేవీ సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యార్డు చైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీ రాణి, డైరెక్టర్ జోగేంద్ర, యార్డు సిబ్బంది పాల్గొన్నారు. ఈమని గ్రామంలోని రంగాబొమ్మ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ పసుపుయార్డు డైరెక్టర్ కుప్పాల శ్రీరామ్మూర్తి, యడ్ల సాయికృష్ణ, పేరయ్య, బాలాజీ, నాగమల్లి, కోటయ్య, యేసుబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. తుమ్మపూడి మార్తా గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యనమల ఈశ్వర్, ప్రిన్సిపల్ ఆదిలక్ష్మీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నుదురుపాడు ఎంపీపీ పాఠశాలలో..

గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వర్సిటీ ప్రతినిధులు

దుగ్గిరాల పసుపుయార్డు వద్ద కార్యక్రమంలో పాల్గొన్న యార్డు చైర్‌పర్సన్, సిబ్బంది

జెండా వందనంలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్టీసీ ఫ్లయింగ్ స్క్వాడ్ రాఘవులు

తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం

వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో పిరమిడ్ విన్యాసం

డ్రోన్ ద్వారా జెండాను ఎగురవేస్తున్న గ్రామస్తులు

ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవం

రాష్ట్రంలో కొరవడిన రాజ్యాంగం

ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త వేమారెడ్డి

మంగళగిరి టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం నేడు రాష్ట్రంలో కొరవడిందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరు బైపాస్‌లోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, సమన్వయకర్త వేమారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త వేమారెడ్డిలు మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేయాలని, పరిపాలనా విధానాల్లో తేడా వస్తే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదర్కొంటారని అన్నారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని అనుసరించాలని, అప్పుడే రాష్ట్రం సురక్షితంగా ఉంటుందన్నారు. ఏ ప్రభుత్వం అయితే బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందో ఆ ప్రభుత్వాన్ని మనం ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు సర్కార్ నిలబెట్టుకోలేక పోయిందని.. ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని.. స్వార్థం, అవినీతితో ప్రభుత్వం పాలన చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకట కృష్ణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త వేమారెడ్డి

గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త వేమారెడ్డి, పార్టీ నాయకులు

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి పట్టణ పరిధిలోని అంజిరెడ్డి భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తాడేపల్లి రూరల్ పరిధిలో మండల, రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుంచనపల్లిలో గాంధీజీ, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు జీలగ గాలయ్య, గుంటూరు జిల్లా ఆక్టివ్ మెంబర్ గంగాధర్, వైఎస్సార్ సీపీ కుంచనపల్లి అధ్యక్షులు మిరియాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు శివనాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బిరుదుగడ్డ విజయేంద్రరావు, నల్లపు డేవిడ్, శేఖర్‌బాబు, మిరియాల శ్రీను, యర్రబ్బాయి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లి పట్టణంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల సోమిరెడ్డి

గాంధీ, రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

తాడికొండ: సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కమిషనర్ కె.కన్నబాబు పాల్గొని జాతీయ పతాకం ఆవిష్కరించారు. అదనపు కమిషనర్ ఎ.భార్గవ్‌తేజ పలువురు అధికారులు పాల్గొన్నారు. అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. వీఐటీ ఏపీ యూనివర్సిటీలో నిర్వహించిన వేడుకలలో టీవీఎస్ గ్రూప్ హెచ్‌ఆర్, వైస్ ప్రెసిడెంట్ ఆర్ నాగేశ్వరరావు పాల్గొని పతాకావిష్కరణ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు శాఖలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రాణాలు కాపాడిన 9 మందికి రూ.25 వేలు చొప్పున బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ పి.ఆరున్మోళి వర్మన్, డీన్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డీడీ ఖాదర్ బాషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగశ్రీనివాసరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రామారావు, డైరెక్టర్ డి.వినయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె.సమతావాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కమిషనర్

వీఐటీ ఏపీలో సత్కరణ కార్యక్రమంలో యాజమాన్యం

వైఎస్సార్ సీపీకి పెరుగుతున్న ప్రజాదరణ

తాడికొండ: వైఎస్సార్ సీపీలో గ్రామ స్థాయిలో పార్టీ పదవులు, కమిటీల సంస్థాగత నిర్మాణం ద్వారానే పటిష్టమైన పునాదులు ఏర్పాడతాయని పార్టీ టాస్క్‌ఫోర్స్ సభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. సోమవారం తాడికొండలోని షిర్డీసాయి, పర్తిసాయి కల్యాణ మండపంలో నిర్వహించిన గ్రామస్థాయి పార్టీ నిర్మాణ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పూర్తిగా తగ్గి నేడు వైఎస్సార్ సీపీకి పూర్తి ప్రజాదరణ పెరిగిందని పేర్కొన్నారు. పార్టీకి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే బలమైన వారధులని జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు యార్లగడ్డ మదన్, ఫిరంగిపురం జడ్పీటీసీ దాసరి కత్తిరేణమ్మ, 4 మండలాల పార్టీ అధ్యక్షులు మైనేని నాగమల్లేశ్వరరావు, వంగా పోలారెడ్డి, తాళ్లూరి వంశీ, మార్పుల శివరామిరెడ్డి, వివిధ విభాగాల నాయకులు మల్లంపాటి రాఘవరెడ్డి, చుండు వెంకటరెడ్డి, ఉయ్యూరు వెంకటరెడ్డి, ముప్పాళ్ల మనోహర్, ముత్యాల బాలస్వామి, తమ్మనంపల్లి శాంతయ్య, ఉడుముల పిచ్చిరెడ్డి పలువురు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుధాకర్‌బాబు, పక్కన అంబటి రాంబాబు, వజ్రబాబు

త్రివర్ణ పతాకం రెపరెపలు

ఎంటీఎంసీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషనర్ అలీమ్ బాషా

ఆక్టోపస్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న అధికారులు

మంగళగిరి ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్‌లో..

మంగళగిరి టౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాల్లో జెండా వందనం చేసి స్వేచ్ఛ భారత్‌కు జేజేలు పలికారు. ఎంటీఎంసీ కార్యాలయంలో కమిషనర్ అలీమ్‌బాషా జాతీయ జెండా ఎగురవేసి మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అడిషనల్ కమిషనర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్‌లలో జాతీయ జెండాను అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం, పట్టణ ఎస్ఐ శ్రీహరిబాబు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. నాయకులు పారేపల్లి మహేష్, డోగిపర్తి శ్రీనివాసరావు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇందిరానగర్ యూపీహెచ్‌సీ ఆవరణలో డాక్టర్ అనూష జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్టాఫ్ నర్సులు వరలక్ష్మి, తిరుపతమ్మ పాల్గొన్నారు. వడ్డేశ్వరంలోని ఆక్టోపస్ కార్యాలయంలో ఐజీపీ ఎస్.సెంథిల్‌కుమార్ జాతీయ జెండా ఎగువేసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ రామచంద్రమూర్తి, ఐజీపీ సీహెచ్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మంగళగిరిలో సీఎండీపీఎఫ్ ఆధ్వర్యంలో..

స్థానిక గౌతమ బుద్ధ రోడ్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎండీపీఎఫ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. సీఎండీపీఎఫ్ జాతీయ మహిళా అధ్యక్షురాలు కృష్ణ రేఖ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆర్మీ ట్రస్ట్ చైర్మన్ కారుమంచి రామారావు, ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ యూసఫ్, బాబావలి తదితరులు పాల్గొన్ని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని చింతిక్రింది కనకయ్య హైస్కూల్‌లో కమిటీ ఉపాధ్యక్షులు నరసింహమూర్తి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గంజి చిరంజీవి, టీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల అధ్యక్షులు చంద్రమోహన్, కళాశాల ప్రిన్సిపల్ రత్నబాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో శాఖ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మలు జాతీయ జెండాను ఎగురవేశారు. అదనపు కమిషనర్ దేవకుమార్, జాయింట్ కమిషనర్లు అనసూయ దేవి, అరుణ్‌రావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలానే ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్‌లో బెటాలియన్ కమాండెంట్ కె.నగేష్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్లు వెంకటేశ్వరరావు, హనుమంతరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

గణతంత్ర వేడుకల్లో ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత

ఇద్దరు విద్యార్థినులు కేజీహెచ్‌కు తరలింపు

విద్యార్థిని అమూల్యకు వైద్య సేవలు అందిస్తున్న 108 సిబ్బంది

మహారాణిపేట(విశాఖపట్నం): విశాఖపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొన్న ముగ్గురు విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఉదయం 10 గంటల సమయంలో ఎన్‌సీసీ క్యాడెట్ వి.అమూల్య అస్వస్థతకు గురవగా ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. యు.లాస్య అనే విద్యార్థిని కూడా శ్వాస అందకపోవడంతో అస్వస్థతకు గురైంది. ఆమెకు 108 సిబ్బంది ప్రాథమిక వైద్య సేవలు అందించడంతో కొద్దిసేపటికి కోలుకుంది. 17 ఏళ్ల చిత్ర హాసిని అనే విద్యార్థిని కూడా ఆకస్మికంగా అనారోగ్యానికి గురవడంతో 108 సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించి కేజీహెచ్‌కు తరలించారు.

ముస్లిం కుటుంబంపై టీడీపీ నేత దాష్టీకం

- వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఇంటి గోడ కూల్చివేత
- పోలీసుల సమక్షంలోనే ఘటన

టీడీపీ నేతలు కూల్చిన సైదాబి కుటుంబం నివాసముంటున్న ప్రహరీ

వీరులపాడు: ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులైన పేద ముస్లిం కుటుంబానికి చెందిన ఇంటి గోడను టీడీపీ నేత కూల్చి వేయించాడు. తమ సమక్షంలోనే ప్రహరీని కూల్చివేస్తున్నా పోలీసులు కళ్లప్పగించి చూస్తూ ఉండిపోయారు. మండలంలోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన షేక్ సైదాబి 1993లో గ్రామంలో నాలుగు సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారు. ఇదే ఇంట్లో 10 మంది వరకు కుటుంబ సభ్యులు ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్న సమయంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ తన అనుచరులతో సైదాబి నివాసముంటున్న ఇంటికి చేరుకున్నాడు. ఇటుగా రహదారి ఉందని ఈ స్థలం తమ పూర్వీకులదని చెబుతూ సైదాబి కుటుంబ సభ్యులూ వాగ్వాదానికి దిగారు. ఇంటి ప్రహరీని పూర్తిగా కూల్చి వేశారు. బాధిత కుటుంబ సభ్యులు కాళ్లా వేళ్లా పడినా వినిపించుకోలేదు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదని సైదాబి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి తమకు న్యాయం చేయకుంటే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు.

రైతు ఆత్మహత్యలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలి

ఏపీ కౌలు రైతుల సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: ముందెన్నడూ లేని రీతిలో 19 నెలలుగా జరుగుతోన్న రైతులు, కౌలురైతుల ఆత్మహత్యలపై నిజానిజాలు వెలికి తీసేందుకు తక్షణమే నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 మందికిపైగా రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే, ప్రభుత్వం మాత్రం 112 మందిని మాత్రమే గుర్తించామని చెప్పడం విడ్డూరంగా ఉందని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాటమయ్య, జమలయ్య పేర్కొన్నారు. 19 నెలలుగా రైతు ఆత్మహత్య వార్త లేని రోజంటూ లేదన్నారు. వాస్తవంగా సాగు చేసేది నూటికి 90 శాతం మంది కౌలు రైతులేనని, వారు ఆత్మహత్యల వైపు వెళ్లడానికి ప్రభుత్వ విధానాలే కారణమని సోమవారం ఓ ప్రకటనలో విమర్శించారు.

రూ.9319.30 కోట్లతో 55 విద్యుత్ ప్రాజెక్టులు

జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న పి.పుల్లారెడ్డి, సూర్యసాయి ప్రవీణ్ చంద్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విద్యుత్ గ్రిడ్ బలోపేతం చేసేందుకు రూ.9319.30 కోట్లతో 55 విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రంలో నూతనంగా చేపట్టనున్నట్లు ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ వెల్లడించారు. విజయవాడలోని విద్యుత్ సౌధలో సోమవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా ఏపీ జెన్‌కో ఇన్‌చార్జ్ మేనేజింగ్ డైరెక్టర్(జేఎండీ) పి.పుల్లారెడ్డితో కలిసి ప్రవీణ్‌చంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఎండీ మాట్లాడుతూ నూతన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర విద్యుత్ గ్రిడ్ 8,853 ఎంవీఏ ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యంతో పాటు 1,558 సర్క్యూట్ కిలోమీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్లు అదనంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కాకినాడ ఎస్ఈజెడ్, అచ్యుతాపురం, గుడివాడ, బనవల్లి వంటి ప్రాంతాల్లో కొత్తగా 400/220/132 కేవీ సామర్థ్యం గల సబ్ స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.

పొదుపు టు మదుపు

పొదుపు మొత్తాలు మార్కెట్లలోకి మళ్లితే సామాన్యులకూ మేలు

యువత ప్రభుత్వోద్యోగాలు సాధించటమే విజయంగా భావించొద్దు

'సాక్షి' ఇంటర్వ్యూలో ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ

(ఎం.రమణమూర్తి)

ప్రభుత్వ బాండ్లు, బ్యాంకు డిపాజిట్ల వంటి సంప్రదాయ సాధనాలు ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే స్థాయిలో రాబడులివ్వటం లేదని, వాస్తవ వడ్డీరేట్లు చూస్తే తరచూ నెగెటివ్ స్థాయిలోనే ఉంటున్నాయని ప్రముఖ ఆర్థిక వేత్త, నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ అభిప్రాయపడ్డారు. ధనికులు గ్లోబల్ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసి లాభాలు పొందుతుంటే భారతీయ మధ్యతరగతి మాత్రం బాండ్లలో ఇన్వెస్ట్ చేసి ఒకరకంగా నెగెటివ్ వడ్డీని అందుకుంటోందని తనకిది సముచితంగా కనిపించటం లేదని చెప్పారు. ఈ దశలో స్టాక్ మార్కెట్ల దిశగా జనాన్ని నడిపించేలా కేంద్రం తీసుకుంటున్న చర్యలను ఆయన సమర్థించారు. సామాన్యులు సైతం మెరుగైన రాబడులు సాధించడానికిది ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ జరుగుతున్న హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో పాల్గొన్న సందర్భంగా సోమవారం ఆయన సాక్షి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎకానమీ, ఆహార భద్రత, యువత ఆలోచనలు సహా పలు అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు. ఇంటర్వ్యూ ముఖ్యాంశాలివీ...

ప్ర: ఇప్పటిదాకా మనది పొదుపు ఆధారిత ఆర్థిక వ్యవస్థ. ఇటీవల కేంద్రం తీసుకుంటున్న పలు చర్యలు ఈ పొదుపు మొత్తాలన్నిటినీ స్టాక్ మార్కెట్ల దిశగా మళ్లించేలా ఉంటున్నాయి? భారత్ లాంటి దేశానికిది కరెక్టేనా?

జ: మన బ్యాంకులన్నీ అద్భుతమైన నియంత్రణ వ్యవస్థలో ఉన్నాయి. కాకపోతే వాస్తవ వడ్డీరేట్లు ఎప్పుడూ ప్రతికూలంగానే ఉంటున్నాయి. కాస్త ఉన్నతస్థాయి వర్గాలకు స్టాక్ మార్కెట్లతో అనుబంధం ఉంది. మిగిలిన వాళ్లంతా వడ్డీరేట్లపైనే ఆధారపడుతున్నారు. వాస్తవంగా చూస్తే ఈ వడ్డీరేట్లు ప్రతికూల రాబడులే ఇస్తున్నాయి. మరి కొంత బ్యాలెన్స్ అవసరం కదా? సగటు మనుషులు కూడా మెరుగైన రాబడులు పొందాలి కదా? అందుకే స్టాక్‌మార్కెట్లలోకి మళ్లించటమనేది మంచిదనిపిస్తుంది.

ప్ర: అంటే ఇలా చేయటం ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకుని, దాన్ని పౌరులమీదికి నెట్టేయటం కాదా?

జ: అలాగని చెప్పలేం. ఎందుకంటే జనం ఎలాగూ కొంత పొదుపు చేస్తున్నారు. ఆ పొదుపు వల్ల ప్రభుత్వం లాభపడుతోంది. ఉదాహరణకు ప్రభుత్వ బాండ్లలో జనం పొదుపు చేయటం వల్ల వాళ్లకు తక్కువ వడ్డీ ఇచ్చి ప్రభుత్వం లాభపడుతోంది. వాస్తవంగా చూస్తే మధ్య తరగతి జనం ప్రభుత్వ బాండ్లలో ఇన్వెస్ట్ చేసి తక్కువ రాబడికే పరిమితమవుతున్నారు. శ్రీమంతులు మాత్రం అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లకు సైతం విస్తరించి అధిక రాబడులు ఆర్జిస్తున్నారు. ఇదైతే నాకు కరెక్టనిపించటం లేదు.

ప్ర: మీరు కాసేపటికి ముందు మాట్లాడిన సెషన్లో కూడా ఫుడ్ ఎకనమిక్స్‌ను ప్రస్తావించారు. ఆహార భద్రతకు సంబంధించి ప్రభుత్వాలు చేయాల్సిందేమైనా ఉందా?

జ: ఆహార ధాన్యాలను దృష్టిలో పెట్టుకుని ఆహార భద్రత గురించి మాట్లాడితే... ఇపుడు చాలామందికి ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అవి అందుతున్నాయి. కానీ నా దృష్టిలో ప్రొటీన్ కూడా ఆహార భద్రత పరిధిలోకి రావాలి. భారతీయ ఆహార పద్ధతులు చాలావరకూ ప్రొటీన్‌కు దూరంగా... కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలతో నిండిపోయాయి. ఆ పరిస్థితి మారాలి.

ప్ర: మిల్లెట్స్‌పై మీ అభిప్రాయమేంటి?

జ: ఇప్పుడు చిరుధాన్యాలు (మిల్లెట్స్) కాస్త ప్రియమే. కానీ ముందు నుంచీ ఆ పరిస్థితి లేదు. వాటికి గనక సరైన మద్దతిస్తే తగిన ధరల వ్యవస్థతో అవి అందుబాటులోకి రావటం కష్టమేం కాదు. ఆ రకమైన కరెక్షన్‌కు అవకాశమై తే ఉంది. అసాధ్యమేమీ కాదు. కావాల్సిందల్లా మిల్లెట్స్‌పై అందరికీ అవగాహన పెరగటం. అంతే!.

ప్ర: పెరుగుతున్న అసమానతలు, నిరుద్యోగం యువతలో ఆందోళన పెంచుతున్నాయి. ఆర్థికాంశాలపై వాళ్ల ఆలోచనల్లో ఏమైనా తప్పుందా?

జ: పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు తెచ్చుకోవటమే విజయం సాధించటమన్న నమ్మకం చాలా మందిలో ఉంది. ప్రభుత్వ ఉద్యోగాలు ఆకర్షణీయమే... కాదనను. కానీ కొన్నాళ్లుగా అవి తగ్గుతూ వస్తున్నాయి. చాలామంది యువత ఐదారేళ్లు పోటీ పరీక్షలకోసం కష్టపడి ఆ తరవాత ఆలస్యంగా ఉద్యోగాల్లోకి అడుగు పెడుతున్నారు. ఇది దేశ ఉద్యోగ మార్కెట్‌ని దెబ్బతీసి... దేశాన్ని వెనక్కి నెడుతోంది.

ప్ర: హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ వంటి వేదికలు జనంలో ఆర్థిక వ్యవస్థపై అవగాహన కలిగించడానికి ఏ మేరకు పనికొస్తాయనుకుంటున్నారు?

జ: ఎకనమిక్స్‌ను ఎకనమిస్ట్‌లకే వదిలేద్దాం. కాకపోతే ఆర్థిక ఆలోచనలనేవి మనం ఎలా ఉండాలనేదానికి పునాది వేస్తాయి. ఆర్థిక వేదికలపైకి సామాన్యుల్ని ఆహ్వానించరు కాబట్టే చాలా విధానాలు ఎలాంటి సవాళ్లూ లేకుండా అమల్లోకి వచ్చేస్తున్నాయి. ఆర్థికాంశాలపై ప్రజల్లో చర్చ జరగటమనేది ముఖ్యం.

కేంద్ర అఖిలపక్షం ముందుకు చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలు

- రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడాలని వైఎస్సార్‌సీపీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచన
- నేడు కేంద్ర అఖిలపక్షం భేటీలో చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించనున్న వైఎస్సార్‌సీపీ ఎంపీలు
- ఆ తర్వాత పార్లమెంట్‌లోనూ ప్రస్తావించి కూటమి ఎంపీలను నిలదీసేందుకు సిద్ధం

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను జాతీయ స్థాయిలో ప్రశ్నించేందుకు వైఎస్సార్‌సీపీ ఎంపీలు సిద్ధమయ్యారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలోని రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలను పార్లమెంట్ సాక్షిగా వివరిస్తూ చంద్రబాబు ప్రభుత్వ అరాచక పాలనను ఎండగట్టాలని ఇటీవల వైఎస్సార్‌సీపీ ఎంపీలకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించే కేంద్ర అఖిలపక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అన్యాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వైఎస్సార్‌సీపీ ఎంపీలు వివరించి కేంద్రం, జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లనున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని యువత, మహిళలు, రైతులు, కార్మికులు, పేదలు, బలహీన వర్గాల ప్రజలు సతమతమవుతున్న విషయాన్ని, చంద్రబాబు ప్రభుత్వం చేసిన రూ.లక్షల కోట్ల అప్పు గురించి, రెడ్‌బుక్ పేరుతో వైఎస్సార్‌సీపీ నేతలపై చేస్తున్న దాడులు, దళితులను హత్య చేయడం వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో దళితులు, బడుగు, బలహీనవర్గాల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రభుత్వం నిలిపివేయడం వల్ల ఆ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాలను సైతం ఎంపీలు అఖిలపక్షం సమావేశంలో చర్చించనున్నారు. అనంతరం పార్లమెంట్ సమావేశాల్లోనూ ఈ అంశాలను చర్చకు తీసుకొచ్చి టీడీపీ కూటమి ఎంపీలను నిలదీసేందుకు వైఎస్సార్‌సీపీ ఎంపీలు సిద్ధమయ్యారు.

రూ.400 కోట్ల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

అవి రూ.2 వేల నోట్లుగా గుర్తింపు

బనశంకరి: గోవా నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న కంటైనర్లను కర్ణాటకలోని బెళగావిలో చోర్లా ఘాట్ వద్ద అడ్డగించి రూ.400 కోట్ల నగదు దోపిడీ చేసిన కేసులో వాస్తవాలు ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తున్నాయి. ఆ డబ్బు గుజరాత్‌కు చెందిన ప్రముఖ రాజకీయ నేతకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. కంటైనర్లలో తరలిస్తున్నవి రద్దయిన రూ.2 వేలు నోట్లుగా అనుమానిస్తున్నారు.

మార్చడానికి తరలిస్తుండగా..

రద్దయిన రూ.2 వేల నోట్లను మార్చడానికి గోవా నుంచి మహారాష్ట్రకు తీసుకెళ్తున్నారు. ఇందులో కిషోర్ షేఠ్ మధ్యవర్తిగా ఉన్నాడు. రవాణా బాధ్యతను విరాట్, కిశోర్‌కు అప్పగించాడు. ఇంతలో డబ్బుతో పాటు విరాట్ అదృశ్యమయ్యాడు. కిశోర్, మరో వ్యక్తి జయేశ్ ఫోన్ ఆడియోలు లీక్ కావడంతో ఆ డబ్బు గుజరాత్ రాజకీయ నేతదని వెలుగులోకి వచ్చింది. దీని ఆధారంగా మహారాష్ట్ర సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విరాట్‌తో పాటు ఐదుగురిని అరెస్టు చేశారు.

మంత్రి స్వగ్రామంలో అమానుషం

దళిత వృద్ధురాలిపై యువకుడి అత్యాచారయత్నం.. ఆపై దాడి

- అవమాన భారం, మానసిక వేదనతో వృద్ధురాలి మృతి
- పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించిన ఆమె బంధువులు
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు
- విచారణలో పోలీసులు సరిగ్గా స్పందించడం లేదనే విమర్శలు
- ఈ నెల 15న ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి

పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు

సాక్షి, టాస్క్‌ఫోర్స్: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్వగ్రామమైన నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్లలో దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల వివరాల మేరకు..గ్రామంలోని దళిత వర్గానికి చెందిన వృద్ధురాలు (65) ఈ నెల 15న పశువుల కోసం గడ్డిమోపు ఎత్తుకుని పొలం నుంచి ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన దాట్ల అమర్నాథ్ (24) వెనుకవైపు నుంచి వచ్చి ఆమె నెత్తిన ఉన్న గడ్డిమోపును కిందకు నెట్టేశాడు. ఆపై ఆమె నోరు మూసి అత్యాచార యత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో వృద్ధురాలి ఛాతీ, శరీరంపై గాయాలయ్యాయి. ఆమె గట్టిగా కేకలు వేయడంతో అటుగా వెళుతున్న మద్దిలేటి గట్టిగా అరవడంతో అమర్నాథ్ వృద్ధురాలిపై దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనను ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పలేక వృద్ధురాలు తీవ్ర మనోవేదనకు గురైంది. అవమాన భారంతో వారం పాటు మానసిక బాధను అనుభవిస్తూ అన్న పానీయాలు మానేసింది. దీంతో అస్వస్థతకు గురై ఈ నెల 22న మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు బనగానపల్లె పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. అమర్నాథ్ గతంలో కూడా గ్రామంలో కొంత మంది మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలున్నాయి. ఈ క్రమంలో ఆ యువకుడికి గ్రామస్తులు దేహశుద్ధి చేసినట్లు తెలుస్తోంది. వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రి సొంత ఊరు కావడంతో పోలీసులు కేసు విషయంలో పెద్దగా స్పందించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమర్నాథ్‌పై అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

అనుమానం.. పెనుభూతమై..

- రెండు ప్రాణాలు బలిగొన్న వివాహేతర సంబంధం
- మరో వ్యక్తితో సంబంధం పెట్టుకుందని గొంతు కోసి చంపేసిన ప్రియుడు
- ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్న వైనం
- రెండు కుటుంబాల్లో విషాదం
- కర్ణాటక సరిహద్దు చేలూరులో దారుణం
- మృతులిద్దరూ అన్నమయ్య జిల్లాకు చెందిన వారే

రక్తపు మడుగులో సల్మా మృతదేహం

పెద్దతిప్పసముద్రం: అనుమానం పెనుభూతమైంది. ప్రియురాలు మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆమె ఇంట్లోనే గొంతు కోసి చంపేశాడు. ఆపై ప్రాణ భయంతో తానూ ఇంటికి వెళ్లి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కర్ణాటక రాష్ట్రం సరిహద్దు చేలూరులో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. మృతులిద్దరూ అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలానికి చెందినవారే.

వివరాలు ఇలా..

మండలంలోని కందుకూరుకు చెందిన మస్తాన్ కర్ణాటక రాష్ట్రం చేలూరుకు చెందిన సల్మా (40)ను వివాహం చేసుకుని చేలూరులోని గెరిగిరెడ్డి పాళ్యలో స్థిర పడ్డాడు. ఇదే పంచాయతీలోని నిలువురాతిపల్లికి చెందిన బావాజాన్ (42) కర్ణాటక రాష్ట్రం చింతామణిలోని తస్లీమ్‌ను వివాహం చేసుకుని చేలూరులోని రంగుండ్లులో కాపురం పెట్టారు. మూడేళ్ల కిందట బావాజాన్ భార్యా, పిల్లలను వదిలేసి ఒంటరిగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో బావాజాన్ గెరిగిరెడ్డిపాళ్యంలో ఉన్న సల్మాతో పరిచయం పెంచుకుని వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇటీవల సల్మాపై అనుమానం పెంచుకున్న బావాజాన్ ఎలాగైనా ఆమెను అంతమొందించాలని భావించాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి సల్మా ఇంటికి వెళ్లిన బావాజాన్ మాయమాటలతో ఆమెను మంచంపైనే అతి కిరాతకంగా గొంతు కోసి చంపేశాడు. విషయం వెలుగులోకి వస్తే తనను బతకనీయరని భావించిన బావాజాన్ ప్రాణభయంతో ఇంటికి వెళ్లి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ వార్తతో చేలూరు గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న డీఎస్పీ ప్రకాష్, సీఐ ఎం.శ్రీనివాస్ ఘటనా స్థలాలకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాగేపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

వింజో మోసాలు.. రూ.3,522 కోట్లు!

చార్జ్‌షీట్ దాఖలు చేసిన ఈడీ

బనశంకరి: వింజో ఆన్‌లైన్ గేమ్ పేరిట వేల కోట్ల రూపాయల అక్రమ నగదు బదిలీ కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీ బెంగళూరు ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. వింజో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్లు పవన్ నందా, సౌమ్యసింగ్ రాథోడ్ సహా పలు అనుబంధ సంస్థలను నిందితులుగా పేర్కొంది. సుమారు రూ.3,522 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఈడీ దర్యాప్తులో తేల్చింది. వింజో మోసాలపై బెంగళూరు సైబర్‌క్రైం పోలీస్‌స్టేషన్లు, రాజస్థాన్, ఢిల్లీ, గురుగ్రామ్‌లో కేసులు నమోదయ్యాయి. ఈడీ వెంటనే కంపెనీ డైరెక్టర్లు, ముఖ్యుల ఇళ్లు, ఆఫీసుల్లో భారీగా దాడులు చేసి రూ.690 కోట్ల విలువచేసే చరాస్తులను సీజ్ చేసింది.

ఎలా మోసం చేశారంటే.. !

వింజో సుమారు 25 కోట్ల మంది వినియోగదారులను, 100కు పైగా బెట్టింగ్ క్రీడలను నిర్వహిస్తూ వినియోగదారుల నుంచి నగదును స్వీకరించేది. మొదట్లో యాప్ ద్వారా గేమ్స్ ఆడేవారు గెలుపొంది కొంత సొమ్ము పొందేవారు. తరువాత భారీ మొత్తాల్లో ఆడేటప్పుడు డబ్బు పోయేలా యాప్ పనిచేసేది. ఇలా రూ.734 కోట్ల వరకూ వసూలు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి రియల్‌మనీ గేమ్స్‌ను నిషేధించిన తరువాత ఈ సంస్థ రూ.47.66 కోట్లను వినియోగదారులకు వారి డబ్బును చెల్లించలేదు.

సేవలు పూర్.. అయినా టాప్ స్కోర్!

చంద్రబాబు పాలనలో ప్రభుత్వాస్పత్రుల్లో అధ్వానంగా మారిన పారిశుద్ధ్యం

- శానిటేషన్ నిర్వహణపై దాదాపు సగం మంది రోగుల అసంతృప్తి
- కాంట్రాక్టు సంస్థల పనితీరుకు మాత్రం ప్రభుత్వం డిస్టింక్షన్ స్కోర్‌లు
- తద్వారా భారీగా కమీషన్లు దండుకునేందుకు ప్రభుత్వ పెద్దల కుట్ర

సీఎం బంధువు సంస్థ పద్మావతి నిర్వహణలో ఉన్న అనంతపురం జీజీహెచ్‌లో అధ్వానంగా పారిశుద్ధ్యం(ఫైల్)

సాక్షి, అమరావతి: చంద్రబాబు పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అత్యంత అధ్వానంగా తయారైంది. పారిశుద్ధ్య నిర్వహణ దారుణంగా మారడంతో వార్డులు కంపుకొడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఐవీఆర్ఎస్ సర్వేలోనే డీఎంఈ ఆస్పత్రుల్లో పరిశుభ్రతపై 47.37 శాతం... అంటే దాదాపు సగం మంది రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అయినా ప్రభుత్వం మాత్రం పారిశుద్ధ్య పనులు నిర్వహించే కాంట్రాక్ట్ సంస్థలకు పనితీరుకు 100కు 96 స్కోర్‌లు ఇచ్చేస్తోంది. అధ్వానంగా సేవలు అందిస్తున్న కాంట్రాక్టు సంస్థలకు భారీ స్కోర్‌లు ఇచ్చి, కాంట్రాక్ట్ నిబంధనలు సైతం తుంగలో తొక్కి 100 శాతం బిల్లులు చెల్లించడం ద్వారా కమీషన్‌లు దండుకోవడానికి అధికార పార్టీ నేతలు, అధికారులు మాయ చేస్తున్నారు.

సీఎం బంధువు సంస్థ సేవల్లో ఘోరం..

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక గతేడాది ప్రభుత్వాస్పత్రుల్లో సెక్యూరిటీ, శానిటేషన్ నిర్వహణకు టెండర్‌లు పిలిచారు. కోరినంత కమీషన్లు ఇవ్వడానికి ముందుకొచ్చిన, పక్క రాష్ట్రాల్లో టెర్మినేట్ అయిన సంస్థలకు సైతం ప్రభుత్వ పెద్దలు కాంట్రాక్ట్‌లు కట్టబెట్టేశారు. డీఎంఈలో జోన్-3 (రాయలసీమ)లోని ఆస్పత్రుల పారిశుద్ధ్య నిర్వహణ కాంట్రాక్ట్‌ను సీఎం బంధువుకు చెందిన పద్మావతి సంస్థకు ఇచ్చారు. తొలుత శానిటేషన్, సెక్యూరిటీ నిర్వహణకు ఉమ్మడి టెండర్ పిలిచారు. అయితే, దానికి పద్మావతి సంస్థ దాఖలు చేసిన బిడ్‌కు అర్హత లేదని తేలింది. దీంతో ఏకంగా టెండర్‌నే రద్దు చేసి పారిశుద్ధ్యం, సెక్యూరిటీకి వేర్వేరుగా ప్రభుత్వం టెండర్‌లు ఆహ్వానించినట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు పద్మావతి సంస్థ నిర్వహణలో ఉన్న ఆస్పత్రుల్లో పరిశుభ్రతపై ఏకంగా 45 శాతం మంది వరకు రోగులు, వారి బంధువులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అయినా సీఎం బంధువు సంస్థ కావడంతో సేవలు ఎలా ఉన్నా సరే పనితీరుకు ఏకంగా 96 స్కోర్‌లు ఇచ్చేస్తున్నట్టు వెల్లడైంది. గత డిసెంబర్ నెలలో ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో అనంతపురం జీజీహెచ్‌లో పరిశుభ్రతపై 43.8 శాతం రోగులు అసంతృప్తి వ్యక్తంచేశారు. అయినా ఆ నెల పద్మావతి సంస్థ పనితీరుకు 96 స్కోర్ ఇచ్చారు. ఇంత స్కోర్ దక్కించుకున్న సంస్థ అటెండెన్స్ పర్సంటేజ్ గమనిస్తే డిసెంబర్ నెలలో 58.71 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. రోగుల సంతృప్తి, కాంట్రాక్ట్ సంస్థ సిబ్బంది హాజరు 60 శాతం దాటకపోయినా... సీఎం బంధువు సంస్థ కావడంతో అధ్వాన పనితీరుకు కూడా 96 మార్కులు ఇచ్చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే నెలలో తిరుపతి రుయా, కడప మెంటల్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో 40 శాతం చొప్పున, కడప జీజీహెచ్‌లో 42.31 శాతం మంది రోగులు పద్మావతి పనితీరును చీదరించుకోగా, ఆ సంస్థ పనితీరుకు ప్రభుత్వం మాత్రం ఏకంగా 90 నుంచి 96 స్కోర్‌లు ఇచ్చేసింది.

జోన్-2లోనూ అదే దుస్థితి..

ఏపీలో టెండర్‌లు కొనసాగుతున్న సమయంలోనే పక్క రాష్ట్రంలో టెర్మినేట్ అయిన ఆల్ సర్వీసెస్ సంస్థకు ప్రభుత్వం జోన్-2 ఆస్పత్రుల శానిటేషన్ కాంట్రాక్ట్‌ను కట్టబెట్టింది. ఇప్పుడు ఆ సంస్థ సేవలు అందిస్తున్న నెల్లూరు జీజీహెచ్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని 36 శాతం మంది రోగులు అసంతృప్తి వ్యక్తంచేయగా, ప్రభుత్వం మాత్రం అద్భుతంగా పని చేస్తోందని 96 స్కోర్ ఇచ్చింది. విజయవాడ జీజీహెచ్‌లో 37 శాతం మంది రోగులు పారిశుద్ధ్య నిర్వహణ బాగాలేదని తెలియజేసినా 93 స్కోర్ ఇవ్వడం గమనార్హం.

నిబంధనలు తుంగలో తొక్కి

శానిటేషన్‌లో 20, సెక్యూరిటీలో 9 ప్రమాణాలకు 100 చొప్పున స్కోర్‌లు ఉంటాయి. వీటికి 95 మేర స్కోర్‌లు ఉండటంతోపాటు ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నేషన్ సిస్టం) అటెండెన్స్ 95 శాతం చొప్పున ఉంటేనే కాంట్రాక్ట్ సంస్థలకు 100 శాతం బిల్లులు ఇవ్వాలని నిబంధనలున్నాయి. వీరికి వంద శాతం బిల్లులు వస్తేనే తమకు ఎక్కువ కమీషన్ ఇస్తారని ముఖ్య నేతల ఒత్తిళ్లతో ఆస్పత్రుల్లో అధికారులు శానిటేషన్, సెక్యూరిటీపై పర్యవేక్షణ గాలికొదిలేసి, అధ్వానమైన పనితీరుకు కూడా ఏకంగా 96 శాతం మేర స్కోర్‌లు ఇచ్చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. మరోవైపు బిల్లుల చెల్లింపుల్లో టెండర్ నిబంధనలను సైతం ఉన్నతాధికారులు తుంగలో తొక్కేసినట్టు సమాచారం. నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ సంస్థలు ఆస్పత్రుల్లో పనులు మొదలు పెట్టిన రోజు నుంచే ఎఫ్ఆర్ఎస్ 95 శాతం సహా ఇతర నిబంధనలు అమలవ్వాలి. అయితే గతేడాది జూన్, జూలైలో కొత్త కాంట్రాక్ట్ సంస్థలు పనులు మొదలు పెట్టాయి. వీరికి బిల్లుల చెల్లింపుల్లో గతేడాది డిసెంబర్ వరకు ఉన్నతాధికారులు నిబంధనల్లో పలు సడలింపులు ఇచ్చారు. ఇది టెండర్ నిబంధనలకు పూర్తి విరుద్ధమని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్నా అమోఘమైన స్కోర్‌లు ఇచ్చారిలా...

ఆస్పత్రి	రోగుల అసంతృప్తి (శాతం)	ఇచ్చిన స్కోర్ (100కు)
జీజీహెచ్ ఒంగోలు	40.75	96
కేజీహెచ్ విశాఖపట్నం	40.74	95
జీజీహెచ్ కాకినాడ	40.69	95
జీజీహెచ్ విజయనగరం	37.05	96
జీజీహెచ్ శ్రీకాకుళం	36.04	95
జీజీహెచ్ మచిలీపట్నం	35.68	96

What is the meaning of the word ‘startled’?

SSC Model Papers for Class X English

- Are you gearing up for the AP SSC exams and looking for quality practice material? Look no further! Our model papers are designed to help you prepare for the exams and score your best. These papers are crafted by experienced teachers and follow the latest AP SSC syllabus and exam pattern.
- **In this collection, you'll find:**
  - Model papers with answers and marking scheme
  - Practice questions to help you master key concepts
  - Tips and strategies to improve your exam performance
  - Model question papers for practice
  - Detailed solutions to help you understand concepts better
- **Our model papers cover English, with:**
  - Comprehensive coverage of the English syllabus
  - Practice questions on grammar, vocabulary, and comprehension
  - Model papers to help you prepare for the exam format

Get ready to ace your AP SSC English exam with our comprehensive model papers!

SSC MODEL PAPER – I

English (Third Language)

Time : 3.15 hours Max. Marks : 100

Instructions:

1. The question paper has 37 questions in three sections (A, B and C)
2. Answer all the questions on a separate answer book supplied to you.
3. 15 minutes of time is allotted exclusively for reading the question paper and 3 hours for writing the answers.
4. Answer all the questions of SECTION - B(Grammar and Vocabulary) in the same order at one place in your answer book.

SECTION - A : READING COMPREHENSION

(Questions 1- 5) : *Read the following passage carefully.*

Kisa Gotami had an only son, and he died. In her grief she carried the dead child to all her neighbours, asking them for medicine, and the people said, “She has lost her senses. The boy is dead.” At length, Kisa Gotami met a man who replied to her request, “I cannot give thee medicine for thy child, but I know a physician who can.” And the girl said, “Pray tell me, sir; who is it?” And the man replied, "Go to Sakyamuni, the Buddha.” Kisa Gotami repaired to the Buddha and cried, “Lord and Master, give me the medicine that will cure my boy.” The Buddha answered, “I want a handful of mustardseed.” And when the girl in her joy promised to procure it, the Buddha added, “The mustard-seed must be taken from a house where no one has lost a child, husband, parent or friend.” Poor Kisa Gotami now went from house to house. **(The Sermon at Benares)**

Now, answer the following questions

1. What happened to Kisa Gotami’s son ?

2. What did she do in grief?

3. What was the advise of the man?

A) pray to God B) see Sakyamuni

C) take his son to a doctor

4. Buddha wanted ……………….

A) handful of water

B) handful of mustard seeds

C) handful of rice

5. What did kisa Gotami realise ?

A) Buddha could not help

B) Death is common for everyone

C) No musturds in any one’s house

(Questions 6-10): *Read the following stanza carefully.*

Belind a lived in a little white house,
With a little black kitten and a little grey mouse, And a little yellow dog and a little red wagon, And a realio, trulio, little pet dragon.
Now the name of the little black kitten was Ink, And the little grey mouse, she called him Blink, And the little yellow dog was sharp as Mustard,
But the dragon was a coward, and she called him Custard. **(The Tale of Custard the Dragon)**

Now, answer the following questions. 5 × 1 = 5 M

6. Where did Belinda live ?

7. Name a few pets that she had.

8. Whom did she call blink ?

A) little gray mouse B) yellow dog C) black kitten

9. What was the yellow dog called as ?

A) custard B) mustard C) coward

10. Custard is a ....

A) fruit B) wagon C) dragon

(Questions 11-15): *Read the following passage carefully.*

Anil was asleep. A beam of moonlight stepped over the balcony and fell on the bed. I sat up on the floor, considering the situation. If I took the money, I could catch the 10.30 Express to Lucknow. Slipping out of the blanket, I crept up to the bed. Anil was sleeping peacefully. His face was clear and unlined; even I had more marks on my face, though mine were mostly scars. My hand slid under the mattress, searching for the notes. When I found them, I drew them out without a sound. Anil sighed in his sleep and turned on his side, towards me. I was startled and quickly crawled out of the room.

(The Thief’s Story)

Choose the appropriate answer from the options given;

11. Which train did the thief want to catch?

A) Express to Lucknow

B) Express to Delhi

C) Express to Mumbai

12. Where did Anil keep the money?

A) under pillow

B) under mattress

C) in the cupboard

13. What is the meaning of the word ‘startled’?

A) Fearless B) Surprised C) Started

14. How much money did he steal?

A) 500 rupees in fifties

B) 600 rupees in fifties

C) 6000 rupees in hundreds

15. Thief wore ....

A) suit B) paijamas C) dhotis

16. Study the following table which shows the major export destinations of Indian mangoes in 2019-2020.

S.No.	Country	Percentage %
1	USA	2
2	Kuwait	2
3	Saudi Arabia	3
4	Quatar	6
5	Bangladesh	6
6	Oman	7
7	UK	9
8	Nepal	24
9	United Arab Emirates	33
10	Bahrain	2
11	Others	6

Now, answer the following questions. 5 × 1 = 5 M

i) What does the given table represent ?

ii) Which destination has the highest percentage of important of Indian mangoes ?

iii) India exports 24% of mangoes to ....

iv) India exports the same percentage of mangoes to ....

a) U.S.A, Kuwait, Bahrain

b) Quatar, UK, Nepal

c) Bangladesh, Oman, UK

v) Choose the correct statement based on the table given.

a) The second top importing country of mangoes in the given table is Nepal.

b) United Arab Emirates is exporting mangoes to the destinations given in the table.

c) Oman imports 6 percentage of mangoes.

(Question 17) : *Read the following passage carefully.*

Once up on a time, a farmer had a goose that laid a golden egg every day. The farmer used to sell that egg and earn enough money to meet their family’s day-to-day needs. One day, the farmer thought that if he could get more such eggs and make a lot of money and become a wealthy person. The farmer decided to cut the goose and remove all the golden eggs from its stomach. As soon as they killed the bird and opened the goose’s stomach, they found no eggs. The foolish farmer realized they had destroyed their last resource out of greed.

Now, arrange the following sentences into a meaningful order. 5 x 1 = 5 M

a) The farmer did not find any eggs in its stomach when he killed it.

b) The farmer wants to get all the eggs at once to become rich.

c) The farmer understood that he spoiled his source of life due to his greed.

d) The farmer had a goose that laid a golden egg every day.

e) Every day the farmer sells an egg and fulfills his family’s needs

Continued on next page..

SECTION — B
GRAMMAR & VOCABULARY

Note: Answer all the questions of Section - B in the same order at one place in your answer book.

18. Combine the following sentences using `who' 2 M
Lencho was an ox of a man. He was working like an animal in the fields.

19. Change the following sentence into `passive voice' 2 M
Mother seagull brought the food.

20. Change the following into Reported Speech. 2 M
Valli said to the conductor, "Give me a ticket to the town."

21. Fill in the blanks with suitable preposition given in brackets. 2 × 1= 2 M
i) She is good mathematics. (at, in, with)
ii) They walked__________ the park quietly. (into, over, with)

22. Edit the following passage. 4 × 1 = 4 M
During our childhood at (a) Goa, the baker used to be his (b) friend, companion, and guide. He used to came (c) at least twice a day. Once, when he set out in the morning on his selling round, and again, when he returned after emptying his huge basket.
The jingling thud of his bamboo woke us up (d) sleep
a) .... b) ....
c) .... d) ....

23. Fill in the blanks with suitable articles. 2×1 = 2M
1. My sister works in .... bank.
2. Have you ever visited .... U.S.A ?

24. Change the following into Repeated action in the past using 'would/used to' 2 × 1 = 2 M
1. He played piano every evening after dinner.
2. Ten years ago, there was a large park on this site.

25. Rewrite the sentences into a single sentence using Noun-modifiers. 2 × 1 = 2 M
i) He adopted a dog. It was a German Shepherad
ii) He has bought a flat recently. It is spacious and comfortable.

26. Give a suitable advice for the situation given below. 2 × 1 = 2 M
Your neighbour burns leaves in the yard. Advise him to stop burning leaves.

27. Read the following paragraph and write the synonyms of the underlined words, choosing the words given in the box. 4 × 1 = 4 M
adorned, viewed, dppedr /ike, huge, differ
With a satisfied expression, Lencho regarded (a) the field of ripe corn with its flowers, draped (b) in a curtain of rain. But suddenly a strong wind began to blow and along with the rain very large (c) hail stones began to fall. These truly did resemble (d) new silver coins.

28. Read the following paragraph and write the antonyms of the underlined words. 4 × 1 = 4 M
The conductor's jokes made the passengers happy (a), and Valli enjoyed the company of the friendly (b) people on the bus. She refused the conductor's offer of a drink because she wanted to stay independent (c). When she reached home, she acted as if nothing interesting(d) had happened.

29. Fill the blanks with the right form of words given in the brackets. 2 × 1 = 2 M
The day before, all day long , he had————(a) (watched/ watch/watching) the parents flying about with his brother and sister ————(b)(perfect/ perfecting /perfected) them in the art of flight.

30. Complete the words with correct Prefixes and Suffixes given in the brackets. 2 × 1 = 2 M
i) No house was _________ (non, un) affected by death
ii) Her journey through the town was hope_______ (ful, less).

31. Find the wrongly spelt word and write the correct spelling. 2 × 1 = 2 M
i) mouring, suffering, sorrow, grief ....
ii) imortal, change, nature, world ....

32. Read the following dictionary entry of the word given below. 2 × 1 = 2 M
can.o.py / 'kQn.pi / n plural canopies [C]
1. a cover made of cloth that is fixed above a bed, seat etc as a decoration or as a shelter
2. the leaves and branches of trees, that make a kind of roof in a forest : the forest conopy
3. literary something that spreads above you like a roof : a canopy of twinkling stars - canopied adj.

Now, answer the following questions using the information above.
i) What is the part of speech of the word canopy ?
ii) What is the plural form of the word canopy ?

33. Use the following expressions in sentences of your own. 2 × 1 = 2 M
i) Phrasal verb : stay in
Ans. ....
ii) Idiomatic expression : keep me growing
Ans. ....

34. Match the following. 4 × ½ = 2 M

	Part - A		Part - B
i)	ramble on	( )	a) immediately
ii)	calm down	( )	b) withdraw
iii)	kept black	( )	c) speak without focus
iv)	right away	( )	d) remain quiet

ANSWERS

1. He died.
2. She carried the dead child to neighbours asking for medicine.
3. B) see Sakyamuni
4. B) handful of mustard seeds
5. B) Death is common for everyone
6. Little white house.
7. Kitten, mouse, dog, wagon.
8. A) little gray mouse.
9. B) Mustard.
10. C) Dragon.
11. A) Express to Lucknow
12. B) under mattress
13. B) Surprised.
14. B) 600 rupees
15. C) dhotis
16. (i) The major export destinations of Indian Mangoes in 2019-2020
(ii) United Arab Emirates; (iii) Nepal
(iv) a) U.S.A, Kuwait, Bahrain
(v) a) The second top importing county of mangoes in the given table is Nepal.
17. d e b a c
18. Lencho, who was an ox of a man, was working like an animal in the fields..
19. The food was brought by mother seagull.
20. Valli requested the conductor to give her a ticket to the town.
21. i) at; ii) into
22. a) in; b) our; c) come; d) from
23. i) A; ii) the
24. i) He used to play the piano every evening after dinner.
ii) 10 years ago there used to be a large park on the site. .
25. i) He adopted a German shepherd dog.
ii) He has bought a spacious and comfortable flat recently.
26. You should stop burning leaves in the yard.
27. a) viewed; b) adorned; c) huge; d) appeared like
28. a) Sad/happy; b) unfriendly; c) dependent; d) boring
29. a) watched; b) perfecting
30. i) un; ii) less
31. i) mourning; ii) immortal
32. i) Noun; ii) canopies
33. i) I decided to stay in because it was raining heavily
ii) Good books and positive experiences keep me growing as a person
Note: Any relevant sentence may be given credit.
34. c d, b, a

C. Bhagya Sekhar Reddy
SA, English
Govt. High School
Chandragiri, Tirupati Dt

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. By the time, the bell _, the students___ the classroom.
A) rang/ left B) rang/ had left
C) had rung/ left D) was ringing/ had left

2. They _ each other for years before they _ friends.
A) knew/became
B) have known/became
C) had known/ became
D) have been knowing/ became

3 . When the teacher__ the lesson, the students_ notes.
A) began/ were taking B) began/had taken
C) had begun/ were taking
D) was beginning/ had taken

4) They _ the contract for months before they ___it.
A) negotiated/ signed
B) have negotiated/ signed
C) had negotiated/ signed
D) have been negotiating/ signed

5) If she __the exam tomorrow, she ___ to college.
A) passes / will go
B) passes / will be going
C) will pass/goes
D) passed/ will be going

జీవితంలో పెను సవాళ్లు నడవాలనుకున్న మార్గంలో ఎదురుగాలులు...
అయినా వాళ్లు ఆగలేదు... ముందుకు సాగారు.
సవాళ్లను సోపానాలుగా చేసుకున్నారు.
అందుకే వారికి నేడు జాతీయ గౌరవంగా 'పద్మశ్రీ' దక్కింది.
అస్సాం గాయని పోఖిలా లెఖ్తెపి, యాసిడ్ ఆటాక్‌ను ఎదుర్కొని
ప్రొఫెసర్‌గా స్ఫూర్తినిస్తున్న మంగళా కపూర్‌ల జీవన విశేషాలు.

అసామాన్య పద్మాలు

కొండలకు పాటలు తెలుసు. కొండలు పాడతాయి. కాని వాటిని గొంతులో నింపుకుని జనానికి పంచేవారే కావాలి. అలాంటి కొండ మీద తేనె పాటే పోఖిలా లెఖ్తెపి. అస్సాం లోని కర్బీ ఆంగ్లాంగ్ కొండ ప్రాంతంలో గత ఐదు దశాబ్దాలుగా 'స్వరాల రాణి'గా పేరు గాంచిన పోఖిలా లెఖ్తెపికి 'పద్మశ్రీ' ప్రకటించడం కొంచెం ఆలస్యమైనట్టే. ఆ మాటకొస్తే ఈ 72 ఏళ్ల జానపద గాయనికి ఈ గౌరవాలు, సత్కారాలు ఏమీ పట్టవు. పాట పాడటమే ఆమెకు తెలుసు. పాట వినిపించడమే ఆమె జీవితం.

పోఖిలా

పోఖిలా లెఖ్తెపి: కొండ మీద తేనె పాట

తండ్రి వద్ద పాటలు నేర్చుకొని..

అస్సాంలోని ఆంగ్లాంగ్ జిల్లా దుపార్ టిముంగ్ గ్రామంలో పోఖిలా జన్మించారు. తండ్రి ముఖిమ్ లేక్తే, తల్లి బాస్దే టిముపి బాగా పాడతారు. ముఖిమ్ లేక్తే ఆ రోజుల్లో గ్రామాల్లో ప్రదర్శించే నాటకాలలో సంగీతం అందించేవారు. అలా పోఖిలా చిన్న వయస్సులోనే సంగీతం పట్ల ఆకర్షితురాలైంది. బడిలో ప్రతి శనివారం పాటల పోటీ తండ్రి వద్ద పాటలు నేర్చుకుని పాడితే ప్రైజులన్నీ ఆమెకే. ఆ ఉత్సాహంతో తనే సొంతంగా పాటలను స్వరపరచడం ప్రారంభించారు. 1976లో డిపులో జరిగిన కర్బీ యువజనోత్సవంలో పాడినప్పుడు మొత్తం అస్సాంకు ఆమె పాట తెలిసింది. 1978 నాటికి ఎంత గుర్తింపు వచ్చిందంటే ఆకాశవాణి గౌహతిలోని కర్బీ శాఖ డైరెక్టర్ ఆమెకు రేడియోలో పాడే అవకాశాన్ని కల్పించారు.

కర్బీ భాషలో కొత్త శైలి...

పోఖిలా పాడే సమయానికి కర్బీ భాషలో ఆధునిక పాటలు లేవు. పోఖిలా కర్బీ భాషలో మొదటి క్యాసెట్ 'కాంగ్‌హోన్' విడుదల చేశారు. అనంతరం జుబీన్ గార్గ్ సహా అస్సాంకు చెందిన పలువురు కళాకారులతో కలిసి ఆమె పాటలు పాడారు. ఇప్పటి వరకు 300కి పైగా పాటలు పాడారు. కర్బీ పాటలకు దేశవ్యాప్తంగా ప్రజాదరణ తీసుకురావడంలో ఆమె కృషి విశేషమైనది. కర్బీ సంగీతానికి ఆమె చేసిన సేవకు గాను 2011లో హిల్స్ ఐడల్ 'క్వీన్ ఆఫ్ మెలోడీ' బిరుదుతో సత్కరించింది. 2023 అస్సాం ప్రభుత్వం ఆమెకు శిల్పి అవార్డుతోపాటు శిల్పి పెన్షన్‌ను ప్రదానం చేసింది. 2024లో అస్సాంలో మూడో అత్యున్నత పౌర పురస్కారమైన 'అస్సాం గౌరవ్' అవార్డును అందించింది. కర్బీ ఆంగ్లాంగ్ వంటి మారుమూల ప్రాంతానికి చెందిన తనలాంటి గాయనిని కేంద్ర ప్రభుత్వం సత్కరించడం సంతోషకరమైన విషయం అని ఆమె అంటున్నారు.

మంగళా కపూర్: యాసిడ్ దాడిని పాటతో ఓడించారు

యాసిడ్ దాడి పిరికివాళ్ల చర్య. దానిని ఎదుర్కొని ఎదగడం స్థైర్యవంతుల లక్షణం. ప్రయాణం ముగిసి పోయినట్టే అని అందరూ అనుకున్నప్పుడు గొప్ప ప్రయాణాన్ని తిరిగి మొదలుపెట్టారు మంగళా కపూర్. సంగీత సాధన చేసి సంగీత విద్వాంసురాలిగా మారారు. 'పద్మశ్రీ' వరకూ ఎదిగారు. ఇది అసాధారణ కథ. స్ఫూర్తి గాథ.



మంగళా కపూర్

గ్వాలియర్ ఘరానాకు చెందిన శాస్త్రీయ గాయని మంగళా కపూర్ 1965లో యాసిడ్ దాడి ఎదుర్కొన్నారు. అప్పటి వరకూ అద్భుతమైన తన కంఠంతో ఆమె 'కాశీ లతా మంగేష్కర్'గా గుర్తింపు పొందారు. సంగీత రంగంలో ఎన్నో కలలు కంటూ ఉండగా యాసిడ్ దాడి జరిగింది. ఫలితంగా ఆరు సంవత్సరాలు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. అయినా కుంగిపోలేదు. ఆ సమయంలో కూడా చదువును కొనసాగించి బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సంగీత విద్య పూర్తి చేశారు. అక్కడే ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. మంగళా కపూర్ సంగీతం ప్రొఫెసర్ మాత్రమే కాదు, సామాజిక సేవలోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల పిల్లల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. ఆమెకు అనేక అవార్డులు వరించాయి. రాజ్యసభ ఆమెకు 'రోల్ మోడల్' అవార్డును ప్రదానం చేసింది. ఆమె జీవితం ఆధారంగా 2025లో మరాఠీ చిత్రం 'మంగళ' నిర్మించారు. సంగీతం, విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకు రాగలమని మంగళా కపూర్ అంటున్నారు.

'సామాజిక అంశాలపై ప్రజలలో అవగాహన కలిగించేందుకు శాస్త్రీయ నృత్యం ద్వారా ఎప్పుడూ ప్రయత్నం చేస్తుంటాను' అని చెప్పారు తెలంగాణ కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డి. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన ఈ కళాకారిణి ఐదున్నర దశాబ్దాలుగా నృత్య సేవ చేస్తున్నారు. దీపికారెడ్డి చేస్తున్న కృషికి ఈ యేడాది భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా దీపికారెడ్డి మాట్లాడుతూ కళా సేవ గురించి తమ జీవన విశేషాలను 'సాక్షి'తో పంచుకున్నారు..

నృత్య సేవే దైవారాధన

దీపికారెడ్డి

పాశ్చాత్య హోరులో మునిగిపోతున్న మన చిన్నారులకు, యువతకు మన దేశ నృత్య కళలు తెలియాలి. కళలకు గుర్తింపు లభించి, ఇలాంటి అవార్డులు రావడం ద్వారా రాబోయే తరాలకు ప్రేరణ కలిగిస్తుంది. శాస్త్రీయ నృత్యం నేర్చుకుంటే ఏ రంగంలో అయినా రాణించవచ్చు. ఒక క్రమ శిక్షణ అలవడుతుంది. మెదడు చురుకుగా, శక్తిమంతం అవుతుంది. నృత్యం ద్వారా వచ్చే మనశ్శాంతి, సంతోషం మనల్ని ఆరోగ్యంగా, దీర్ఘకాలం యవ్వనంగా ఉంచుతుంది. మా విద్యార్థుల్లో కూడా ఇంజనీర్లు, డాక్టర్లు ఉన్నారు. మల్టిపుల్ వర్క్స్ చేస్తారు. నృత్య ప్రదర్శనల్లోనూ పాల్గొంటారు. ఇందులో ఒక టీమ్ వర్క్ ఉంటుంది.

అందరి ప్రోత్సాహంతో...

నాలో ఈ నాట్య తపనను వెలిగించింది మా అమ్మ రాధికారెడ్డి. తను భరతనాట్య నృత్యకారిణి. ఆమె 1961లో రవీంద్రభారతి ప్రారంభోత్సవానికి చిత్రాంగద బ్యాలె ద్వారా ప్రదర్శన ఇచ్చారు. అమ్మ సాధనను చూసి, నేనూ స్ఫూర్తి పొందేదాన్ని. నాట్యంపై నాకున్న ఆసక్తి గమనించిన అమ్మ నాచేత గజ్జె కట్టించారు. అలా అమ్మ మొదటి గురువు, ఆ తర్వాత నాట్యంలోని మెళకువలతో ముందుకు తీసుకెళ్లింది గురువు సుమిత్ర కౌశల్. అటు నుంచి ఎంతో మందిని నృత్యకారులుగా తీర్చిదిద్దిన వెంపటి చినసత్యంగారు గురువుగా లభించడం నాకు ఓ వరం. 1976లో రవీంద్రభారతిలో మొదటి ప్రదర్శన ఇచ్చాను. ఆ సమయంలో అక్కినేని నాగేశ్వర రావు వంటి ప్రముఖులు కూచిపూడి నృత్యానికి టార్చ్‌బేరర్ అని ప్రశంసించారు. పదకొండేళ్ల వయసులో పెద్ద వారి ఆశీస్సులు లభించడం కూడా అదృష్టమే. మా తాతగారు నూకల రామచంద్రారెడ్డి మాజీ మంత్రి. నాన్న వి.ఆర్ రెడ్డి సొలిసిటర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఇంట్లో అందరికీ శాస్త్రీయ నృత్యం, సంగీతం అంటే చాలా ఇష్టం. అలా వారి ప్రోత్సాహంతో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాను. పెళ్లి తర్వాత నా భర్త శ్యామ్‌గోపాల్ కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. దేశ, విదేశాల్లో ప్రదర్శనలు ఇస్తూ వచ్చాను. పిల్లలు అభినవ్, శ్లోక పుట్టిన తర్వాత కూడా నృత్యం చేస్తూనే ఉన్నాను. నేను మా అమ్మ నుంచి నృత్యంపట్ల ఆసక్తి పెంచుకుంటే నా కూతురు శ్లోక కూడా మా బాటలోనే నడిచింది. అలా మూడుతరాల శాస్త్రీయ నృత్యకారులు మా ఇంట్లో ఉన్నారు.

మూడు తరాల నృత్యం

మహాకుంభమేళాలో గణతంత్ర దినోత్సవం రోజునే గంగా పండాల్‌లోని పెద్ద స్టేజీపైన ప్రదర్శన ఇచ్చే అవకాశం లభించింది. శివ సతీయం, గంగావతరణం కథలను దాదాపు గంటసేపు నా కూతురు శ్లోకారెడ్డి, శిష్యబృందంతో కలిసి ప్రదర్శన ఇచ్చాను. మా అమ్మ, నేను, నా కూతురు.. మూడు తరాలుగా నృత్యసేవలో ఉండటం కూడా అదృష్టంగా భావిస్తున్నా. 'దీపాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి నృత్య అకాడమీ' ద్వారా ఎంతో మంది విద్యార్థులు శాస్త్రీయ నృత్యకారులుగా పేరు తెచ్చుకున్నారు. దేశ విదేశాలలో ఉన్న మా విద్యార్థులు మన భారతీయ సంస్కృతిని ముందుకు తీసుకెళుతున్నారు. నృత్యసేవ అంటే భగవంతుని ఆరాధనే. దేవాలయాల వద్ద, వేదికలపైన నృత్యప్రదర్శనలు ఇస్తున్నప్పుడు దివ్యానుభూతికి లోనవుతుంటాం. ఎంతో మంది ఆ ఆనందంలో మమేకం అవుతుంటారు. ప్రదర్శన తర్వాత కలిసి తమ అనుభూతిని తెలియజేసిన వారెందరో. మొదటి అరంగేట్రం నాటి నుంచి ఇప్పటి వరకు చూపిన ఎంతో మంది చూపిన ఆదరాభిమానాలు, ప్రోత్సాహం ఈ రోజున భారత ప్రభుత్వం నుంచి గౌరవం అందుకునేలా చేసింది''అని ఆనందంగా వివరించారు ఈ నృత్యకళాకారిణి.

సామాజిక అంశాలపై సందేశం

అభినయం అనేది నాటి సినిమా నటీనటుల నుంచి కూడా నేర్చుకున్నాను. ఇప్పుడు సినిమా రంగానికి సంబంధించిన వాళ్లు నృత్యం నేర్చుకోవడానికి నా దగ్గరకు వస్తుంటారు. కూచిపూడి నృత్యం అనగానే చాలామంది పౌరాణిక గాథలు అనే ఆలోచనల్లో ఉంటారు. కానీ, ప్రతి నెలా ఒక సామాజిక అంశంతో కొత్త కాన్సెప్ట్‌ని తీసుకుంటాం. అందులో యువతరపు ఆలోచనలనూ ముందుకు తీసుకువస్తున్నాను. దీంట్లో భాగంగా పర్యావరణం, పర్యాటకం, హ్యాండీక్రాఫ్ట్స్, మహిళల సమస్యలు, మన సంస్కృతికి వన్నెతెచ్చే అంశాలు తీసుకుంటూ సందేశాత్మకంగా ప్రేక్షకుల ముందుకు నృత్యరూపకంగా తీసుకువచ్చాం. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం ఎలా పొందవచ్చు అనేవి నృత్య రూపకం ద్వారా చూపించగలిగాను.

– నిర్మలారెడ్డి

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
జనవరి 26న ముగింపు రూ.లలో

నగరం	బంగారం (24 క్యారెట్లు)	బంగారం (22 క్యారెట్లు)	వెండి
హైదరాబాద్	1,64,920	1,51,630	3,50,000
విజయవాడ	1,61,950	1,48,450	3,75,000
విశాఖపట్నం	1,61,950	1,48,450	3,75,000
రాజమండ్రి	1,64,640	1,53,930	3,55,200
ప్రొద్దుటూరు	1,65,500	1,52,260	3,56,000
చెన్నై	1,63,910	1,50,250	3,75,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

సాగుబడి

శ్రవణ కార్తె: జనవరి 25 నుంచి ఫిబ్రవరి 6 వరకు

దక్షిణాదిలో సంకరజాతి ఆవులు, ఉత్తరాదిలో గేదెల పెంపకం ఎక్కువ

వాతావరణ మార్పుతో పాడి పశువులకు అధిక జబ్బులు, మరణాలు.. గేదెలు, సంకరజాతులకే అధిక ముప్పు

దాణా, మేతల కొరతే 75% రైతులకు ముఖ్య సమస్య

ఏపీ సహా 15 రాష్ట్రాల్లో 'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) తాజా అధ్యయనంలో వెల్లడి

పాడి రైతుకు క్లైమేట్ పోటు!

పాడి పశువుల పెంపకంతో 8 కోట్ల కుటుంబాలకు జీవనోపాధి

పాడి రైతుల్లో 80% 1-2 ఆవులనో, గేదెలనో పెంచుతున్న వారే



పాల ఉత్పత్తిలో, వినియోగంలో ప్రపంచంలోకెల్లా మన దేశమే ఫస్ట్. 30 కోట్లకు పైగా ఆవులు, గేదెలను పెంచుతున్న 8 కోట్లకు పైగా రైతులకు పశుపోషణే ముఖ్య జీవనోపాధి. జాతీయ స్థూల దేశీయోత్పత్తికి పాలు దాదాపు 5 శాతం దోహదం చేస్తున్నాయి. 2003–2019 మధ్య దేశ పాల ఉత్పత్తి 86 మిలియన్ టన్నుల నుంచి 188 మిలియన్ టన్నులకు (దాదాపు 2.2 రెట్లు) పెరిగింది. పశువుల సంఖ్య పెరిగింది 11 శాతం మాత్రమే. తలసరి పాల లభ్యత 471 గ్రాములు. సగటున తలసరి పోషకాహార అవసరం 300 గ్రాముల కంటే ఇది చాలా ఎక్కువ. అయితే, ఈ మొత్తం గణాంకాలు గొప్పగా ఉన్నప్పటికీ పాడి/పశుపోషణ రంగంలో కష్టాలు, సమస్యలు, సవాళ్లు ఎన్నో ఉన్నాయి. పెరుగుతున్న భూతాపం పశువులపై ప్రతికూల ప్రభావాలకు దారితీస్తోంది. ఇటువంటి ఎన్నో ముఖ్య విషయాలపై గణాంకాలను ఒక తాజా అధ్యయనం మొట్టమొదటి సారి వెలుగులోకి తెచ్చింది. 'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) అనే స్వతంత్ర పరిశోధనా సంస్థ ఈ అధ్యయనం చేసింది. దేశంలోని 91% ఆవులు, గేదెల పెంపకం జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ సహా 15 రాష్ట్రాల్లో 7,350 మంది రైతులను అడిగిన వివరాలను విశ్లేషించి అధ్యయన నివేదికను సీఈఈడబ్ల్యూ వెలువరించింది. మన దేశంలో పశుపోషకుల స్థితిగతులపై జరిగిన తొలి విస్తృత స్థాయి అధ్యయనం ఇదే కావటం విశేషం.

భూతాపోన్నతి దుష్ప్రభావం పాడి పశువులపై ఎలా ఉంది?

పాడి రైతుల్లో 80% వీరే

పాడి రైతుల్లో 80% 1–2 ఆవులనో గేదెలనో పెంచుకునే చిన్న, సన్నకారు రైతులే. దక్షిణాదిలో సంకరజాతి ఆవులు, ఉత్తరాదిలో గేదెలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. పంజాబ్, హరియాణాలోని అధికంగా పాలిచ్చే గేదెలు, ఆవులను అధిక సంఖ్యలో పెంచే సాంద్ర పెంపకం పద్ధతి (ఇంటెన్సివ్ సిస్టమ్) అమల్లో ఉంది. మహారాష్ట్రలో పాలతో పాటు పశువులను వ్యవసాయంలో, రవాణా కోసం వాడుకునే పరిస్థితులున్నాయి. తూర్పు రాష్ట్రాల్లో పశువుల యాజమాన్యాన్ని సామాజిక–సాంస్కృతిక అంశాలు బలంగా ప్రభావితం చేస్తున్నాయి. అధ్యయనం చేసిన 15 రాష్ట్రాల్లోని 9 రాష్ట్రాల్లో సగం కంటే తక్కువ మంది పశుపోషకులు తాము పాల అమ్మకం ఆదాయంపై ఆధారపడి ఉన్నామన్నారు. దేశవ్యాప్తంగా పశువుల పెంపకందారుల్లో దాదాపు 38 శాతం (సుమారు 3 కోట్లు) రైతు కుటుంబాలకు పశువుల పెంపకానికి పాల అమ్మకమే ప్రేరణ కాదు. వీరి ఇళ్లలో చాలా వరకు సాధారణంగా 1–2 దేశీయ జాతుల ఆవులు ఉంటాయి. ఇంట్లో వారి అవసరాల కోసం పోషకాలతో కూడిన పాల కోసం, ప్రకృతి/సేంద్రియ వ్యవసాయానికి పేడ, మూత్రం కోసం, వ్యవసాయ పనుల్లో ఎద్దుల కోసం వీరు పశువులు పెంచుకుంటున్నారు. ముఖ్యంగా సమీకృత వ్యవసాయంలో దేశీయ పశువుల పాత్ర ఈ రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపించింది.

మహారాష్ట్ర, కర్ణాటకలలో పాడి పరిశ్రమ విస్తరించి ఉన్నప్పటికీ, ఈ రాష్ట్రాల్లో 30 శాతం కంటే ఎక్కువ మంది పశుపెంపకందారులు పాలకు ప్రాధాన్యం ఇవ్వటం లేదని అధ్యయనం తెలిపింది. 1–2 దేశీయ పశువులను పెంచే రైతుల్లో ఈ ధోరణులు సర్వసాధారణం. హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, అస్సాంలలో, 15 శాతం కంటే ఎక్కువ మంది రైతులు సామాజిక–సాంస్కృతిక లేదా మతపరమైన అంశాల ప్రేరణతో పశువులను పెంచుతున్నట్లు చెప్పారు.

42%లో బలమైన ఆసక్తి

దేశవ్యాప్తంగా దాదాపు 42 శాతం మంది పశు పెంపకందారులు మరిన్ని ఆవులు/ గేదెలను కొని పెంచాలన్న ఆకాంక్షతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది 46%. అంతేకాకుండా, తమ కుటుంబంలోని భవిష్యత్ తరాలకు పశువుల పెంపకంపై ఆసక్తి ఉందని దేశంలో 39 శాతం రైతులు చెబితే, ఆసక్తి ఉండే అవకాశం ఉందని మరో 35 శాతం చెప్పారు. కేవలం 9 శాతం మంది మాత్రమే తమ వారసులకు పశువుల పెంపకంపై ఆసక్తి చూపబోరన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో వారసుల్లో 30 %కు మాత్రమే ఆసక్తి ఉంటుందన్నారు. 45% మంది తెలియదన్నారు.

వేడి ఒత్తిడి ఇక్కట్లు

ఉష్ణోగ్రతలు గత మూడేళ్లుగా అతిగా పెరుగుతున్నాయి. వాతావరణ ఒత్తిళ్లు పశువులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పశువుల పెంపకందారులు వాపోతున్నారు. రాబోయే 5 దశాబ్దాలలో వాతావరణ ఒత్తిడి గోవుల ఉత్పాదకతను దాదాపు 25 శాతం తగ్గిస్తుందని అంచనా. ఇప్పటికే, 54 శాతం గేదెల పెంపకందారులు, 50 శాతం సంకరజాతి ఆవుల పెంపకందారులు, 41 శాతం దేశీ ఆవుల పెంపకందారులు తమ పశువులకు వాతావరణ సంబంధిత ఇబ్బందులు పెరిగాయని చెప్పారు. 33 శాతం రైతులు తమ పశువులు ఎక్కువగా జబ్బుపడుతున్నాయని, చనిపోతున్నాయని చెప్పారు. అలాగే 20 శాతం రైతులు ఎండ దెబ్బకు పశువులు నిస్సత్తువగా ఉంటున్నాయన్నారు. గేదెలు, సంకరజాతి ఆవులపై వాతావరణ మార్పు ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు రైతులు గుర్తించారు. స్వదేశీ జాతి ఆవులు వాతావరణంలో హెచ్చుతగ్గుల్ని మెరుగ్గా తట్టుకోగలుగుతున్నాయని రైతులు తెలిపారు. వాణిజ్యస్థాయిలో పాడి పరిశ్రమను విస్తరింపజేయదలచిన రైతులు గేదెలు, సంకరజాతి ఆవుల వైపే దృష్టి సారిస్తున్నారు. తద్వారా వాతావరణ మార్పుల సెగ పాడి రైతులకు మున్ముందు పెరుగుతుందని చెప్పుకోవచ్చు.

ప్రభుత్వం కదలాలి

వాతావరణ మార్పుల్ని తట్టుకొనే మెళకువలపై రైతుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రభుత్వం కృషి చెయ్యాలని సీఈఈడబ్ల్యూ అధ్యయన నివేదికలో సూచించింది. గేదెలు వేడి ఒత్తిడిని తట్టుకోలేవు కాబట్టి రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలి. ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులకు అనుగుణంగా వేడి ఒత్తిడిని తట్టుకునే దేశీ బ్రీడ్స్‌ను ప్రోత్సహించాలి. సంకరజాతి ఆవులు, గేదెల పెంపకం చేపట్టే రైతులకు షేడ్‌నెట్స్, నీటి స్ప్రింక్లర్లు వంటి ప్రత్యేకమైన శీతల సదుపాయాలు కల్పించాలి. పశుబీమా ప్రీమియం తగ్గించాలి. బీమా ప్రక్రియను సులభతరం చెయ్యాలి. క్లెయిమ్‌లను సత్వరం పరిష్కరించాలి. తద్వారా వాతావరణ మార్పులను తట్టుకునేలా పాడి రైతులకు రక్షణ కల్పించాలి.

పాడి పరిశ్రమకు సవాళ్లెన్నో..

దాణా, పశుగ్రాసాలను సరసమైన ధరకు పొందటమే పశు పెంపకందారులకు అతిపెద్ద సవాలు. దేశంలోని నలుగురిలో దాదాపు ముగ్గురు పశువుల పెంపకందారులు మేత, పశుగ్రాసానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. పచ్చి, ఎండు గడ్డి ఆ ప్రాంతంలో అవసరానికి మించి ఉన్నప్పటికీ అందుబాటు ధరలో దొరక్కపోవటం పాడి రైతులకు ఆందోళన కలిగిస్తోంది. పచ్చిక బయళ్ల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోవటం చాలా రాష్ట్రాల్లో రైతులకు సమస్యగా మారింది. ఈ కొరత తీర్చే సైలేజ్ గడ్డి గురించి 80% మందికి తెలియదు. 25% మంది రైతులు అరకొర పశువైద్య సేవలు, అధిక చికిత్స ఖర్చులతో సతమతమవుతున్నారు. సగం మంది రైతులు తమ పశువులకు కృత్రిమ గర్భధారణ చేయిస్తున్నారు. ఆడ దూడలనే పుట్టించే సాంకేతికత గురించి 25% మందికి మాత్రమే తెలుసు.

తెలంగాణ రెండో దేశీ విత్తన పండుగ

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి లోని ఎర్త్ సెంటర్‌లో ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో తెలంగాణ రెండో దేశీ విత్తన పండుగ జరగనుంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో భవిష్యత్ వ్యవసాయాన్ని నిలబెట్టుకోవటానికి దేశీ వంగడాల పరిరక్షణ అత్యంత ముఖ్యమన్న నినాదంతో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్తంగా ఈ విత్తన పండుగను నిర్వహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దేశీ విత్తన పరిరక్షకులు, రైతులు, విద్యార్థులు పాల్గొంటారు. మూడు రోజులూ రైతులు, శాస్త్రవేత్తలు, విత్తన పరిరక్షకులతో ప్రత్యేక చర్చా గోష్టులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు.. 96769 57000.

ఎస్‌ఏ20 విజేత సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా లీగ్ ఎస్‌ఏటి20లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు మూడో సారి చాంపియన్‌గా నిలిచింది. ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ యాజమాన్యానికే చెందిన ఈ జట్టు మరో ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన ప్రిటోరియా క్యాపిటల్స్‌పై ఫైనల్లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రిటోరియా జట్టు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 101; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగడంతో 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. మార్కో యాన్సెన్ (3/10) క్యాపిటల్స్‌ను కట్టడి చేశాడు. అనంతరం ఈస్టర్న్ కేప్ 19.2 ఓవర్లలో 4 వికెట్లకు 162 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్‌కే (49 బంతుల్లో 68 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ట్రిస్టన్ స్టబ్స్ (41 బంతుల్లో 63 నాటౌట్; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) కలిసి గెలిపించారు. నాలుగు సీజన్లుగా ఈ లీగ్ జరగ్గా గత ఏడాది ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్ టైటిల్ సాధించగా...మిగతా మూడు సార్లు ట్రోఫీ సన్‌రైజర్స్ సొంతమైంది.

సివర్ సూపర్ సెంచరీ

- ముంబై ఇండియన్స్ ఘనవిజయం
- 15 పరుగులతో ఆర్‌సీబీ ఓటమి

డబ్ల్యూపీఎల్‌లో తొలి శతకం బాదిన బ్యాటర్

వడోదరా: నాట్ సివర్ బ్రంట్ (57 బంతుల్లో 100 నాటౌట్; 16 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు శతకం బాదడంతో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు గెలిచి ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. సోమవారం జరిగిన పోరులో ముంబై 15 పరుగుల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై గెలిచింది. తొలుత ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. హేలీ మాథ్యూస్ (39 బంతుల్లో 56; 9 ఫోర్లు), నాట్ సివర్ ముంబై ఇన్నింగ్స్‌ను పరుగు పెట్టించారు. తొలి పది ఓవర్లలో ముంబై స్కోరు 76/1 మాత్రమే! ఆ తర్వాత ఇద్దరు దంచేయడంతో ముంబై స్కోరు అమాంతం పెరిగింది. సివర్ 32 బంతుల్లో, హేలీ 34 బంతుల్లో ఫిఫ్టీలు సాధించారు. రెండో వికెట్‌కు 131 పరుగులు జోడించాక హేలీ అవుటైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (12 బంతుల్లో 20; 2 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి ధాటిగా పరుగులు రాబట్టిన బ్రంట్ ఆఖరి ఓవర్లో శతకాన్ని పూర్తి చేసుకుంది. తర్వాత బెంగళూరు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసి ఓడింది. రిచా ఘోష్ (50 బంతుల్లో 90; 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) మాత్రమే చివరి వరకు వీరోచిత పోరాటం చేసింది. 35/5 నుంచి ఆమె జట్టును గెలుపు దిశగా తీసుకెళ్లినా ఆమె శ్రమ వృథా అయింది.

నేడు జరిగే మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతుంది.

రిచా

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: హేలీ (బి) బెల్ 56; సజన (ఎల్బీ) (బి) బెల్ 7; సివర్ బ్రంట్ (నాటౌట్) 100; హర్మన్‌ప్రీత్ (సి) జార్జియా (బి) డి క్లెర్క్ 20; అమన్‌జోత్ (బి) శ్రేయాంక 4; అమేలియా (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 199. వికెట్ల పతనం:** 1–16, 2–147, 3–189, 4–198. **బౌలింగ్:** లారెన్ బెల్ 4–0–21–2, సయాలీ 4–0–42–0, అరుంధతి 3–0–36–0, డి క్లెర్క్ 4–0–40–1, శ్రేయాంక 3–0–34–1, రాధ 2–0–24–0.

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: హారిస్ (సి) ఫిర్దోస్ (బి) షబ్నిమ్ 15; మంధాన (సి) పూనమ్ (బి) హేలీ 6; జార్జియా (సి) ఫిర్దోస్ (బి) హేలీ 9; గౌతమి (బి) షబ్నిమ్ 1; రాధ (సి) షబ్నిమ్ (బి) హేలీ 0; రిచా (సి) పూనమ్ (బి) అమేలియా 90; డి క్లెర్క్ (సి) బ్రంట్ (బి) అమేలియా 28; అరుంధతి (సి) అండ్ (బి) అమన్‌జోత్ 14; సయాలీ రనౌట్ 0; శ్రేయాంక నాటౌట్ 12; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 184. వికెట్ల పతనం:** 1–20, 2–26, 3–31, 4–31, 5–35, 6–77, 7–129, 8–129, 9–184. **బౌలింగ్:** షబ్నిమ్ 4–0–25–2, బ్రంట్ 4–0–43–0, హేలీ 2–0–10–3, అమన్‌జోత్ 4–0–51–1, వైష్ణవి 2–0–15–0, అమేలియా 4–0–37–2.

1 డబ్ల్యూపీఎల్‌లో సెంచరీ చేసిన మొదటి బ్యాటర్‌గా నాట్ సివర్ బ్రంట్ నిలిచింది. ఇప్పటి వరకు వోల్ (99 నాటౌట్), సోఫీ డివైన్ (99)లదే అత్యధిక స్కోరు. సివర్‌కు కూడా 349 టి20 ఇన్నింగ్స్‌లలో ఇదే తొలి శతకం.

టి20 వరల్డ్ కప్‌కు తిలక్ వర్మ సిద్ధం

న్యూఢిల్లీ: అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న భారత క్రికెటర్, హైదరాబాద్ బ్యాటర్ ఠాకూర్ తిలక్‌వర్మ పూర్తిగా కోలుకోలేదు. దాంతో అతను న్యూజిలాండ్‌తో జరిగే చివరి రెండు టి20 మ్యాచ్‌లకు కూడా దూరమయ్యాడు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో అతను రీహాబిలిటేషన్‌లో ఉన్నాడు. అయితే వరల్డ్ కప్‌కు మాత్రం తిలక్ అందుబాటులోకి రానున్నాడు. మ్యాచ్ ఫిట్‌నెస్‌ను అందుకొని మెగా టోర్నీ ప్రారంభానికి ముందు అతను టీమిండియాతో చేరనున్నాడు. ఫిబ్రవరి 3న భారత బృందంతో తిలక్ కలుస్తాడని బీసీసీఐ ప్రకటించింది. తిలక్ గైర్హాజరులో కివీస్‌తో తొలి మూడు టి20ల కోసం ఎంపికైన శ్రేయస్ అయ్యర్ సిరీస్ ముగిసే వరకు జట్టుతో కొనసాగనున్నాడు.

ఐఎస్ బింద్రా కన్నుమూత

న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మాజీ అధ్యక్షుడు ఇందర్‌జిత్ సింగ్ బింద్రా కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. 1993 నుంచి 1996 వరకు బింద్రా బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేశారు. మాజీ ఐఏఎస్ అధికారి అయిన బింద్రా 1975లో మొదటి సారి క్రికెట్ పరిపాలనా వ్యవహారాల్లోకి ప్రవేశించారు. తన సమర్థత, పరిచయాలతో 1987 వన్డే వరల్డ్ కప్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంలో బింద్రా కీలక పాత్ర పోషించారు. 1996లో కూడా భారత్ వరల్డ్ కప్ నిర్వహణ అవకాశం దక్కించుకోవడంతో పాటు క్రికెట్ మార్కెట్ విస్తరణలో కూడా బింద్రా ప్రధాన భూమిక నిర్వర్తించారు. శరద్‌పవార్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి బింద్రా ప్రధాన సలహాదారుగా వ్యవహరించారు. 1978 నుంచి 2014 వరకు 36 ఏళ్ల పాటు పంజాబ్ క్రికెట్ సంఘం (పీసీఏ) అధ్యక్షుడిగా పని చేసిన బింద్రా పేరునే మొహాలీ మైదానానికి పెట్టారు.

మాడిసన్ కీస్ అవుట్

పెగులా చేతిలో ఓడిన డిఫెండింగ్ చాంపియన్ • యానిక్ సినెర్ ముందంజ • ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

కీస్

పెగులా

మెల్‌బోర్న్: అమెరికా స్టార్, డిఫెండింగ్ చాంపియన్ మాడిసన్ కీస్ ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ప్రీక్వార్టర్స్‌లోనే నిష్క్రమించింది. మహిళల సింగిల్స్‌లో ఆమెకు సహచర క్రీడాకారిణి జెస్సికా పెగులా షాక్ ఇచ్చింది. ఈ విభాగంలో టాప్ సీడ్, పోలాండ్ స్టార్ స్వియాటెక్, నాలుగో సీడ్ అనిసిమోవ, ఐదో సీడ్ రిబాకినా క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టారు. పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినెర్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. అతనితో పాటు ఐదో సీడ్ ముసెట్టి, ఎనిమిదో సీడ్ షెల్టన్‌లు కూడా క్వార్టర్స్ చేరాడు. సోమవారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో ఆరో సీడ్ పెగులా (అమెరికా) 6–3, 6–4తో తన దేశానికే చెందిన డిఫెండింగ్ చాంపియన్, తొమ్మిదో సీడ్ మాడిసన్ కీస్‌ను కంగుతినిపించింది. గత సెమీఫైనలిస్ట్ ఇగా స్వియాటెక్ 6–0, 6–3తో స్థానిక క్వాలిఫయర్ మాడిసన్ ఇన్‌గ్లిస్ (ఆసీస్)పై అలవోక విజయం సాధించగా, 2023 రన్నరప్ ఎలీనా రిబాకినా (కజకిస్తాన్) 6–1, 6–3తో ఎలీస్ మెర్టన్స్ (బెల్జియం)ను ఓడించింది. అమెరికాకు చెందిన నాలుగో సీడ్ అమెండా అనిసిమోవ 7–6 (7/4), 6–4,తో జిన్యూ వాంగ్ (చైనా)పై గెలిచి తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్ చేరింది. అమెండా గతంలో మూడు సార్లు (2019, 2022, 2024) ప్రీక్వార్టర్స్‌తోనే సరిపెట్టుకుంది.

సినెర్ జోరు

పురుషుల సింగిల్స్‌లో యానిక్ సినెర్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో 'హ్యాట్రిక్' లక్ష్యంగా దూసుకెళుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గత రెండేళ్ల టైటిల్ సాధించిన ఈ డిఫెండింగ్ చాంపియన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ప్రీక్వార్టర్స్‌లో రెండో సీడ్ ఇటాలియన్ స్టార్ 6–1, 6–3, 7–6 (7/2)తో తన దేశానికే చెందిన 22వ సీడ్ ల్యూసియానో డర్డెరిపై గెలుపొందాడు. గతేడాది సెమీఫైనలిస్ట్, ఎనిమిదో సీడ్ బెన్ షెల్టన్ (అమెరికా) 3–6, 6–4, 6–3, 6–4తో నార్వేకు చెందిన 12వ సీడ్ కాస్పర్ రూడ్‌పై చెమటోడ్చి నెగ్గాడు. ఐదో సీడ్ లారెంజో ముసెట్టి (ఇటలీ) 6–2, 7–5, 6–4తో తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)ను ఓడించి తొలిసారి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. పురుషుల డబుల్స్‌లో భారత డబుల్స్ ప్లేయర్ యూకీ బాంబ్రీ పోరాటం మూడో రౌండ్లోనే ముగిసింది. స్వీడన్‌కు చెందిన ఆంద్రీ గొరాన్సన్‌తో కలిసి పదో సీడ్‌గా బరిలోకి దిగిన యూకీ బాంబ్రీ మూడో రౌండ్లో 6–7 (7/9), 3–6తో బ్రెజిల్ ద్వయం ఒర్లాండో లుజ్–రాఫెల్ మాటోస్ చేతిలో ఓడారు.

గుకేశ్‌కు రెండో విజయం

విక్ ఆన్ జీ (నెదర్లాండ్స్): టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో ప్రపంచ చాంపియన్ గుకేశ్ దొమ్మరాజు రెండు వరుస ఓటముల తర్వాత విజయాన్ని నమోదు చేశాడు. ఎనిమిదో రౌండ్‌లో అతను 41 ఎత్తుల్లో వ్లదీమర్ ఫెడొసీవ్ (స్లొవేనియా)పై గెలుపొందాడు. ఇతర ఫలితాలలో భారత ఆటగాళ్లు అర్జున్ ఇరిగేశి, అరవింద్ చిదంబరం మధ్య జరిగిన గేమ్ 'డ్రా'గా ముగియగా, యాగిజ్ కాన్ (టర్కీ)తో జరిగిన గేమ్‌ను ప్రజ్ఞానంద 'డ్రా' చేసుకున్నాడు. ఎనిమిది రౌండ్‌లు ముగిసిన తర్వాత అబ్దుస్సత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్) 5.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా...గుకేశ్ (4), అర్జున్ (3.5), ప్రజ్ఞానంద (3) వరుసగా 9వ, 11వ, 12వ స్థానాల్లో ఉన్నారు. సోమవారం విశ్రాంతి దినం తర్వాత మంగళవారం తొమ్మిదో రౌండ్ గేమ్‌లు జరుగుతాయి.

సాక్షి సినిమా

రణబాలి పోరాటం

• విజయ్ దేవరకొండ

'టాక్సీవాలా' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాకు 'రణబాలి' అనే టైటిల్ ఖరారైంది. 'గీత గోవిందం, డియర్ కామ్రేడ్' చిత్రాల తర్వాత విజయ్ దేవరకొండ, రష్మికా మందన్నా ఈ చిత్రంలో మూడోసారి కలిసి నటిస్తున్నారు. అలాగే 'డియర్ కామ్రేడ్, ఖుషి' సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థతో విజయ్ దేవరకొండ హీరోగా అసోసియేట్ అయిన మూడో చిత్రం ఇది. రాయలసీమ నేపథ్యంలో 1854–1878 మధ్య బ్రిటిష్ పరిపాలనా కాలంలో జరిగిన వాస్తవ చారిత్రక సంఘటనల నేపథ్యంలో సాగే ఈ పాన్ ఇండియా సినిమా టైటిల్ గ్లింప్స్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ చిత్రంలోని జయమ్మ పాత్రలో రష్మికా మందన్నా, విలన్ సర్ థియోడోర్ హెక్టార్ రోల్‌లో హాలీవుడ్ చిత్రం 'మమ్మీ' ఫేమ్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లుగా మేకర్స్ తెలిపారు. భారతీయులపై బ్రిటిషర్లు ఎలాంటి క్రూరమైన ఆకృత్యాలకు ఒడిగట్టారు? ఆర్థికంగా ఎలాంటి సమస్యలను సృష్టించారు? ఈ నేపథ్యంలో భారతీయులకు రణబాలి ఎలా అండగా నిలిచాడు? అనే అంశాలతో ఈ చిత్రం సాగుతుందని 'రణబాలి' గ్లింప్స్ వీడియో స్పష్టం చేస్తోంది. గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్ సమర్పణలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సినిమాకు సహ–నిర్మాతలు అనురాగ్ పర్వతనేని, శివ్ చనన, సంగీతం: అజయ్ – అతుల్.

పోరాట యోధుడు

• మనోజ్

1897 నుంచి 1920 మధ్య సాగిన బ్రిటిష్ పాలనా కాలం నేపథ్యంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా రూపొందుతోంది. బ్రిటిష్ క్రూర పాలనకు ఎదురు నిలిచి పోరాడిన యోధుడు డేవిడ్ రెడ్డి పాత్రను మంచు మనోజ్ పోషిస్తున్నారు. ఈ పాన్ ఇండియా పీరియాడిక్ మూవీని నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నారు. మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ''మనోజ్ తన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, లుక్, పర్ఫార్మెన్స్‌తో డేవిడ్ రెడ్డి పాత్రలో ఒదిగిపోతున్నారు'' అని యూనిట్ పేర్కొంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, కెమెరా: ఆచార్య వేణు.

గణ గుణాలు తెలిపేలా...



• సుధీర్

గణ గుణాలేంటి? అతను తీరేంటి? అంటే 'రైజ్ ఆఫ్ గణ' పాట వినాల్సిందే. గణ పాత్రలో సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన చిత్రం 'గోట్'. దివ్య భారతి హీరోయిన్‌గా నటించారు. వేదవ్యాస్ దర్శకత్వంలో మహాతేజ క్రియేషన్స్, జైష్ణవ్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఈ చిత్రం ఫిబ్రవరిలో విడుదల కానుంది. సోమవారం ఈ చిత్రం నుంచి 'రైజ్ ఆఫ్ గణ' పాట లిరికల్ వీడియోను విడుదల చేశారు. లియోన్ జేమ్స్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. ''హీరో క్యారెక్టరైజేషన్, అతని గుణాలు, తీరు తెలిపే విధంగా పవర్‌ఫుల్ సాంగ్‌లా ఉంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది'' అని నిర్మాత అన్నారు.

సినిమా ఇండస్ట్రీ అద్దంలాంటిది - చిరంజీవి

• సాహు, వెంకటేశ్, రాఘవేంద్ర రావు, చిరంజీవి, సుష్మిత, అనిల్ రావిపూడి

''**స**క్సెస్ ఎప్పుడూ కూడా బోర్ కొట్టదు. సీనియారిటీతో మెచ్యూరిటీ రావడం వల్ల ఒక్కొక్కలా స్పందిస్తాం తప్పితే, మీరందరూ ఈ విజయాన్ని ఎంతలా సెలబ్రేట్ చేసుకుంటున్నారో అంతకంత మనసులో నేను ఆస్వాదిస్తున్నాను. ప్రేక్షకులు ఇచ్చే ఉత్సాహం భవిష్యత్‌లో చేయబోయే సినిమాలకు ఒక ఇంధనంలా పని చేస్తుంది. ఈ జన్మ ఉన్నంతవరకు మిమ్మల్ని అలరిస్తూనే ఉంటాను'' అని చిరంజీవి అన్నారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన సినిమా 'మన శంకరవరప్రసాద్‌గారు'. ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో నటించగా, నయనతార హీరోయిన్‌గా నటించారు. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలైంది. ఈ సందర్భంగా ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ (రీజనల్ ఫిల్మ్) సెలబ్రేషన్స్ పేరిట యూనిట్ నిర్వహించిన సక్సెస్ మీట్‌లో చిరంజీవి మాట్లాడుతూ – ''ఈ ఇండస్ట్రీ అద్దంలాంటిది. మనం ఎలా ఉంటామో, దాని రిజల్ట్ కూడా అలానే ఉంటుంది. మన తీరు బాగుంటే ఇండస్ట్రీ కూడా అలానే ఉంటుంది. ఇండస్ట్రీలోకి రావాలనుకునే అమ్మాయిలు, అబ్బాయిలను ప్రోత్సహించాలి'' అని అన్నారు. వెంకటేశ్ మాట్లాడుతూ– ''తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన 'మన శంకర వరప్రసాద్ గారు'లో భాగమైనందుకు హ్యాపీగా ఉంది'' అన్నారు. ''చిరంజీవిగారు ఓ రేంజ్ రోవర్ కారును గిఫ్ట్‌గా ఇచ్చారు. దీన్ని బహుమతిగా కంటే నా మీద ఆయనకున్న ప్రేమగా చూస్తున్నాను. వెంకటేశ్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలు'' అని చెప్పారు అనిల్ రావిపూడి. ''అవకాశం కల్పించిన చిరంజీవిగారికి, మా జర్నీలో భాగమైన అందరికీ ధన్యవాదాలు'' అన్నారు సాహు. ''మన శంకర వరప్రసాద్ గారిని మీ శంకర వరప్రసాద్‌గారుగా చేసుకున్న ప్రతి అభిమానికి, ప్రేక్షకులకు ధన్యవాదాలు'' అన్నారు సుష్మిత.

• రాజేంద్రప్రసాద్

• మురళీమోహన్

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మ' పురస్కారాల్లో తెలుగు నుంచి నటుడు–నిర్మాత మురళీమోహన్‌ను, నటుడు రాజేంద్రప్రసాద్‌ను పద్మశ్రీ వరించింది. సోమవారం చిరంజీవి ఈ ఇద్దరి ఇంటికి వెళ్లి, సత్కరించారు. 'పద్మశ్రీ' దక్కిన సందర్భంగా మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ ఈ విధంగా స్పందించారు.

లేట్‌గా వచ్చినా... లేటెస్ట్‌గా వచ్చింది - మురళీమోహన్

పద్మశ్రీ అవార్డు ప్రకటన వచ్చినప్పట్నుంచి అనేక మంది మిత్రులు, శ్రేయోభిలాషులు ఫోన్ చేసి అభినందిస్తున్నారు. 'మీకు ఎప్పుడో రావాల్సింది... కాస్త లేట్‌గా వచ్చింది' అని కొందరు అన్నారు. లేట్‌గా వచ్చినా... లేటెస్ట్‌గా వచ్చిందని చెప్పాను. చాలా సంతోషంగా ఉంది. ఇంత మంచి అవార్డు వచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీగారికి, అలాగే ఏపీ సీఎం చంద్రబాబునాయుడు గారికి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ అవార్డు మీది - రాజేంద్రప్రసాద్

నాకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని తెలిసినప్పట్నుంచి నా కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. ఒక నటుడిని గుర్తించి, ఇంతటి గొప్ప గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి నమస్కరిస్తున్నాను. అలాగే నా పేరును సిఫార్సు చేసిన ఏపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నటుడిగా నేను నవ్వించినా, ఏడిపించినా మా రాజేంద్రప్రసాద్ అని మీరు (ప్రేక్షకులు) నాపై చూపించిన ఆప్యాయత నాకు దక్కిన అదృష్టం. ఈ అవార్డు నాది కాదు... మీది.

స్వామియే శరణం అయ్యప్ప

• బేబీ నక్షత్ర, రవితేజ

''**జీ**వితంలో సరైన సమయంలో కొన్ని కథలు ఎంచుకుంటాం. అలాంటి కథలో మళ్లీ భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. 'ఇరుముడి' అనే కొత్త ప్రయాణాన్ని ఉత్సాహంగా ప్రారంభించాను... స్వామియే శరణం అయ్యప్ప'' అని రవితేజ అన్నారు. రవితేజ హీరోగా నటించనున్న తాజా చిత్రానికి 'ఇరుముడి' టైటిల్‌ని ఖరారు చేసి, ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. శివ నిర్వాణ దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవితేజ పుట్టినరోజు (జనవరి 26) సందర్భంగా సోమవారం ఈ చిత్రం టైటిల్‌ని ప్రకటించి, ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. ''తండ్రీకూతుళ్ల మధ్య బలమైన బంధం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో రవితేజగారు విభిన్నమైన పాత్ర చేస్తున్నారు. శివ నిర్వాణ పవర్‌ఫుల్ కథ రాశారు'' అని నిర్మాతలు పేర్కొన్నారు. ప్రియా భవానీ శంకర్ కథానాయికగా, రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర, సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, కెమెరా: విష్ణు శర్మ.

ఆ సీన్స్‌లో నా కన్నీళ్ళు నిజం

- ఈషా రెబ్బా

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'ఓం శాంతి శాంతి శాంతిః'. మలయాళ హిట్ ఫిల్మ్ 'జయ జయ జయ జయ హే'కి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న కానుంది. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈషా రెబ్బా మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో శాంతి అనే పాత్ర చేశాను. ఇలాంటి క్యారెక్టర్ చేయాలని ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నాను. నా హండ్రెడ్ పర్సెంట్ ఎఫర్ట్స్ పెట్టాను. ఈ సినిమాలో నేను చెంపదెబ్బలు తిన్న సీన్స్ ఉన్నాయి. ఆ సీన్స్‌లో నా కళ్ళలో వచ్చిన నీళ్ళు రియల్. ఈ సినిమాలో ఓ యాక్షన్ సీక్వెన్స్ ఉంది. ఈ సీన్‌లో తరుణ్ భాస్కర్‌కి, నాకూ దెబ్బలు తగిలాయి. సంజీవ్ క్లియర్ విజన్ ఉన్న దర్శకుడు. ప్రస్తుతం తెలుగులో కథలు వింటున్నాను. ఒక తమిళ చిత్రంలో నటిస్తున్నాను'' అని చెప్పారు.

మాస్ యాదగిరి

• తిరువీర్

తిరువీర్, ఐశ్వర్యా రాజేశ్ హీరో హీరోయిన్లుగా పల్లెటూరి నేపథ్యంలో 'ఓ..! సుకుమారి' సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో తిరువీర్ పోషిస్తున్న యాదగిరి పాత్ర లుక్‌ని సోమవారం రిలీజ్ చేశారు. భరత్ దర్శన్ దర్శకత్వంలో మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ''మా బేనర్‌లో విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత నిర్మిస్తున్న చిత్రం 'ఓ..! సుకుమారి'. ఈ చిత్రంలో తిరువీర్ పల్లెటూరి యువకుడిలా మాస్ పాత్రలో కనిపిస్తారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాని విడుదల చేస్తాం'' అని నిర్మాత తెలిపారు.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు — శుక్రవారం ముగింపు

సెన్సెక్స్ ▼	నిఫ్టీ ▼
770	241
81,538	25,049

విదేశీ సూచీలు

సూచీ			
నాస్‌డాక్	23,670	▲	168
డోజోన్స్	49,293	▲	159
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,157	▲	13
డాక్స్	25,011	▲	110
షాంఘై	4,133	▼	4
నికాయ్	52,886	▼	962

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	91.10	92.12
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	121.50	124.55
€	యూరో	ఎస్‌బీఐ	105.70	108.50
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.14	58.52
AU$	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	60.07	63.98
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.10	72.82
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.54	25.05
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.06	25.32
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.26	14.09

రెనో డస్టర్ రీఎంట్రీ

న్యూఢిల్లీ: భారతీయ ఆటోమొబైల్ రంగంలోని ఎస్‌యూవీ విభాగంలో ఒకప్పుడు సంచలనం సృష్టించిన 'రెనో డస్టర్' మళ్లీ గ్రాండ్‌గా రీఎంట్రీ ఇచ్చింది. వేగంగా విస్తరిస్తున్న మిడ్–సైజ్ ఎస్‌యూవీ విభాగం దేశీయ కస్టమర్ల ఆసక్తిని తెలియజేస్తోంది. అలాంటి అత్యంత పోటీ ఉన్న విభాగంలోకి డస్టర్‌తో మళ్లీ అడుగుపెట్టడం ద్వారా రెనో తన పోటీ సంస్థలకు గట్టి సవాలు విసిరేందుకు సిద్ధమైంది. పెట్రోల్ ఇంజిన్‌తో వచ్చిన 2026 డస్టర్ ఎస్‌యూవీ మోడల్, ఫీచర్లు ఆకట్టుకునేలా ఉన్నాయి. కస్టమర్లు రూ.21,000 చెల్లించి ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చు. ఏడేళ్ల లేదా 1.50 లక్షల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తోంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న టాటా సియెర్రా, హ్యుందాయ్ క్రెటా, మారుతీ గ్రాండ్ విటారా, కియా సెల్టాస్ వంటి కార్లతో ఇది పోటీ పడనుంది. లాంచింగ్ సందర్భంగా రెనో గ్రూప్ సీఈవో ఫాబ్రిస్ కాంబోలివ్ మాట్లాడుతూ ... ''2022లో ఉత్పత్తి నిలిపివేసిన డస్టర్‌ను తిరిగి భారతీయ మార్కెట్లోకి తీసుకురావడం సంతోషంగా ఉంది. తద్వారా వృద్ధిపరంగా కొత్త దశలోకి అడుగు పెట్టబోతున్నాము. యూరప్ వెలుపల రెనోకు భారత్ కీలక మార్కెట్. చెన్నై తయారీ ప్లాంట్‌ను పూర్తిగా సొంతం చేసుకోవడం రెనోకు వ్యూహాత్మక బలాన్ని చేకూర్చింది'' అన్నారు.

సంస్కరణల బాటా... సుంకాల మోతా..?

జీఎస్‌టీ తరహాలో కస్టమ్స్ సుంకాల క్రమబద్ధీకరణ ఉండొచ్చు

- స్టాండర్డ్ డిడక్షన్ పెంపుపై ఉద్యోగుల ఆశలు
- నిర్మలమ్మ బడ్జెట్‌పై ఎన్నో అంచనాలు

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన తొమ్మిదవ బడ్జెట్‌ను (2026–27 ఆర్థిక సంవత్సరం) వచ్చే నెల (ఫిబ్రవరి) 1న పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. గతేడాది జీఎస్‌టీలో శ్లాబులను క్రమబద్ధీకరించడం ద్వారా వినియోగానికి ఊతమిచ్చినట్టుగానే.. కస్టమ్స్ సుంకాల్లోనూ ఇదే మాదిరి సంస్కరణ ఉంటుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే, అంతర్జాతీయంగా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగి, వాణిజ్య అనిశ్చితులు నెలకొన్న తరుణంలో ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే సంస్కరణలను ప్రకటించొచ్చన్న అంచనాలూ ఉన్నాయి. జీడీపీలో రుణ నిష్పత్తిని తగ్గించే మార్గ సూచీని కూడా ప్రకటించే అవకాశం ఉంది. ద్రవ్యలోటు నిర్వహణకు పరిమితం కాకుండా, రుణ భారాన్ని తగ్గించుకోవడంపై కేంద్ర సర్కారు ఇటీవలి కాలంలో దృష్టి సారించడం తెలిసిందే.

ముఖ్య అంచనాలు..

→ **ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపన్ను చట్టం అమల్లోకి రానుంది. పాత, కొత్త** ఆదాయపన్ను విధానాల్లో స్టాండర్డ్ డిడక్షన్ అమల్లో ఉంది. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షలకు మించని ఆదాయంపై పన్ను మినహాయింపును గత బడ్జెట్‌లో కేంద్రం ప్రకటించింది. ఇప్పుడు కొత్త పన్ను విధానంలోకి మరింత మందిని తీసుకొచ్చే విధంగా ప్రోత్సాహానికి స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచాలన్న డిమాండ్ ఉంది.

→ టీడీఎస్ శ్లాబులను తగ్గించొచ్చన్న అంచనా ఉంది. కస్టమ్స్ వివాదాల రూపంలో చిక్కుకుపోయిన రూ.1.53 లక్షల కోట్ల విడుదలకు వీలుగా క్షమాభిక్ష పథకాన్ని ప్రకటించొచ్చు. అలాగే, నిబంధనల అమలును సులభతరం చేయాలని పరిశ్రమ డిమాండ్ చేస్తోంది.

→ రుణ భారాన్ని తగ్గించుకోవడంపై దృష్టి సారించొచ్చు.

→ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగిపోయిన నేపథ్యంలో రక్షణ రంగానికి ఈ విడత మరిన్ని కేటాయింపులు చేయొచ్చు.

→ వీబీజీ రామ్‌జీ పథకం కింద వ్యయాలను కేంద్రం, రాష్ట్రాల మధ్య 60:40 నిష్పత్తిలో పంచుకోవచ్చు.

→ 2026 జనవరి 1 నుంచి 8వ పే కమిషన్ అమలుకు వీలుగా కేటాయింపులు చేయొచ్చు. → 16వ ఆర్థిక సంఘం సిఫారసులకు అనుగుణంగా రాష్ట్రాలకు పన్నుల పంపిణీ. → టారిఫ్‌ల కారణంగా ప్రభావితమవుతున్న రత్నాభరణాలు, వస్త్రాలు, లెదర్ పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహకాలు ప్రకటించొచ్చు.

→ లిథియం, కోబాల్ట్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణకు నిధుల మద్దతును ప్రకటించొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి.



మారికోకి మల్టీప్లెక్స్ స్నాక్

రూ. 227 కోట్లకు 4700 బీసీ బ్రాండ్ విక్రయించిన పీవీఆర్ ఐనాక్స్

న్యూఢిల్లీ: ప్రీమియం స్నాక్‌ల 4700బీసీ బ్రాండ్ బిజినెస్‌ను ఎఫ్‌ఎంసీజీ కంపెనీ మారికోకు విక్రయించనున్నట్లు మల్టీప్లెక్స్ దిగ్గజం పీవీఆర్ ఐనాక్స్ తాజాగా పేర్కొంది. పూర్తిగా నగదురూపేణా రూ. 226.8 కోట్లకు అమ్మివేస్తున్నట్లు వెల్లడించింది. నిధులను రుణ భారం తగ్గించుకునేందుకు వినియోగించనున్నట్లు కంపెనీ సీఎఫ్‌వో గౌరవ్ శర్మ తెలియజేశారు. 4700బీసీ బ్రాండ్ మాతృ సంస్థ జీ మెయిజ్ ప్రయివేట్ లిమిటెడ్‌లో 93.27 శాతం వాటా విక్రయానికి మారికోతో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ తెలియజేసింది. మరోపక్క మారికో సైతం డీల్‌పై సంతకం చేసినట్లు వెల్లడించింది. 30 రోజుల్లోగా లావాదేవీ పూర్తికానున్నట్లు శర్మ తెలియజేశారు. 4700బీసీ.. పాప్‌కార్న్, మఖానా, పాప్‌డ్ చిప్స్ తదితరాలను తయారు చేసే సంగతి తెలిసిందే.

ఇకపై సిల్వర్ రీసైక్లింగ్

- ఎంఎంటీసీ–పీఏఎంపీ ఎంట్రీ
- పెరుగుతున్న డిమాండ్‌కు పరిష్కారం
- సంస్థ ఎండీ సమిత్ గుహ

న్యూఢిల్లీ: ఎంఎంటీసీ–పీఏఎంపీ వెండి రీసైక్లింగ్ (పునర్వినియోగానికి అనుకూలంగా మార్చే) వ్యాపారంలోకి అడుగుపెట్టే ప్రణాళికతో ఉన్నట్టు ప్రకటించింది. పెరుగుతున్న డిమాండ్ సరఫరాపరంగా తీవ్ర కొరతకు దారితీసే పరిస్థితులు ఉన్నందున వచ్చే మూడు నెలల్లో తన స్టోర్లలో ప్రయోగాత్మకంగా వెండి రీసైక్లింగ్‌ను మొదలుపెట్టనున్నట్టు సంస్థ ఎండీ, సీఈవో సమిత్ గుహ తెలిపారు. డిమాండ్ పెరుగుతున్నప్పటికీ అంతర్జాతీయంగా సరఫరా పెరిగే పరిస్థితుల్లేవని, ఈ క్రమంలో రీసైక్లింగ్ వ్యాపారం అనుకూలంగా ఉన్నట్టు చెప్పారు. ఇదే డిమాండ్ ఇక ముందూ కొనసాగితే అప్పుడు శుద్ధి చేసిన వెండి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. భారతీయుల వద్ద 25,000 టన్నుల బంగారం, ఇంతకు పదిరెట్లు వెండి ఉన్నందున రీసైక్లింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. ఎంఎంటీసీ–పీఏఎంపీ బంగారం రీసైక్లింగ్‌కు 20 స్టోర్లను నిర్వహిస్తోందని, వీటిని వెండి రీసైక్లింగ్‌కు వీలుగా కొన్ని మార్పులు చేస్తే సరిపోతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో స్టోర్ల సంఖ్యను రెట్టింపు చేసుకోనున్నట్టు తెలిపారు. రీసైక్లింగ్‌కు అదనంగా.. దక్షిణ, తూర్పు భారత్‌లో మింటింగ్ వ్యాపారాన్ని విస్తరించాలని అనుకుంటున్నట్టు సమిత్ గుహ చెప్పారు. మింటింగ్ సామర్థ్యాన్ని 2.4 మిలియన్ కాయిన్ల నుంచి 3.6 మిలియన్ల కాయిన్లకు పెంచుకోనున్నట్టు ప్రకటించారు. తన పోర్టల్‌తోపాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తదితర ప్లాట్‌ఫామ్‌లపై బంగారం, వెండి కాయిన్ల విక్రయాలను పెంచుకోనున్నట్టు తెలిపారు.

లిస్టింగ్‌కు 12 కంపెనీలు రెడీ

పబ్లిక్ ఇష్యూలకి సెబీ ఓకే

- లిస్టులో పర్పుల్ స్టయిల్ ల్యాబ్స్, సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్
- రూ. 5,500 కోట్ల వరకు సమీకరించనున్న ఇన్‌ఫ్రా.మార్కెట్

ఐపీవో స్ట్రీట్

న్యూఢిల్లీ: ఇన్‌ఫ్రా.మార్కెట్ మాతృ సంస్థ హెల్లా ఇన్‌ఫ్రా మార్కెట్, పర్పుల్ స్టయిల్ ల్యాబ్స్ సహా 12 కంపెనీల ప్రతిపాదిత ఐపీవోలకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ జాబితాలో జై జగదంబ లిమిటెడ్, యూకేబీ ఎలక్ట్రానిక్స్, సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్, ట్రాన్స్‌లైన్ టెక్నాలజీస్, మెడిక్యాప్ హెల్త్‌కేర్, ఓస్వాల్ కేబుల్స్, బీవీజీ ఇండియా, సాయి పేరెంటరల్స్, కామ్టెల్ నెట్‌వర్క్స్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ ఉన్నాయి. గతేడాది జూన్–అక్టోబర్ మధ్య ఈ 12 కంపెనీలు తమ ముసాయిదా ఐపీవో పత్రాలను సెబీకి దాఖలు చేశాయి. వివరాలు..

➤ నిర్మాణ రంగ మెటీరియల్స్ సరఫరా కంపెనీ ఇన్‌ఫ్రా.మార్కెట్ ప్రతిపాదిత ఐపీవో ద్వారా రూ. 4,500 కోట్ల నుంచి రూ. 5,550 కోట్ల వరకు సమీకరించనుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. కాన్ఫిడెన్షియల్ ప్రీ–ఫైలింగ్ విధానంలో కంపెనీ దరఖాస్తు చేసింది. షేర్ల జారీ, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఇష్యూ ఉండనుంది. కంపెనీలో టైగర్ గ్లోబల్ పెట్టుబడులు పెట్టింది. ➤ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ ప్రతిపాదిత ఐపీవో కింద రూ. 2,500 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, రూ. 1,200 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు.

➤ లగ్జరీ ఫ్యాషన్ ప్లాట్‌ఫాం పెర్నియాస్ పాప్ అప్ షాప్ మాతృ సంస్థ పర్పుల్ స్టయిల్ ల్యాబ్స్ తాజా షేర్ల జారీతో పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 660 కోట్లు సమీకరించనుంది.

➤ వీడియో సర్వైలెన్స్, బయోమెట్రిక్ సొల్యూషన్స్ సంస్థ ట్రాన్స్‌లైన్ టెక్నాలజీస్ తలపెట్టిన పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు, ఒక షేర్‌హోల్డరు 1.62 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ➤ ఎలక్ట్రానిక్స్ తయారీ సర్వీసులందించే నోయిడా సంస్థ యూకేబీ ఎలక్ట్రానిక్స్ తమ పబ్లిక్ ఇష్యూ కింద రూ. 400 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుంది. మరో రూ. 400 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనుంది.

➤ నాన్–ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ సేవల సంస్థ సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ ప్రతిపాదిత ఐపీవో పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. 4.28 కోట్ల షేర్లను విక్రయించనున్నారు.

➤ ఓస్వాల్ కేబుల్స్ తాజా షేర్ల జారీ ద్వారా రూ. 300 కోట్లు సమీకరించనుంది. అలాగే 2.22 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనుంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సేకరించిన నిధులను కొత్త ప్రాజెక్టు ఏర్పాటుకు, రుణాల చెల్లింపునకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోనుంది. ➤ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ బీవీజీ ఇండియా ప్రతిపాదిత ఐపీవోలో భాగంగా రూ. 300 కోట్లకు పైగా విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుంది. ప్రస్తుత షేర్‌హోల్డర్లు 2.85 కోట్ల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో విక్రయించనున్నారు.

➤ కామ్‌టెల్ నెట్‌వర్క్స్ ఐపీవో ద్వారా రూ. 900 కోట్లు సమీకరించనుంది. షేర్ల జారీ ద్వారా రూ. 150 కోట్లు, ఓఎఫ్ఎస్ రూపంలో రూ. 750 కోట్లు సమకూర్చుకోనుంది. ఫ్రెష్ ఇష్యూ నిధులను ప్రధానంగా రుణాల చెల్లింపునకు ఉపయోగించుకోనుంది. కంపెనీ షేర్లను బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ చేయనున్నారు.

భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: ఇండియన్ పాలిటీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం: తెలంగాణ జాగ్రఫీ
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: ఇండియన్ ఎకానమీ » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం: రీజనింగ్

అగ్నివీరులకు వాయుసేన ఆహ్వానం

ఇంటర్మీడియెట్, డిప్లొమా పూర్తి చేసి.. ఎయిర్‌ఫోర్స్‌లో కొలువుదీరాలనుకునే వారికి చక్కటి అవకాశం స్వాగతం పలుకుతోంది. త్రివిధ దళాల్లో కీలకమైన ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్ వాయు పేరుతో నియామకాలు చేపడుతున్నారు. తాజాగా 2027కు సంబంధించి అగ్నివీర్ వాయు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఎంపిక ప్రక్రియలో విజయం సాధిస్తే.. ఎయిర్‌ఫోర్స్‌లో నాలుగేళ్లు విధులు నిర్వర్తించే అవకాశం లభిస్తుంది. దీంతోపాటు.. ఆకర్షణీయమైన ఆర్థిక ప్రోత్సాహకాలు అందుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. అగ్నివీర్ వాయు-1/2027 నోటిఫికేషన్ వివరాలు, అగ్నిపథ్ పథకం ప్రత్యేకత, ఎంపిక ప్రక్రియ తదితర సమాచారం..

» అగ్నివీర్–వాయు 1/2027 నోటిఫికేషన్ విడుదల
» నాలుగేళ్లపాటు విధులు నిర్వర్తించే అవకాశం
» భవిష్యత్తులో భద్రత దళ నియామకాల్లో వెయిటేజీ

అగ్నిపథ్ స్కీమ్

అగ్నిపథ్ స్కీమ్‌లో భాగంగా అగ్నివీర్–వాయు నియామకాలు చేపడుతున్నారు. దీనికి ఎంపికైన అభ్యర్థులకు నాలుగేళ్లు ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేసే అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా భవిష్యత్తులో కేంద్ర సాయుధ దళాల్లో చేపట్టే నియామకాల్లో అగ్నివీర్–వాయు అనుభవానికి వెయిటేజీ కూడా లభించనుంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్.. తమ పరిధిలోని పలు పోస్టులను అగ్నిపథ్ స్కీమ్‌లో భాగంగా భర్తీ చేస్తోంది.నాలుగేళ్ల వ్యవధిలో విధులు నిర్వర్తించేలా అగ్నివీర్ పేరుతో..ఎయిర్‌ఫోర్స్‌లో గ్రూప్–ఎక్స్(సైన్స్ సంబంధిత విభాగాలు),గ్రూప్–వై నాన్ టెక్నికల్ విభాగాల్లో ఎంట్రీ లెవల్ పోస్టులను భర్తీ చేస్తారు.

అర్హతలు

- పోస్టులను అనుసరించి ఎంపీసీ, ఇతర గ్రూప్‌లతో ఇంటర్మీడియెట్/నిర్దేశిత బ్రాంచ్‌లతో డిప్లొమా/ఒకేషనల్ ఇంటర్మీడియెట్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలి.
- **వయసు:** 2006, జనవరి 1 నుంచి 2009, జూలై 1 మధ్యలో జన్మించి ఉండాలి.

ఎంపికలో మూడు దశలు

అగ్నివీర్ వాయు నియామకాలకు మూడు దశల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. ఆయా పోస్టులకు అనుగుణంగా.. సైన్స్, సైన్సేతర సబ్జెక్ట్స్, సైన్స్ సబ్జెక్ట్స్ అండ్ సైన్సేతర సబ్జెక్ట్‌ల పేరిట అర్హతలను, పరీక్ష విధానాన్ని నిర్ధారించారు.

తొలిదశ.. ఆన్‌లైన్ టెస్ట్

అగ్నివీర్ వాయు ఎంపిక ప్రక్రియ తొలి దశలో భాగంగా ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ ఆన్‌లైన్ టెస్ట్ మూడు విభాగాల అభ్యర్థులకు వేర్వేరుగా ఉంటుంది.

సైన్స్ సబ్జెక్ట్స్ టెస్ట్

సైన్స్ సబ్జెక్ట్స్‌లో నిర్వహించే పరీక్ష.. 60 నిమిషాల వ్యవధిలో 70 మార్కులకు ఉంటుంది. ఇంగ్లిష్ నుంచి 20 ప్రశ్నలు, మ్యాథమెటిక్స్ నుంచి 25 ప్రశ్నలు, ఫిజిక్స్ నుంచి 25 ప్రశ్నలు చొప్పున అడుగుతారు.

సైన్సేతర సబ్జెక్ట్స్‌కు పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన పరీక్ష 45 నిమిషాల వ్యవధిలో 50 మార్కులకు ఉంటుంది. రీజనింగ్ అండ్ జనరల్ అవేర్‌నెస్ నుంచి 30 ప్రశ్నలు, ఇంగ్లిష్ నుంచి 20 ప్రశ్నలు అడుగుతారు.

సైన్స్, సైన్సేతర సబ్జెక్ట్స్ పరీక్ష

- ఈ విభాగం పరీక్ష 85 నిమిషాల వ్యవధిలో 100 మార్కులకు జరుగుతుంది. ఇంగ్లిష్ నుంచి 20 ప్రశ్నలు, రీజనింగ్ అండ్ జనరల్ అవేర్‌నెస్ నుంచి 30 ప్రశ్నలు, మ్యాథమెటిక్స్ నుంచి 25 ప్రశ్నలు, ఫిజిక్స్ నుంచి 25 ప్రశ్నలు చొప్పున అడుగుతారు.
- ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కేటాయిస్తారు. ప్రతి తప్పు సమాధానానికి 0.25 నెగెటివ్ మార్క్ నిబంధన ఉంది.

విభాగానికి అనుగుణంగా పరీక్ష

ఆయా విభాగాలకు అనుగుణంగా అభ్యర్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు మూడు విధానాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందుకే టెక్నికల్ విభాగాల్లో చేరాలనుకునే వారు సైన్స్ సబ్జెక్ట్స్ పరీక్షకు, నాన్–టెక్నికల్ విభాగాల్లో చేరాలనుకునే వారు సైన్సేతర సబ్జెక్ట్ పరీక్షకు, ఈ రెండు విభాగాల్లోనూ చేరాలనుకుని.. తగిన అర్హతలున్న వారు సైన్స్, సైన్సేతర సబ్జెక్ట్ పరీక్షలకు హాజరవ్వాల్సి ఉంటుంది.

రెండో దశ.. పీఎఫ్‌టీ-1

రెండో దశ ఎంపిక ప్రక్రియలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్–1 పేరుతో శారీరక ద్రుఢత్వ పరీక్ష నిర్వహిస్తారు. పురుష అభ్యర్థులు 1.6 కి లోమీటర్ల దూరాన్ని ఏడు నిమిషాల్లో; మహిళా అభ్యర్థులు ఎనిమిది నిమిషాల్లో చేరుకోవాల్సి ఉంటుంది.

మూడో దశ పీఎఫ్‌టీ-2

- ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్–1లో ఉత్తీర్ణత సాధించిన వారికి.. మూడో దశలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్–2 పేరుతో పలు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహిస్తారు.
- పురుష అభ్యర్థులు 10 పుష్–అప్స్(1 నిమిషం వ్యవధి), 10 సిట్–అప్స్(1 నిమిషం వ్యవధి), 20 స్క్వాట్స్(1 నిమిషం వ్యవధి) చేయాల్సి ఉంటుంది.
- మహిళా అభ్యర్థులు 10 పుష్–అప్స్(1:30 నిమిషాల వ్యవధి), 15 స్క్వాట్స్ (1 నిమిషం వ్యవధి) తీయాల్సి ఉంటుంది.

అడాప్టబిలిటీ టెస్ట్

మూడు దశల ఎంపిక ప్రక్రియలో విజయం సాధించిన వారికి.. చివరిగా అడాప్టబిలిటీ టెస్ట్ పేరుతో మరో పరీక్ష నిర్వహిస్తారు. ఈ టెస్ట్‌లో అభ్యర్థులకు ఎయిర్‌ఫోర్స్‌లో ఇమిడే తత్వాన్ని పరీక్షిస్తారు. ఇందులో భాగంగా సిట్యుయేషన్ రియాక్షన్ టెస్ట్ ఉంటుంది. అదే విధంగా అడాప్టబిలిటీ టెస్ట్–1లో వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తారు. అడాప్టబిలిటీ టెస్ట్–2లో గ్రూప్ డిస్కషన్ నిర్వహిస్తారు.

మెడికల్ ఎగ్జామ్

అడాప్టబిలిటీ టెస్ట్‌లోనూ విజయం సాధించిన వారికి మెడికల్ టెస్ట్ నిర్వహించి.. ఎయిర్‌ఫోర్స్‌లో విధులకు సరితూగుతారా? లేదా? అని పరీక్షిస్తారు. ఇందులో సానుకూల ఫలితం పొందితే.. అగ్నివీర్ వాయుగా నియామకం ఖరారు చేస్తారు.

నాలుగేళ్లు విధులు

- ఎంపిక ప్రక్రియలోని అన్ని దశల్లో విజయం సాధించి.. నియామకం పొందిన వారికి ఆయా హోదాల్లో నాలుగేళ్ల పాటు విధులు నిర్వర్తించే అవకాశం కల్పిస్తారు. వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పిస్తారు.

- మొదటి ఏడాది రూ.30 వేలు, రెండో ఏడాది రూ.33 వేలు, మూడో ఏడాది రూ. 36,500, నాలుగో ఏడాది రూ.40 వేలు చొప్పున నెల వేతనం లభిస్తుంది.
- వేతనంలోంచి ప్రతి నెల 30 శాతం చొప్పున అగ్నివీర్ కార్పస్ ఫండ్‌కు జమ చేస్తారు.
- ఈ 30 శాతానికి సమానమైన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ కార్పస్ ఫండ్‌కు జమ చేస్తుంది. నాలుగేళ్లు పూర్తయ్యే సరికి అభ్యర్థుల కార్పస్ ఫండ్‌లో రూ.10.04 లక్షలు జమ అవుతాయి. వేతనంతోపాటు రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్, ట్రావెల్ అలవెన్స్‌లను కూడా అందిస్తారు. దీంతోపాటు నాన్–కంట్రిబ్యూటరీ జీవిత బీమా పేరుతో రూ.48 లక్షల మొత్తానికి జీవిత బీమా కల్పిస్తారు. అదేవిధంగా విధి నిర్వహణ సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే మరో రూ.44 లక్షల పరిహారం అందిస్తారు.

స్కిల్ సర్టిఫికెట్

నాలుగేళ్లపాటు విధులు పూర్తి చేసుకున్న వారికి అగ్నివీర్ స్కిల్ సర్టిఫికెట్ పేరుతో ధ్రువ పత్రం అందజేస్తారు. ఫలితంగా అభ్యర్థులు ఆ తర్వాత ఇతర అవకాశాలను.. ముఖ్యంగా ప్రైవేట్,ప్రభుత్వ రంగాల్లో సెక్యూరిటీ విభాగాల్లో ఉద్యోగాలు అందుకోవడంలో ముందంజలో నిలిచే అవకాశం ఉంటుంది.

భవిష్యత్తు నియామకాల్లో వెయిటేజీ

అగ్నివీర్ వాయుగా నాలుగేళ్లు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసుకుంటే.. ఎయిర్‌ఫోర్స్‌లోనే శాశ్వత ఉద్యోగం పొందే అవకాశం ఉంది. అగ్నివీర్‌లలో 25 శాతం మందిని ఎయిర్‌ఫోర్స్‌లోకి తీసుకునేలా నిబంధనలు రూపొందించారు. ఇందుకోసం తర్వాత దశలో నిర్వహించే టెస్ట్‌లలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. అదే విధంగా కేంద్ర సాయుధ దళాల నియామకాల్లో అగ్నివీర్‌లకు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారు. ఈ మొత్తాన్ని 50 శాతానికి పెంచాలని, నియామకాల్లో వీరికి దేహ దారుఢ్య పరీక్షల నుంచి మినహాయింపు ఇవ్వాలని తాజాగా కేంద్ర హోంశాఖ ప్రతిపాదించింది. ఇది కూడా త్వరలోనే కార్యరూపం దాల్చే అవకాశం ఉంది.

విధులు ఇవే

- అగ్నివీర్–వాయుగా నియమితులైన వారు టెక్నికల్, నాన్–టెక్నికల్ విభాగాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.
- ఎయిర్‌మెన్ హోదాకు ఎంపికైన వారు.. ఎయిర్‌మెన్ గ్రూప్–ఎక్స్ పరిధిలో ఎయిర్‌ఫోర్స్‌లోని టెక్నికల్ విభాగాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.
- గ్రూప్–వై పరిధిలో నాన్–టెక్నికల్ విభాగాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:**2026, ఫిబ్రవరి 1
- **ఆన్‌లైన్ పరీక్ష తేదీలు:** 2026, మార్చి 30, 31 తేదీల్లో
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://agnipathvayu.cdac.in

రాత పరీక్షలో సక్సెస్ ఇలా

- ఇంగ్లిష్‌లో బేసిక్ గ్రామర్, ప్రిపొజిషన్స్, కరెక్షన్ ఆఫ్ సెంటెన్సెస్, యాక్టివ్, ప్యాసివ్ వాయిస్, ప్యాసేజ్ కాంప్రహెన్షన్, డైరెక్ట్–ఇన్‌డైరెక్ట్ స్పీచ్, వెర్బ్స్, టెన్సెస్, పంక్చుయేషన్స్, యాంటానిమ్స్, సినానిమ్స్‌లపై పట్టు సాధించాలి.
- సైన్స్ కోసం ఇంటర్మీడియెట్ స్థాయిలోని కైనమాటిక్స్, వర్క్, ఎనర్జీ చలన నియమాలు, మెకానిక్స్, హీట్ థర్మోడైనమిక్స్, ఎలక్ట్రోస్టాటిస్టిక్స్, వేవ్స్, కరెంట్ ఎలక్ట్రిసిటీ, మ్యాగ్నటిజం, వేవ్స్, సెమీ కండక్టర్స్ వంటి అంశాలపై అవగాహన పొందాలి.
- మ్యాథమెటిక్స్‌లో క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, కాంప్లెక్స్ నెంబర్స్, సమితులు, ప్రమేయాలు, ట్రిగ్నోమెట్రీ, స్ట్రెయిట్ లైన్స్, పెర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్, వెక్టార్స్, స్టాటిస్టిక్స్, 3–డి జామెట్రీ, డిఫరెన్షియేషన్స్, డెరివేటివ్స్, ఆల్జీబ్రా వంటి ఇంటర్మీడియెట్ స్థాయిలోని గణిత అంశాలపై సన్నద్ధత పొందాలి.
- **జనరల్ అవేర్‌నెస్:** అభ్యర్థులకున్న సామాజిక అవగాహనను పరీక్షించే ఈ విభాగంలో రాణించడానికి కరెంట్ అఫైర్స్‌పై దృష్టిపెట్టాలి. అదే విధంగా భారత దేశ చరిత్ర, భౌగోళిక అంశాలు, పోర్టులు, తీర ప్రాంతాలు, ముఖ్యమైన వ్యక్తులు, సదస్సులు, క్రీడలు–విజేతలు, రక్షణ రంగానికి సంబంధించి తాజా పరిణామాలపై అవగాహన పొందాలి.

అగ్నివీర్ వాయు - 1/2027 ముఖ్యాంశాలు

- అగ్నిపథ్ స్కీమ్‌లో భాగంగా అగ్నివీర్–వాయు నియామకాలు
- దాదాపు 2,500 పోస్టుల భర్తీ చేపట్టే అవకాశం
- నాలుగేళ్లపాటు విధులు నిర్వర్తించే అవకాశం
- నాలుగేళ్ల పూర్తయ్యాక స్కిల్ సర్టిఫికెట్ మంజూరు
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో సెక్యూరిటీ సంబంధిత ఉద్యోగాల్లో ప్రాధాన్యం.

విద్య, ఉద్యోగ సమాచారం

ఈఎస్ఐసీ, ఢిల్లీలో 225 ఇన్సూరెన్స్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు

ఢిల్లీలోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఈఎస్ఐసీ)..ఆసుపత్రులు /డిస్పెన్సరీలలో ఇన్సూరెన్స్ మెడికల్ ఆఫీసర్ గ్రేడ్–2 పోస్టుల భర్తీకి ప్రతిభా సేతు పోర్టల్ జాబితాలో ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 225
» **అర్హత:** అభ్యర్థులు ఎంబీబీఎస్(ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌లో గుర్తింపు పొంది ఉండాలి) ఉత్తీర్ణతతో పాటు రొటేటరీ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. యూపీఎస్సీ నిర్వహించిన కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీఎంఎస్ఈ)–2024లో అర్హత సాధించి ప్రతిభా సేతు పోర్టల్ జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థులు మాత్రమే అర్హులు. **వయసు:** 01.08.2024 నాటికి 35 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** యూపీఎస్సీ–సీఎంఎస్ఈ 2024 మార్కుల ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జాయింట్ డైరెక్టర్, ఈఎస్ఐసీ కార్పొరేషన్,పంచ్‌దీప్ భవన్, సీఐడీ మార్గ్,,న్యూఢిల్లీ చిరునామాకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 17.02.2026.
» **వెబ్‌సైట్:** https://esic.gov.in

ఐసీఏఆర్–ఐఐఎంఆర్, హైదరాబాద్‌లో వివిధ పోస్టులు

హైదరాబాద్‌లోని ఐసీఏఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐఐఎంఆర్).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 07.
» **పోస్టుల వివరాలు:** బిజినెస్ మేనేజర్(టీమ్ లీడ్)–01, రీసెర్చ్ అసోసియేట్–01, టెక్నికల్ అసిస్టెంట్–01, బిజినెస్ ఎగ్జిక్యూటివ్–02, టెక్నికల్ అసోసియేట్–02.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీటెక్, పీజీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** ఇంటర్వ్యూ తేదీ నాటికి 45 ఏళ్లు ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా.
» **ఈమెయిల్:** recruitmentsiimr@gmail.com
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**03.02.2026
» **ఇంటర్వ్యూ తేదీలు:**05.02.2026,11.02.2026
» **ఇంటర్వ్యూ వేదిక:** ఐసీఏఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐఐఎంఆర్), హైదరాబాద్–500030.
» **వెబ్‌సైట్:** www.millets.res.in

క్లుప్తంగా

ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను పునరుద్ధరించాలి

ఏపీటీఎఫ్ అమరావతి డిమాండ్

సాక్షి, అమరావతి: ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలు సకాలంలో కోర్టు ద్వారా పరిష్కారం కావాలంటే ట్రిబ్యునల్ అవసరమని తెలిపారు. ట్రిబ్యునల్ లేకపోవడంతో హైకోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో కేసుల సంఖ్య పెరిగి తీర్పులు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. హైకోర్టులో కేసుల భారం తగ్గాలంటే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఎంతో అవసరమన్నారు. జిల్లాస్థాయిలో కూడా ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యా నియంత్రణ, పర్యవేక్షణ చట్టం అమల్లో ఏపీ విఫలం

ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆగ్రహం

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ చట్టంపై పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్యాంపెయిన్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ (ఏపీ ఎస్‌సీఎంఆర్‌సీ) చట్టం ఉన్నా ఉపయోగం లేదని, ఈ చట్టం అమల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని, అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలను చదువుకు దూరం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. అయినా దీన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో విద్య వ్యాపారంగా మారిపోతున్న తరుణంలో ప్రభుత్వ జోక్యం అత్యవసరమని పేర్కొంది. తమిళనాడులో అమలవుతోన్న ఫీజు నియంత్రణ చట్టం తరహాలోనే ఏపీలోనూ ఏపీఎస్‌సీఎంఆర్‌సీలో తల్లిదండ్రులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేసింది. ఓసారి నిర్ణయించిన ఫీజును 3 ఏళ్ల వరకు మార్చకుండా నిబంధనలు రూపొందించాలని, ప్రతి జిల్లాలో తల్లిదండ్రుల ప్రాతినిధ్యంతో కూడిన మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు సంఘం ప్రతినిధులు లేఖ రాశారు. చట్టాన్ని కఠినంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని తల్లిదండ్రులు ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి, కార్యదర్శి, ఉన్నతాధికారులకు లేఖలు రాయాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తి చేసింది.

యాప్‌రే యాప్..

డౌన్‌లోడ్స్‌లో ప్రపంచంలో మనమే టాప్

మొబైల్ అంటేనే యాప్స్. ఉత్పాదకత, వినోదం, సోషల్ మీడియా, విద్య, యుటిలిటీ, ఈ–కామర్స్.. అవసరం ఏదైనా మొబైల్ అప్లికేషన్స్‌తోనే (యాప్స్) మన జీవితం ముడిపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది 14,900 కోట్ల యాప్ డౌన్‌లోడ్స్ నమోదయ్యాయంటే వీటికి ఉన్న డిమాండ్ అర్థం చేసుకోవచ్చు. డౌన్‌లోడ్స్‌తోపాటు వినియోగంలోనూ భారత్ అగ్రస్థానంలో ఉంది. ఐఓఎస్, గూగుల్ ప్లే స్టోర్ వేదికగా ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది నిమిషానికి వివిధ రకాల యాప్స్‌నకుగాను 2,84,000 డౌన్‌లోడ్స్ నమోదయ్యాయి. ఫీచర్స్, కంటెంట్, సేవల కోసం మొబైల్ యూజర్లు ఈ యాప్స్‌నకు నిమిషానికి రూ.2.9 కోట్లు ఖర్చు చేశారు. తొలిసారిగా గేమ్స్ కంటే యాప్స్‌పై అధికంగా వ్యయం చేశారని అమెరికాకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్, యాప్ డేటా ఎనాలిసిస్ కంపెనీ సెన్సార్ టవర్స్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో యాప్‌ల కథాకమామీషు ఎలా ఉందో చూద్దాం..

– సాక్షి, స్పెషల్ డెస్క్

యాప్స్‌కు అధికంగా ఖర్చు చేస్తున్న టాప్-10 దేశాలు..

1	అమెరికా	4	దక్షిణ కొరియా	7	ఫ్రాన్స్	10	ఆస్ట్రేలియా
2	చైనా	5	యూకే	8	కెనడా		
3	జపాన్	6	జర్మనీ	9	తైవాన్		

2025లో మొబైల్ యాప్ ప్రపంచం

యాప్ డౌన్‌లోడ్స్ 14,900 కోట్లు	వెచ్చించిన టైమ్ 5.3 లక్షల కోట్ల గంటలు
కస్టమర్ల ఖర్చు రూ.15,29,720 కోట్లు	సగటు సమయం ఒక్కో యూజర్ రోజుకు 3.6 గంటలు
వినియోగం - నెలకు 34 యాప్స్	

2025లో యాప్ డౌన్‌లోడ్స్‌లో టాప్-5 దేశాలు.. (కోట్లలో)

భారత్	2,550
అమెరికా	1,260
బ్రెజిల్	929
ఇండోనేసియా	778
చైనా	615

2025లో భారత్‌లో విభాగాల వారీగా టాప్ డౌన్‌లోడ్స్, యాప్ వివరాలు

విభాగం	మొత్తం డౌన్‌లోడ్స్ (కోట్లలో)	టాప్ యాప్
సోషల్ మీడియా	89.6	ఇన్‌స్టాగ్రామ్
వీడియో ఎడిటింగ్	66	మోస్ట్
ఫొటో ఎడిటింగ్	62.5	రెమిని
షాపింగ్	55.5	మీషో
ఓటీటీ	55.2	జియోహాట్‌స్టార్

కృత్రిమ స్వరపేటికతో జాతీయ గీతాలాపన

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

కృత్రిమ స్వరపేటిక అమర్చిన రోగులతో జాతీయ గీతాలాపన

బంజారాహిల్స్ (హైదరాబాద్): కృత్రిమ స్వరపేటిక అమర్చిన 75 మంది రోగులు ఆలపించిన జాతీయ గీతాలాపనకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కింది. బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో.. స్వరపేటికను తొలగించిన క్యాన్సర్ రోగులు కృత్రిమ స్వరపేటికతో జాతీయ గీతాలాపన చేసి ప్రశంసలందుకున్నారు. సుమారు 75 మంది కృత్రిమ స్వరపేటిక అమర్చిన రోగుల జాతీయ గీతాలాపనను లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు గుర్తించింది. అనంతరం ఆస్పత్రి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని ప్రత్యేకంగా సన్మానించారు.

ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస రెడ్డి

ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి

ఆదోని సెంట్రల్: ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 77వ గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ దైవాదీనం రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అప్పుడే విజయం సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ అడిషనల్ మేజిస్ట్రేట్ నీలసాయి సుభాష్, తహసీల్దార్ శేషపతి, కళాశాల చైర్మన్ విట్టా సతీష్ పాల్గొన్నారు.

‘ఓపెన్’ చేసేశారు!

ఓపెన్ స్కూల్ సొసైటీలో అర్హతలేని ఉపాధ్యాయులు

లేని పోస్టులు సృష్టించి ఉపాధ్యాయ సంఘం నేతల నియామకం!

మంత్రి లోకేశ్ సూచనలతో కదులుతున్న ఫైల్?

సాక్షి, అమరావతి: దూరవిద్యలో పదోతరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు అందించే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్ సొసైటీ) టీడీపీ అనుయాయులకు అడ్డాగా మారుతోంది. అర్హతలు లేకున్నా, పార్టీకి సేవలు చేస్తామంటే చాలు కీలకమైన పోస్టులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకోసం ఏకంగా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కార్యాలయం నుంచే ఫైళ్లు కదులుతున్నట్టు వినికిడి. కార్యాలయం ఆదేశాలతో పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ఆగమేఘాలపై ఫైల్ పెట్టడం విస్తుగొల్పుతోంది. ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీలో కీలకమైన జిల్లా సమన్వయకర్త పోస్టులను టీడీపీ వర్గానికి చెందిన టీచర్స్ యూనియన్ నేతలకు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం. అలాగే తమవారికోసం కొత్తగా అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పోస్టులను సైతం సృష్టించడం గమనార్హం. ఈ పోస్టులకు ప్రభుత్వ, జెడ్పీ హైస్కూళ్లలో ఐదేళ్ల సర్వీసుతో పాటు 50 సంవత్సరాల వయసు గల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను మాత్రమే కింద నియమించాలి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా 58 నుంచి 60 ఏళ్ల వయసు గల మున్సిపల్ ఉపాధ్యాయులను ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్లుగా నియమిస్తుండడం గమనార్హం. పైగా టీడీపీ వర్గానికి చెందిన ఉపాధ్యాయ సంఘం నాయకులను ఈ పోస్టుల్లో నియమిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

యూనియన్ నాయకులకే పోస్టులు

నిబంధనల ప్రకారం ఏదైనా ఉపాధ్యాయ సంఘంలో కీలక పదవుల్లో ఉన్న ఉపాధ్యాయులు, పీఈటీలు, మున్సిపల్ టీచర్లకు ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్లుగా నియమించకూడదు. ప్రస్తుతం వీటన్నింటినీ ఉల్లంఘించి ఒక ఉపాధ్యాయ సంఘానికి చెందిన ఆరుగురు నాయకులను జిల్లాల కో ఆర్డినేటర్లుగా నియమిస్తున్నారు. వీరిలో ఒకరు ఇప్పటికే ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్‌గా పనిచేస్తుండగా, ఆయన పదవి కాలపరిమితిని పొడిగిస్తున్నారు. ఆయన గతంలో పీఆర్టీయూ నాయకుడిగా ఉన్నప్పుడు దరఖాస్తును తిరస్కరించి, ఆ పదవికి రాజీనామా చేసిన అనంతరం కో ఆర్డినేటర్ పోస్టు ఇచ్చారు. ఆయనే ఇప్పుడు కొత్తగా టీడీపీ అనుకూల టీచర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర కార్యవర్గంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మిగిలిన ఐదుగురు కూడా ఇదే యూనియన్ నాయకులు కావడం గమనార్హం. 2021లో ఐదుగురు జిల్లా, ఏడుగురు స్టేట్ కో ఆర్డినేటర్లను నియమించారు. అప్పుడు ఐదేళ్ల కనీస సర్వీసుతో పాటు 50 ఏళ్లలోపు వయసు గల ప్రభుత్వ, జెడ్పీ స్కూల్ అసిస్టెంట్లను మాత్రమే నియమించారు. మున్సిపల్ టీచర్లు, పీఈటీలకు అర్హత లేదని ప్రకటించారు. ఏడాది కిందట కూడా ఈ పోస్టుల్లో ఉపాధ్యాయులకు అర్హత లేదని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లను నియమించారు. కానీ ఇప్పుడు ఏకంగా ఉపాధ్యాయ యూనియన్ నాయకులనే నియమిస్తుండడం విస్తుగొల్పుతోంది.

రాజకీయ ప్రయోజనాలతో నియామకాలు

తాజాగా ఆరుజిల్లాల్లో పోస్టుల భర్తీకి విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో పూర్తిగా రాజకీయ ప్రయోజనాలతో తమ వర్గానికి చెందిన యూనియన్ నేతలను నియమించేందుకు రంగం సిద్ధం చేశారు. తుది జాబితాలో ఉన్న ఉపాధ్యాయుల అర్హతలను పరిశీలిస్తే.. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని జెడ్పీ హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్న డాక్టర్ జయప్రకాష్‌నాయుడు వయస్సు 58 ఏళ్లు. వయసు రీత్యా ఆయనకు అర్హత లేకపోయినా జిల్లా కోఆర్డినేటర్‌గా నియమిస్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లా కాజీపేట మండలం సి.కొత్తపేట జెడ్పీ హైస్కూల్లో పీఈటీగా పనిచేస్తున్న ఎ.బి.రామకృష్ణరాజు, పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం పాండవ ఎంపీయూపీ స్కూల్ ఎస్జీటీ పి.వి.సత్యనారాయణ రాజు, విజయవాడ పటమట మున్సిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జె.శ్రీనివాసరావు, గుంటూరు వేణుగోపాల నగర్‌లోని మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయుడు బి.హైమారావులకు ఈ పదవులకు అర్హత లేదు. ఈ నలుగురి కోసం కొత్తగా అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పోస్టులను సృష్టించారు. అనకాపల్లి జిల్లా కొలకలపూడి జెడ్పీ హైస్కూల్లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ టి.వెంకటరమణ జాబితాలో ఉన్నారు. అనర్హులకు పోస్టులు ఇవ్వడం, లేని పోస్టును సృష్టించడం ఉపాధ్యాయ సంఘాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

డ్రైవర్ ‘దేముడు’

- ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు ఛాతీలో నొప్పి
- బస్సును పక్కకు నిలిపి.. ప్రయాణికులను కాపాడి.. ఆస్పత్రికి వెళ్తుండగా డ్రైవర్ మృతి

నాగరాజు (ఫైల్)

చౌటుప్పల్: హఠాత్తుగా ఆ బస్సు డ్రైవర్ గుండెలో అలజడి మొదలైంది.. మృత్యువు తనను కబళించడానికి సిద్ధంగా ఉందని అతనికి అర్థమైంది. కానీ, బస్సులో ప్రయాణికుల క్షేమమే లక్ష్యమైంది. తనను నమ్ముకున్న వారు సురక్షితంగా గమ్యం చేరాలని తపించిన ఆ డ్రైవర్ పోరాటం చివరికి విషాదాంతంగా మిగిలింది. తమ ప్రాణాలు కాపాడిన డ్రైవర్ మరణంతో ప్రయాణికుల గుండె బరువెక్కింది. విజయవాడ సమీపంలోని కామయ్య తోపు ప్రాంతానికి చెందిన కట్టవరపు నాగరాజు (40), విజయవాడ–1 డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి విజయవాడ నుంచి గరుడ బస్సులో ప్రయాణికులతో బయలుదేరి సోమవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. తిరిగి మధ్యాహ్నం మియాపూర్ నుంచి ప్రయాణికులను ఎక్కించుకుని విజయవాడకు బయలుదేరారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత నాగరాజుకు ఛాతీలో నొప్పి మొదలైంది. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద బస్సు ఆపి, మెడికల్ షాపులో ట్యాబ్లెట్లు కొనుగోలు చేసి వేసుకున్నారు. అయితే చౌటుప్పల్ వచ్చేసరికి నొప్పి మళ్లీ తీవ్రమైంది. ఆ స్థితిలో కూడా ఎంతో బాధ్యతగా బస్సును సురక్షితంగా బస్టాండ్‌లోకి మళ్లించి, సర్వీస్ రోడ్డులో నిలిపివేశారు.

చివరి శ్వాస వరకు బాధ్యత

బస్సు ఆపిన తర్వాత ప్రయాణికులకు విషయం చెప్పి, వారు వేరే బస్సులో వెళ్లాలని సూచిస్తూ బస్సు నంబర్, ఇతర వివరాలను స్వయంగా వివరించారు. అనంతరం ఆటోలో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వాస్పత్రికి వెళ్తుండగా.. మార్గంమధ్యలోనే కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మొదటిసారి నొప్పి వచ్చినప్పుడే చికిత్స పొంది ఉంటే ప్రాణాలు దక్కేవని వైద్యులు అభిప్రాయపడ్డారు. బస్సు అటెండర్ ముదిగంటి చంద్రారెడ్డి నుంచి ఆర్టీసీ అధికారులు వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

‘వీసీ’ 420 వేషాలు!

- కాకినాడ జేఎన్‌టీయూ వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌పై అవినీతి, ఫోర్జరీ లాంటి తీవ్ర అభియోగాలు
- 420 సహా పలు సెక్షన్ల కింద హనుమకొండ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నుంచి సమన్లు
- ఖాజీపేట పోలీసు స్టేషన్‌లో కేసుల నమోదు
- వరంగల్ ‘నిట్’ పూర్వ విద్యార్థుల సంఘం నిధుల దుర్వినియోగం
- ‘నిట్వా’ ఎన్నికల్లో దొంగ ఓట్లను చేర్చడంలో కీలకపాత్ర
- అలాంటి వ్యక్తిని వీసీగా నియమించిన చంద్రబాబు
- అస్మదీయుల కోసం వర్సిటీలను భ్రష్టు పట్టిస్తున్న బాబు సర్కారు
- రెడ్‌బుక్ రాజ్యాంగంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థలు సర్వ నాశనం

సాక్షి, అమరావతి: రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న చంద్రబాబు సర్కారు ఉన్నత విద్యా వ్యవస్థను సైతం భ్రష్టు పట్టిస్తోంది. అస్మదీయులకు అడ్డగోలుగా వైస్ చాన్సలర్ పదవులు కట్టబెట్టి యూనివర్సిటీలను సర్వ నాశనం చేస్తోంది. 420గా ముద్రపడిన మోసగాళ్లు, అత్యంత వివాదాస్పదులను వీసీ పోస్టులో కూర్చోబెట్టడం విభ్రాంతి కలిగిస్తోంది. విద్యా వేత్తలకు ఇవ్వాల్సిన ఉన్నత పదవిని ఓ నేర చరితుడికి ఇవ్వడం విస్తుగొలుపుతోంది. కాకినాడ జేఎన్‌టీయూ వీసీ నియామకమే దీనికి నిదర్శనం. డాక్టర్ అల్లం అప్పారావు లాంటి ప్రముఖ విద్యావేత్తలు సారథ్యం వహించిన కాకినాడ జేఎన్‌టీయూ వీసీగా సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌ను గతేడాది ఫిబ్రవరిలో కూటమి ప్రభుత్వం నియమించింది. ఆయనపై అవినీతి, ఫోర్జరీ లాంటి తీవ్రమైన కేసులు ఉన్నప్పటికీ వీసీగా ఎంపిక చేయడం చంద్రబాబు సర్కారు బరితెగింపునకు తార్కాణం.

ఫోర్జరీ పత్రాల నిందితుడికి వీసీ పోస్టు!

కాకినాడ జేఎన్‌టీయూ వీసీగా నియమించిన సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌పై తెలంగాణలోని పోలీసు స్టేషన్లు, న్యాయస్థానాల్లో పలు సెక్షన్ల కింద కుప్పలు తెప్పలుగా కేసులు నమోదయ్యాయి. తప్పుడు పత్రాలతో కోర్టును ఉద్దేశపూర్వకంగా మోసం చేశారనే అభియోగంతో ఇటీవలే హనుమకొండ మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆయనకు సమన్లు జారీ చేసింది. ఏకంగా 415, 416, 418, 420, 464, 468, 469, 471 సెక్షన్ల కింద సమన్లు ఇవ్వడం కేసు తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ సెక్షన్లను పరిశీలిస్తే.. దారుణమైన మోసం, వేరొకరిలా నటించి మోసం చేయడం, ఎదుటి వ్యక్తికి నష్టం కలుగుతుందని తెలిసీ మోసానికి పాల్పడటం, నకిలీ సంతకాలతో మోసగించడం, తప్పుడు పత్రాలు సృష్టించడం, ఇతరుల గౌరవాన్ని దెబ్బతీసేలా ఫోర్జరీ పత్రాలు తయారీ, నకిలీ పత్రాలను నిజమైనవిగా నమ్మించి వినియోగించడం వంటి నేరాల్లో నిందితులుగా లెక్క. వీటిల్లో అధిక సెక్షన్లలో నేరం రుజువైతే ఏకంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.


SUMMONS TO AN ACCUSED PERSON
(Sec.61 Cr.Pc Code)
IN THE COURT OF THE I Addl. Judicial Magistrate of First Class
S.R. No. 2945 of 2025
Calender Case No.
Between Alapati Prasad Complaint
AND CSRK Prasad Accused
CHARGE UNDER SECTION 415, 416, 418, 420, 464, 468, 469, 471
WHERE AS your attendance is necessary to answer a charge of ... I.P.C. you are hereby required to appear in person/by pleader, before the Court of the ... Magistrate of ... at 10.30 A.M. on the ... day of ... 2025
MAGISTRATE
I Addl. Judicial Magistrate of First Class Court Hanumakonda

సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌కు హనుమకొండలోని న్యాయస్థానం పంపించిన సమన్లు

ఎంపికలో దారుణ వైఫల్యం..

విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకాలను అత్యంత పారదర్శకంగా చేపట్టాలి. విద్యావంతులు, భవిష్యత్తు సమాజానికి దిక్సూచిగా వ్యవహరించే మేధావులకు పెద్దపీట వేయాలి. కానీ టీడీపీ పెద్దలు తమ అస్మదీయుడనే ఒకే ఒక అర్హతతో కొందరికి వీసీ పోస్టులు కట్టబెట్టేశారు. ఇందులో భాగంగానే అవినీతి, ఫోర్జరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌ను కాకినాడ జేఎన్‌టీయూ వీసీగా చంద్రబాబు ప్రభుత్వం నియమించింది. దీంతో వీసీల ఎంపికలో సెర్చ్ కమిటీల పాత్ర మరోసారి ప్రశ్నార్థకమైంది. సెర్చ్ కమిటీలను టీడీపీ కూటమి ప్రభుత్వం కీలుబొమ్మలుగా మార్చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన పేర్లతో సెర్చ్ కమిటీ జాబితా సిద్ధం చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపుతోంది. ఇక వీసీల నియామకాలకు సంబంధించి ఇంటెలిజెన్స్ నివేదిక తూతూమంత్రంగా మారింది.

కోర్టు కళ్లు గప్పేందుకు యత్నించి..!

ఎన్నికల్లో అక్రమాలపై నిట్వా మాజీ అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ అప్పటి డైరెక్టర్‌పై ఒత్తిడి చేసి ఇందులో చేర్చారు. అనంతరం ఆ డైరెక్టర్ బదిలీపై వెళ్లిపోగా సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ న్యాయస్థానాన్ని మోసం చేసే కుట్రకు తెర తీశారు. గత డైరెక్టర్ సంతకాలు, పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) లేకుండానే ఆయన అథారిటీ ఇచ్చినట్లుగా కేసును నడిపించారు. పాత న్యాయవాది నుంచి నో అబ్జెక్షన్ లేకుండానే మరో న్యాయవాదితో వకాలత్ వేయించి మరో తప్పు చేశారు. ఈ విషయం బయటపడటంతో తాను ఎవరికీ ఆథరైజేషన్ ఇవ్వలేదని అప్పటి డైరెక్టర్ రాతపూర్వకంగా కోర్టుకు నివేదించారు. సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ ఫోర్జరీ, అవినీతి బాగోతంపై ‘నిట్వా’ మాజీ అధ్యక్షుడు ఎన్ఐటీ డైరెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. ఇక 2025 ఫిబ్రవరిలో ఖాజీపేట పోలీసు స్టేషన్‌లో సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌పై ఫిర్యాదు చేయగా సివిల్ కేసుగా పరిగణించారు. దీంతో గత ఆగస్టులో కోర్టులో కేసు వేయగా న్యాయస్థానం స్వీకరించి నిందితుడు సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌కు 8 రకాల ఐపీసీ సెక్షన్ల కింద సమన్లు జారీ చేసింది. కోర్టులో కేసు నడుస్తున్నప్పుడు కరెస్పాండెంట్ అనుమతి లేకుండా సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ దొంగ సంతకాలతో నడిపించడం గమనార్హం. ఎన్ఐటీ పూర్వ విద్యార్థి, నిట్వాలో సభ్యుడు అయినప్పటికీ అసోసియేషన్‌కు నష్టం చేకూర్చేలా వ్యవహరించారు. ఆయన జేఎన్‌టీయూ కాకినాడ వీసీగా వచ్చినప్పటి నుంచి పాలనా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టి అనర్హులకు పెద్దపీట వేయడం, అవినీతిని ప్రోత్సహిస్తుండడంపై వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

ఇవీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ నిర్వాకాలు..!

వరంగల్ నిట్ ప్రొఫెసర్‌గా ఉన్న సమయంలో సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్ఐటీ వరంగల్ ఆలూమ్ని అసోసియేషన్ (నిట్వా) అందించిన నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు ఆ తప్పును కప్పిపుచ్చేందుకు యత్నించారు. ప్రతిభావంతులకు మేలు చేసేందుకు నిట్‌లోని ఓ భవనాన్ని లీజుకు తీసుకుని ప్రస్తుత, పూర్వ విద్యార్థులను అనుసంధానించేందుకు నిట్వా రూ.1.30 కోట్లు సమీకరించింది. అయితే భవనం ఆధునికీకరణలో రూ.40 లక్షలు దారి మళ్లాయని, సీఎస్‌ఆర్‌కే ప్రసాద్‌కు అత్యంత సన్నిహితులు ఇందులో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇక సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ ఒత్తిడితో అప్పటి ఐఆర్ఏఏ డీన్ 2022లో నిట్వా ఎన్నికల్లో తమ అనుకూల వర్గాన్ని గెలిపించేందుకు అక్రమంగా ఓట్లు జొప్పించారు. ఈ కేసు ఇప్పటికీ తెలంగాణ హైకోర్టులో ఉంది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

పోగు బంధం అంధకారం

మగ్గం నేస్తున్న దృశ్యం

'మేం అధికారంలోకి వస్తే చేనేత బతుకుల్లో వెలుగులు నింపుతాం.. నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తాం..ఇదీ నాడు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ.. గద్దె నెక్కిన తరువాత ఆ హామీ తూచ్ అన్న చందంగా మారింది. బాబు హామీల అమలుకు ప్రతిపక్షాల ఒత్తిడితో తూతూ మంత్రంగా చేనేతకు ఉచిత విద్యుత్ జీఓ.. ఏడాదిగా అమలులోకి రాని గవర్నమెంట్ ఆర్డర్. వెరసి నెలానెలా పెరుగుతున్న విద్యుత్ చార్జీలతో చేనేత బతుకుల్లో చీకట్లు అలుముకున్నాయి. పెట్టుబడులు భరించలేక నేత పనులు సాగక.. పండుగపూటా పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది.

- ఏడాదిగా అమలు కాని ఉచిత విద్యుత్ జీఓ
- చేనేత బతుకుల్లో చీకట్లు
- గడ్డు పరిస్థితిలో చేనేత రంగం
- అమలుకు మీన మేషాలు లెక్కిస్తున్న బాబు సర్కారు

వెంకటగిరి(సైదాపురం): ఉచిత విద్యుత్ జీఓ ఇచ్చి ఏడాది కావస్తున్నా అమలు కాకపోవడంతో కాంతి లేని సంక్రాంతిని జరుపుకోవాల్సి వచ్చిందని నేతన్నలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పవర్ లూమ్స్‌కు మంచి రోజులు వస్తాయని నేతన్నలు ఆశించారు. అయితే ప్రభుత్వం కొలువు దీరి రెండేళ్లు కావస్తున్నా విద్యుత్ బాదుడు కొనసాగుతూనే ఉంది. కంటి తుడుపుగా జీఓ ఇచ్చి చేతులు దులుపుకోవడంపై నేతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీఓ అమలుపై ఇప్పటికే విద్యుత్ అధికారులకు వినతులు ఇచ్చిన నేత కార్మికులు ఆందోళన బాట పట్టడానికి సిద్ధమవుతున్నారు.



ఉచిత విద్యుత్ జీఓతో నేతన్న జీవితాల్లో కొత్త వెలుగులు విరజిమ్మాతాయనుకుంటే గాఢాందకారం అలుముకుంది. కొత్త ఏడాదిలోనైనా చంద్ర కాంతులతో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలన్న నేతన్నలకు నిరాశే మిగిలింది. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో వ్యవసాయం తర్వాత అతి పెద్ద రంగం చేనేత రంగం. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఈ రంగం ప్రస్తుతం దయనీయ పరిస్థితి ఎదుర్కొంటోంది. లయబద్ధంగా వినడే పవర్‌లూమ్స్ ధ్వని వినిపించడం తగ్గిపోతుంది. ఇందుకు వివిధ సుంకాల పేరిట పెరిగిన విద్యుత్ చార్జీలే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. చాలీ చాలని కూలీలతో తమ జీవితాలు అప్పుల పాలవుతన్నాయనని నేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది మార్చి 26వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన ఉచిత విద్యుత్ జీఓ నంబర్ 44కు ఏడాది కావస్తున్న అమలు కాలేదు.

ఒత్తిడి తెచ్చినా...

అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చాలంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో దిగివచ్చిన బాబు ప్రభుత్వం గత ఏడాది మార్చిలో జీఓను విడుదల చేసింది. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికుల వాస్తవ సంఖ్యను పవర్ లూమ్ యానిట్ల సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపింది. రాష్ట్ర వ్యాప్తంగా నూలు, పట్టు చేనేత కుటుంబాలు 2.79 లక్షల మంది ఉండగా కేవలం 93 వేల మందిగా చూపించారు. అలాగే మరగ్గాలు 81 వేలు ఉండగా 10,534 ఉన్నట్లు చూపారు. ఈ లెక్కల ప్రకారం చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు పవ్‌లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు జీఓలో స్పష్టం చేశారు. ఇందుకు ఏడాదికి సుమారు రూ. 125 కోట్లు ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. జీవో అమలుకు డిస్కామ్ సంస్థలు బడ్జెట్ మంజూరు చేయాలని ప్రతిపాదించాయి. అయితే నిధులు విడుదల కాకపోవడంతో నేటికీ జీఓ అమలుకు నోచుకోలేదు. ప్రతి నెలా యథావిధిగా పెరిగిన విద్యుత్ చార్జీలు బిల్లును అందుకుంటున్న నేతన్నలు తలలు పట్టుకుంటున్నారు. ఇంధన శాఖకు తగిన బడ్జెట్‌లో నేత కార్మికులకు ఉచిత విద్యుత్ జీఓ విడుదలతోపాటు మంత్రి వర్గం ఆమోద ముద్ర వేసింది. ఏడాది గడిచినా జీఓ అమలు కావడంలేదు. దీనిపై అధినేతను అడగలేక అడుగుతున్న వారికి సమాధానాలు చెప్పలేక స్థానిక నేతులు తికమక పడుతున్నారు.

చేనేతల డిమాండ్లు ఇవీ

- జీఓ నంబర్ 44ను వెంటనే అమలు చేయాలి.
- మొత్తం రాష్ట్ర బడ్జెట్ నుంచి 10 శాతం రూ.8 వేల కోట్లు కేటాయించాలి.
- నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేయాలి.
- నూలు, సిల్క్‌కు 50 శాతం సబ్సిడీ ఇవ్వాలి.
- చేనేత కుటంబాలకు రూ.5 లక్షలు వరకు వడ్డీ లేని రుణాలుఇవ్వాలి.
- గృహం, వర్క్‌షెడ్ పతకాన్ని అమలు చేయాలి.
- జీవిత బీమా సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేసిన కొనసాగించాలి.
- సహకార సంఘాలను బలోపేతం చేయాలి.

గత ప్రభుత్వంలో ఆదుకున్న నేతన్న నేస్తం

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం ద్వారా మగ్గం కలిగిన ప్రతి నేతన్నకు ఏడాదికి రూ.24 వేల ఆర్థిక సాయం అందించింది. అంతేగాకుండా విద్యుత్‌చార్జీలు నుంచి 96 పైసల యూజర్స్ చార్జీలను తగ్గించి వెసులుబాటు కల్పించింది. గత ఎన్నికల సమయంలో ప్రతి పక్ష నాయకుడి హోదాలో చంద్రబాబు బహిరంగ సభల్లో చేనేత పవర్‌లూమ్స్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామంటూహామీ ఇచ్చారు. దీనిని గుడ్డిగా నమ్మిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించారు. అయితే అధికారంలోకి వచ్చిన బాబు మాత్రం నాటి ఎన్నికల హామీకి ఎగనామం పెట్టడంతో పాటు వివిధ సుంకాలపేరిట విద్యుత్ చార్జీలను పెంచి నేత కార్మికుల నడ్డి విరుస్తున్నారు.

ఉచిత విద్యుత్ అమలు చేయాలి

ఉచిత విద్యుత్ పేరిట జీఓ ఇచ్చి ఏడాదవుతున్నా అమలు చేయకపోవడం దారుణం. పెరిగిన విద్యుత్ చార్జీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. పక్క రాష్ట్రంలో తమిళనాడులో 15 ఏళ్లుగా ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు. ఇక్కడ మా పరిస్థితి అర్థం చేసుకోవాలి. ఉచిత విద్యుత్ జీఓను వెంటనే అమలు చేయండి.

– బాలాజీ, నేత కార్మికుడు, వెంకటగిరి

నేతన్న నేస్తం అమలు చేయాలి



గత ప్రభుత్వం అమలు చేసిన నేతన్న నేస్తం పథకాన్ని ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం అమలుచేయాలి. ఈ పథకం ద్వారా మగ్గం కలిగిన ప్రతి నేతన్నకు ఏడాదికి రూ. 24వేలు ఆర్థిక సాయం అందడంతో మా కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలిగింది. ఉచిత విద్యుత్‌తోపాటు నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలి.

–రవి, నేత కార్మికుడు, వెంకటగిరి

ప్రత్యేకపోరాటానికి సిద్ధం

ఉచిత విద్యుత్‌పై గత ఏడాది మార్చిలో జీఓ విడుదల చేసినప్పటికీ పథకం అమలు చేయకపోవడం నేత కార్మికుల ను మోసం చేయడమే. దీనిపై ఇప్పటికే పలుచోట్ల అధికారులకు వినతి పత్రం సమర్పించాం. అయినా ఫలితం శూన్యం. విధిలేక అన్నీ కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలతో కలసి ప్రత్యక్ష పోరాటానికి నేత కార్మికులు సిద్ధమవుతున్నారు. – కూన మల్లిఖార్జునరావు

స్వేచ్ఛ, సమానత్వంతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ

సాక్షి, అమరావతి: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రత్వం కాపాడితేనే ప్రజాస్వామ్యం విలసిల్లుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన విజయవాడ దాసరి భవన్ వద్ద సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఈశ్వరయ్య మాట్లాడుతూ రాజ్యాంగం, హక్కులపైనా దాడులు జరుగుతున్నాయని, ఈ తరుణంలో భారత రాజ్యాంగ సంరక్షణ కోసం మనమంతా పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలోని సామ్యవాద, లౌకిక పదాలను కనుమరుగు చేసే కుట్రలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

శోభాయమానం.. శోభనాచలుని రథోత్సవం

ఆగిరిపల్లి: ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సోమవారం నేత్రపర్వంగా జరిగింది. ఆదివారం అర్ధరాత్రి స్వామివారి కల్యాణ మండపంలో నృసింహస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం నూతన వధూవరులను విశేష పుష్పాలతో అలంకరించిన రథంపై ఆశీనులు గావించగా.. మంత్రి పార్థసారథి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. కల్యాణ మండపం మీదుగా దమ్మన్న మండపం, వెంకటాచల మండపం, పొగడ చెట్ల మండపం మధ్య ఉన్న నాలుగు వీధుల నడుమ రథోత్సవం సాగింది. అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. కోలాట నృత్యాలు, బుట్టబొమ్మల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రథం ముందుకు సాగింది.

పవర్ ఢమాల్!

దిగజారిన ఈపీడీసీఎల్ గ్రేడింగ్

- ఏ గ్రేడ్ నుంచి బి గ్రేడ్‌కు పతనం
- కేంద్రం విడుదల చేసిన 13వ వార్షిక గ్రేడింగ్ నివేదికలో వెల్లడి
- 2024లో 65.12 మార్కులు..
- తాజాగా 50.46 మార్కులకు తగ్గుదల
- ఆర్థిక సంక్షోభం, అంతర్గత నిర్వహణ లోపాలే ప్రధాన కారణం
- కార్పొరేట్ కార్యాలయంలో మితిమీరిన జోక్యం, పెత్తనం

సాక్షి, విశాఖపట్నం: విభిన్న సంస్కరణలతో ఏడాదిన్నర కిందటి వరకు విద్యుత్ రంగంలో ఆదర్శంగా నిలిచిన తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) ప్రస్తుతం తీవ్ర గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించిన 13వ వార్షిక సమీకృత గ్రేడింగ్ నివేదికలో సంస్థ పనితీరు భారీగా దిగజారడం ఆందోళన కలిగిస్తోంది. 2023–24లో మెరుగైన స్థానంలో నిలిచిన ఈపీడీసీఎల్, 2024–25 నాటికి తన స్థానాన్ని కోల్పోయి 'ఏ' గ్రేడ్ నుంచి 'బీ' గ్రేడ్‌కు పడిపోయింది. కేంద్రం విడుదల చేసిన 'రెడ్ కార్డ్ మెట్రిక్స్' జాబితాలో సంస్థ చేరడం అంతర్గత ఆర్థిక సంక్షోభానికి అద్దం పడుతోంది. డిస్కంల నిర్వహణను చంద్రబాబు ప్రభుత్వం గాలికి వదిలేయడం, ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఎవరికి వారే పెత్తనం చెలాయించడం ఈ పతనానికి ప్రధాన కారణాలుగా మారాయి.

పడిపోయిన స్కోరు

కేంద్రం నిర్ణయించిన 100 మార్కుల మూల్యాంకనంలో ఏపీఈపీడీసీఎల్ సాధించిన మార్కులు చూస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. 2023–24లో 65.12 మార్కులతో ఉన్న సంస్థ.. ఇప్పుడు కేవలం 50.46 మార్కులకే పరిమితమైంది. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలోని ఇతర డిస్కంలతో పోలిస్తే ఈపీడీసీఎల్ అగ్రభాగంలో ఉండేది. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంస్థలో రాజకీయ నియామకాలు పెరగడం, ప్రతి విషయంలోనూ ప్రజాప్రతినిధులు తలదూర్చడంతో ఈపీడీసీఎల్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు పెరుగుతున్న నష్టాలు, పేరుకుపోతున్న అప్పులు కూడా గ్రేడింగ్ తగ్గడానికి కారణమయ్యాయి. ఆడిటర్ల ప్రతికూల నివేదికలు, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత లోపించడం వల్ల కేంద్రం ఈ సారి కఠినంగా వ్యవహరించింది. దేశ వ్యాప్తంగా 8 డిస్కంలకు రెడ్ కార్డ్ జారీ చేయగా, అందులో ఈపీడీసీఎల్ ఉండటం దురదృష్టకరం. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థల పనితీరు ఎంతలా దిగజారాయో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ రెడ్ కార్డ్ మెట్రిక్ జారీ చేయడం.. రాష్ట్ర విద్యుత్ రంగ నిర్వహణతో పాటు ఈపీడీసీఎల్‌పై మాయని మచ్చగా మారింది.



కార్పొరేట్ కార్యాలయంలో పెత్తనాలు

ఒకప్పుడు దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ డిస్కంలలో ఒకటిగా పేరొందిన ఏపీఈపీడీసీఎల్, నేడు కేంద్రం నుంచి హెచ్చరికలు పొందే స్థాయికి పడిపోవడం పాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. ముఖ్యంగా కార్పొరేట్ కార్యాలయంలో ఒక ఈఈ స్థాయి ఉద్యోగి అనధికారికంగా ఉన్నతాధికారిగా వ్యవహరిస్తూ.. ఆర్థిక, పరిపాలన, బదిలీలు, పదోన్నతులు వంటి కీలక అంశాల్లో తలదూర్చుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సీఎండీ పేషీలో పరిపాలన క్రమశిక్షణ లోపించిందని, ఏ విషయాన్నైనా సీఎండీ దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకుండా పేషీ స్థాయిలోనే నిర్ణయాలు జరిగిపోతున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఏడాది సంస్థ 'సీ'గ్రేడ్‌కు పడిపోయినా ఆశ్చర్యం లేదని వారు అంటున్నారు. విశాఖ సర్కిల్ పరిధిలో స్థానిక టెండర్ల విషయంలోనూ అవకతవకలు జరుగుతున్నాయని, నామినేషన్ పద్ధతిలో తమకు నచ్చిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సామాన్యుడిపై పడనున్న భారం?

గ్రేడింగ్ పడిపోవడం కేవలం గణాంకాలకు సంబంధించిన విషయం కాదు. ఇది ఈపీడీసీఎల్ పరిధిలోని లక్షల మంది వినియోగదారులపై ప్రభావం చూపనుంది. సంస్థ ఆర్థికంగా దివాలా తీసే స్థితికి చేరుకోవడం వల్ల, ఆ లోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వం, డిస్కంలు వినియోగదారులపై భారం మోపే ప్రమాదం ఉంది. గ్రేడింగ్ తగ్గడం వల్ల ఈపీడీసీఎల్‌కు మార్కెట్లో కొత్త రుణాలు లభించడం కష్టమవుతుంది. ఒకవేళ రుణాలు దొరికినా అధిక వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ అదనపు భారాన్ని 'టారిఫ్ సవరణ'లేదా 'ట్రూ–అప్' చార్జీల రూపంలో సామాన్య వినియోగదారుడిపైనే రుద్దే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రాజకీయాలకు అతీతంగా విద్యుత్ రంగ నిపుణులతో సమీక్ష జరిపి, ఆర్థిక క్రమశిక్షణను పునరుద్ధరించకపోతే డిస్కం మనుగడ ప్రశ్నార్థకమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.

నష్టాల ఊబిలో ఈపీడీసీఎల్

సంస్థ వార్షిక నష్టం రూ.7,155 కోట్లుగా నమోదవగా, మొత్తం రుణాలు రూ. 20,693 కోట్లకు చేరాయి. జెన్‌కో, ట్రాన్స్‌కో వంటి సరఫరా సంస్థలకు నిర్ణీత 60 రోజుల్లోపు బిల్లులు చెల్లించడంలో విఫలం కావడం వల్ల స్కోరింగ్‌లో భారీగా కోత పడింది. సరైన ఆర్థిక నిర్వహణ వ్యవస్థ లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల మధ్య సమన్వయ లోపం, తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకపోవడం వంటి కారణాల వల్ల సంస్థ నష్టాల్లో కూరుకుపోతోంది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి రావాల్సిన రూ. కోట్లాది బకాయిలను వసూలు చేయడంలోనూ అధికారులు విఫలమవుతున్నారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను(ఏటీ అండ్ సీ) తగ్గించడంలో ఆశించిన పురోగతి లేకపోవడం కూడా గ్రేడింగ్ పతనానికి మరో కారణంగా అధికార వర్గాలు భావిస్తున్నాయి.

పరిశ్రమలకూ.. కలపతరువు

కొయ్యూరు ప్రాంతం నుంచి కోల్‌కతాకు తాటి కలప ఎగుమతి

ఒకప్పుడు పల్లెల్లో ఇళ్ల పైకప్పులకే పరిమితమైన తాటి చెట్టు, నేడు పారిశ్రామిక అవసరాలకు వెన్నెముకగా మారుతోంది. గిరిజన ప్రాంతమైన కొయ్యూరు నుంచి పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా వరకు ఈ తాటి దూలాలు భారీగా తరలిపోతున్నాయి. కేవలం రవాణా కోసమే రూ.వేలు వెచ్చిస్తూ, ఇక్కడి రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, అక్కడ పారిశ్రామిక అవసరాల కోసం వీటిని భారీ ధరకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా కోళ్ల ఫారాల నిర్మాణంలో సహజసిద్ధమైన ఏసీలా పనిచేస్తుండటంతో బెంగాల్ వ్యాపారులు వీటిపై ఆసక్తి చూపుతున్నారు.

- చెట్టు రూ.300 నుంచి రూ.500 ధరకు అమ్ముతున్న రైతులు
- కోళ్ల ఫారాలు, ఇళ్ల నిర్మాణానికి వినియోగం
- పోటీపడి కొనుగోలు చేస్తున్న బెంగాల్ వ్యాపారులు
- వందల సంఖ్యలో చెట్ల నరికివేత

రేవళ్లు- బందమామిళ్ల రహదారిలో రవాణాకు సిద్ధం చేసిన తాటి కలప

కొయ్యూరు: ఒకప్పుడు కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులకే పరిమితమైన తాటి చెట్టు, ఇప్పుడు పారిశ్రామిక అవసరాలకు 'వరం'గా మారింది. అల్లూరి జిల్లాలోని కొయ్యూరు ప్రాంతం నుంచి పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాకు భారీగా తాటి దూలాలు తరలిపోతున్నాయి. ఇక్కడ తక్కువ ధరకు అమ్ముడవుతున్న చెట్టు, అక్కడ వేల రూపాయల విలువైన వనరుగా మారుతోంది.

ఎందుకంత డిమాండ్?

పశ్చిమ బెంగాల్‌లోని కోళ్ల ఫారాల యజమానులు ఇప్పుడు తాటి కలప వైపు మొగ్గు చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఉష్ణోగ్రత నియంత్రణ. సాధారణంగా కోళ్ల ఫారాలను ఇనుప రేకులతో నిర్మిస్తే, వేసవిలో వేడి పెరిగి కోళ్లు మరణిస్తున్నాయి. అదే తాటి కలపతో నిర్మాణాలు చేపడితే చలవనిచ్చి, వేసవిలోనూ కోళ్లు ఆరోగ్యంగా ఉంటున్నాయి.

ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తి

తీర ప్రాంతాల్లో వచ్చే తుపాన్లకు సాధారణ కలప ఇళ్లు కూలిపోతాయి. కానీ, తాటి దూలాలతో చేసే నిర్మాణాలు గాలి వానలను తట్టుకుని దశాబ్దాల కాలం మన్నికగా ఉంటాయని అక్కడి ప్రజలు నమ్ముతున్నారు. ఈ వ్యాపారం కోసం ప్రత్యేకంగా కోల్‌కతా నుంచే వాహనాలు వస్తున్నాయి. కొయ్యూరు నుంచి ఒడిశా మీదుగా కోల్‌కతా చేరుకోవడానికి సుమారు మూడు రోజులు పడుతుంది. కేవలం రవాణా కోసమే ఒక్కో లోడుకు రూ. 70 వేల వరకు వెచ్చిస్తున్నారంటే ఈ వ్యాపారం ఏ స్థాయిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

రైతుకు దక్కుతున్నది ఎంత?

స్థానిక రైతుల వద్ద వ్యాపారులు ఒక్కో చెట్టును రూ. 300 నుంచి రూ. 500 వరకు కొనుగోలు చేస్తున్నారు. వాటిని యంత్రాలతో ముక్కలుగా కోసే కూలీలకు ఒక్కో దానికి రూ. 100 పైగా చెల్లిస్తున్నారు. పంట పొలాలకు అడ్డంగా ఉన్నాయన్న కారణంతోనూ, తాటాకులకు పూర్వంలా డిమాండ్ లేకపోవడంతోనూ రైతులు వీటిని విక్రయిస్తున్నారు.

క్రేన్ ద్వారా తాటి కలపను లారీలోకి ఎక్కిస్తున్న వ్యాపారులు

- గతంలో తాటాకు ఇళ్లు ఉండేవి, ఇప్పుడు శ్లాబ్ ఇళ్లు రావడంతో ఆకుల వినియోగం తగ్గింది. అయితే, పంట పొలాలకు పశువుల బెడద లేకుండా ఐదు నుంచి పది ఏళ్ల మన్నిక ఉండేలా తాటి దూలాలతో ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకునేందుకు స్థానికంగానూ డిమాండ్ ఉంది.

విస్తరిస్తున్న వ్యాపారం

కొయ్యూరు నుంచి బందమామిళ్ల వరకు, అలాగే కాకరపాడు నుంచి రాజవొమ్మంగి వరకు రోడ్ల పక్కన కుప్పలు తెప్పలుగా తాటి దూలాలు కనిపిస్తున్నాయి. బయట రాష్ట్రాల వ్యాపారులు స్థానిక ఏజెంట్లతో చేతులు కలిపి ఈ వ్యాపారాన్ని భారీగా సాగిస్తున్నారు.

- ప్రకృతి ప్రసాదించిన తాటి చెట్టు రైతుకు తక్కువ ఆదాయాన్నే ఇస్తున్నా, ఇతర రాష్ట్రాల్లో మాత్రం అది పరిశ్రమలకు వెన్నెముకగా నిలుస్తోంది. వందలాది చెట్లు నరికివేతకు గురవుతున్న తరుణంలో, వీటి స్థానంలో ప్రత్యామ్నాయంగా మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత కూడా కనిపిస్తోంది.

ఇతర పంటలకు ఇబ్బంది వల్లే తొలగిస్తున్నాం

ఇప్పుడు అందరూ రేకుల ఇళ్లు లేదా కాంక్రీట్ స్లాబ్ ఇళ్ల వైపే మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల తాటాకులకు ఉన్న డిమాండ్ పూర్తిగా పడిపోయింది.తాటి చెట్టు ఎక్కే నైపుణ్యం కలిగిన వారు ఇప్పుడు కరువయ్యారు. తాటి పండ్లు పండిన తర్వాత కోతులు వాటిని తిని, ఆ టెంకలను ఇష్టం వచ్చినట్లు పొలాల్లో పారవేస్తున్నాయి. దీనివల్ల పొలాల్లో ఎక్కడ పడితే అక్కడ తాటి మొక్కలు మొలుస్తున్నాయి. వీటి వల్ల ముఖ్యంగా జీడిమామిడి వంటి తోటలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. సాగు పనులకు ఇవి అడ్డంకిగా మారుతున్నాయి. ఈ కారణాల దృష్ట్యా అటు ఆదాయం లేక, ఇటు ఇతర పంటలకు ఇబ్బందిగా మారడంతో తాటిచెట్లను తొలగించి విక్రయించుకుంటున్నాం.

– డి.కనకరాజు, రైతు, చింతలపూడి

హెల్త్

నిద్ర అంటే ఏమిటన్నది ఇంకా ఇప్పటికీ పూర్తిగా తెలియని రహస్యమే. ఆ కలల ప్రపంచమంటే ఏమిటన్నది ఇంకా పూర్తిగా పరిష్కరానికి నోచుకోని ప్రహేళికే. అందుకే నిద్ర గురించిన అధ్యయనాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆ నిద్ర తాలూకు అనేక దశలూ, స్లీప్‌కు సంబంధించిన అనేక సమస్యలూ, వాటికి పరిష్కారాలూ, ప్రశాంతమైన నిద్రకోసం పాటించాల్సిన సూచనలేమిటన్నది చూద్దాం...

నిద్ర... దశలు

నిద్రలో ప్రధానంగా రెండు దశలుంటాయి. అందులో మొదటిది 'నాన్ ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్'గా చెప్పే 'ఎన్ఆర్ఈఎమ్' దశ. రెండోది 'ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్'గా పిలిచే 'ఆర్ఈఎమ్' దశ. ఇందులో మొదట పేర్కొన్న దానిలో కనురెప్పల కింద కనుపాప కదలదు కాబట్టి దాన్ని 'నాన్ ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్'గానూ... అలాగే దాని తాలూకు మొదటి అక్షరాలతో సంక్షిప్తంగా 'ఎన్ఆర్ఈఎమ్'గా చెబుతారు. ఇక రెండో దాంటో కనుపాప వేగంగా కదులుతుంటుంది కాబట్టి దాన్ని 'ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్'గానూ సంక్షిప్తంగా 'ఆర్ఈఎమ్'గా పిలుస్తారు.

నాన్ ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్ (ఎన్ఆర్ఈఎమ్)లోని ఉపదశలు...

కంటిపాప కదలికలు, కాళ్లూ చేతుల కదలికలు ఉండని మొదటి దశ 'ఎన్ఆర్ఈఎమ్' (నాన్ ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్)లో మళ్లీ స్టేజ్ 1, స్టేజ్ 2, స్టేజ్ 3, స్టేజ్ 4 అని నాలుగు ఉపదశలుంటాయి.

ఇందులో...

స్టేజ్-1 అనేది 10-15 నిమిషాల పాటు
స్టేజ్-2 అన్నది 10-15 నిమిషాలు పాటు
స్టేజ్-3 అన్నది 20-25 నిమిషాల పాటు
స్టేజ్-4 అన్నది 20-30 నిమిషాల పాటు

కొనసాగుతుంటుందని ఓ అంచనా.

నాన్ ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్‌లోని ఈ నాలుగు ఉప-దశలు దాటగానే... నిద్ర అనేది కంటిపాపలు వేగంగా కదిలే ఆర్ఈఎమ్ (ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్) దశలోకి వెళ్తుంది. దీన్ని ఐదో దశ పరిగణిస్తే... ఇలా ఈ ఐదు దశలూ ఒక వరసలో కొనసాగడాన్ని ఒక 'స్లీప్ సైకిల్' అంటారు. ఇక్కడ పేర్కొన్న దశలవారీగా... ఒక రాత్రి నిద్రలో ఇలాంటి స్లీప్ సైకిల్స్ ఐదు నుంచి ఆరు వరకు నడుస్తాయి.

ఏ అర్ధరాత్రో అకస్మాత్తుగా నిద్రలేచామంటే... మనం ఏ దశ తాలూకు నిద్ర నుంచి లేచామో తెలుసుకోడానికి ఓ బండగుర్తు ఉంటుంది. నిద్ర లేచీ లేవగానే చాలా మత్తుగా ఉంటూ... వెంటనే తేరుకోలేనట్లుగా ఉంటే అప్పుడు మనం 'ఎన్ఆర్ఈఎమ్' దశ నుంచి లేచామన్నమాట. అదే 'ఆర్ఈఎమ్' దశలోంచి నిద్రలేస్తే రిఫ్రెషింగ్ ఫీలింగ్ ఉంటుంది. కనుపాపలు కదులుతుండే 'ఆర్ఈఎమ్' నిద్రలోనే కలలు వస్తుంటాయి. ఆ దశలోని కలలే చాలావరకు గుర్తుంటాయి.

నిద్ర...
దాన్ని అనుభవించి, ఆస్వాదించి తెలుసుకోవాలేగానీ అక్షరాల్లో నిర్వచించడం కష్టం. నిర్వచనమే ఇవ్వలేని ఓ అద్భుతం. దేహం, మనసూ ప్రశాంతంగా సేదదీరే అనిర్వచనీయమైన ప్రక్రియ. అందుకే నిద్ర తాలూకు ప్రశాంతత లోపించినవారు ఆ నిద్రాసుఖం కోసం పరితపిస్తారు. ఆ సుఖానుభూతి కోసం తాపత్రయపడతారు. సాధారణంగా రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు అనుభవించే ఆ అనుభవం కోసం ప్రతి వ్యక్తీ తన జీవితంలోని దాదాపు మూడో వంతు వెచ్చిస్తాడు. అయితే కొందరిని ఆ నిద్రదేవత కరుణించదు. మరికొందరిలో నిద్రపరమైన కొన్ని సమస్యలుంటాయి. ఆ సమస్యలు ఆరోగ్య సమస్యలనూ తెచ్చిపెడతాయి. నిద్రలో నడవడం వంటి కొన్ని రకాల నిద్రకు సంబంధించిన సమస్యలు ఒక్కోసారి కొన్ని ప్రమాదాలకూ కారణమవుతాయి. నిద్ర గురించి ఇలాంటి ఎన్నో విషయాలను తెలిపే ఈ కథనంలో స్లీప్‌కు సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను తెలుసుకుందాం...

డా॥ రమణ ప్రసాద్
సీనియర్ స్లీప్ స్పెషలిస్ట్ & పల్మునాలజిస్ట్

చంటిపాపలా నిద్ర ఒంటికి ఎంతో మేలు!



నిద్ర... సమస్యలు

ఎవరిలోనైనా నిద్ర తక్కువైతే దాని తాలూకు ప్రతికూల ప్రభావాలు దేహంపైనా, మనసుపైనా... ఇలా రెండింటిపైనా ఉంటాయి. చిత్రంగా ఇంకొందరిలో నిద్ర ఎక్కువ కావడం వల్ల వచ్చే సమస్యలూ కనిపిస్తుంటాయి. ప్రధానంగా నిద్ర తాలూకు సమస్యలను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి...

* **నిద్రలేమి (ఇన్‌సామ్నియా)** * **అతి నిద్ర (హైపర్‌సామ్నియా)**
* **నిద్రలో విచిత్రంగా ప్రవర్తించడం (పారాసామ్నియా).**

నిద్రలేమి (ఇన్‌సామ్నియా)...

సాధారణంగా ప్రతి ఒక్కరూ దాదాపు 6 నుంచి 8 గంటల పాటు నిద్రపోతుంటారు. ఇది సాధారణం. అంతకంటే తక్కువగా నిద్రపోతే... దాన్ని నిద్రలేమి (ఇన్‌సామ్నియా) అని చెప్పవచ్చు.

సాధారణ నిద్ర ఆరు నుంచి ఎనిమిది గంటల పాటే అయినా... జనాభాలోని 2 శాతం నుంచి 4 శాతం ప్రజల్లో ఇది కేవలం మూడు నుంచి నాలుగు గంటలు మాత్రమే ఉంటుంది. అయినప్పటికీ వాళ్ల శరీర తత్వాన్ని బట్టి అది వాళ్లకు ఎలాంటి సమస్యను తెచ్చిపెట్టకపోవచ్చు. అలా కొద్దిసేపు నిద్రే అయినప్పటికీ వాళ్లలో ఎలాంటి అలసటా, నీరసం, నిస్సత్తువ లేదా ఇలాంటి సమస్యలేవీ లేకుండా ఉంటే వాళ్ల శరీర తత్వాన్ని బట్టి వాళ్లకు ఆ నిద్ర సరిపోతుందన్నమాట. అయితే చాలామందిలో నిద్రలేమి వల్ల అనేక సమస్యలు వస్తాయి. అవి...

- **ఏకాగ్రత, దృష్టిని కేంద్రీకరించే శక్తి లోపించడం.**
- **రాత్రి నిద్రలేమి వల్ల పగటివేళ కునికిపాట్లు పడుతూ ఉండటం.**
- **జ్ఞాపకశక్తి తగ్గడం.**
- **పనిలో తగినంత సామర్థ్యం చూపలేకపోవడం.**

నిద్రలేమి సమస్య కేవలం ఒకటి నుంచి రెండు రోజుల పాటు ఉంటే అదో సమస్య కాబోదుగాని... అదే నెలల పాటు కొనసాగితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు కనిపిస్తాయి. ఇలా నిద్రలేమితో బాధపడేవాళ్లలో రక్తపోటు హై-బీపీ, మధుమేహం (డయాబెటిస్), గుండెజబ్బులు, బ్రెయిన్‌స్ట్రోక్, భరించలేనంతగా తలనొప్పులు, హైపర్ ఎసిడిటీ, కడుపులో పుండ్లు (గ్యాస్ట్రిక్ అల్సర్స్), ఉద్విగ్నత (యాంగ్జైటీ), నరాల సమస్య (న్యూరోసిస్), కుంగుబాటు (డిప్రెషన్) లాంటి కొన్ని మానసిక సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి.

నిద్రలేమికి కారణాలు...

- వేళకు నిద్రపోక పోవడం (ఇర్రెగ్యులర్ స్లీప్ హ్యాబిట్స్)
- వేళకు తినకపోవడం (ఇర్రెగ్యులర్ ఫుడ్ హ్యాబిట్స్)
- నిద్రకు ముందు పొగతాగడం
- కాఫీ, టీ, కెఫిన్ ఉండే కాఫీ అలాగే కూల్‌డ్రింక్స్ తాగడం
- తీవ్రమైన మానసిక ఒత్తిడి (స్ట్రెస్, యాంగ్జైటీ)కి గురికావడం
- ఆస్తమా, గుండెజబ్బులకు సంబంధించిన కొన్ని రకాల మందులు వాడటం వల్ల.
- కొన్ని రకాల జబ్బుల కారణంగా... అందునా ముఖ్యంగా ఆస్తమా, కంజెస్టివ్ హార్ట్ డిసీజెస్, మూత్రపిండాల సమస్యలు (కిడ్నీలో వ్యర్థాలు మిగిలిపోవడం వల్ల), కొన్ని లివర్ సమస్యలు
- థైరాయిడ్ సమస్యలు
- స్థూలకాయం / ఊబకాయం
- తీవ్రమైన నొప్పుల కారణంగా (అంటే విపరీతమైన తలనొప్పి, కడుపునొప్పి, మెడనొప్పి, తిమ్మిర్లు, మంటలు ఉండటం)

నిద్ర లేమి - నివారణ చర్యలు...

నిద్రలేమితో బాధపడుతున్నవాళ్లు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే మంచి గాఢమైన నిద్రపట్టేందుకు అవకాశాలెక్కువ.

- బెడ్‌రూమ్ నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. మరీ చల్లగానూ, మరీ వేడిగా ఉండకూడదు.
- నిద్రపోతున్న గదిలో మరీ ఎక్కువ వెలుగు లేకుండా చూసుకోవాలి.
- పొగతాగడం పూర్తిగా మానేయాలి.
- సాయంత్రం నుంచి కాఫీలు, టీలను, కెఫిన్ ఉండే కూల్‌డ్రింక్స్ తీసుకోకూడదు.
- రాత్రిపూట నిద్రకు ఉపక్రమించే ముందు గోరువెచ్చని నీటితో స్నానం చేయడం.
- ప్రతీ రోజూ ఒకే నిర్ణీత వేళకి నిద్రకు ఉపక్రమించడం.
- పగటి పూట ఎక్కువసేపు నిద్రపోకపోవడం.
- నిద్రకు ముందర టీవీలో తీవ్రమైన ఉద్విగ్నత, ఉద్రిక్తత, ఉద్వేగపూరితమైన దృశ్యాలున్న సినిమాలూ, సీరియళ్లు, వెబ్‌సిరీస్‌లూ చూడకపోవడం.
- రాత్రి మంచి నిద్ర పట్టాలంటే పగలు కనీసం అరగంట సేపయినా పూర్తిస్థాయి పగటి వెలుగులో (డే లైట్) గడపడం ఓ మంచి సూచన. (పగలంతా మసకమసగ్గా ఉండే వెలుగు తక్కువ గదుల్లో గడపడం వల్ల రాత్రిపూట మంచి నిద్రపట్టకపోవచ్చు).
- నిద్రకు ముందు ఆహ్లాదకరమైన మ్యూజిక్‌ను వినడం.
- అలాగే పెద్దపెద్ద చప్పుళ్లు ఉండే రణగొణధ్వని ల్లాంటి మ్యూజిక్‌కు దూరంగా ఉండటం.
- రాత్రి నిద్రకు ముందు గోరు వెచ్చని పాలు తాగడం. (పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆసిడ్‌తో మంచి నిద్ర పట్టే అవకాశముంటుంది).
- నిద్రకు ముందు పుస్తకాలు చదవడం వంటివి సరికాదు. నిజానికి పుస్తకం చదివితే నిద్ర వస్తుందని చాలామంది అంటుంటారు. కానీ చాలా సందర్భాల్లో పుస్తకంలో ఆసక్తికరమైన అంశాలుండటం, పుస్తకంలోని కంటెంట్‌లో ఉద్విగ్నతకు గురిచేసే సన్నివేశాలుంటే అవి నిద్రను దూరం చేయడానికి అవకాశాలెక్కువ.
- నిద్రకు ముందర టీవీ లేదా మొబైల్ చూడటం కూడా సరికాదు. ఇది రెండు రకాలుగా నిద్రకు దూరం చేస్తుంది. స్క్రీన్ నుంచి వచ్చే బ్లూ లైట్ కారణంగా నిద్ర పట్టదు. అలాగే మొబైల్ చూస్తున్నప్పుడు అందులో కనిపించే ఆసక్తికరమైన అంశాలూ, ఉద్విగ్నతకూ, ఎక్సైట్‌మెంట్‌కు గురిచేసే అంశాలు నిద్రను దూరం చేయవచ్చు.
- నిద్రపోవడాన్ని ఓ పనిలా అనుకొని దానిపైనే దృష్టిపెట్టి నిద్రకు ఉపక్రమించాలి. ఆ సమయంలో వేరే విషయాలు ఆలోచించడం సరికాదు.
- ఆల్కహాల్‌కు పూర్తిగా దూరంగా ఉండాలి. ఒక్కోసారి ఆల్కహాల్ తీసుకున్న రాత్రి పూర్తిగా నిద్రపట్టకపోవచ్చు. లేదా ఆ నిద్ర నాణ్యత (స్లీప్ క్వాలిటీ) చక్కగా ఉండకపోవచ్చు. ఆల్కహాల్‌తో పట్టిన నిద్ర తర్వాత మనసు చికాగ్గానూ, నిద్రలేచాక పూర్తిగా అలసట తీరిన భావన లేకపోవడానికి స్లీప్ క్వాలిటీ చక్కగా లేకపోవడమే కారణం.
- బెడ్‌రూమ్‌లో ఆహ్లాదకరమైన లైట్ మ్యూజిక్ వినడం వల్ల మంచి నిద్ర పడుతుంది. అయితే నిద్రకు ఉపక్రమించాక ఆ మ్యూజిక్ ఆపాలన్న స్పృహ కారణంగా నిద్ర ఆపుకోవాల్సి రావచ్చు.
- ఊపిరితిత్తులు, కిడ్నీల జబ్బులతో బాధపడేవారు తాము వాడే కొన్ని రకాల మందుల వల్ల సరిగా నిద్రపట్టకపోవచ్చు. ఉదాహరణకు ఆస్తమాకు వాడే కొన్ని రకాల ఇన్‌హేలర్స్‌తో కొందరికి సరిగా నిద్రపట్టకపోవచ్చు. అందుకే లంగ్స్, కిడ్నీ జబ్బులతో బాధపడేవారు తాము ఉపయోగించే మందులను డాక్టర్లకు చూపించి, వారి సలహామేరకు మందులు వాడటం లేదా వాటిని పగటిపూట వాడేలాగా వేళల్లో మార్పు చేసుకోవచ్చు. ఇక తీవ్రమైన నొప్పుల సమస్యలతో బాధపడేవారు (పెయిన్ డిజార్డర్స్ ఉన్నవారు) తమ డాక్టర్‌ను సంప్రదించి తమకు నిద్రాభంగం కలిగించని విధంగా తమ సమస్యలకు తగిన మందులు సూచించాల్సిందిగా కోరాలి.

హైపర్‌సామ్నియా

సాధారణంగా సగటున నిద్రపోయే వ్యవధి అయిన ఎనిమిది గంటలకంటే కూడా చాలా ఎక్కువ సేపు నిద్రపోవడాన్ని హైపర్‌సామ్నియాగా చెప్పవచ్చు

హైపర్‌సామ్నియాకు కారణాలు...

- హైపోథైరాయిడిజం అనే రుగ్మత ఉన్నవాళ్లూ, అలాగే దీర్ఘకాలంగా ఊపిరితిత్తుల జబ్బులతో బాధపడేవారు... రాత్రివేళల్లో వారికి సరైన నిద్రలేకపోవడం వల్ల పగలు ఎక్కువగా నిద్రపోతుంటారు. అలాగే నిద్రలో ఊపిరి అందకపోవడం (స్లీప్ ఆప్నియా), రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్, నార్కొలెప్సీ వంటి సమస్యలున్నవాళ్లలోనూ నిద్ర ఎక్కువగా వస్తుంటుంది.
- **స్లీప్ ఆప్నియా సమస్య :** నిద్ర సమస్యల్లో ప్రధానమైనది నిద్రపోతున్నప్పుడు వచ్చే గురక కారణంగా ఊపిరి అందకపోవడం. దీన్నే స్లీప్ ఆప్నియా సిండ్రోమ్ అంటారు. శ్వాసప్రక్రియ 10 సెకండ్ల కంటే ఎక్కువ సేపు ఆగిపోతే దాన్ని 'ఆప్నియా'గా చెబుతారు. కొందరు తమది చాలా చిన్నపాటి గురక అని, దాంతో పెద్దగా ప్రమాదం లేదని అనుకుంటుంటారు. గురక చిన్నదైనా, పెద్దదైనా ముక్కు నుంచి గొంతు వరకు గాలి తీసుకెళ్తే అవయవాల్లో అడ్డంకి వల్లనే ఆ గురక వస్తుంటుంది. ఆ అడ్డంకి వల్ల ఊపిరితిత్తులకు అందాల్సిన ఆక్సిజన్ మోతాదు తగ్గి శరీరంలో కార్బన్-డై-ఆక్సైడ్ మోతాదులు పెరిగిపోతుంటాయి. దాంతో మెదడుకు అందాల్సినంత ఆక్సిజన్ అందక చాలాసార్లు తమకు తెలియకుండానే వాళ్లలో నిద్రాభంగమవుతుంటుంది. ఫలితంగా స్లీప్ ఆప్నియాతో బాధపడేవారికి నాణ్యమైన నిద్ర (క్వాలిటీ స్లీప్) ఉండదు. ఫలితంగా రాత్రివేళ సరిగా నిద్రలేకపోవడంతో ఆ నిద్రలేమిని (ఇంగ్లిష్‌లో స్లీప్ డెబిట్)ను ఉదయం వేళల్లో భర్తీ చేసుకోడానికి ప్రయత్నిస్తుంటారు. అందుకే ఇలా గురక కారణంగా తరచూ నిద్రభాగం అవుతుండేవారు తరచూ ఉదయం వేళల్లో నిద్రతో తూగుతూ (నిద్రలో జోగుతూ) ఉంటారు. ఇలా తూగడం / జోగడం వల్ల ఎన్నో రకాల ప్రమాదాలు జరిగే అవకాశముంది. డ్రైవింగ్ చేసేప్పుడు ఇలా తూగడం / జోగడం ఎంతో ప్రమాదకరం. అదీగాక ఇలా రాత్రివేళ నిద్రలేమి (స్లీప్ డెఫిసిట్) వల్ల ఉదయంవేళల్లో మందకొడిగా (డల్‌గా) ఉంటుంటారు.
- సమస్యలను పరిష్కరించడం (ప్రాబ్లమ్ సాల్వింగ్), ఏకాగ్రతా అలాగే సమస్యపై దృష్టికేంద్రీకరణ (కాన్సంట్రేషన్)... ఇలాంటి అన్ని విషయాల్లోనూ సమస్యలుంటాయి.
- **తీవ్రమైన తలనొప్పులు :** కొందరిలో ఉదయం వేళల్లో తీవ్రమైన తలనొప్పి వస్తుంటుంది. నిద్రసమస్య కారణంగా రాత్రివేళల్లో నోటితో గాలిపీల్చుకోవడం వల్ల నోరెండిపోయిన ఫీలింగ్ కొనసాగుతుంది. పీల్చుకునే గాలిలో ఆక్సిజన్ మోతాదులు తగ్గడంతో మెదడులో జ్ఞాపకశక్తికి కేంద్రస్థానమైన 'మామిల్లరీ బాడీ' అనే అవయవం తాలుకు పరిమాణం (సైజ్) 20 శాతం వరకు తగ్గిపోతుంది. శరీరంలో ఆక్సిజన్ మోతాదులు తగ్గడం వల్ల... దాని తాలూకు దుష్ప్రభావం గుండెపై పడుతుంది. హార్ట్ ఎటాక్స్‌తో అకస్మాత్తుగా చనిపోయిన వాళ్ల ఆరోగ్య చరిత్ర (కేస్ హిస్టరీ) పరిశీలిస్తే... ముఖ్యంగా 'స్లీప్ ఆప్నియా' సమస్య ఉన్నవాళ్లలో 30 శాతం మంది గుండెపోట్లకు గురవుతున్నట్లు అనేక పరిశీలనల్లో తేలింది.
- **'రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్' :** ఈ సమస్యతో బాధపడేవారు పదే పదే తమ కాళ్లను కదిలిస్తూ, ఆ చర్య వల్ల రిలీఫ్ పొందుతుంటారు. రాత్రుళ్లు నిద్రలేకపోవడంతో పగలు చాలాసేపు నిద్రపోతూ ఉంటారు.
- **'నార్కొలెప్సీ' :** మెదడుకు సంబంధించిన ఈ జబ్బుతో బాధపడేవారు రాత్రి మామూలుగా నిద్రపోయినప్పటికీ... మళ్లీ పగటివేళ అలా కునుకులోకి జారిపోయి నిద్రలోకి వెళ్లిపోతూ ఉంటారు. ఇలాంటివారు మాట్లాడుతూ మాట్లాడుతూనే నిద్రలోకి జారిపోతూ ఉంటారు.
- **కెటాప్లెక్సీ :** ఈ సమస్య ఉన్నప్పుడు వాళ్లకు... నిద్రలేవగానే కాళ్లూ, చేతులు రెండూ కాసేపు పనిచేయకుండాపోతాయి. ఈ కండిషన్‌నే 'స్లీప్ పెరాలిసిస్' అని కూడా అంటారు.
- **క్లీన్ లెవిన్ సిండ్రోమ్ :** వీళ్లు నెలల తరబడి నిద్రపోతూనే ఉంటారు. వీళ్లకు ఆకలి కూడా ఎక్కువ. ఇలా ఎక్కువగా తినడాన్ని హైపర్ బులీమియా అంటారు.

ఇక్కడ పేర్కొన్న ఇలాంటి అతినిద్ర (హైపర్‌సామ్నియా)కు సంబంధించిన సమస్యలు ఉన్నవాళ్లు డాక్టర్‌ను సంప్రదించి తగిన సూచనలూ, సలహాలు, తగిన చికిత్సలు తీసుకోవాలి.

పారాసామ్నియా సమస్యలు

నిద్రలో వింతగా ప్రవర్తించడాన్ని 'పారాసామ్నియా' అంటారు. ఈ పారాసామ్నియాలో చిత్రవిచిత్రమైన చాలా రకాల సమస్యలను చూడవచ్చు.

- **నిద్రలో నడవడం (స్లీప్ వాకింగ్) :** ఇది నాన్ ర్యాపిడ్ ఐ మూవ్‌మెంట్ (ఎన్ఆర్ఈఎమ్) స్టేజ్-4లో వచ్చే సమస్య. కొందరు తలుపులు తెరుచుకుని కూడా నిద్రలో నడుస్తూ వెళ్తారు. మర్నాడు ఉదయం నిద్ర లేచాక వాళ్లకు తాము చేసిందేమీ గుర్తుండదు. ఇలాంటివాళ్లు మేడ మీది నుంచి పడిపోవడం లేదా ఇతరత్రా ప్రమాదాలకు (యాక్సిడెంట్స్‌కు) గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువ.



- **నిద్రలో భయంతో ఉలిక్కిపడి లేవడం (స్లీప్ టెర్రర్స్) :** ఐదేళ్ల నుంచి పదిహేనేళ్ల పిల్లల్లో డాక్టర్లు ఈ సమస్యను ఎక్కువగా చూస్తుండటం చాలా సాధారణం. పెద్దగా అరుస్తూ నిద్రలోంచి లేవడం, లేచాక భయంకరంగా ప్రవర్తించడం, టీవీ లేదా మొబైల్ వంటి వస్తువులను విసిరేయడం లేదా బద్దలు కొట్టడం వంటి పనులు చేస్తుంటారు. ఇలా చేసే పిల్లల్ని అదుపు చేయడమూ చాలా కష్టంగా ఉంటుంది. ఈ సమస్య ఎన్ఆర్ఈఎమ్ స్టేజ్3, స్టేజ్4 లలో వస్తుంది. కాబట్టి ఆ దశల్లో వాళ్లేం చేస్తున్నారన్నది వాళ్లకు ఏమాత్రం తెలియదు.

- **నిద్రలో పీడకలలు రావడం (నైట్‌మేర్) :** ఈ సమస్యలో భయంకరమైన పీడకలలు వస్తుంటాయి. ఇది కూడా ఎన్ఆర్ఈఎమ్ స్టేజ్3, స్టేజ్4లో వచ్చే సమస్య. నిద్రలేచాక ఏమాత్రం గుర్తుకురాని భయంకరమైన కలలు వస్తుండటం ఈ జబ్బు విషయంలో జరుగుతుంటుంది.
- **నిద్రలో కలవరింతలు, పొంతనలేని మాటలు (స్లీప్ టాకింగ్) :** ఈ సమస్యతో బాధపడేవారు నిద్రలో ఏదేదో కలవరిస్తుంటారు. ఏమాత్రం పొంతన లేకుండా మాట్లాడుతుంటారు. ఇది కూడా ఎన్ఆర్ఈఎమ్ స్టేజ్3, స్టేజ్4లో వచ్చే సమస్యే. ఆ దశలో వచ్చే సమస్య కావడంతో వాళ్లు మాట్లాడుతున్నదేమిటో వాళ్లకే తెలియదు. నిద్రలేపి అడిగినా వాళ్లేమీ చెప్పలేరు. అందుకే వాళ్లనేదైనా ప్రశ్నించినా పొంతనలేని సమాధానాలు చెబుతుంటారు.
- **కన్ఫ్యూజనల్ అరోజల్స్ :** నిద్రలోంచి లేచి ఏవేవో పొంతన లేని విషయాలను ప్రస్తావిస్తుంటారు.
- **స్లీప్ అన్యురోసిస్ :** చిన్నారులు నిద్రలో పక్క తడపటం మామూలే. కానీ సాధారణంగా ఈ అలవాటు మూడునుంచి ఐదేళ్ల లోపు పిల్లలప్పుడే ఆగిపోతుంది. అయితే అరుదుగా కొందరిలో పది పదిహేనేళ్లవరకు కొనసాగుతూ వారిని చాలా ఒత్తిడికి గురి చేస్తుంది. సామాజికంగా నలుగురిలో కలవడం, ఫంక్షన్లలో పాల్గొనడం, రాత్రుళ్లు ప్రయాణాలు చేయాల్సి వచ్చినప్పుడు వెనకాడటం, ఆత్మవిశ్వాసం, తమపట్ల తమకు గౌరవం (సెల్ఫ్ ఎస్టీమ్)తగ్గడం వంటి సమస్యలు వస్తాయి.

నిద్రకు సంబంధించి ఇలాంటి ఎన్నో రకాల సమస్యలు ఉంటాయి. సమస్య నిర్ధారణ కోసం కొందరిలో వాటికి అవసరమైన కొన్ని రకాల పరీక్షలూ చేయాల్సి రావచ్చు.

ఇక చికిత్సల విషయానికి వస్తే నిద్రకు సంబంధించిన సమస్యలు ఉన్నవాళ్లు డాక్టర్లను సంప్రదిస్తే చాలావరకు కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైన కొందరికి కొన్ని రకాల ఉపకరణాలు వాడటం (సీ-ప్యాప్ లాంటివి), చాలా అవసరమైన మరికొందరికి తగిన మందులు వాడటం ద్వారా వైద్యనిపుణులు ఈ సమస్యలను పరిష్కరిస్తారు. స్లీప్ వాకింగ్ లాంటి నిద్రకు సంబంధించిన కొన్ని రకాల సమస్యలు ప్రాణాలకే ముప్పు తెచ్చిపెట్టే అవకాశం ఉన్నందున నిద్రసమస్యలను తేలిగ్గా తీసుకోకుండా, బిడియం వదిలి డాక్టర్లను తప్పనిసరిగా సంప్రదించడం అవసరం.

నిర్వహణ
యాసీన్

మంచు కురిసే వేళలో...



భీకర తుఫాను ధాటికి న్యూయార్క్‌లో ఎడతెరిపి లేకుండా దట్టంగా కురుస్తున్న మంచు. అయినా ఎప్పట్లాగే రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నమైన జనం రోడ్డు దాటుతున్న దృశ్యం



మంచు తుఫాను జీవితాన్ని కూడా లెక్క చేయకుండా క్రాస్ కంట్రీ స్కీయింగ్ పోటీల్లో భాగంగా కెనడాలోని టొరంటోలో ఓ వ్యక్తి విన్యాసాలు

విశ్వవ్యాప్త గణతంత్రం

చాలా దేశాల్లో జరిగిన గణతంత్ర సంబరాలు

- ప్రపంచ దేశాధినేతల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు

బీజింగ్/వాషింగ్టన్: భారత గణతంత్ర దినోత్సవాన్ని విదేశాల్లోని భారతీయులు సైతం ఘనంగా జరుపుకున్నాయి. న్యూజిలాండ్ మొదలు అమెరికా దాకా, రష్యా మొదలు శ్రీలంక దాకా పలు ప్రపంచదేశాల అగ్రనేతలు సైతం తమ రిపబ్లిక్‌డే సందేశాలు పంపించారు. ర్యాలీలు, సభలు నిర్వహించడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో మువ్వన్నెల జెండాలను భారతీయమూలాలున్న ప్రజలు ఎగరేశారు. భారత్‌లో చిరకాల స్నేహం కొనసాగిస్తున్న దేశాలతోపాటు పలు దేశాల అగ్రనేతలు తమ సందేశాలను పంపించారు. 2024లో ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మేక్రాన్ తన సోషల్‌మీడియా 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్‌పెట్టారు. ''2024లో గణతంత్ర వేడుకలు నాకు అద్భుత అనుభూతిని మిగిల్చాయి. ఆనందాల అద్భుత రోజున మిత్రుడు మోదీకి, భారతీయ స్నేహితులకు నా శుభాకాంక్షలు'' అని మేక్రాన్ అన్నారు. ''శాశ్వత స్నేహం మరింత బలపడాలి. మోదీ, భారత ప్రభుత్వం, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు భూటాన్ ప్రజలతో కలిసి నడుస్తున్నా.'' అని భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే అన్నారు.

బీజింగ్‌లో ఘనంగా..: భారత రాయబార కార్యాలయంలో భారత అంబాసిడర్ ప్రదీప్ రావత్ జాతీయజెండాను ఎగరేశారు. దౌత్యకార్యాలయంలో జరిగిన వేడుకకు భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు. వందేమాతరం, భారత్ మాతా కీ జై నినదాలతో రాయబార కార్యాలయం మార్మోగిపోయింది. గురు శ్రీ త్రిభువన్ శిష్యురాలు కథక్ నాట్యకళాకారిణి యూ ఫెఫియీ తన నాట్య ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో యురోపియన్ యూనియన్ నుంచి 20 మంది కాన్సుల్ జనరళ్లు సైతం హాజరయ్యారు. షాంఘైలో భారత కాన్సుల్ జనరల్ ప్రతీక్ మాథుర్, సింగపూర్‌లో భారత హైకమిషనర్ శిల్పక్ అంబులేల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. బ్రిటన్ రాజు ఛార్లెస్–3 దంపతులు సైతం గణతంత్ర దినోత్సవ సందేశాన్ని పంపించారు.

నేడు అఖిలపక్ష భేటీ

- బడ్జెట్ సమావేశాల్లో సహకారం కోరనున్న కేంద్రం
- ముఖ్యమైన బిల్లులపై విపక్షాలకు వివరించే అవకాశం

సాక్షి, న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28నుంచి మొదలుకానున్న దృష్ట్యా, సభా కార్యక్రమాల అజెండాపై చర్చించేందుకు కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు పార్లమెంట్ అనెక్స్‌లో జరిగే ఈ సమావేశానికి అన్ని పార్టీల పార్లమెంటరీ ఫ్లోర్‌లీడర్లు హాజరుకానున్నారు. లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు సజావుగా సాగేలా ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారం కోరనుంది. ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభల కార్యకలాపాల్లో పాల్గొని, కీలక బిల్లులపై చర్చకు సహకరించాలని రిజిజు ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28న బడ్జెట్ సమావేశాల తొలిరోజు లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి ఒకటిన ఆదివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు జరుగనుండగా, రెండో విడత మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి వీబీ జీ రామ్ జీ తేవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఇప్పటికే దేశ వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తోంది. దీనిపై పార్లమెంట్ వేదికగా మరోమారు కాంగ్రెస్ తన ఆందోళనను కొనసాగించే అవకాశాలున్నాయి. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా తప్పుపడుతోంది. కేంద్ర నిధుల విడుదలలో తమపట్ల వివక్ష కొనసాగుతోందని మరోపక్క తమిళనాడు ప్రభుత్వం విమర్శలు గుప్పిస్తోంది. ఇక బీజేపీయేతర రాష్ట్రాల్లో గవర్నర్ల తీరును సైతం విపక్ష పార్టీలు కేంద్రాన్ని తప్పుపడుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం జరిగే అఖిలపక్ష భేటీ కీలకం కానుంది.

టికెట్ల కోసం పైరవీలు వద్దు.. క్షేత్రస్థాయిలో నిలబడండి..!

- ఉపన్యాసాలు చాలు.. ఏసీ గదులు వదిలి రోడ్డెక్కండి..
- పెద్దల చుట్టూ ప్రదక్షిణలు వద్దు.. వ్యక్తుల కంటే పార్టీయే ముఖ్యం
- గ్రూపు రాజకీయాలకు చెక్.. జిల్లా అధ్యక్షులే ఇక నా సేనాపతులు
- ఓటరు జాబితాల నుంచి వ్యవస్థల వరకు అన్నీ బీజేపీ గుప్పిట్లోనే!
- ప్రతి బూత్‌లో నిఘా పెట్టండి.. క్షేత్రస్థాయిలో చురుగ్గా ఉండండి
- కురుక్షేత్ర వేదికగా కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ గాంధీ దిశానిర్దేశం

సాక్షి, న్యూఢిల్లీ: 'రాజకీయమంటే మైకుల ముందు ఉపన్యాసాలు దంచడం కాదు.. ఓటరు జాబితాలో అక్రమాలను అడ్డుకోవడం! ఏసీ గదుల్లో కూర్చుని రాజకీయాలు నడిపే రోజులు పోయాయి.. ఇకపై ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుగ్గా నిలబడాల్సిందే. బీజేపీని ఎదుర్కోవాలంటే కేవలం ప్రసంగాలు సరిపోవు.. బూత్ స్థాయి పోరాటమే శరణ్యం'అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. హరియాణాలోని కురుక్షేత్రలో జరిగిన పార్టీ శిక్షణ శిబిరంలో ఆయన 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలకు తగు హెచ్చరికలు చేశారు. బీజేపీ అధికార బలంతో వ్యవస్థలను హైజాక్ చేస్తోందంటూ ఆయన.. 'కాంగ్రెస్ నాయకులు ఇకపై యుద్ధం చేయాల్సింది వేదికలపై కాదు, ఓటరు జాబితాలపై'అని స్పష్టం చేశారు.

అసలు కథ బూత్‌లోనే ఉంది..

బీజేపీ గెలుపు గురించి రాహుల్‌గాంధీ మాట్లాడు తూ, 'వాళ్లు కేవలం ప్రచారంతో గెలవడం లేదు. అధికార యంత్రాంగాన్ని వాడుకుని ఓటరు లిస్టుల ను ట్యాంపర్ చేస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకున్నారు. అందుకే మన నిఘా బూత్ స్థాయి నుంచే మొదలుకావాలి. ప్రతీ గల్లీలో పహారా కాయాలి. నిరుద్యోగం, రైతు సమస్యలు, ధరల పెరు గుదల వంటి అంశాలను ఆయుధాలుగా మలుచు కుని జనంలోకి వెళ్లాలి'అని పిలుపునిచ్చారు. బీజేపీ పాలనా తీరుపై రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీ, బీజేపీ నేతలు ప్రజాస్వామ్యాన్ని కేవలం ప్రచారం, ఈవెంట్ల మయంగా మార్చేశారని ధ్వజమెత్తారు. 'ప్రకటనలు, ఆర్భాటాలతో ప్రజాస్వా మ్యం బతకదు. బీజేపీ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని వాడుకుంటోంది. ఓటరు జాబితా నుంచి ఈవీఎంల నిర్వహణ వరకు ప్రతి చోటా వారి కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయి. హరియా ణాలో ఓట్ల గల్లంతు, దొంగ ఓట్ల వ్యవహారమే ఇందుకు నిదర్శనం. అందుకే కాంగ్రెస్ కార్యకర్తలు ఇకపై ప్రతి గల్లీలో, ప్రతి బూత్‌లో కాపలాదారులుగా మారాలి. కేవలం ఓట్లు అడగడమే కాదు.. మన ఓట్లను కాపాడుకోవడం కూడా యుద్ధంలో భాగమే'అని రాహుల్ ఉద్బోధించారు.

నేనే రాజు అనుకుంటే కుదరదు..

సొంత పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు, పైరవీ రాజకీయాలపై రాహుల్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వేదికపై ఉన్న సీనియర్ నేతలను ఉద్దేశించి పరోక్షంగా చురకలు అంటించారు. 'కొందరు నేతలు తమను తాము పార్టీ కంటే గొప్పవారని, తాము లేకపోతే పార్టీయే లేదని భ్రమపడుతున్నారు. అలాంటి వారి వెనుక తిరగడం, వారి కోటరీలలో చేరడం జిల్లా అధ్యక్షులు మానుకోవాలి. టికెట్ల కోసం ఢిల్లీలో సిఫార్సులు, పెద్దల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసే సంస్కృతికి కాలం చెల్లింది. గ్రూపు రాజకీయాలను నేను సహించను. ఎవరైతే క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉంటారో వారికే భవిష్యత్తు ఉంటుంది. మీరే క్షేత్రస్థాయిలో సేనాపతులు. ఎవరి బెదిరింపులకు లొంగకండి. కష్టపడి పనిచేసే వారికే టికెట్ దక్కుతుంది తప్ప.. సిఫార్సులతో వచ్చే వారికి కాదు,'అని రాహుల్ తేల్చి చెప్పారు.

బీజేపీకి చెక్ పెట్టాల్సిందే

సంస్థాగతంగా ఎంతో పటిష్టంగా ఉన్న బీజేపీని ఢీకొట్టేందుకు డేటా మేనేజ్‌మెంట్, బూత్ స్థాయి కమిటీలే కీలకమని రాహుల్ స్పష్టం చేశారు. ప్రచార ఆర్భాటాల కంటే, క్షేత్రస్థాయి నిఘానే 2029లో కాంగ్రెస్‌ను గెలిపిస్తుందని ఆయన జోస్యం చెప్పారు. సంస్థాగతంగా ఎంతో పటిష్టంగా ఉన్న బీజేపీ యంత్రాంగాన్ని ఢీకొట్టేందుకు కాంగ్రెస్ కూడా సాంకేతికతను, డేటాను నమ్ముకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. బూత్ మేనేజ్‌మెంట్‌లో డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించుకోవాలని, ఇది బీజేపీ సంస్థాగత బలానికి గట్టి పోటీ ఇస్తుందని ఆయన సూచించారు.

కాంగోలో 25 మంది దారుణ హత్య

ఐఎస్ అనుబంధ గ్రూపు దారుణం

గోమా: కాంగోలో ఇస్లామిక్ మిలిటెంట్లు దారుణానికి ఒడిగట్టారు. ఐఎస్ అనుబంధ అల్లయిడ్ డెమొక్రాటిక్ ఫోర్స్(ఏడీఎఫ్) మిలిటెంట్లు ఇటురి ప్రావిన్స్ ఇరుము ప్రాంతంలోని అపకులు గ్రామంపై ఆదివారం వేకువజామున 4 గంటల సమయంలో దాడి చేశారు. ఓ ఇంట్లో 15 మంది పురుషులను నిర్బంధించి, నిప్పుపెట్టడంతో వారంతా సజీవదహనమయ్యారని, మరో ఏడుగురిని కాల్చి చంపారని మానవ హక్కుల సంఘం తెలిపింది. మరో ప్రాంతంలో మరో ముగ్గురిని మిలిటెంట్లు బలి తీసుకున్నట్లు తెలిపింది.

మెక్సికో సాకర్ మైదానంలో కాల్పులు

11 మంది మృతి..12 మందికి గాయాలు

మెక్సికో సిటీ: మెక్సికోలో నేరగాళ్ల ముఠాల మధ్య ఆధిపత్య పోరులో 11 మంది బలయ్యారు. గ్వానజువాటో రాష్ట్రం సాలమంకాలో ఆదివారం ఘటన చోటుచేసుకుంది. ఓ సాకర్ మైదానంలో రెండు జట్ల మధ్య పోరు చివరి దశలో ఉండగా సాయుధులు లోపలికి ప్రవేశించారు. వచ్చీ రావడంతోనే కనిపించిన వారిపైకి యధేచ్ఛగా కాల్పులకు దిగారు. ఘటనలో 11 మంది చనిపోగా, ఒక మహిళ, చిన్నారి సహా మరో 12 మంది గాయపడ్డారని మేయర్ సీజర్ తెలిపారు.

కొండచరియలు విరిగి.. 80 మంది గల్లంతు

బాండుంగ్: ఇండోనేసియాలోని పశ్చిమ జావా ప్రావిన్స్‌లో భారీ వర్షాలతో, కొండచరియలు విరిగి నలుగురు సైనికులు సహా 80 మంది గల్లంతయ్యారు. ఎలైట్ మెరైన్ దళానికి చెందిన 23 మంది సభ్యుల యూనిట్ బురంగ్‌రంగ్ పర్వత సానువుల్లో ఉన్న పసిర్ లాంగు గ్రామంలో శిక్షణ పొందుతోంది. శనివారం వేకువజామున అకస్మాత్తుగా భారీ వర్షం కురియడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. భారీగా బురద, మట్టి, చెట్లు, బండరాళ్లు.. మెరైన్ దళం టెంట్లతోపాటు 34 ఇళ్లను రెండు కిలోమీటర్ల మేర తుడిచిపెట్టేశాయి. కొన్ని చోట్ల 26 అడుగుల మేర బురద పేరుకుపోయింది. ఘటనలో నలుగురు మెరైన్లు సహా 80 మంది గల్లంతు కాగా, ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీశారు.

గోదాములో మంటలు.. ఏడుగురు సజీవ దహనం

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా శివారులోని ఓ గోదాములో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. 24 పరగణాల జిల్లా నరేంద్రపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నజీరాబాద్‌లో సోమవారం వేకువజామున 3 గంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. అగ్ని మాపక సిబ్బంది దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఉదయం 10 గంటల సమయానికి మంటలను అదుపు చేశారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది లోపల పరిశీలించగా గుర్తు తెలియని విధంగా కాలిపోయిన ఏడు మృతదేహాలు కన్పించాయి. మరో పది మంది వరకు గల్లంతై ఉంటారని అనుమానాలు ఉన్నాయి.

హైకోర్టు జడ్జి వ్యాఖ్యలపై సీజేఐకి బీసీఐ లేఖ

న్యూఢిల్లీ: రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికకు సంబంధించి కేరళ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం చేసిన వ్యాఖ్యలపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలు నిరాధారాలు, బాధ్యతారహితమైనవని పేర్కొంది. ఈ మేరకు ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి బీసీఐ చైర్మన్ మనన్ కుమర్ మిశ్రా లేఖ రాశారు. కేరళ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో నామినేషన్ ఫీజును సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జడ్జి ఒకరు చేసిన వ్యాఖ్యలను మిశ్రా అందులో ప్రస్తావించారు. హైకోర్టులు, ఇతర కోర్టుల్లో ఎన్నికల సంబంధ అంశాలపై సుప్రీంకోర్టు మాత్రమే ఆదేశాలు, సూచనలు జారీ చేస్తున్న విషయాన్ని ఆ న్యాయమూర్తి పట్టించుకోలేదని పేర్కొన్నారు. తరచూ జరుగుతున్న ఇలాంటి పరిణామాలను న్యాయవ్యవస్థ గౌరవం, ప్రతిష్ట, స్థాయిని కాపాడేందుకు తాము పెద్దగా పట్టించుకోవడం లేదని అందులో తెలిపారు. దీనిని తమ బలహీనతగా పొరబడవద్దని కోరారు. కేరళ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తగు ఆదేశాలు, సూచనలు జారీ చేయాలని కోరారు. దాడులు పునరావృతమైతే తాము తగు రీతిలో స్పందిస్తామన్నారు.

మువ్వన్నెల గౌరవం!

జెండా పడిపోవచ్చు.. కానీ భారతీయుడి దేశభక్తి ఎప్పుడూ తలవంచుకోదు!.. అని ఓ ఆటో డ్రైవర్ నిరూపించాడు. గణతంత్ర దినోత్సవాల వేళ సోషల్ మీడియాను ఫిదా చేస్తున్న అద్భుత దృశ్యమిది. ఆకాశమంత దేశభక్తికి ఆస్కారం అక్కర్లేదు.. చిన్నపాటి గౌరవం చాలని చాటి చెప్పిన క్షణమది.

జారిపడిన జాతీయ పతాకం ● ఆటో డ్రైవర్ గొప్ప మనసు

చిన్నారి కళ్లలో వెలుగు

అనన్య సింగ్ అనే యువతి తన రాపిడో ఆటోలో వెళ్తుండగా.. పక్కనే ఒక కారు కిటికీలోంచి ఓ చిన్నారి ఉత్సాహంగా జాతీయ జెండాను ఊపుతోంది. వేగంగా వెళ్తున్న ఆ కారు గాలికి అకస్మాత్తుగా ఆ పాప చేతిలో ఉన్న త్రివర్ణ పతాకం జారి రోడ్డుపై పడిపోయింది. క్షణం కూడా ఆలోచించకుండా ఆ రాపిడో డ్రైవర్ తన ఆటోను ఆపాడు. కిందపడిన జెండాను అత్యంత భక్తితో చేతుల్లోకి తీసుకున్నాడు. దానిపై ఉన్న ధూళిని దులిపి, ఎంతో ప్రేమగా తిరిగి ఆ చిన్నారికి అందజేశాడు. తన జెండా దక్కగానే ఆ చిన్నారి ముఖంలో విరిసిన ఆనందం, దాన్ని అందిస్తున్నప్పుడు ఆ డ్రైవర్ కళ్లలో కనిపించిన సంతృప్తి.. 'వందేమాతరం' ఆత్మను ప్రతిబింబించాయి.

అది అద్భుతం

'నా రాపిడో డ్రైవర్ ఆ జెండాను తీసి, తుడిచి, అంత ప్రేమతో తిరిగి ఇచ్చిన తీరు అద్భుతం'.. అంటూ అనన్య సింగ్ వీడియోను ఎక్స్‌లో షేర్ చేయగా అది వైరల్‌గా మారింది. ఈ ఏడాది 'వందేమాతరం – 150 ఏళ్లు' థీమ్‌తో భారత్ గణతంత్ర వేడుకలను జరుపుకొంటోంది. కర్తవ్య పథ్‌లో సైనిక కవాతులు ఒకవైపు దేశ బలాన్ని చాటుతుంటే, రోడ్డు మీద సామాన్య ఆటో డ్రైవర్ చూపిన ఈ 'జన భాగీదారీ' (ప్రజల భాగస్వామ్యం) దేశపు సంస్కారాన్ని చాటిచెప్పింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

గాజాలో చిట్టచివరి బందీ అవశేషాలు లభ్యం

జెరూసలేం: గాజా నుంచి చిట్టచివరి బందీ అవశేషాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ సోమవారం ప్రకటించింది. ఉత్తర గాజాలోని సమాధుల స్థలంలో సైన్యం చేపట్టిన భారీ ఆపరేషన్‌లో అవశేషాలను కనుగొన్నట్లు వెల్లడించింది. ఈ పరిణామంపై ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పందిస్తూ.. ఇజ్రాయెల్ సైనికులు సాధించిన అద్భుతమైన విజయంగా అభివర్ణించారు. 'బందీలందరినీ స్వదేశానికి తిరిగి తీసుకువస్తానని వాగ్దానం చేశాం. ఆ ప్రకారమే అందరినీ ఇంటికి చేర్చాం' అని ఆయన మీడియాకు తెలిపారు. అక్టోబర్ 7, 2023న హమాస్ శ్రేణులు జరిపిన దాడిలో మరణించిన రాన్ గ్విలీ గురించి ప్రస్తావిస్తూ... యుద్ధానికి కారణమైన ఆ దాడిలో తొలుత గాజాలోకి బందీగా తీసుకెళ్లిన వారిలో పోలీసు అధికారి గ్విలీ(24) ఒకరని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చొరవతో గతేడాది అక్టోబర్ 10 నుంచి అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం హమాస్ మొదటి దశలో బందీలందరినీ సజీవంగా లేదా నిర్జీవంగా అప్పగించాల్సి ఉంటుంది. గ్విలీ అవశేషాలు తమకు లభ్యం కావడంతో ఒప్పందం తదుపరి దశ అమలుకు సిద్ధమని నెతన్యాహూ తెలిపారు. అయితే, గ్విలీ మృతదేహం జాడ వివరాలను ఎప్పుడో అందించామని, ఆలస్యానికి ఇజ్రాయెలే కారణమని హమాస్ ఆరోపించింది.

హిందూయేతరులకు ప్రవేశం నిషిద్ధం !

డెహ్రాడూన్: ఛార్‌ధామ్ పుణ్యక్షేత్రాల్లోని బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి హిందూయేతరులకు ప్రవేశం నిషేధించాలని భావిస్తున్నారు. ఈ మేరకు బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రతిపాదనలు సిద్ధంచేసింది. ఈ విషయాన్ని బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మన్ హేమంత్ ద్వివేది సోమవారం ధృవీకరించారు. ఈ వారంలో జరిగే ఆలయ కమిటీ బోర్డ్ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని యోచిస్తున్నారు. ఇదే తరహా నిషేధాన్ని ఇప్పటికే గంగోత్రి ఆలయ కమిటీ అమలుచేస్తోంది. అయితే ఛామ్‌ధామ్‌ల్లో ఒకటైన యమునోత్రి ఆలయంలో మాత్రం ఇలాంటి నిషేధాలు విధించలేదు.

10వేల కోట్ల డాలర్ల లక్ష్యాన్ని చేరుకుంటాం

రష్యాతో వాణిజ్యంపై భారత రాయబారి వినయ్ కుమార్

మాస్కో: ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20230 నాటికి పది వేల కోట్ల డాలర్లకు పెంచుకోవాలన్న లక్ష్యాన్ని భారత్, రష్యాలు అధిగమించడం ఖాయమని మాస్కోలో మన రాయబారి వినయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. 'ద్వైపాక్షిక వాణిజ్యంలో 2025వ సంవత్సరం అత్యంత కీలకంగా ఉంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇదే ఊపుతో 2030 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరడం ఖాయం'అని అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) ఈ లక్ష్యాన్ని సులభతరం చేస్తుందని ఆయన వివరించారు.

అమెరికా భద్రతా హామీ మాకు ఓకే

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడి

విల్నియస్: తమదేశ భద్రతకు అమెరికా ఇస్తున్న హామీ ఒప్పందంపై సంతకం చేసేందుకు వందశాతం సిద్ధంగా ఉన్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. లిథువేనియా రాజధాని విల్నియస్‌లో శనివారం ఆయన మీడియాకు ఈ విషయం తెలిపారు. శుక్ర, శనివారాల్లో యూఏఈ రాజధాని దుబాయ్‌లో ఉక్రెయిన్, అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య చర్చలు జరగడం తెల్సిందే. ఈ సందర్భంగా రష్యాతో యుద్ధం ముగిశాక ఉక్రెయిన్ భద్రత అంశం చర్చకు వచ్చింది. ఈ విషయంలో హామీ ఇచ్చేందుకు అమెరికా ముందుకు వచ్చిందని జెలెన్‌స్కీ తెలిపారు. ఈ మేరకు ఒప్పందంపై సంతకం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దేశ ఆర్థిక భద్రతకు హామీగా 2027కల్లా యూరోపియన్ యూనియన్‌లో సభ్యత్వం పొందేందుకు ప్రయత్నాలు చేపట్టామన్నారు. అయితే, రష్యాతో కుదిరే శాంతి ఒప్పందానికి కీలక అంశాలు అడ్డుగా ఉన్నాయని అంగీకరించారు. యూరప్‌లోనే అతిపెద్దదైన జపొరిజియా అణు విద్యుత్ కర్మాగారం సహా తమ ఆక్రమణలో ఉన్న పశ్చిమ ప్రాంతాలను తమకు వదిలేయాలన్న రష్యా డిమాండ్‌పై ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. దుబాయ్‌లో రెండో విడతలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీన తిరిగి జరగనున్న చర్చల్లో ఈ అంశం ప్రధానంగా చర్చకు రావచ్చని భావిస్తున్నారు.

ఫిలిప్పీన్స్‌లో పడవ మునక.. 18 మంది జల సమాధి

- ఘటన సమయంలో అందులో 350 మందిపైనే
- 332 మందిని రక్షించిన సహాయక సిబ్బంది

మనీలా: ఫిలిప్పీన్స్ దక్షిణ తీరంలో పడవ మునిగిన ఘటనలో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయారు. శనివారం అర్ధరాత్రి దాటాక బాసిలన్ ప్రావిన్స్‌కు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎంవీ త్రిష కెర్‌స్టిన్–3 అనే పడవ 332 మంది ప్రయాణికులు, 27 మంది సిబ్బందితో మిండనావో దీవిలోని తీర నగరం జాంబో నుంచి బయలుదేరింది. ఆ సమయంలో సముద్రం ప్రశాంతంగానే ఉందని అధికారులు తెలిపారు. బాసిలన్ ప్రావిన్స్‌లోని బలుక్–బలుక్ గ్రామం మరో రెండు కిలోమీటర్ల దూరంలో ఉందనగా పడవ అకస్మాత్తుగా ఒక పక్కకు ఒరిగి మునిగిపోయింది. ఆ చిమ్మచీకట్లో జనం హాహాకారాలు చేసుకుంటూ నీళ్లలోకి దూకారు. అందులో ఉన్న ఇద్దరు తీరరక్షక దళం అధికారులు వెంటనే పై అధికారులకు సమాచారం అందించారు. దీంతో, కోస్ట్‌గార్డ్, నేవీ ఓడలతో సహాయక సిబ్బందితోపాటు సమీప గ్రామానికి చెందిన మత్స్యకారులు తమ బోట్లలో అక్కడికి వెంటనే చేరుకుని మొత్తం 316 మందిని కాపాడారు. మరో 18 మృతదేహాలను వెలికి తీశారు. పడవ బయలుదేరే సమయంలో 15 మంది ప్రయాణం రద్దు చేసుకున్నట్లు తెలిసిందని అధికారులు తెలిపారు. అదే నిజమైతే గల్లంతైన వారి సంఖ్య కనీసం 10 వరకు ఉంటుందన్నారు.

మార్చిలో కెనడా ప్రధాని భారత్ పర్యటన!

న్యూఢిల్లీ: ట్రంప్ వైఖరితో మారుతున్న ప్రపంచ సమీకరణాలకు అనువుగా భారత్‌తో వాణిజ్య ఒప్పందాలను కుదర్చుకోవాలని కెనడా భావిస్తోంది. ఇందులోభాగంగా మార్చి నెలలో భారత్‌లో పర్యటించి ప్రధాని మోదీతో చర్చలు జరపాలని కెనడా ప్రధాని మార్క్ కార్నీ నిర్ణయించుకున్నారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధనం, ఖనిజాలు, పౌర అణు శక్తి, అధునాతన సాంకేతికతల్లో మరింత సహకారం, సమన్వయం సాధనే లక్ష్యంగా కార్నీ భారత పర్యటన కొనసాగనుందని తెలుస్తోంది. ఇన్నాళ్లూ అమెరికాతో పెద్దస్థాయిలో కెనడా వాణిజ్యం జరిగేది. అయితే అంతర్జాతీయ వాణిజ్య చట్టాలు, దౌత్య నియమాలను కాలరాస్తూ ట్రంప్ అవలంబిస్తున్న విధానాలతో విసిగిపోయిన కెనడా ప్రభుత్వం ఇకపై భారత్‌తో వాణిజ్య బంధాన్ని బలోపేతం చేసుకోవాలని ఆశిస్తోంది. ఈ నేపథ్యంలోనే మార్చి తొలివారంలో మార్క్ కార్నీ ఢిల్లీకి రానున్నారని కెనడాలో భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ సోమవారం ఒక అంతర్జాతీయ వార్తాసంస్థకు చెప్పారు.

ప్రభుత్వ విధానాలు నచ్చక.. మేజిస్ట్రేట్ రాజీనామా

బరేలీ(యూపీ): ప్రభుత్వ విధానాలు, ముఖ్యంగా కొత్తగా తీసుకువచ్చిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిబంధనలపై నిరసన వ్యక్తం చేస్తూ బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అలంకార్ అగ్నిహోత్రి ఉద్యోగానికి రాజీనామా చేశారు. 2019 బ్యాచ్ ప్రొవెన్షియల్ సివిల్ సర్వీస్ అధికారి అయిన అగ్నిహోత్రి సోమవారం తన రాజీనామాను యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్‌కు, బరేలీ జిల్లా మేజిస్ట్రేట్ అవినాశ్ సింగ్‌కు ఈ మెయిల్‌లో పంపించారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ విధానాలు సమాజాన్ని, దేశాన్ని విభజించేవిగా ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని రాజీనామా లేఖలో అగ్నిహోత్రి పేర్కొన్నారు. యూజీసీ తాజా నిబంధనలను నల్ల చట్టంగా పేర్కొన్న ఆయన.. కళాశాలల్లో విద్యాపరమైన వాతావరణాన్ని కలుషితం చేసేదిగా, కుల వ్యవస్థ బలపరిచేదిగా ఉన్నందున వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఇటీవల మౌని అమావాస్య రోజున స్వామి అవిముక్తానందను అధికారులు త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేయకుండా అడ్డుకోవడాన్ని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్న వేళ ఈ వ్యవస్థలో భాగంగా తాను ఉండదల్చుకోలేదని చెప్పారు. కాన్పూర్‌కు చెందిన అగ్నిహోత్రి బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నారు.

కన్జర్వేటివ్ పార్టీకి బ్రేవర్మన్ గుడ్‌బై

లండన్: బ్రిటన్‌లో విపక్ష కన్జర్వేటివ్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మాజీ హోం మంత్రి, సీనియర్ నాయకురాలు సుయెల్లా బ్రేవర్మన్ (45) సోమవారం పార్టీకి రాజీనామా చేశారు. తద్వారా కన్జర్వేటివ్ పార్టీతో 30 ఏళ్ల బంధాన్ని తెంచుకున్నారు. కరడుగట్టిన రైటిస్టు పార్టీ అయిన 'రిఫార్మ్ యూకే'లో చేరుతున్నట్టు ఆమె ప్రకటించారు. వలస విధానాలపై కన్జర్వేటివ్ పార్టీ వైఖరితో విభేదించి పలువురు నేతలు కొద్ది రోజులుగా ఆ పార్టీని వీడుతున్నారు.

జెట్ విమానం కూలి ఏడుగురు మృతి

వాషింగ్టన్: అమెరికాలోని మెయిన్ రాష్ట్రంలో ప్రైవేట్ లా సంస్థకు చెందిన జెట్ విమానం కూలిన ఘటనలో ఏడుగురు చనిపోగా, సిబ్బంది ఒకరు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. మంచు తుఫాన్ తీవ్రంగా ఉన్న వేళ బంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం రాత్రి టేకాఫ్ తీసుకుంటుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదానికి గురైన బంబార్డియర్ ఛాలెంజర్ 600 రకం విమానంలో మొత్తం 8మంది ఉన్నట్లు ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్ఏఏ) తెలిపింది.

శుభాంశు శుక్లాకు అశోక చక్ర ప్రదానం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగు పెట్టిన తొలి భారతీయునిగా రికార్డులకెక్కిన వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా అశోకచక్ర పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం కర్తవ్యపథ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలు ఇందుకు వేదికయ్యాయి. అశోకచక్ర శాంతి సమయంలో ప్రదానం చేసే అత్యున్నత సైనిక పురస్కారం.

ఉప రాష్ట్రపతి కాకుండానే రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ



మాదిరి ప్రశ్నలు

1. ప్రత్యేక నియోజకవర్గాల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?
   ఎ) లార్డ్ మింటో బి) లార్డ్ మార్లె
   సి) లార్డ్ మాంటెగ్ డి) మెక్ డొనాల్డ్
2. 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు దేని ఆధారంగా నిర్ణయించారు?
   ఎ) అంబేద్కర్, గాంధీజీ డిమాండ్
   బి) రౌండ్ టేబుల్ సమావేశాల చర్చలు
   సి) సైమన్ కమిషన్ నివేదిక
   డి) గాంధీజీ సత్యాగ్రహం
3. భారతదేశంలో పూర్తి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు?
   ఎ) 1909 మార్లె– మింటో సంస్కరణల చట్టం
   బి) 1919 మాంటెగ్ – చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం
   సి) 1935 భారత ప్రభుత్వ చట్టం
   డి) పైవన్నీ
4. రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక ఉపాధ్యక్షుడిగా ఎవరు పనిచేశారు?
   ఎ) సచ్చిదానంద సిన్హా బి) ఫ్రాంక్ ఆంటోని
   సి) హెచ్.సి. ముఖర్జీ డి) వి.టి. కృష్ణమాచారి
5. కమిటీలు, వాటి అధ్యక్షులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
   ఎ) రచనా సంఘం – బి.ఆర్. అంబేద్కర్
   బి) ప్రాథమిక హక్కుల సంఘం – సర్దార్ పటేల్
   సి) సారథ్య సంఘం – రాజేంద్రప్రసాద్
   డి) రాష్ట్ర వ్యవహారాల సంఘం – జవహర్‌లాల్ నెహ్రూ
6. వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి కిందివాటిలో సరైన జత ఏది?
   ఎ) ఉమ్మడి జాబితా – ఆస్ట్రేలియా
   బి) సమాఖ్య ప్రభుత్వం – కెనడా
   సి) ఏకీకృత న్యాయవ్యవస్థ – బ్రిటన్
   డి) పైవన్నీ
7. రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టిన వారు?
   ఎ) బి.ఆర్. అంబేద్కర్
   బి) బి.ఎన్. రావు సి) కె.ఎం.మున్షీ
   డి) జి.వి. మౌలాంకర్
8. ప్రముఖులు, వారి వ్యాఖ్యలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
   ఎ) భారత ప్రభుత్వం అర్ధ సమాఖ్య – కె.సి.వేర్
   బి) భారత ప్రభుత్వం కేంద్రీకృత సమాఖ్య – ఐవర్ జెన్నింగ్స్
   సి) భారత ప్రభుత్వం బేరమాడే సమాఖ్య – మారిస్ జోన్స్
   డి) భారత ప్రభుత్వం సహకార సమాఖ్య – జవహర్‌లాల్ నెహ్రూ
9. కిందివారిలో ముసాయిదా సంఘంలో సభ్యుడు కానివారు?
   ఎ) బి.ఆర్. అంబేద్కర్ బి) కె.ఎం. మున్షీ
   సి) మాధవరావు డి) బి.ఎన్. రావు
10. పదో షెడ్యూల్‌లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
   ఎ) 42వ సవరణ బి) 44వ సవరణ
   సి) 61వ సవరణ డి) 52వ సవరణ
11. 'ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదు' అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పును ఇచ్చింది?
   ఎ) బేరుబారి Vs భారత ప్రభుత్వం– 1960
   బి) కేశవానంద భారతి Vs కేరళ రాష్ట్రం – 1973
   సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్ ప్రభుత్వం– 1967
   డి) ఎస్.ఆర్. బొమ్మై Vs భారత ప్రభుత్వం – 1993
12. కిందివాటిలో సమాఖ్య ప్రభుత్వ లక్షణం ఏది?
   ఎ) ద్వంద్వ ప్రభుత్వం
   బి) అధికార విభజన
   సి) లిఖిత రాజ్యాంగం
   డి) స్వయం ప్రతిపత్తి ఉన్న న్యాయశాఖ
13. ఏ ప్రభుత్వ విధానంలో దేశాధినేత నియంతగా మారే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది?
   ఎ) పార్లమెంటరీ ప్రభుత్వం
   బి) అధ్యక్ష తరహా ప్రభుత్వం
   సి) సమాఖ్య ప్రభుత్వం
   డి) ఏకకేంద్ర ప్రభుత్వం
14. ప్రాథమిక విధుల దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
   ఎ) జనవరి 3 బి) జనవరి 9
   సి) డిసెంబరు 10 డి) అక్టోబరు 24
15. అల్ప సంఖ్యాక వర్గాల కోసం చేర్చిన ప్రత్యేక హక్కు ఏది?
   ఎ) సమానత్వ హక్కు
   బి) పీడనాన్ని నిరోధించే హక్కు
   సి) మత స్వాతంత్ర్య హక్కు
   డి) విద్య, సాంస్కృతిక హక్కు
16. రాజ్యాంగ అధికరణలు – అంశాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
   ఎ) అధికరణ – 16: విద్య, ఉద్యోగాల్లో సమాన అవకాశం
   బి) అధికరణ – 20: నేరాన్ని బట్టి శిక్ష
   సి) అధికరణ – 25: మత స్వేచ్ఛ
   డి) అధికరణ–23:బాల కార్మిక వ్యవస్థ నిషేధం
17. కిందివాటిలో ప్రాథమిక విధి కానిది ఏది?
   ఎ) భౌతిక సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేయడం
   బి) మహిళలను గౌరవించడం
   సి) సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం
   డి) సోదరభావాన్ని పెంపొందించడం
18. ప్రభుత్వాల కర్తవ్య నిర్వహణకు మార్గదర్శకాలుగా పనిచేసేవి ఏవి?
   ఎ) ప్రాథమిక విధులు
   బి) ప్రాథమిక హక్కులు
   సి) ఆదేశిక సూత్రాలు డి) రిజర్వేషన్లు
19. హెబియస్ కార్పస్ అనేది ఏ భాషా పదం?
   ఎ) లాటిన్ బి) గ్రీకు
   సి) రోమన్ డి) ఇంగ్లిష్
20. రాష్ట్రపతి ఎన్నికల్లో కింద పేర్కొన్న వారిలో ఎవరికి ఓటు హక్కు ఉండదు?
   ఎ) విధాన పరిషత్ సభ్యులు
   బి) లోక్‌సభకు రాష్ట్రపతి నియమించిన సభ్యులు
   సి) రాజ్యసభకు రాష్ట్రపతి నియమించిన సభ్యులు
   డి) పైవారందరూ
21. ఉప రాష్ట్రపతి కాకుండానే రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి ఎవరు?
   ఎ) వి.వి. గిరి బి) జాకీర్ హుస్సేన్
   సి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
   డి) నీలం సంజీవరెడ్డి
22. కిందివాటిలో సరైన వాక్యం ఏది?
   1. మంత్రిమండలి సలహా మేరకు అధికరణ 123 ప్రకారం రాష్ట్రపతి ఆర్డినెన్సులను జారీ చేస్తారు
   2. రాజ్యాంగపరమైన సమస్యల పరిష్కారానికి అధికరణ – 143 ప్రకారం రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరవచ్చు
   ఎ) 1, 2 బి) పై రెండూ కావు
   సి) 1 మాత్రమే డి) 2 మాత్రమే
23. రాష్ట్రపతి రాజీనామా లేఖను ఎవరికి సమర్పిస్తారు?
   ఎ) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
   బి) ప్రధానమంత్రి సి) ఉప రాష్ట్రపతి
   డి) అటార్నీ జనరల్
24. జాతీయ అత్యవసర సమయంలో అన్ని హక్కులు రద్దయినా, రద్దు కానివి ఏవి?
   ఎ) అధికరణ – 23, 24
   బి) అధికరణ – 29, 30
   సి) అధికరణ – 20, 21
   డి) పైవేవీ కాదు
25. రాజ్యసభకు పదవిరీత్యా అధ్యక్షుడిగా ఎవరు కొనసాగుతారు?
   ఎ) రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్
   బి) ఉప రాష్ట్రపతి
   సి) లోక్‌సభ డిప్యూటీ స్పీకర్
   డి) పైన పేర్కొన్న వారెవరూ కాదు
26. కిందివారిలో రాజ్యసభకు నామినేట్ చేసిన సభ్యత్వంతో ప్రధాని పదవి చేపట్టిన వారెవరు?
   ఎ) ఇందిరాగాంధీ బి) ఐ.కె. గుజ్రాల్
   సి) హెచ్.డి. దేవేగౌడ
   డి) పి.వి. నరసింహారావు
27. జాతీయ ప్రభుత్వాన్ని నడిపిన ఏకైక ప్రధాని ఎవరు?
   ఎ) పి.వి.నరసింహారావు
   బి) జవహర్‌లాల్ నెహ్రూ
   సి) లాల్ బహదూర్ శాస్త్రి
   డి) మొరార్జీ దేశాయ్
28. ఉప ప్రధానమంత్రికి సంబంధించి కిందివాటిలో సరైన వరుసక్రమం ఏది?
   ఎ) సర్దార్ పటేల్, మొరార్జీ దేశాయ్, వై.బి. చవాన్
   బి) సర్దార్ పటేల్, వై.బి. చవాన్, మొరార్జీ దేశాయ్
   సి) సర్దార్ పటేల్, చరణ్‌సింగ్, ఎల్.కె. అద్వానీ
   డి) సర్దార్ పటేల్, మొరార్జీ దేశాయ్, జగ్జీవన్‌రామ్
29. మంత్రిమండలి సమష్టి నిర్ణయాన్ని వ్యతిరేకించి మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి కేబినెట్ మంత్రి ఎవరు?
   ఎ) బి.ఆర్. అంబేద్కర్ బి) సి.డి. దేశ్‌ముఖ్
   సి) గోవింద వల్లభపంత్
   డి) శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ
30. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా 'కేబినెట్' అనే పదాన్ని ఎన్నో అధికరణలో చేర్చారు?
   ఎ) 74 బి) 75 సి) 352 డి) 360
31. భారతదేశంలో భౌగోళిక ప్రదేశం ఆధారంగా అతిపెద్ద నియోజక వర్గం ఏది?
   ఎ) లడఖ్ బి) మల్కాజ్‌గిరి
   సి) చాందినీ చౌక్
   డి) అండమాన్ నికోబార్ దీవులు
32. అధికరణ 330 ప్రకారం లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక సీట్లు కేటాయించారు. ప్రస్తుతం వాటి సంఖ్య?
   ఎ) ఎస్సీ – 80, ఎస్టీ – 40
   బి) ఎస్సీ – 85, ఎస్టీ – 45
   సి) ఎస్సీ – 90, ఎస్టీ – 50
   డి) ఎస్సీ – 84, ఎస్టీ – 47
33. ఉత్తరప్రదేశ్ తర్వాత ఎస్సీలకు అత్యధిక సీట్లు ఏ రాష్ట్రంలో కేటాయించారు?
   ఎ) బిహార్ బి) తమిళనాడు
   సి) పశ్చిమ బెంగాల్ డి) రాజస్థాన్
34. కిందివాటిలో సరైన వాక్యం ఏది?
   1. అధికరణ–110 ప్రకారం ఒక బిల్లు సాధారణమైందా లేదా ఆర్థికపరమైందా అనేది స్పీకర్ నిర్ణయిస్తారు
   2. అధికరణ–88 ప్రకారం అటార్నీ జనరల్ పార్లమెంట్ సమావేశాల్లో, చర్చల్లో పాల్గొనవచ్చు
   ఎ) 1, 2 సరికావు బి) 1, 2 సరైనవే
   సి) 1 మాత్రమే సరైంది
   డి) 2 మాత్రమే సరైంది
35. రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఎంత?
   ఎ) మూడేళ్లు బి) నాలుగేళ్లు
   సి) అయిదేళ్లు డి) ఆరేళ్లు
36. పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తున్న అంశాలను నిలిపివేసి మరో ముఖ్యమైన అంశంపై చర్చించాల్సిందిగా ప్రవేశపెట్టే తీర్మానాన్ని ఏమంటారు?
   ఎ) అవిశ్వాస తీర్మానం
   బి) వాయిదా తీర్మానం
   సి) సావధాన తీర్మానం
   డి) ఏదీకాదు
37. పార్లమెంటరీ కమిటీల్లో అతి పెద్దది ఏది?
   ఎ) ప్రభుత్వ ఖాతాల సంఘం
   బి) ప్రభుత్వ అంచనాల సంఘం
   సి) ప్రభుత్వ ఉపక్రమాల సంఘం
   డి) ఏదీకాదు
38. గవర్నర్‌కు కింది ఏ సందర్భంలో విచక్షణ అధికారం ఉంటుంది?
   ఎ) రాష్ట్రంలో అధికరణ 356ను విధించడానికి రాష్ట్రపతికి సిఫారసు చేయడం
   బి) విధానసభను రద్దు చేయడం
   సి) బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపడం
   డి) పైవన్నీ
39. సుప్రీంకోర్టు ప్రారంభ అధికార పరిధిలోకి రాని అంశం?
   ఎ) కేంద్ర–రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం
   బి) రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం
   సి) ప్రాథమిక హక్కుల పరిరక్షణ
   డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ; 2) సి; 3) సి; 4) బి; 5) డి; 6) డి; 7) బి; 8) డి; 9) డి; 10) డి; 11) ఎ; 12) బి; 13) బి; 14) ఎ; 15) డి; 16) డి; 17) ఎ; 18) సి; 19) ఎ; 20) డి; 21) సి; 22) ఎ; 23) సి; 24) సి; 25) బి; 26) ఎ; 27) బి; 28) డి; 29) ఎ; 30) సి; 31) ఎ; 32) డి; 33) సి; 34) బి; 35) డి; 36) బి; 37) బి; 38) డి; 39) డి.

తెలంగాణ జనసాంద్రత ఎంత?

తెలంగాణ రాష్ట్ర జనాభా–2011

భారతదేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు.2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు.

- కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోపాలకృష్ణ పిళ్లై, జాతీయ జనాభా గణాంకాల రిజిస్ట్రార్ జనరల్ 'చంద్రమౌళి' 2011 జనాభా లెక్కల వివరాలను 2011 మార్చి 30న విడుదల చేశారు.
- ప్రపంచ జనాభాలో భారతీయులు 17.7 శాతం ఉన్నారు.
- జనాభా పరంగా భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద దేశంగా ఉంది. చైనా మొదటి స్థానంలో ఉంది.
- 2011 గణాంకాల ప్రకారం దేశ జనాభా 121 కోట్లు

2011 జనాభా గణాంకాల ప్రధానాంశాలు

- 2011 జనాభా లెక్కల రిజిస్ట్రార్ జనరల్ – చంద్రమౌళి
- 2011 జనాభా లెక్కల నినాదం 'అవర్ సెన్సస్ – అవర్ ఫ్యూచర్'.
- 2011 జనగణన స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏడోసారి నిర్వహించింది.
- దేశంలో మొట్టమొదటిసారిగా జనాభా వివరాలను 1872లో లార్డ్ మేయో కాలంలో లెక్కించారు.
- 1881 నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా గణాంకాలు సేకరిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర జనాభా

సం.	జనాభా (కోట్లలో)	జన సాంద్రత	లింగ నిష్పత్తి
1961	1.27	111	975
1971	1.58	138	961
1981	2.02	176	971
1991	2.61	227	967
2001	3.10	270	971
2011	3.51	307	988
ప్రస్తుతం	3.50	312	

రాష్ట్ర జనాభా - 2011

- 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573.
- తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978.

గమనిక: ప్రస్తుతం తెలంగాణ జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను(7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. దీంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 1.90 లక్షల మంది ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వచ్చారు. ఫలితంగా జనాభా సంబంధిత విషయాల్లో మార్పులు జరిగాయి.

- రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక జనాభా ఉన్న జిల్లాలు 1) రంగారెడ్డి, 2) మహబూబ్‌నగర్.
- రాష్ట్రంలో అత్యల్ప జనాభా ఉన్న జిల్లాలు 1) నిజామాబాద్, 2) ఖమ్మం.

భాష ఆధారంగా జనాభా వివరాలు

- రాష్ట్రంలో తెలుగు మాట్లాడేవారు 76 శాతం మంది ఉన్నారు.
- తెలంగాణలో ఉర్దూ మాట్లాడేవారు 12 శాతం ఉన్నారు.
- ఇతర భాషలు మాట్లాడేవారు 12శాతం ఉన్నారు

గమనిక: 1948కు ముందు హైదరాబాద్ ప్రాంతంలో అధికార భాష 'ఉర్దూ'.

జనాభా పరిమాణం: రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాను 'రాష్ట్ర జనాభా పరిమాణం' అంటారు.

జనసాంద్రత: ఒక చదరపు కిలోమీటర్ వైశాల్యంలో నివసించే వారి సంఖ్యను లేదా జనాభాను 'జనసాంద్రత'గా పేర్కొంటారు.

- 2011 లెక్కల ప్రకారం రాష్ట్ర జనసాంద్రత 307 (ప్రస్తుతం 312).

గమనిక: ఖమ్మం జిల్లా జనసాంద్రత 175 నుంచి 197కు పెరిగింది.

లింగ నిష్పత్తి: ప్రతి వేయి మంది పురుషులకు ఉండే స్త్రీల సంఖ్యనే 'లింగ నిష్పత్తి' అంటారు.

- 2011 లెక్కల ప్రకారం రాష్ట్ర లింగ నిష్పత్తి 988 (1000 : 988).
- 2011 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో స్త్రీ, పురుష నిష్పత్తి అధికంగా ఉన్న జిల్లాలు – 1) నిజామాబాద్ (1040), 2) ఖమ్మం, కరీంనగర్ (1008).
- 2011 లెక్కల ప్రకారం రాష్ట్రంలో స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు.. 1) హైదరాబాద్ (954), 2) రంగారెడ్డి (961).

గమనిక: దేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి 943.

- దేశంలో అధిక స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రం కేరళ (1084).
- దేశంలో అత్యల్ప స్త్రీ,పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రం – హర్యానా (879).
- తెలంగాణలో అత్యధిక జనసాంద్రత ఉన్న జిల్లాలు 1) హైదరాబాద్ (18,172), 2) రంగారెడ్డి (707).
- రాష్ట్రంలో అత్యల్ప జనసాంద్రత ఉన్న జిల్లాలు 1) ఆదిలాబాద్ (170), 2) ఖమ్మం 175 (ప్రస్తుతం – 197).

గమనిక: భారతదేశ సగటు జనసాంద్రత 382.

- దేశంలో అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం బిహార్ (1106).
- దేశంలో అత్యల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్ (17).
- దేశంలో అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాలు 1) ఉత్తరప్రదేశ్, 2) మహారాష్ట్ర.
- దేశంలో అత్యల్ప జనాభా ఉన్న రాష్ట్రాలు 1) సిక్కిం, 2) మిజోరాం.

తెలంగాణ జనాభా వృద్ధిరేటు

దశాబ్దం	వృద్ధిరేటు (శాతాల్లో)
1961–71	24.43
1971–81	27.58
1981–91	29.27
1991–2001	18.77
2001–2011	13.58

జిల్లాల వారీగా జనసాంద్రత, లింగ నిష్పత్తి

జిల్లాలు	జనసాంద్రత	లింగ నిష్పత్తి
మహబూబ్‌నగర్	220	977
రంగారెడ్డి	707	961
హైదరాబాద్	18,172	954
మెదక్	313	992
నిజామాబాద్	321	1,040
ఆదిలాబాద్	170	1,001
కరీంనగర్	319	1,008
వరంగల్	273	997
ఖమ్మం	197	1,008
నల్లగొండ	245	983
మొత్తం	312	988

గమనిక: ఖమ్మం జిల్లాలోని ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడానికి ముందు తెలంగాణ జనసాంద్రత 307.

తెలంగాణలో జిల్లాల వారీగా జనాభా పరిమాణం

జిల్లాలు	పురుషులు	స్త్రీలు	మొత్తం జనాభా
మహబూబ్‌నగర్	20,50,386	20,02,642	40,53,028
రంగారెడ్డి	27,01,008	25,95,733	52,96,741
హైదరాబాద్	20,18,575	19,24,748	39,43,323
మెదక్	15,23,030	15,10,258	30,33,288
నిజామాబాద్	12,50,641	13,00,694	25,51,335
ఆదిలాబాద్	13,69,597	13,71,642	27,41,239
కరీంనగర్	18,80,800	18,95,469	37,76,269
వరంగల్	17,59,281	17,53,295	35,12,576
ఖమ్మం	12,98,543	13,08,523	26,07,066
నల్లగొండ	17,59,772	17,29,037	34,88,809
మొత్తం	**3,50,03,674**	**1,73,92,041**	**3,50,03,674**

జనాభా వృద్ధిరేటు

ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్దిష్ట కాలంలో పెరిగే జనాభాను 'జనాభా వృద్ధి' అంటారు. ఏడాది కాలంలో ప్రతి వంద మంది జనాభాకు అదనంగా ఎంత మంది చేరుతున్నారో తెలిపే రేటును 'జనాభా వృద్ధిరేటు'గా పేర్కొంటారు.

- రాష్ట్రంలో 2001–11 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం.
- తెలంగాణలో 2001–11 దశాబ్ద కాలంలో అధిక జనాభా వృద్ధిరేటు ఉన్న జిల్లాలు.. 1) రంగారెడ్డి (48.16 శాతం), 2) మహబూబ్‌నగర్ (15.34 శాతం).
- రాష్ట్రంలో 2001–11 దశాబ్ద కాలంలో అల్ప జనాభా వృద్ధిరేటు నమోదైన జిల్లాలు.. 1) హైదరాబాద్ (2.97%) 2) నల్లగొండ (7.41%).

గమనిక: 2001–11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం.

- దేశంలో అధిక జనాభా వృద్ధిరేటు ఉన్న రాష్ట్రం మేఘాలయ (27.9 శాతం)
- దేశంలో అల్ప జనాభా వృద్ధిరేటు ఉన్న రాష్ట్రం నాగాలాండ్ (–0.6 శాతం).
- తెలంగాణలో పురుషుల జనాభా 1.77 కోట్లు. రాష్ట్ర మొత్తం జనాభాలో 50.2 శాతం పురుషులు ఉన్నారు.
- రాష్ట్రంలో పురుషుల జనాభా అత్యధికంగా ఉన్న జిల్లాలు.. 1) రంగారెడ్డి (27.01 లక్షలు), 2) మహబూబ్‌నగర్ (20.50 లక్షలు).
- రాష్ట్రంలో పురుషుల జనాభా తక్కువగా ఉన్న జిల్లాలు..
  1) నిజామాబాద్ (12.50 లక్షలు),
  2) ఆదిలాబాద్ (13.69 లక్షలు).
- రాష్ట్రంలో స్త్రీల జనాభా 1.74 కోట్లు. మొత్తం జనాభాలో 49.8 శాతం స్త్రీలు ఉన్నారు.
- రాష్ట్రంలో అత్యధిక స్త్రీ జనాభా ఉన్న జిల్లాలు 1) రంగారెడ్డి (25.95 లక్షలు), 2) మహబూబ్‌నగర్ (20.03 లక్షలు).
- రాష్ట్రంలో అత్యల్ప స్త్రీ జనాభా ఉన్న జిల్లాలు 1) నిజామాబాద్ (13.00 లక్షలు), 2) ఆదిలాబాద్ (13.71 లక్షలు).

మాదిరి ప్రశ్నలు

1. 2001–11 దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్ర జనాభా వృద్ధిరేటు ఎంత?
   1) 14.58 2) 13.58
   3) 12.58 4) 15.58
2. తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ, పురుష నిష్పత్తి సగటున అత్యల్పంగా ఉన్న జిల్లా ఏది?
   1) రంగారెడ్డి 2) ఆదిలాబాద్
   3) హైదరాబాద్ 4) కరీంనగర్
3. జనాభా పరంగా (2011 గణాంకాల ప్రకారం) దేశంలో తెలంగాణ రాష్ట్ర స్థానం?
   1) 10 2) 11 3) 12 3) 13
4. 2011 జనాభా లెక్కల నినాదం ఏమిటి?
   1) అవర్ సెన్సస్ – అవర్ ప్రాపర్టీ
   2) అవర్ సెన్సర్ – గ్రోత్
   3) అవర్ లైఫ్ – అవర్ ప్రాపర్టీ
   4) అవర్ సెన్సస్ – అవర్ ఫ్యూచర్
5. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మొదటి రెండు జిల్లాలు వరసగా?
   1) రంగారెడ్డి, మహబూబ్‌నగర్
   2) నిజామాబాద్, ఖమ్మం
   3) మహబూబ్‌నగర్, నిజామాబాద్
   4) రంగారెడ్డి, హైదరాబాద్
6. జనాభా గణాంకాలను ఎన్నేళ్లకు ఒకసారి సేకరిస్తున్నారు?
   1) 5 2) 10 3) 15 4) ఏడాది
7. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనసాంద్రత ఎంత?
   1) 270 2) 352 3) 307 4) 299
8. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర లింగ నిష్పత్తి ఎంత?
   1) 967 2) 975 3) 971 4) 988
9. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక జనాభా వృద్ధిరేటు ఉన్న జిల్లా ఏది?
   1) రంగారెడ్డి 2) మహబూబ్‌నగర్
   3) హైదరాబాద్ 4) నల్లగొండ

సమాధానాలు

1) 2; 2) 3; 3) 3; 4) 4; 5) 1; 6) 2; 7) 3; 8) 4; 9) 1.

విద్య, ఉద్యోగ సమాచారం

జిప్‌మర్‌లో ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్-3 పోస్టులు

పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మర్) ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్-3 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.28,000.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 27.01.2026
» **రాతపరీక్ష, ఇంటర్వ్యూ తేది:** 30.01.2026.
» **వెబ్‌సైట్:** https://jipmer.edu.in

జిప్‌మర్‌లో సైంటిస్ట్–డి పోస్టులు

పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మర్) ఒప్పంద ప్రాతిపదికన సైంటిస్ట్–డి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్ లేదా పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 45 ఏళ్లు ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.78,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 07.02.2026
» **వెబ్‌సైట్:** https://jipmer.edu.in

ఎన్‌డీఎంఏ, న్యూఢిల్లీలో సీనియర్ కన్సల్టెంట్ పోస్టులు

న్యూఢిల్లీలోని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ(ఎన్‌డీఎంఏ) ఒప్పంద ప్రాతిపదికన సీనియర్ కన్సల్టెంట్(పబ్లిక్ హెల్త్ ఇన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పబ్లిక్ హెల్త్ ఇన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ లేదా తత్సమాన విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వయసు:** సీనియర్ కన్సల్టెంట్‌కు 50 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు సీనియర్ కన్సల్టెంట్‌కు రూ.1,25,000 నుంచి రూ.1,75,000.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 08.02.2026.
» **వెబ్‌సైట్:** https://ndma.gov.in

‘అదృశ్య హస్తం’ అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించినవారు?

గ్రోత్ అండ్ డెవలప్‌మెంట్

1. బెంజిమన్ హిగ్గిన్స్ అల్పాభివృద్ధి దేశాలకు సంబంధించిన ఏ అంశం గురించి పేర్కొన్నారు?
ఎ) సామాజిక ద్వంద్వత్వం
బి) సాంకేతిక ద్వంద్వత్వం
సి) అల్పస్థాయి సమతౌల్య స్తంభన
డి) వస్తుమార్పిడి విధానం
2. ఆధునిక అభివృద్ధిలో సాంకేతిక ప్రగతి ప్రధాన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నవారు?
ఎ) కుజ్‌నట్స్ బి) హరాడ్ – డోమార్
సి) మాధుర్ డి) షుంపీటర్
3. రోస్టో వృద్ధి సిద్ధాంతం ప్రకారం స్వయం సమృద్ధి సాధించిన దశగా దేన్ని భావించవచ్చు?
ఎ) అధిక వినియోగ దశ
బి) ప్లవన దశ
సి) ప్లవన దశకు ముందున్న పరిస్థితి
డి) పరిపక్వ దశకు గమనం
4. కార్ల్‌మార్క్స్ కింది వాటిలో దేనికి ప్రాముఖ్యం ఇచ్చారు?
ఎ) మూలధన ఉత్పత్తి నిష్పత్తి
బి) పొదుపు – మూలధన నిష్పత్తి
సి) ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ కాపిటల్
డి) ఏదీకాదు
5. రోస్టో రచించిన **"The stages of Economic Growth"** గ్రంథాన్ని ఏ విధంగా వ్యవహరిస్తారు?
ఎ) కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో
బి) నాన్ కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో
సి) మూలధన సంచయనం
డి) పైవన్నీ
6. ప్రపంచంలో అధిక జనాభా వల్ల కలిగే దుష్పరిణామాలను మొదటగా వివరించింది?
ఎ) డాల్టన్ బి) థామస్ మాల్థస్
సి) రాబిన్‌సన్ డి) డ్యూసెన్‌బరి
7. 2013–14లో దేశంలో స్థూల దేశీయ పొదుపు రేటు ఎంత?
ఎ) జీడీపీలో 30.6 శాతం
బి) జీడీపీలో 32 శాతం
సి) జీడీపీలో 33 శాతం
డి) జీడీపీలో 34 శాతం
8. **"The problems of Industrialization in Eastern & South Eastern European Nations"** గ్రంథకర్త?
ఎ) కార్ల్‌మార్క్స్ బి) రాగ్నర్‌నర్క్స్
సి) రొసెన్‌స్టిన్ రోడాన్ డి) థామస్ మన్రో
9. రాగ్నర్‌నర్క్స్ సిద్ధాంతం ప్రకారం డిమాండ్ కోణంలో విష వలయాన్ని ఛేధించడానికి పేద దేశాల్లో వేటికి డిమాండ్ పెరగాలి?
ఎ) పెట్టుబడి బి) పొదుపు
సి) ఆదాయం డి) వస్తువులు, సేవలు

10. 2016–17లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రపంచ బ్యాంకు ఎంత శాతంగా అంచనా వేసింది?
ఎ) 7.7 బి) 7.8 సి) 7.9 డి) 8.0
11. మూడో ప్రపంచ దేశాలు అనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించినవారు?
ఎ) ఆల్‌ఫ్రెడ్ సవి బి) మార్షల్
సి) ఫిషర్ డి) జాన్ రాబిన్‌సన్
12. స్థిర మూల ధనానికి, చర మూలధనానికి మధ్య నిష్పత్తిని తెలిపేది?
ఎ) మూలధన – ఉత్పత్తి నిష్పత్తి
బి) పొదుపు – మూలధన ఉత్పత్తి నిష్పత్తి
సి) ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ కాపిటల్
డి) ఏదీకాదు
13. అభిలషణీయ జనాభా సిద్ధాంతాన్ని మొదటగా చెప్పిన శాస్త్రవేత్త?
ఎ) మాల్థస్ బి) ఎడ్వర్డ్ వెస్ట్
సి) రాగ్నర్‌నర్క్స్ డి) షుంపీటర్
14. ‘జనాభా పెరుగుదల సమాజంలో ఆదర్శవంతమైన మార్పునకు సహకరిస్తుంది’ అని పేర్కొన్నవారు?
ఎ) కార్ల్‌మార్క్స్ బి) డ్యూసెన్‌బరి
సి) గౌతమ్ మాధుర్ డి) మాల్థస్
15. బలహీన **Spread effects** గురించి వివరించినవారెవరు?
ఎ) హరాడ్ బి) ఫీల్డ్‌మన్
సి) గున్నార్ మిర్థాల్ డి) ఎడ్వర్డ్ వెస్ట్
16. వనరులతో పోలిస్తే తక్కువ పెట్టుబడులు ఉన్న దేశాలను అల్పాభివృద్ధి దేశాలుగా అభిప్రాయపడినవారు?
ఎ) ఫీల్డ్‌మన్ బి) హెబర్లర్
సి) మార్షల్ డి) రాగ్నర్‌నర్క్స్
17. కమ్యూనిజం, సోషలిజం ఆధారిత దేశాలను ఏ దేశాలుగా వర్ణించవచ్చు?
ఎ) మొదటి ప్రపంచ దేశాలు
బి) రెండో ప్రపంచ దేశాలు
సి) మూడో ప్రపంచ దేశాలు
డి) నాలుగో ప్రపంచ దేశాలు
18. అంతర్జాతీయ వాణిజ్యం అల్పాభివృద్ధి దేశాల పారిశ్రామికీకరణకు అవరోధమని భావించింది?
ఎ) గున్నార్ మిర్థాల్ బి) హర్షమన్
సి) డాల్టన్ డి) హెబర్లర్
19. విద్యా ప్రమాణాలు, శ్రామిక నైపుణ్యం పెరిగితే మూలధన – ఉత్పత్తి నిష్పత్తి?
ఎ) పెరుగుతుంది
బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది
డి) పెరుగుదలలో పెరుగుదల రేటు ఎక్కువ
20. మార్కెట్ విస్తృతికి అవసరమైన ముఖ్య కారకం ఏది?
ఎ) శ్రమ
బి) మూలధనం
సి) వ్యవస్థాపన
డి) తక్కువ సాంకేతిక ప్రగతి
21. ద్వి అంతర నమూనాను ప్రతిపాదించింది?
ఎ) చినరీ బి) కార్ల్ మార్క్స్
సి) మహలనోబిస్ డి) ఫీల్డ్‌మన్
22. ‘శ్రమ విభజన ప్రత్యేకీకరణను పెంపొందిస్తుంది’ అని పేర్కొన్నవారు?
ఎ) కార్ల్‌మార్క్స్ బి) ఆడమ్ స్మిత్
సి) మహలనోబిస్ డి) గౌతమ్ మాధుర్
23. 2013–14లో స్థూల దేశీయ పొదుపులో ప్రభుత్వ రంగం వాటా ఎంత?
ఎ) జీడీపీలో 1% బి) జీడీపీలో 1.3%
సి) జీడీపీలో 1.5% డి) జీడీపీలో 1.6%
24. అంతర్జాతీయ వాణిజ్యం వెనుకబడిన దేశాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నది?
ఎ) మార్షల్ బి) హెబర్లర్
సి) రాగ్నర్‌నర్క్స్ డి) గౌతమ్ మాధుర్
25. **Incremental Capital - Output Ratio (ICOR)**ను ఎలా రాబట్టవచ్చు?
ఎ) (పొదుపులో మార్పు) ÷ (పెట్టుబడిలో మార్పు)
బి) (మూలధనంలో మార్పు) ÷ (ఉత్పత్తిలో మార్పు)
సి) (పెట్టుబడిలో మార్పు) ÷ (శ్రమలో మార్పు)
డి) ఏదీకాదు

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

26. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలు వృద్ధి చెందడానికి ప్రధాన పాత్ర పోషించిన కారకం ఏది?
ఎ) మూలధన సంచయనం
బి) జనాభా పెరుగుదల
సి) సహజ వనరుల లభ్యత
డి) పైవన్నీ
27. మాల్థస్ జనాభా సిద్ధాంతం ప్రకారం జనాభా వృద్ధిరేటును తగ్గించేది?
ఎ) ప్రకృతి బి) తక్కువ ఉపాధి
సి) తక్కువ ఆదాయం డి) పైవన్నీ
28. **"Towards A dynamic Economics"** గ్రంథకర్త?
ఎ) డోమార్ బి) హరాడ్
సి) రాబిన్‌సన్ డి) ఫీల్డ్‌మన్
29. ట్రికిల్ డౌన్ వ్యూహాన్ని ప్రతిపాదించింది?
ఎ) ఫీల్డ్‌మన్ బి) రాబిన్‌సన్
సి) షుంపీటర్ డి) మహలనోబిస్
30. అల్పాభివృద్ధి దేశాలను ప్రపంచ మురికి వాడలుగా పేర్కొన్నవారు?
ఎ) మార్షల్ బి) ఆడమ్‌స్మిత్
సి) రాబిన్‌సన్ డి) కైరన్‌క్రాస్
31. ‘అదృశ్య హస్తం’ అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించినవారు?
ఎ) మార్షల్ బి) రాగ్నర్‌నర్క్స్
సి) ఆడమ్ స్మిత్ డి) మీడ్
32. అల్ప స్థాయి సమతౌల్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు చాలా కాలం చిక్కుకొని ఉన్నాయని పేర్కొన్నవారు?
ఎ) నెల్సన్ బి) లూయిస్
సి) డాల్టన్ డి) జె.బి. సీ
33. అల్పాదాయం అనేది అల్పాభివృద్ధి దేశాల్లో విష వలయాలకు కారణమవుతోందని పేర్కొన్నవారు?
ఎ) డాల్టన్ బి) రాబిన్‌సన్
సి) రాగ్నర్‌నర్క్స్ డి) హెబర్లర్
34. వెనుకబడ్డ దేశాల్లో అమల్లో ఉన్న సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు ఆయా దేశాల ఆర్థికాభివృద్ధికి నిరోధకాలుగా ఉంటాయి. వీటిని ఏమంటారు?
ఎ) సాంకేతిక పూర్వక నిరోధకాలు
బి) వ్యవస్థాపూర్వక నిరోధకాలు
సి) మార్కెట్ సంపూర్ణతలు డి) పైవన్నీ
35. ఆసియా దేశాల్లో ఉద్యమత్వం లోపించడానికి మూలధన కొరత లేదా ముడి సరకుల కొరత కారణం కాదని పేర్కొన్నది ఎవరు?
ఎ) గున్నార్ మిర్థాల్ బి) ఆడమ్ స్మిత్
సి) జె.బి. సీ డి) హెబర్లర్
36. అధిక స్థాయి తలసరి ఆదాయాన్ని నమోదు చేసిన జనాభా స్థాయిని అభిలషణీయ జనాభాగా పేర్కొన్నవారు?
ఎ) కార్ల్‌మార్క్స్, జె.బి. సీ
బి) మార్షల్, ఆడమ్ స్మిత్
సి) డాల్టన్, ఎడ్విన్ కానన్
డి) ఏదీకాదు
37. ‘పొదుపును ప్రోత్సహించడం ద్వారా లభించే మూలధనాన్ని గుర్తించిన రంగాల్లో పెట్టుబడులుగా మార్చాలి’ అనేది ఏ రకమైన వృద్ధి వ్యూహం?
ఎ) ప్లవన దశ బి) సంతులిత
సి) అసంతులిత డి) పరిపక్వ దశకు గమనం
38. **"Rate of Growth and Employment"** గ్రంథకర్త?
ఎ) హరాడ్ బి) డోమార్
సి) రాబిన్‌సన్ డి) రాగ్నర్‌నర్క్స్
39. మహలనోబిస్ నాలుగు రంగాల నమూనా ఏ సిద్ధాంతంపై ఆధారపడి ఉంది?
ఎ) ట్రికిల్ డౌన్ వ్యూహం బి) సోలో సిద్ధాంతం
సి) డోమార్ సిద్ధాంతం
డి) అధిక పెట్టుబడుల సిద్ధాంతం
40. ఆదాయం, డిమాండ్ పెరగడం వల్ల లాభోద్దేశంతో సమకూరే పెట్టుబడి?
ఎ) స్వయం ప్రేరిత పెట్టుబడి
బి) ప్రేరిత పెట్టుబడి
సి) స్థూల పెట్టుబడి డి) నికర పెట్టుబడి
41. ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ పోటీ, స్వేచ్ఛా వ్యాపారం, వేతన సరళత ఉండాలని పేర్కొన్నవారు?
ఎ) కీన్స్
బి) పాల్‌క్రూగ్‌మన్
సి) ఫ్రీడ్‌మన్
డి) సాంప్రదాయ ఆర్థికవేత్తలు
42. ‘అభివృద్ధి లక్ష్యం అభిలషణీయ స్వర్ణయుగాన్ని సాధించడం’ అని పేర్కొన్నవారు?
ఎ) గౌతం మాధుర్ బి) ఆడమ్ స్మిత్
సి) రాబిన్‌సన్ డి) జె.బి. సీ
43. ‘ఆర్థికాభివృద్ధి నిత్యం కొనసాగే అంతులేని ప్రక్రియ’ అని పేర్కొన్నవారెవరు?
ఎ) మార్షల్ బి) పాల్‌క్రూగ్‌మన్
సి) హెగల్ డి) డాల్టన్
44. ఆర్థిక వ్యవస్థ, సామాజిక వ్యవస్థ ఒక స్థాయి నుంచి పై స్థాయికి కదలడాన్ని ఆర్థికాభివృద్ధిగా అభివర్ణించినవారు?
ఎ) షుంపీటర్ బి) గున్నార్ మిర్థాల్
సి) కీన్స్ డి) డ్యూసెన్‌బరి
45. ‘ఆర్థికాభివృద్ధి ప్రారంభంలో శ్రమ సాంద్రత పద్ధతులు, ఆర్థిక వ్యవస్థ పుంజుకున్న తర్వాత మూలధన సాంద్రత పద్ధతులు ఉపయోగించాలి’ అని పేర్కొన్నవారు?
ఎ) ఐక్యరాజ్య సమితి నిపుణులు
బి) ప్రపంచ బ్యాంకు
సి) IMF డి) WTO
46. చిరకాలంలో వాస్తవిక తలసరి ఆదాయం పెరుగుదలను ఆర్థికాభివృద్ధిగా పేర్కొన్నది?
ఎ) డాల్టన్ బి) కానన్
సి) హెగల్ డి) ఆచార్య ఎల్లిస్
47. భారీ పరిశ్రమలు స్థాపించడం వల్ల దశల వారీగా వాటి ప్రయోజనాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులోకి వచ్చి ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని చెప్పినవారు?
ఎ) ఆడమ్‌స్మిత్ బి) ఫీల్డ్‌మన్
సి) డాల్టన్ డి) హెగల్
48. **"Business cycles, Capitalism, Socialism and Democracy"** గ్రంథకర్త?
ఎ) షుంపీటర్ బి) కానన్
సి) హెగల్ డి) ఎల్లిస్
49. పొదుపు, పెట్టుబడుల మధ్య అంతరాన్ని పూరించడానికి అల్పాభివృద్ధి దేశాలు సాధారణంగా ఏ సాధనాన్ని ఉపయోగిస్తాయి?
ఎ) పన్నుల రేటు పెంచడం బి) లోటు బడ్జెట్
సి) విదేశీ సహాయం డి) అంతర్గత రుణాలు
50. **"An Operational Research Approach to Indian Planning of 4 sector model"** పుస్తక రచయిత?
ఎ) ఆడమ్ స్మిత్
బి) కార్ల్‌మార్క్స్
సి) మహలనోబిస్ డి) మార్షల్

సమాధానాలు

1) బి; 2) ఎ; 3) డి; 4) సి; 5) బి;
6) బి; 7) ఎ; 8) సి; 9) డి; 10) బి;
11) ఎ; 12) సి; 13) బి; 14) ఎ; 15) సి;
16) డి; 17) బి; 18) ఎ; 19) సి; 20) బి;
21) ఎ; 22) బి; 23) డి; 24) బి; 25) బి;
26) ఎ; 27) ఎ; 28) బి; 29) ఎ; 30) డి;
31) సి; 32) ఎ; 33) సి; 34) బి; 35) ఎ;
36) సి; 37) సి; 38) బి; 39) ఎ; 40) బి;
41) డి; 42) ఎ; 43) సి; 44) బి; 45) ఎ;
46) డి; 47) బి; 48) ఎ; 49) బి; 50) సి.

Whose rank is first in a class test?

MODEL QUESTIONS

BANK EXAMS
REASONING

Directions (Q. No. 1-5): Study the following information carefully and answer the following questions.

P, Q, R, S, T and U are six members of a group in which there are three female members. Females work in three departments - Accounts, Administration and HR - and sit on three different floors - Ground floor, first floor and second floor. Person working in the same department are not on the same floor. On each floor two persons work. No two females work in the same department or sit on the same floor. Q and T work in the same department but not in HR. S works in Administration. T and P are on the ground floor and second floor respectively and work in the same department. S, a female does not sit on the first floor. R, a male works on ground floor. U, works on the first floor; and S and P work on the same floor.

1. Which of the following group of members are female?
1) S, T, U 2) R, S, T
3) Q, T, U 4) P, S, U
5) Can't be determined
2. Which of the following pair of person work in Administration?
1) R, S 2) Q, S 3) R, T
4) Data inadequate
5) None of these
3. Which of the following pair works on second floor?
1) P, S 2) R, S 3) Q, U
4) S, T 5) None of these
4. U works in which department?
1) Accounts 2) HR
3) Administration
4) Either HR or Administration
5) None of these
5. If U is transferred to Accounts and T is transferred to Administration, who is to be transferred to HR to maintain the original distribution of female on each floor.
1) R 2) S 3) Q or S
4) Data inadequate
5) None of these

Directions (Q. No. 6-8): Study the following information carefully and answer the given questions:

Six students A, B, C, D, E and F wrote an exam and the following is the data regarding their marks (maximum marks is 20).

- E got twice as much as A.
- A got one-and-a-half times as much as C.
- B got one-third of the marks scored by E.
- D got double that of C.
- F scored 6 marks more than A but is not the topper of the class. (All marks are integers)

6. Who is the topper of the class & how many marks did he obtain?
1) D - 15 2) E - 12 3) A - 18
4) D - 12 5) E - 18
7. How much more marks does A have to score to be the topper? (if only one person is on 1st position).
1) 9 2) 6 3) 8 4) 10 5) 12
8. What is the difference between the marks obtained by C and F?
1) 6 2) 7 3) 5 4) 8 5) 9

Directions (Q. No. 9-13): Each of the questions below consists of a question and three statements numbered I, II and III given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question and then mark the appropriate option as answer.

9. Six friends M, T, S, R, U and W are sitting around a circular table facing the centre. What is the position of S with respect to M?
I) M is between R and T.
II) R sits second to the left of W.
III) U does not sit on the immediate right of R.
1) Only I and II 2) Only II and III
3) Only III 4) Only I and III
5) All I, II and III together
10. What is the code for 'cold' in a code language?
I) 'icecream is cold' is written as 'tic jic lic'.
II) 'fruits are healthy' is written as 'mic fic eic'.
III) 'healthy is icecream' is written as 'jic mic lic'.
1) Only I 2) Only II
3) Only I and II 4) Only III and I
5) None of these
11. Among P, Q, R, S, T and U, whose rank is first in a class test?
I) P scored more than only R and S.
II) T's rank is 3rd highest.
III) U did not score the highest marks.
1) Only I 2) Only II 3) Only III
4) I, II and III even together are not sufficient to answer the question. 5) All I, II and III
12. Five persons Jitesh, Jeevan, Jeet, Jai and Jeena sit on a straight line, facing north, but not necessarily in the same order. How many persons sit between Jitesh and Jai?
I) Jeet sits second to the right of Jitesh. Jai is not an immediate neighbour of Jitesh.
II) Jeena sits on the extreme end of the line.
III) Jeet sits on the immediate right of Jeevan.
1) Only II 2) Only III
3) Only I and II 4) Only I and III
5) All I, II and III together
13. How is N related to X?
I) M is brother of N; M is grandson of W.
II) S is sister of N.
III) X is mother of M's father.
1) Only I 2) Only II 3) Only III
4) All I, II and III together
5) Even I, II and III together are not sufficient

Directions (Q. No. 14 - 18): Study the following information carefully and answer the given questions:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: set near 14 19 went 20 78 ago 80 toy 36 pink 42 colour
Step I: went set near 19 20 78 ago 80 toy 36 pink 42 colour 14
Step II: went toy set near 20 78 ago 80 36 pink 42 colour 14 19
Step III: went toy set pink near 78 ago 80 36 42 colour 14 19 20
Step IV: went toy set pink near colour 78 ago 80 42 14 19 20 36
Step V: went toy set pink near colour ago 78 80 14 19 20 36 42
Step VI: went toy set pink near colour ago 80 14 19 20 36 42 78
Step VII: went toy set pink near colour ago 14 19 20 36 42 78 80

Step VII is the last step of the above input, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate step for the given input.

Input: one 15 and 90 two 88 12 make 18 so 21 thus 56 near.(All the numbers are two-digit numbers.)

14. Which step number is the following output?
two thus so one near and 90 88 make 56 12 15 18 21
1) Step V 2) Step VI
3) Step IV 4) Step III
5) There is no such step
15. How many elements (words or numbers) are there between 'make' and '18' as they appear in last but one step?
1) 3 2) 4 3) 5 4) 2 5) 6
16. How many steps would be required to get the final output?
1) Five 2) Six 3) Four
4) Seven 5) None of these
17. Which of the following represents the position of 'and' in the fifth step?
1) Sixth from the left
2) Seventh from the left
3) Fourth from the right
4) Eighth from the left
5) Sixth from the right
18. Which word/number would be at fifth position from the right in Step VI?
1) 12 2) 18 3) 90
4) and 5) 15

Answers With Explanations

(1-5):

Person	Sex	Floor	Department
P	Male	Second floor	Accounts
Q	Male	First floor	Accounts
R	Male	Ground floor	HR/Administration
S	Female	Second floor	Administration
T(-)	Female	Ground floor	Accounts
U(-)	Female	First floor	HR

1) 1; 2) 4; 3) 1; 4) 2; 5) 2.

(6-8): E → 18
F → 15
D → 12
A → 9
B/C → 6

6) 5; 7) 4; 8) 5;

9) 5;

From I



From I and II



From I, II and III



From all three statements, M sits second to the left of S. So, all three statements are necessary to answer the question.

10. 4; From I and III, icecream is cold → tic jic lic ...(1) healthy is icecream → jic mic lic ...(2)
icecream → jic or lic
is → lic or jic
So, the code for 'cold' is 'tic'.
Thus, statements **I** and **III** are sufficient

11. 5; From I. P > R, S
From I and II. – > – > T > P > R, S
From I, II and III.
Q > U > T > P > R, S
Hence all together are sufficient

12. 3; **Form I.**



Thus I and II together are sufficient.

13. 5; **From I.** M is Brother of N and Grand-son of W and M is male.
From II. S is female and Sister of M,
From III. X is Grand mother of M.
So, in family tree, the sum of all three statements is as follows:



Here N's gender is not defined So, we can't say whether N is Grandson or Granddaughter of X.

(14-18):

The machine rearranges words and numbers in such a way that numbers are arranged from right side and words are arranged from left side. While numbers are arranged in ascending order, words are arranged in reverse alphabetical order.

Input: one 15 and 90 two 88 12 make 18 so 21 thus 56 nears.
Step I: two one 15 and 90 88 make 18 so 21 thus 56 near 12
Step II: two thus one and 90 88 make 18 so 21 56 near 12 15
Step III: two thus so one and 90 88 make 21 56 near 12 15 18
Step IV: two thus so one near and 90 88 make 56 12 15 18 21
Step V: two thus so one near make and 90 88 12 15 18 21 56
Step VI: two thus so one near make and 90 12 15 18 21 56 88
Step VII: two thus so one near make and 12 15 18 21 56 88 90

14. 3;
15. 2;
Sixth step is the last but one.
There are four elements between 'make' and '18'.
The elements are : and, 90, 12 and 15
16. 4;
17. 2; **Step V:** two thus so one near make and 90 88 12 15 18 21 56
Thus, Seventh from the left is 'and'.
18. 5;
Step VI: two thus so one near make and 90 12 15 18 21 56 88.
Thus fifth from the right is 15